
www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



16

ప్రకాశం

మంగళవారం 1, ఆగస్టు 2017


మోటార్ సైకిళ్లతో నిండిపోయి ఉన్న ఒంగోలులోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ప్రాంతం

రిజిస్ట్రేషన్ కార్యాలయాలు

కిటకిట

- ఒకే రోజు 700 దస్తావేజులు
- రూ. కోటికిపైగా ఆదాయం
- నేటి నుంచి పెరగనున్న భూముల విలువ
- సగటున 15శాతం పెంపు

15 లో



జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు సోమవారం కిటకిటలాడాయి. మంగళవారం నుంచి భూముల విలువ పెరుగుతున్న నేపథ్యంలో ఆస్తుల రిజిస్ట్రేషన్‌కు కొనుగోలుదారులు క్యూ కట్టారు. జిల్లాలోని 18 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఒక్క రోజే 700 దస్తావేజుల రిజిస్ట్రేషన్‌లు జరిగాయి. వీటిపై ప్రభుత్వానికి రూ. కోటి ఆదాయం లభించింది. సర్వర్‌పై భారం పడి నెమ్మదిగా పని చేయడంతో కంప్యూటరీకరణలో తీవ్ర జాప్యం జరిగింది. కొన్ని చోట్ల అర్ధరాత్రి వరకూ అధికారులు రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియను కొనసాగించారు.

టీచర్ల బదిలీల్లో జిల్లా ఫస్ట్

- నేడు ఎస్‌జీటీలు 1801 నుంచి 2800 ర్యాంకు వరకు కౌన్సెలింగ్
- నిబంధనల ప్రకారం రిలీవ్ చేయాలని ప్రధానోపాధ్యాయులకు డీఈవో సూచన

6 లో


వెలిగొండ మొదటి సొరంగం

వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి అత్యంత కీలకమైన హెడ్ రెగ్యులేటరీ నిర్మాణానికి మార్గం సుగమమైంది. ఇందుకోసం ప్రత్యేకంగా పిలిచిన టెండర్‌కు సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పనులు చేసేందుకు ముందుకు వచ్చిన ఒకే ఒక్క కంపెనీ నిర్దిష్ట టెండర్ ధర కన్నా సుమారు 4.71 శాతం అధిక మొత్తం కోడ్ చేయడంతో ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. అవి ఇక్కడి ప్రాజెక్టు అధికారులకు అందడంతో సదరు కంపెనీతో అగ్రిమెంట్ చేసుకొని పనులు చేపట్టేందుకు వారు సన్నాహాలు చేస్తున్నారు. మరోవైపు టన్నెళ్ల పనులు మందకొడిగా సాగుతున్నాయి. వీటిని వేగవంతం చేయాల్సిన అవసరం ఉంది.

- వెలిగొండపై కీలక నిర్ణయం
- రూ. 95.44 కోట్లతో పనులకు సర్కారు ఆమోదం
- ఉత్తర్వులు కూడా జారీ
- పుష్కరం తర్వాత పనులు మొదలయ్యే అవకాశం
- ఆగుతూ సాగుతున్న టన్నెళ్ల తవ్వకాలు

15 లో


హెడ్ రెగ్యులేటరీ ప్రతిపాదిత కొల్లంవాగు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ వినయ్‌చంద్, అధికారులు (ఫైల్‌ఫొటో)

హెడ్ రెగ్యులేటరీకి మార్గం సుగమం

దరఖాస్తు.. తిరకాసు!

- రుణం ఇవ్వరు.. మళ్లీ దాఖలుకు అనుమతివ్వరు
- ఎస్సీ కార్పొరేషన్ అధికారుల నిర్వాకం
- వేలాది మంది నిరుద్యోగులకు నష్టం

ఒంగోలు నగరం : ఎస్సీ కార్పొరేషన్ ఉన్నతాధికారుల నిర్లక్ష్యం వలన వేలాది మంది నిరుద్యోగులకు అన్యాయం జరిగింది. వారు చేసిన పొరపాటు వలన ప్రభుత్వం ఇచ్చే రుణానికి దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కోల్పోవాల్సి వచ్చింది. కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకునేందుకు సోమవారం ఆఖరు రోజు కావడంతో మీసేవా కేంద్రాలు, ఇంటర్నెట్ సెంటర్‌లకు వెళ్లిన అనేక మంది ఎస్సీ నిరుద్యోగులు ఆన్‌లైన్‌లో తమ పేర్లు నమోదు చేస్తున్నా తీసుకోకపోవడంతో ఆందోళనకు గురయ్యారు. గత ఏడాది రుణం కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇదే అనుభవం ఎదురైంది. ఎస్సీ కార్పొరేషన్ అధికారులు ఆన్‌లైన్‌లో మార్పులు చేయకపోవడం ఈ పరిస్థితికి కారణమైంది. దీంతో అనేక మంది

మిగతా 15వ పేజీలో


ఒంగోలులోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో పేర్లు నమోదు చేయించుకుంటున్న నిరుద్యోగులు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, ఒంగోలు

జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు అదనంగా గృహాలు మంజూరయ్యాయి. అక్కడి అవసరాలను వివరించడం ద్వారా అద్దంకి, కందుకూరు, గిద్దలూరు శాసనసభ్యులు వీటిని రాబట్టుకోగలిగారు. ఆ ముగ్గురి సిఫార్సులను పరిగణనలోకి తీసుకుని ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు ఆ మూడు నియోజకవర్గాలకు అదనంగా 1850 గృహాలను కేటాయిస్తూ గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. అందులో అత్యధికంగా అద్దంకి సెగ్మెంట్‌కు వెయ్యి ఇచ్చారు. వీటితోపాటు జిల్లాలోని ఇతర ప్రాంతాలకు అవసరానికి అనుగుణంగా ఇచ్చేందుకు మరో 250 గృహాలను

మిగతా 15వ పేజీలో



ఆ మూడు సెగ్మెంట్‌లకు

అదనంగా ఇళ్లు

- గొట్టిపాటి, పోతుల, ముత్తుముల సిఫార్సులకు సీఎం ప్రాధాన్యం
- ఆ ముగ్గురు ఎమ్మెల్యేలకు 1850 కేటాయింపు
- కలెక్టర్ చేతిలో 250

ఈడు పెరిగిన వారికీ ఉంది.. ఓ బడి...

- ఏ వయస్సులోనైనా చదువుకునేందుకు ఓపెన్ స్కూల్
- 90 సెంటర్లలో టెన్త్ ఇంటర్ అభ్యసించే అవకాశం
- 2017-18 సంవత్సరానికి దరఖాస్తుల ఆహ్వానం
- స్వీకరణకు గడువు ఆగస్టు 31



వేటపాలెం : చిన్న వయసులో చదువుకోలేకపోయాం, ఇప్పుడు వయసు పెరిగాక ఇంకేం చదువుకుంటామని బెంగటిల్లే వాళ్ల చాలామంది ఉంటారు. మనసుంటే మార్గం ఉంటుంది.. తపన ఉండాలే గానీ చదువుకోవడానికి సర్టిఫికెట్టు పొందడానికి వయసు అడ్డంకి కానేకాదిప్పుడు. వివిధ కారణాలతో విద్యకు దూరమైన వారు తిరిగి తమ చదువు కొనసాగించేందుకు విద్యాపీఠం(ఏపీ ఓపెన్‌స్కూల్) ద్వారా ఆసక్తిగల అభ్యర్థుల నుంచి 2017-18 సంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. గత విద్యాసంవత్సరం నుంచి ఎస్‌ఎస్‌సీ పరీక్షలు ప్రైవేటుగా రాయడాన్ని విద్యాశాఖ రద్దు చేసింది. దాంతో అంతా టెన్త్ సర్టిఫికెట్ కోసం ఓపెన్ స్కూల్ ద్వారా టెన్త్, ఇంటర్ అభ్యసనకు సంబంధించడానికి వివరాలు తెలుసుకుందాం.

ఇలా చేరవచ్చు

2017 ఆగస్టు 31 నాటికి 14 ఏళ్లు నిండిన వారు 10వ తరగతిలో ప్రవేశానికి, 15 ఏళ్లు నిండిన వారు ఇంటర్మీడియెట్‌లో ప్రవేశానికి అర్హులు. దరఖాస్తుతో పాటు పంచాయతీ, మున్సిపాలిటీలో తహసీల్దార్ జారీ చేసిన జనన ధ్రువీకరణ పత్రం లేదా ఏదైనా పాఠశాల రికార్డు షీటు, టీసీ జిరాక్స్ సమర్పించాలి. ఇంటర్మీడియెట్ దరఖాస్తుదారులు గుర్తింపు పొందిన ఎస్‌ఎస్‌సీ బోర్డు సర్టిఫికెట్, తాజాగా జారీ చేసిన నివాస, కుల ధ్రువీకరణ పత్రాలు పొందుపర్చాలి.

పరీక్ష ఫీజుల వివరాలు

10వ తరగతిలో ప్రతి సబ్జెక్ట్‌కు ఫీజు రూ. 100, ప్రాక్టికల్స్‌కు అదనంగా రూ.50, టీఓసీ ఫీజు రూ.100 చెల్లించాలి. ఇంటర్‌లో ప్రతి సబ్జెక్ట్‌కు పరీక్ష ఫీజు రూ. 150, ప్రాక్టికల్స్ ఫీజు రూ.100 టీఓసీ ఫీజు రూ.150 టీసీ, మైగ్రేషన్ సర్టిఫికెట్ ఫీజు రూ. 100 చెల్లించాలి.

గతంలో ఎస్‌ఎస్‌సీ, ఇంటర్ బోర్డుల నుంచి పాసైన ఏవైనా 2 సబ్జెక్టుల మార్కులను 10వ తరగతి, ఇంటర్మీడియెట్ ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్‌కు బదలాయించుకునే అవకాశం ఉంది. ఓపెన్ స్కూల్‌లోని ఏదైనా కోర్సులో రిజిస్ట్రేషన్ చేసుకున్న నాటి నుంచి ఐదేళ్ల పాటు ప్రవేశం చెల్లుబాటవుతుంది. జవాబు పత్రాల రీకౌంటింగ్, వెరిఫికేషన్‌కు ఎస్‌ఎస్‌సీలో ఒకటో సబ్జెక్ట్‌కు రూ.1000 ఇంటర్మీడియెట్‌కు ఒక్కో సబ్జెక్టుకు రూ. 600 చెల్లించాలి.

దరఖాస్తు చేసే విధానం

జిల్లాలోని మొత్తం 90 ఓపెన్ స్కూల్ కేంద్రాలు ఉన్నాయి. అక్కడ దరఖాస్తులు ఉచితంగా అందిస్తారు. సంబంధిత వివరాలను అభ్యర్థులు మీ-సేవ కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. పాస్‌పోర్ట్ సైజు ఫొటో, అభ్యర్థి సంతకం స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాలి. ఆన్‌లైన్ దరఖాస్తు అనంతరం దరఖాస్తుతో పాటు సంబంధిత ధ్రువీకరణ పత్రాలను ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్‌లో వారంలోపు సమర్పించాలి. అనంతరం స్టడీ సెంటర్ అడ్మిషన్ నంబర్ గుర్తింపు కార్డు జారీ చేస్తారు. పాఠ్యపుస్తకాలను ఉచితంగా అందిస్తారు.

ఉన్నత విద్యకూ సోపానం

ఓపెన్ స్కూల్ ద్వారా ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఈ మార్గం ఎంతో ఉపయుక్తం జిల్లాలో 90 ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్లు ఉన్నాయి. అక్కడ ఆగస్టు 31వ తేదీలోపు దరఖాస్తులు సమర్పించాలి. ఈ విధానంలో విద్యా విషయక సబ్జెక్టులతో పాటు వృత్తి విద్యా సంబంధిత కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఈ స్కూలు ధ్రువపత్రం ద్వారా ఉన్నత చదువులు, వృత్తి విద్యా కోర్సులూ అభ్యసించవచ్చు. ఇంటర్ సైన్స్ గ్రూప్‌లో చేరేవారు జూనియర్ కళాశాల స్టడీ సెంటర్లలో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. ఈ కోర్సులు పూర్తి చేసేందుకు కనీస వయోపరిమితి నిబంధన లేదు. ఈ స్కూల్ ద్వారా చదువుకొని పరీక్షకు హాజరయ్యే అవకాశం ఉంది. ఈ కోర్సులు తెలుగు ఆంగ్లం, ఉర్దూ మాధ్యమాల్లో అందుబాటులో ఉన్నాయి.

అడ్మిషన్ ఫీజులు ఇలా...

10వ తరగతికి పురుషులకు రిజిస్ట్రేషన్ ఫీజు కలుపుకొని రూ. 1500 చెల్లించాలి. ఇంటర్మీడియెట్ పురుషులకు రిజిస్ట్రేషన్ ఫీజు కలుపుకొని రూ.1700 చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగులు, మాజీ సైనికోద్యోగుల పిల్లలు అన్ని వర్గాల స్త్రీలు టెన్త్‌కు రూ. 1,100. ఇంటర్‌కు రూ.1,400 ఈ నెల 31వ తేదీలోపు చెల్లించాలి. సెప్టెంబర్ 30లోపు టెన్త్‌కు రూ. 100 ఇంటర్‌కు రూ. 200 ఆలస్య రుసుం మీ సేవా కేంద్రాల ద్వారా చెల్లించాలి. సర్వీస్ చార్జి రూ. 25 చెల్లించాలి.

'చంద్రన్న' చికిత్సలను విస్తృతం చేయాలి

చంద్రన్న సంచార చికిత్స రీజనల్ కో ఆర్డినేటర్ డాక్టర్ సురేష్

ఒంగోలు నగరం : చంద్రన్న సంచార చికిత్స వాహనాల ద్వారా సేవలను మారుమూల ప్రాంతాల ప్రజలకు చేరువ చేయాలని చంద్రన్న సంచార చికిత్స రీజనల్ కో ఆర్డినేటర్ డాక్టర్ సురేష్ చెప్పారు. స్థానిక ఎన్జీవో హోంలో సోమవారం జరిగిన చంద్రన్న సంచార చికిత్స వైద్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ వాహనాల ద్వారా వైద్యం సక్రమంగా అందజేయాలన్నారు. గ్రామాలకు వెళ్లినప్పుడు ప్రతి రోగికీ వైద్యం అందించాలని, ఈసీజీ, యూరిన్, మధుమేహం, బీపీ వంటి తొమ్మిది రకాల జబ్బులకు నిర్ధారణ పరీక్షలు చేయాలని చెప్పారు. ఉదయం 9 గంటల కల్లా వాహనాలు గ్రామాలకు వెళ్లాల్సిందేనని స్పష్టం చేశారు. మందులను ఎప్పటికప్పుడు సక్రమంగా అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. సిబ్బంది తప్పనిసరిగా బయోమెట్రిక్ ద్వారా హాజరు వేయాలన్నారు. డీఎంహెచ్‌వో యాస్మిన్ మాట్లాడుతూ ఆగష్టు ఒకటో తేదీ నుంచి జరిగే ఎంఆర్ వ్యాక్సిన్ క్యాంపెయిన్‌లో అత్యవసర వైద్య సేవలు అవసరమైతే చంద్రన్న సంచార చికిత్స ద్వారా అందజేయాలన్నారు. 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు వయసు వారందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ వేయాలని చెప్పారు. జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సోనార్‌బాబు మాట్లాడుతూ జిల్లాలో 20 చంద్రన్న సంచార చికిత్స వాహనాల ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు. ఈ సేవలను ఇంకా విస్తృతం చేస్తామని చెప్పారు. గ్రామాలకు వెళ్లినప్పుడు సీజనల్ వ్యాధులు ఎక్కువగా ఉంటే సమాచారాన్ని తెలియజేయాలన్నారు. సమావేశంలో ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో యాస్మిన్

సేవ చేసే సంస్థలకే నిధులు

ప్రతిపాదనలు పంపించాలి

స్త్రీ శిశు సంక్షేమశాఖ కమిషనర్ అరుణ్‌కుమార్

ఒంగోలునగరం : జిల్లాలో వాస్తవం గా సేవా దృక్పథంతో పనిచేసే సంస్థలకే నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని స్త్రీ, శిశు సంక్షేమశాఖ కమిషనర్ అరుణ్‌కుమార్ చెప్పారు. స్థానిక స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారులతో సోమవారం ఆయన నిర్వహించిన వీడియో సమావేశంలో మాట్లాడారు. స్వధార్ గృహాలు, ఉజ్వల కేంద్రాలు, ఒన్ స్టాప్ సర్వీసు సేవలు సక్రమంగా అందేలా చూడాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు పొందుతున్న సంస్థలు తమ సేవలను సక్రమంగా అందిస్తున్నాయా లేదా అనే దిశగా పర్యవేక్షణ ఎప్పటికప్పుడు చేయాలన్నారు. ఆ కేంద్రాల్లోని లబ్ధిదారులకు బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. భోగస్ సంస్థలకు నిధుల ప్రతిపాదనలు పంపించవద్దని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో స్త్రీ, శిశు సంక్షేమశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ టి.వి. శ్రీనివాస్, ఇన్‌చార్జి పీడీ లక్ష్మీదుర్గ, మహిళాభ్యుదయ సమితి ప్రతినిధి టి.అరుణ పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాకు తావివ్వొద్దు

- బెల్టుషాపులు తొలగించాల్సిందే
- గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ ఆదేశం



సమావేశంలో కలెక్టర్ వినయ్‌చంద్, ఎస్పీ సత్యఏసుబాబు, జేసీ నాగలక్ష్మి

ఒంగోలు కలెక్టరేట్ : ఇసుక అక్రమ రవాణాను నిరోధించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్లతో సోమవారం సాయంత్రం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ ఇసుక రీచ్‌లపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇసుక మాఫియాను అరికట్టేందుకు రెవెన్యూ, పోలీస్, మైన్స్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇసుక రవాణా చేసేందుకు జిల్లా స్థాయిల్లోనే ధరలు నిర్ణయించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లాలో మద్యం బెల్టుషాపుల నిరోధానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో ఒక యాప్‌ను రూపొందించామని, దాని ద్వారా వచ్చే ఫిర్యాదులను ఆయా జిల్లాలకు పంపుతామని, బెల్టుషాపులు ఉంటే వెంటనే తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను సూచించారు. గృహ నిర్మాణాలపైనా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. 2017-18, 2018-19 ఏళ్ల సంబం ధించిన గృహ నిర్మాణాలను కూడా గ్రౌండింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మంగళవారం నుంచి ఎంఆర్ వ్యాక్సిన్స్ 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికీ వేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వ్యాక్సిన్స్‌పై విస్తృత అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ వినయ్‌చంద్, ఎస్పీ సత్యఏసుబాబు, జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి, సీపీవో కేటీ వెంకయ్య, ఆర్డీవో కే శ్రీనివాసరావు, హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు ఉన్నారు.

నేడు బొప్పరాజు అభినందన సభ

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్లు(ఏపీ జేఏసీ) అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అభినందన సభ మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు స్థానిక ప్రకాశం భవన్ సమావేశ మందిరంలో జరుగుతుందని జేఏసీ జిల్లా చైర్మన్ కేఎల్ నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. అమరావతి జేఏసీ ఆవిర్భావం తర్వాత సీపీఎస్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకొని పనిచేసిందన్నారు. ఈ విషయాన్ని పలు పర్యాయాలు ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్క రించినట్లు పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏ, ఇతర పీఆర్సీ బకాయిలపై నిరంతరం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. నిరంతరం ఉద్యోగుల సమస్యల కోసం పాటుపడుతున్న చైర్మన్ బొప్పరాజు సన్మానానికి ఉద్యోగులందరూ పాల్గొనాలని కోరారు.

నిబంధనలు పాటించకుంటే కటకటాలే!

● వాహనదారులపై పోలీసుల కొరడా
● నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

మార్కాపురం: వాహనదారులు డ్రైవింగ్ సమయంలో నిబంధనలు పాటించకుంటే ఇక ఉపేక్షించేది లేదని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటి వరకు ఉదాసీనంగా వ్యవహరించినప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా నిబంధనలు పాటించని వారిపై కఠినచర్యలకు పోలీసులు పూనుకుంటున్నారు. ఎక్కువగా మరణాలు రోడ్డు ప్రమాదాల ద్వారానే జరుగుతున్నాయని అవి కూడా ద్విచక్రవాహనాల కారణంగానే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. సరైనరీతిలో వాహనాలు నడపటంలో అవగాహనలేకపోవటంతో చేస్తున్న ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు మృత్యువాత పడుతున్నాయి. వారి తప్పిదం లేకున్నా అనవసరంగా కొందరు బలవుతున్నారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పలువురి మరణాలకు కారణమవుతున్నారు. ఇతరుల వాహనాలు తీసుకెళ్లి కొందరు ప్రమాదాలకు కారణమవుతున్నారు. ముఖ్యంగా తప్పతాగి వాహనాలు నడుపుతూ పలు ప్రమాదాలకు కారణమవుతున్న వారు కూడా ఎక్కువమంది ఉన్నారు. ఇటువంటి అన్ని విషయాలను పరిగణలోకి తీసుకుని అటు మోటారువాహన అధికారులతోపాటు, ఇటు పోలీసులు కూడా దీనిపై దృష్టిసారించారు.

ప్రథమంగా అవగాహన....

వాహనచోదకులకు ముందుగా రోడ్డుపై వెళ్లేటప్పుడు పాటించాల్సిన నిబంధనలు, ట్రాఫిక్‌రూల్స్‌పై ఎక్కువ మందికి అవగాహన లేని విషయాన్ని గుర్తించిన పోలీసులు మొదట వారికి అవగాహన కల్పించే చర్యలకు పూనుకున్నారు. ప్రమాదాలు జరిగిన తరువాత బాధపడేకన్నా ముందుగానే జాగ్రత్త పడండి అంటూ, ట్రాఫిక్‌రూల్స్ పాటించండి- క్షేమంగా గమ్యం చేరండి అనే నినాదంతో పోలీసులు కరపత్రాన్ని తయారుచేసి ప్రజలకు పంపిణీ చేస్తున్నారు. వాహనాలు నడిపే సమయంలో రోడ్డుపై ఉన్న గుర్తులను గుర్తించడం, నిబంధనలు అతిక్రమిస్తే జరిగే పరిణామాలు వివరిస్తూ కరపత్రాన్ని ముద్రించారు. స్టిక్కర్లు, ఫ్లెక్సీల ద్వారా కూడా ప్రచారం నిర్వహిస్తున్నారు.

వాహనాదారులనుంచి ప్రమాణపత్రం....

పోలీసుల చర్యల్లో భాగంగా రెండవదిగా వాహనాదారుల నుంచి పోలీసులు ప్రమాణపత్రాలు తీసుకోవాలనే ఆలోచన చేస్తున్నారు. ఈ ప్రమాణ పత్రాల్లో వాహనదారులు తాము తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని, ఎటువంటి ప్రమాదాలు జరిగినా తమదే బాధ్యత అని, అతివేగంతో వాహనాలు నడపకుండా నెమ్మదిగా వెళతామని, బాధ్యతగా వ్యవహరిస్తాం అనే ప్రమాణాలతో కూడిన పత్రాన్ని వాహనచోదకుల నుంచి పోలీసులు తీసుకోనున్నారు. ఇతరులకు వాహనాలు ఇవ్వబోమని కూడా వాహనయజమానుల నుంచి కూడా అంగీకారపత్రాలు తీసుకుంటారు.

చివరిగా జరిమానాలు, శిక్షలు....

ఇన్ని ప్రయత్నాలు జరిపినా మార్పురాని వారిపై చివరిగా ఇక కఠినమైన నిర్ణయాలు తప్పవని పోలీసులు చెబుతున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడేవారిపై కేసులు నమోదు చేయటం, మైనర్లు వాహనాలు నడుపుతూ దొరికితే వారిపై కేసులుతోపాటు వారికి వాహనం ఇచ్చిన యజమానిపై కూడా కేసు నమోదు చేస్తారు.ఉద్దేశపూర్వకంగా కాకున్నా యాదృచ్ఛికంగా ప్రమాదానికి కారణమైన వ్యక్తులపై గతంలో 304(ఎ)సెక్షన్ కింద కేసు నమోదుచేసి స్టేషన్ బెయిల్‌పై వారిని బయటకు పంపేవారు. కాని ఇప్పుడు ఈ సెక్షన్‌లో మార్పులు తీసుకువచ్చి 304(ఎ)లో క్లాజ్2గా నమోదు చేస్తున్నారు. దీనివల్ల బెయిల్ రాకపోవటంతో పాటు వాహనం నడిపిన వ్యక్తి, వాహన యజమాని ఇద్దరికి కూడా జైలుశిక్ష పడనుంది.

క్షేమంగా వెళ్లాలన్నదే ధ్యేయం...



వాహనదారులు రోడ్డుపైకి వచ్చి క్షేమంగా తిరిగి ఇంటికి చేరాలనేది మాధ్యేయం. అందుకోసమే ఎస్పీ, మేము హెల్మెట్‌లతో బైక్‌లు నడుపుతున్నాం. ప్రజల్లో మొదట అవగాహన రావాలి. తరువాత వారిలో ఎవరు నిబంధనలు అతిక్రమించినా మేము జరిమానాలు విధించటం కన్నా నేరుగా కోర్టుకు హాజరుపరచడంపైనే దృష్టిసారిస్తాం. ఈ దిశగా సబ్‌డివిజన్ పరిధిలోని అన్ని స్టేషన్‌ల ఎస్సైలకు సూచనలు ఇచ్చాం. నిబంధనలు అతిక్రమించకండి, ప్రమాదాల బారినపడకండి.

● ఎన్.వి.రామాంజనేయులు, డీఎస్పీ, మార్కాపురం

మహిళను హత్య చేసి.. చేతులు కట్టి గోతంలో కుక్కి..

● చక్రాయపాలెం సమీపంలోని బ్రిడ్జి కింద మృతదేహం
● 20 రోజుల క్రితం జరిగి ఉంటుందని అంచనా



మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ హైమారావు, ఎస్సై సుబ్బరాజు



గోతంలో మహిళ అస్తిపంజరం

అద్దంకి: ఓ మహిళను హత్య చేసి... చేతులను తాళ్ళతో కట్టి వేసి.... గోతంలో కుక్కి .... అద్దంకి మండలంలోని చక్రాయపాలెం సమీపంలో భవనాసి చెరువుపై ఉన్న బ్రిడ్జి దిగువ భాగాన పడేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. సుమారు 20 రోజుల క్రితం ఈ సంఘటన జరిగి ఉ ంటుందని పోలీస్ అధికారులు భావిస్తున్నారు. గొర్రెల కాపరులు బ్రిడ్జి కింద భాగాన రాత్రి సమయంలో గొర్రెల మందలను నిలుపుకునేందుకు సోమవారం ఉదయం కంచె వేసుకునేందుకు వెళ్లగా దుర్వాసన రావటంతో పరిశీలించి పోలీసులకు సమాచారం అందించారు. సిఐ హైమారావు, ఎస్సై సుబ్బరాజు లు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. గోతంలో కట్టివేసి ఉం డగా తొలుత జంతు కళేబరం అయి ఉండవచ్చని భావించారు. గోతాన్ని కోసి చూడగా మహిళ మృతదేహంగా నిర్ధాణకు వచ్చారు. చీర,గాజులు మా త్రమే గుర్తు పట్టే విధంగా ఉన్నాయి. మిగిలిన శరీర భాగాలు కుళ్ళి పోయి ఉన్నాయి. మృతదేహాన్ని గోతంలో కట్టి పడవేసి ఉండటంతో అస్థిపంజరం కూడా వంగి పోయి ఉంది. రెండు చేతులు కట్టి పడవేసి ఉన్నాయి. దీనిని బట్టి మహిళను హత్య చేసి గోతంలో వేసుకొని వాహనంలో తీసుకు వచ్చి పడవేసి ఉండవచ్చని భావిస్తున్నారు. భవనాసి చెరువుపై నామ్ రోడ్డు కోసం రెండు బ్రిడ్జిలు ఏర్పాటు చేయగా, ఆ రెండు బ్రిడ్జిల మధ్యలో మృతదేహంతో ఉన్న మూటను పడవేసి ఉంటారని భావిస్తున్నారు. సుమారు 20 రోజుల క్రితం చనిపోయి ఉండటంతో మృతురాలి వయస్సు కూడా గుర్తు పట్టే వీలు లేకుండా ఉంది. మహిళ అస్తిపంజరాన్ని దర్శి డీఎస్పీ విఎస్ రాంబాబు సోమవారం సాయంత్రం పరిశీలించారు. ఇతర పోలీస్ స్టేషన్ లలో అదృశ్యమైన మహిళల జాబితా తీసుకొని పరిశీలించి వారి బంధువులకు సమాచారం అందజేస్తామని డీఎస్పీ తెలిపారు. సీఐ హైమారావు, ఎస్ఐ సుబ్బరాజు, వీఆర్వో సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



వివరాలను వెల్లడిస్తున్న వన్‌టౌన్ ఎస్సై విజయ్ కుమార్, వెనుక నిందితులు

గొలుసు దొంగలు అరెస్టు- రిమాండ్

● 15 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం

చీరాల : చీరాల వన్‌టౌన్ ఎస్సై విజయ్‌కుమార్ సిబ్బందితో సోమవారం స్థానిక రైల్వే స్టేషన్ వద్ద గొలుసు దొంగలు ఇరువురిని అరెస్టు చేశారు. ఎస్సై విజయకుమార్ కేసుకు సంబంధించిన వివరాలు తెలిపారు. స్థానిక నల్లగాంధీబొమ్మ సమీపంలో కళ్యాణమండపం వద్ద ఈ నెల 21వ తేది ఓ మహిళ మెడలో గొలుసుకును పేరాలకు చెందిన సంతోష్‌కుమార్ అలియాస్ సంతోష్, బుర్లవారిపాలెంకు చెందిన భవానీప్రసాద్‌లు అపహరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. దర్యాప్తులో నిందితులు చీరాల రైల్వే స్టేషన్ వద్ద ఉన్నారన్న సమారంతో వారివురిని అదుపులోకి తీసుకుని మధ్యవర్తుల సమక్షంలో వారి నుండి 15 గ్రాములు బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టుకు హాజరు పరచగా న్యాయమూర్తి వారికి రిమాండ్ విధించారు.

కారులో మంటలు - తప్పిన ప్రమాదం



మంటలపై నీరు పోస్తున్న స్థానికులు

అద్దంకిటౌన్ : కారులో మంటలు రావడంతో స్థానికులు గమనించి ఆర్పివేసిన సంఘటన సోమవారం అద్దంకి పట్టణంలోని రామ్ నగర్ సమీపంలో జరిగింది. జిల్లాలోని పామూరుకు చెందిన చంద్రశేఖరరావు హైదరాబాద్‌లో ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. సోమవారం పామూరు నుండి హైదరాబాద్‌కు కారులో తన కుటుంబ సభ్యులతో ప్రయాణిస్తుండగా అద్దంకి నార్కెట్ పల్లి రోడ్డులోని రామాంజనేయ పురం వద్ద ఎదురుగా వచ్చిన ఆటో కారు ఢీకున్నాయి. కారును ఫోర్‌వీల్ ఆటోకు కట్టుకుని ఒంగోలుకు తరలిస్తుండగా అద్దంకి రామ్‌నగర్ సమీపంలో కారు ముందుభాగం ఉండి ఒక్కసారిగా మంటలు వచ్చాయి. కారులో ఉన్న కుటుంబ సభ్యులు అందరు వెంటనే దిగి తమ సామాన్లు బయట పెట్టారు. రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్న ట్యాంక్ నుండి వాటర్ తెచ్చి స్థానికులు మంటలు ఆర్పివేశారు.



లక్ష్మి మృతదేహం

విద్యుదాఘాతంతో గర్భిణి మృతి

ఒంగోలు క్రైం : విద్యుదాఘాతంతో ఐదునెలల గర్భిణి మృతి చెందింది. ఈ సంఘటన ఒంగోలు కబాడీ పాలెం చర్చి కొంపౌండ్ వద్ద జరిగింది. ఈ ప్రమాదంలో ఒ.లక్ష్మి(22) మృత్యువాత పడింది. పెయింటర్‌గా పనిచేసే వరప్రసాద్‌కు లక్ష్మితో రెండేళ్ళ క్రితం వివాహమైంది. ఆమె ప్రస్తుతం ఐదు నెలల గర్భవతి. ఇంటివద్ద దుస్తులు ఆరేస్తుండగా తీగకు కరెంటువైరు తగిలి విద్యుత్ సరఫరా జరిగింది. దీంతో లక్ష్మి ఒక్కసారిగా షాక్‌కుగురై అక్కడికక్కడే మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించారు.

రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య

ఒంగోలు క్రైం : రైలుకింద పడి యువకుడు ఆత్మహత్మకు పాల్పడ్డాడు. ఈ సంఘటన ఒంగోలు సమీపంలో రైల్వేట్రాక్‌పై సోమవారం జరిగింది. సుమారు 28 సంవత్సరాల యువకుడు రెలు పట్టాలపై తలపెట్టి ఆత్మహత్యకు పాల్పడపడగా తల తెగి పక్కన పడింది. అతని వద్ద కనిగిరి డిపోకు చెందిన ఆర్టీసి బస్సులో పెదారికట్ల నుంచి ఒంగోలు వచ్చినట్లు టిక్కెట్ లభించింది. ఈమేరకు రైల్వే హెడ్‌కానిస్టేబుల్ ఎం.జె. కిషోర్‌బాబు కేసున మోదు చేశారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ఒంగోలు క్రైం : ఒంగోలు అరవై అడుగుల రోడ్డులో మద్యదుకాణం సమీపంలో సోమవారం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. సుమారు 35 ఏళ్ళ వయస్సుగల వ్యక్తి స్పృహతప్పి పడిపోవడంతో 108లో రిమ్స్‌కు తరలించారు. అప్పటికే ఆవ్యక్తి మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. తాలూకా ఎస్సై సురేష్ కేసు చేశారు.

యువకులకు వెల్డింగ్‌లో శిక్షణ

కొమరోలు : ఆంధ్రప్రదేశ్ స్కిల్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 18 సంవత్సరాలు నిండిన యువకులకు వెల్డింగ్‌లో ఒక రోజు శిక్షణ ఇవ్వనున్నట్లు సూపర్‌వైజర్ శశికుమార్‌రెడ్డి తెలిపారు. శిక్షణ పూర్తయిన వారికి సర్టిఫికెట్ ఇస్తామని, రూ. 500 నగదును బ్యాంకు ఖాతాలో జమ చేస్తామన్నారు. వివరాలకు 9849666616, 7396002999 నెంబర్లలో సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పంచాయతీలు 14..
కార్యదర్శులు ముగ్గురే

- ఇన్‌చార్జిలతోనే పాలన
- నిత్యం మూతపడుతున్న కార్యాలయాలు
- పరిష్కారం కాని సమస్యలు

కొమరోలు : మండలంలో పంచాయతీ కార్యదర్శుల కొరత తీవ్రంగా వేధిస్తుంది. ఒక్కో కార్యదర్శికి మూడు, నాలుగు పంచాయతీలను అప్పగించడం, వారు ఏ సమయంలో ఎక్కడ ఉంటున్నారో తెలియక ప్రజలు ఇబ్బందులు పడటం.. ఈ తంతు కొన్నేళ్లుగా సాగుతోంది. ఇప్పటికే కార్యదర్శుల కొరతతో పంచాయతీ కార్యాలయాలు తెరుచుకోవడం లేదు. మండలంలో 14 గ్రామపంచాయతీలు ఉండగా ప్రస్తుతం ముగ్గురు కార్యదర్శులు మాత్రమే పని చేస్తున్నారు. ఒక్కొక్కరు మూడు నాలుగు పంచాయతీల బాధ్యత తీసుకోవడంతో వారికి పనిభారం ఎక్కువైంది. ముగ్గురు కార్యదర్శులతో సంబంధిత అధికారులు పాలనను గాడిలో పెట్టడానికి ప్రయత్నిస్తూ విఫలమవుతున్నారు.

కార్యదర్శులు రోజూ పంచాయతీ కార్యాలయం తెరచి గ్రామస్థులకు అందుబాటులో ఉండాలి. ప్రస్తుతం అంతా ఇన్‌చార్జులే కావడంతో కార్యాలయానికి వెళ్లడం కుదరడం లేదు. సామాజిక పింఛన్ల పంపిణీ, ప్రభుత్వ సర్వేలు, గ్రామసభలు నిర్వహించాలంటే కార్యదర్శులకు ఇబ్బందులు తప్పడం లేదు. క్లర్క్‌లు, అటెండర్లు లేకపోవడంతో అన్ని పనులు వారే చేసుకోవలసి వస్తుంది. వివిధ పనులపై పంచాయతీ కార్యాలయాలకు వస్తున్న ప్రజలకు కార్యదర్శులులేక అవి మూతపడి ఉండడంతో నిరాశగా వెనుదిరుగుతున్నారు. అన్ని పంచాయతీలకు కార్యదర్శులను నియమించి, వారిని కార్యాలయాల్లో అందుబాటులో ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.



కొమరోలు గ్రామ పంచాయతీ కార్యాలయం

నేటి నుంచి పుణ్యక్షేత్రాల యాత్రలు

రాచర్ల : పుణ్యక్షేత్రాల యాత్రలు మంగళవారం స్థానిక రాముల వారి ఆలయం ప్రారంభమవుతాయని మండల జన్మభూమి కమిటీ సభ్యుడు సూరా పాండురంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని మొత్తం 180 మంది భక్తులు యాత్రలో పాల్గొంటారని, నాలుగు రోజుల పాటు మహానంది, శ్రీశైలం, త్రిపురాంతకం, ఒంటిమిట్ట, శ్రీకాళహస్తి, తిరుపతి వంటి పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారని వివరించారు. ప్రయాణంలో భక్తులకు అన్ని వసతులు ఉచితంగా కల్పించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, ఎంపీపీ రెడ్డి కాశిరెడ్డి యాత్రను ప్రారంభిస్తారన్నారు.

రాజుపాలెం కేజీబీవీకి రూ. 4.25 లక్షలు

కొమరోలు : మండలంలోని రాజుపాలెంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో తాగునీటి సమస్యను తీర్చేందుకు రూ. 4.25 లక్షలు మంజూరయ్యాయి. పాఠశాలలో కొన్ని నెలలు విద్యార్థులు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులను సంబంధిత అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించి ఆయన భూగర్భజల వనరుల నిధుల నుంచి రూ. 4.25 లక్షల మంజూరు చేసినట్టు సర్వశిక్ష అభియాన్ ఏఈ జి.రాంభూపాల్‌రెడ్డి తెలిపారు. ఈ నిధులతో నూతనంగా ఒక బోరు, 500 లీటర్ల ఆర్‌వో ప్లాంటును ఏర్పాటు చేస్తామని వివరించారు.

హెచ్ఎంకు సన్మానం

నాగులవరం (బేస్తవారపేట): అర్ధవీడు మండలం నాగులవరం జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు మునగాల చంద్రశేఖర్ రెడ్డి మార్కాపురం జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్‌కు బదిలీ అవుతున్న సందర్భంగా సోమవారం నాగులవరం హైస్కూల్‌లో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆయనను సన్మానించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ రవికుమార్‌యాదవ్ మాట్లాడుతూ మునగాల చంద్రశేఖరరెడ్డి క్రమశిక్షణకు మారుపేరని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


బీజేపీ నాయకులకు వినతి పత్రం అందజేస్తున్న రైతులు

ప్రీమియం గడువును పెంచాలి

గిద్దలూరు : ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద పంటలకు చెల్లించే ప్రీమియం గడువును పెంచాలని రైతులు సోమవారం బీజేపీ నాయకులకు కలిసి, వినతిపత్రం అందజేశారు. ప్రీమియం గడువు జూలై 31వ తేదీ కాగా మీ సేవా సెంటర్లలో కంప్యూటర్లు మొరాయించడం, డీడీలు కట్టేందుకు వెళ్లగా బ్యాంకుల్లో చాంతాడంత క్యూలు ఉండటం వల్ల ప్రీమియం చెల్లించడం సాధ్యపడలేదని వివరించారు. వర్షాలు లేక చాలా మంది రైతులు పంటలు సాగుచేయలేదని, అనావృష్టితో ప్రీమియంకు కూడా అప్పులు చేస్తున్నామని, తదితర కారణాల వల్ల గడువును మరో 20 రోజులు పొడిగించాలని కోరారు. స్పందించిన బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు కేవీ చంద్రమోహన్ బీమాపై సరైన ప్రచారం, రైతులకు అవగాహన లేక ఎక్కువ మంది ప్రీమియం చెల్లించలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర పెద్దలు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రీమియం గడువు పెంచే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు.

ఒకే టీకాతో రెండు వ్యాధులు దూరం

రాచర్ల : ఒకే టీకాతో చిన్నారులకు రెండు వ్యాధులను దూరం చేయవచ్చని అనుమలవీడు ప్రభుత్వ వైద్యాధికారి ఎ.రవీంద్రకుమార్ అన్నారు. మండలంలోని అనుమలవీడు గ్రామంలో సోమవారం తట్టు, రూబెల్లాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 నుంచి 15 సంవత్సరాలలోపు ఉన్న వారందరికీ ఈ వ్యాక్సిన్ వేయాలన్నారు. మండలంలో 4,300 మందికి మంగళవారం టీకాలు వేయనున్నట్టు చెప్పారు. ముందుగా పాఠశాలలు, హాస్టళ్లలో ఈ కార్యక్రమం చేపట్టిన అనంతరం గ్రామాల్లో వైద్యసిబ్బంది యూనిట్‌గా తీసుకుని వ్యాక్సిన్ వేస్తారని వివరించారు. ఈ వ్యాక్సిన్ వల్ల అంగవైకల్యం, మెదడువాపు తదితర వ్యాధులు రా కుండా ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.అ రుణాదేవి, జడ్పీటీసీ సభ్యుడు బద్దిటి నాగరత్నం, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ పాలుగుళ్ళ పుల్లారెడ్డి, కమిటీ మెంబర్ చింతగుంట్ల ఇబ్రహీం, ఏఎన్ఎంలు, హెల్త్ విజిట్ అధికారులు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

బుడగ జంగాలకు నివేశన స్థలాలు కేటాయించాలి

కంభం : కంభం పట్టణం, కందులాపురం పంచాయతీ పరిధిలో నివశిస్తున్న బుడగ జంగాలు (ఎస్సీ) కుటుంబాలకు నివేశన స్థలాలు కేటాయించాలని బీఎస్పీ నియోజక కన్వీనర్ పానుగంటి సతీష్ సోమవారం తహసీల్దార్ ఉషారాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుడగ జంగాలు కందులాపురం పంచాయతీలోని రావిపాడు రోడ్డుకు వెళ్లే పొలాల్లో గుడిసెలు వేసుకొని కాలం వెల్లదీస్తున్నారని, యాచక వృత్తి, ప్లాస్టిక్ బిందెలు అమ్మడం, గృహాల్లో పాచిపనులే వారి జీవనాధారమని వివరించారు. వీరి దుస్థితిని చూసి అధికారులు రేషన్, ఆధార్‌కార్డులు మంజూరుచేశారని, కానీ నివేశన స్థలాలు ఇవ్వలేదని పేర్కొన్నారు. వారికి స్థలాలు కేటాయించి ఆదుకోవాలని కోరారు.

నేత్రదానం

గిద్దలూరు : పట్టణంలోని బొగ్గరపు సత్యనారాయణ (63) సోమవారం మృతిచెందారు. అతని కుటుంబీకులకు నేత్రదాన ఆవశ్యకతను భవనాశి వెంకటరమణ, తుమ్మలపెంట సత్యనారాయణ, మూ ప్పూరి చంటి, వాడకట్టు రంగసత్యనారాయణ వివరించారు. దీంతో వారు సత్యనారాయణ నేత్రాలను దానం చేసేందుకు అంగీకరించారు. నంద్యాల శాంతిరాం ఆసుపత్రి సిబ్బంది నిపిలిపించి నేత్రాలను సేకరింపజేశారు. కుమారుడు రమేషబాబు, కోడలు లీలావతి నేత్రాలను ఆసుపత్రి సిబ్బందికి అందజేశారు.

సినిమాలు

గిద్దలూరు

కృష్ణ	- గౌతమ్‌నంద
శ్రీనివాస	- వాసుకి
వెంకటేశ్వర్	- ఫిదా
నటరాజ్	- డిజె

సర్వర్ డౌన్..... సగం కూడా జరగని రిజిస్ట్రేషన్లు

మామూళ్ల నిరాకరణ మూన్నాళ్ల ముచ్చటే...

అద్దంకి: భూమి రిజిస్ట్రేషన్ చార్జీలు ఆగస్టు 1 నుంచి పెరుగుతుండటంతో సోమవారం అద్దంకిలో రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు పెద్ద సంఖ్యలో వచ్చారు. అయితే సర్వర్ సరిగ్గా పనిచేయకపోవటంతో 22 డాక్యు మెంట్లు మాత్రమే నమోదయ్యాయి. మరో 30 నిలిచిపోయినట్లు తెలుస్తుంది. సాధారణంగా అద్దంకిలో ప్రతి రోజు సరాసరిన 15 డాక్యుమెంట్లు జరుగుతుండగా కొద్ది రోజులుగా మాత్రం 20 జరుగుతున్నాయి.


అద్దంకి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద క్రయ విక్రయదారులు

మామూళ్ల నిరాకరణ మూన్నాళ్ల ముచ్చటే...

అద్దంకి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మామూళ్ల నిరాకరణ మున్నాళ్ల ముచ్చట అయింది. జూన్ మొదటి వారంలో ఆంధ్ర జ్యోతిలో అద్దంకి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అవినీతిపై వరుస కథనాలు రావటంతో స్పందించిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎటువంటి మామూళ్లు ఇవ్వాల్సిన పని లేదని ఏకంగా బోర్డు కూడా పెట్టారు. అదే సమయంలో స్టాంప్ రైటర్లను కూడా కార్యాలయంలోకి రానివ్వకుండా చర్యలు చేపట్టారు. స్టాంప్ రైటర్లకు కూడా ఎటువంటి మామూళ్లు ఇవ్వాల్సిన పనిలేదని క్రయ విక్రయదారులకు స్వయంగా సబ్ రిజిస్ట్రారే నొక్కి నొక్కి చెప్పారు. స్టాంపు రైటర్లు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అధికారుల మధ్య జిల్లాస్థాయి అధికారులు సమక్షంలో రాజీ చర్చలు కూడా జరిగాయి. అయినా ఎడ ముఖం పెడ ముఖంగానే ఉన్నా రు. ఇలా సుమారు 20 రోజుల పాటు సాగింది. ఇక అద్దంకి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి రహిత పాలన సాగుతుందని అందరూ భావించారు. పట్టుమని 20 రోజులు కూడా జరగకముందే మాముళ్ళు పర్వం పునః ప్రారంభమైంది. జూలై మొదటి వారం నుండే స్టాంపు రైటర్లు మరలా కార్యాలయంలోకి అడుగు పెట్టి వసూళ్ల పర్వం కొనసాగిస్తూ వాటాలు పంచుకుంటున్నారు.

చీరాలలో భారీగా రిజిస్ట్రేషన్లు

చీరాల : చీరాల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సోమవారం రిజిస్ట్రేషన్లు భారీగా జరిగాయి. సాధారణంగా రోజువారీ జరిగే సంఖ్యతో పోలిస్తే రెట్టింపు కన్నా ఎక్కువగా రిజిస్ట్రేషన్లు ఉన్నాయి. ఆగస్టు 1 నుంచి నూతన రిజిస్ట్రేషన్ ఫీజు అమలులోకి రానుండటంతో చివరి రోజు సోమవారం అవకాశం ఉన్నవారు రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. కొన్ని నెలల వ్యవధి గడువు పెట్టుకుంటూ అగ్రిమెంట్లు రాసుకున్న వారు కూడా ముందస్తుగా రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. రెండు నెలల వ్యవధి ఉన్నా ఇప్పుడు చెల్లించే మొత్తానికి వడ్డీ లెక్క, రిజిస్ట్రేషన్‌కు అదనంగా ఫీజు రూపేణా పడే అదనపు మొత్తాన్ని లెక్కించుకుని ఇప్పుడే రిజిస్ట్రేషన్ చేయించుకున్నామని చెప్పిన వారు ఉన్నారు. ఒకేరోజు ఎక్కువ డాక్యుమెంట్లు రావటంతో డాక్యుమెంట్ రైటర్లకు డిమాండ్ ఏర్పడింది. ఖాతాగా లావాదేవీలు జరిపే వారి నుంచి తమ రుసుం ఎప్పటి మాదిరిగా తీసుకున్నప్పటికీ, కొత్త వారి నుంచి మాత్రం అదనపు మొత్తం వసూలు చేశారు. రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లకు ఎక్కువమంది హాజరుకావటంతో రద్దీ ఏర్పడింది.


చీరాల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద రద్దీ

ఇంటర్ విద్యార్థిని అదృశ్యం...

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన తల్లి

వేటపాలెం: నాయినపల్లికి చెందిన ఇంటర్ విద్యార్థిని ఐదురోజుల నుంచి కనిపించడం లేదని తల్లి సోమవారం పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేసింది. తన కుమార్తె వేటపాలెం బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నట్లు తెలిపింది. ఈనెల 27వ తేదీన కాలేజీకని వెళ్లి మధ్యాహ్నం బోజనానికి ఇంటికి తిరిగి రాలేదని, కాలేజీ వద్దకు వెళ్లి ఉపాధ్యాయులను అడగ్గా ఉదయం అసలు కాలేజీకి రాలేదని తెలిపారన్నారు. కుమార్తె స్నేహితులను, ఇతర ప్రాంతాల్లోని తమ బంధువుల వద్ద వెతికినా జాడ తెలియక పోవడంతో స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. ఎస్సై ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పెరగనున్న భూమి రిజిస్ట్రేషన్ విలువ

అద్దంకి: భూములకు సంబంధించి రిజిస్ట్రేషన్ విలువలు మంగళవారం నుండి పెరగనున్నట్లు అద్దంకి సబ్‌రిజిష్ట్రార్ రాజశేఖర్ తెలిపారు. వ్యవసాయ భూములకు సంబంధించి 25 శాతం, స్థలాలకు సంబంధించి 20 శాతం మేర భూమి రిజిస్ట్రేషన్ విలువలు పెరుగుతాయన్నారు. ఈ నేపథ్యంలో వారం రోజులుగా అద్దంకి సబ్‌రిజస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌ల సంఖ్య పెరిగాయన్నారు. గతంలో రోజుకు సరాసరిన 2 నుంచి 3 లక్షల ఆదాయం వస్తుండగా ప్రస్తుతం రూ.4 లక్షలు ఆదాయం వచ్చిందన్నారు. అద్దంకి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వార్షిక టార్గెట్ రూ.9.70 కోట్లు కాగా ఇప్పటికే 60 శాతం మేర లక్ష్యాన్ని సాధించడం జరిగిందన్నారు.

గోపాలపురంలో స్త్రీ నిధి రుణాలపై విచారణ

అద్దంకి: మండలంలోని గోపాలపురంలోస్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇచ్చిన స్త్రీ నిధి రుణాలు, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దుర్వినియోగమైనట్లు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో సోమవారం స్త్రీ నిధి ఏజీఎం ధర్మేంద్ర, మేనేజర్లు కామాక్షయ్య, నాగబాబు, సీసీ వెంకయ్యలు విచారణ చేపట్టారు. పలు గ్రూపుల సభ్యులను విచారించారు. అయితే సభ్యులు అత్యధిక శాతం అందుబాటులో లేకపోవడంతో మరో రెండురోజుల్లో పూర్తిస్థాయిలో లోతుగా విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు. విచారణలో సభ్యులు చెప్పిన విషయాలను స్టేట్‌మెంట్‌గా నమోదు చేయడం జరిగిందన్నారు.

రికార్డు అసిస్టెంట్‌కు సన్మానం

శింగరకొండ(అద్దంకి రూరల్): గత 26 సంవత్సరాలుగా కళాశాలలో రికార్డ్ అసిస్టెంట్‌గా పనిచేసిన నాగేంద్ర మనోహర్ సేవలు అభినందనీయమని కేఆర్‌కే కళాశాల ప్రిన్సిపాల్ డి.వర ప్రసాదరావు అన్నారు. సోమవారం కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో రికార్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న నాగేంద్రమనోహర్ ఉద్యోగ విరమణ కార్యక్రమం కళాశాల ఆవరణలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పలువురు మనోహర్ సేవలను కొనియాడారు. అనంతరం మనోహర్ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షురాలు నర్రా శ్రీలక్ష్మి, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎ.శ్రీనివాసరావు, అధ్యాపకులు హరిబాబు, విద్యార్థు, కళాశాల సిబ్బంది, మనోహర్ కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

పక్కాగృహాలకు దరఖాస్తు చేసుకోవాలి

మేదరమెట్ల: కొరిశపాడు మండలంలోని అన్ని గ్రామాల్లో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద ఇళ్లు మంజూరు కోసం అధికారులను కలసి దరఖాస్తు చేసుకోవచ్చని తహసీల్దార్ నయీమ్ అహ్మద్ తెలిపారు. పమిడిపాడులో సోమవారం ఆయన ఎన్టీఆర్ గృహానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో పక్కా గృహాలు లేనివారు 4,360 మంది ఉన్నారన్నారు. గ్రామాల వారీగా తాను, ఎంపీడీవో, పంచాయతీ కార్యాలయాల్లో నిర్ణయించిన తేదీలలో అందుబాటులో ఉండి ఇళ్ల నిర్మాణాలను పరిశీలన చేస్తామని తెలిపారు. స్థలం ఉండి ఇళ్లు నిర్మాణం అవసరమైన వారు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. సోమవారం పమిడిపాడులో సర్పంచ్ రావి శ్రీధర్ అధ్యక్షతన పక్కా గృహాలు లేని గ్రామస్తులతో మాట్లాడి నివేదిక తయారు చేసినట్లు తెలిపారు. రాచపూడిలో ఇదే కార్యక్రమం జరిగినట్లు తెలిపారు. మంగళవారం కుర్రవానిపాలెం, రావినూతల గ్రామాల్లో, బుధవారం యర్రబాలెం, మేదరమెట్ల గ్రామాల్లో, గురువారం పి.గుడిపాడు, బొడ్డువానిపాలెం గ్రామాల్లో శుక్రవారం బొల్లవరప్పాడు, ప్రాసంగులపాడు గ్రామాల్లో శనివారం తిమ్మన్నపాలెం, దైవాలరావూరు, 7న అనమనమూరు, తమ్మవరం, 8న కొరిశపాడు గ్రామాల్లో అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు.

తల్లిదండ్రులు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి

అద్దంకి టౌన్ : మండలంలో 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్స్ వేయించుకునేలా చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని వైద్యాధికారి డాక్టర్ జయచంద్ర అన్నారు. సోమవారం అద్దంకి పట్టణంలో మోదేపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జయచంద్ర మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 8 వరకు వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. మండలంలోని 76 పాఠశాలలో 16 వేల మందికి వ్యాక్సిన్ ఇవ్వనున్నాట్లు తెలిపారు. దాని కోసం 20 మంది ఏఎన్ఎంలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి నీలం రామకోటేశ్వరరావు, సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

ఏల్చూరు గ్రామ ఉపసర్పంచ్‌పై ఫిర్యాదు

సంతమాగులూరు: ఏల్చూరు గ్రామ ఉప సర్పంచ్ ఉవులూరి వెంకటరెడ్డి సక్రమంగా విధులు నిర్వహించడం లేదని సోమవారం వార్డు మెంబర్లు డీపీవోకు లిఖితపూర్వంగా ఫిర్యాదు చేశారు. గ్రామంలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని, ప్రస్తుతం ఉన్న ఉప సర్పంచ్ పట్టించుకోకపోవడం వలన ఇబ్బందిగా ఉందని పేర్కొన్నారు. ఉప సర్పంచ్‌ను తొలగించి మరొక వ్యక్తిని ఎన్నుకునే అవకాశం కల్పించాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో వార్డు మెంబర్లు సింగంశెట్టి మాధవి, షేక్ నాగూర్‌వలి, ఆర్.శ్రీను, వల్లూరి రమాదేవి, జాన్సీ, ఏ, అంజమ్మ, జాన్, కె.కోటిరత్నం, భాగ్యరాజ్ తదితరులు ఉన్నారు.

రైతు పొలంలో మట్టి కట్ట వేశారు!

నీరు చెట్టు కింద అధికారుల నిర్వాకం ● పొలం నష్టపోయానంటూ రైతు ఆందోళన

అద్దంకి: మండలంలోని కుంకుబాడు సమీపంలో బండేరుపు వాగులో నీరు-చెట్టు పథకం ద్వారా పూడికతీత పనులు చేపట్టగా వాగు ప్రాంతంతో పాటు తన సొంత పొలం కూడా కలిపి పనులు చేశారని పొలం యజమానురాలు అంజమ్మ కుమారుడు రామిశెట్టి శ్రీనివాసరావు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాగులో నీరు-చెట్టు పథకం ద్వారా పూడిక తీత పనులు చేసేందుకు సర్వే చేయించారని, తనకు వచ్చిన పొలంలో కూడా తవ్వి కట్టకు మట్టి పోయటంతో తన సొంత పొలం నష్టపోయానని రైతు వాపోతున్నాడు. సర్వే చేసిన వెంటనే హద్దులు కూడా ఏర్పాటు చేశారని, ఈ విషయాన్ని అధికారులకు ఫిర్యాదు చేయటంతో అప్పట్లో పనులు నిలిపి వేశారన్నారు. అయితే ఆదివారం తన కుటుంబ సభ్యులతో గుంటిగంగ వెళ్లిన సమయంలో తన పొలంలో గట్టు వేయించారన్నారు. తమకు ఉన్నదే 55 సెంట్లు స్థలం కాగా మట్టికట్ట పోయటంతో సుమారు 10 సెంట్ల పొలం నష్టపోవటం జరిగిందన్నారు. అధికారులు స్పందించి తమ పొలంలో చేపట్టిన మట్టి పూడికతో పాటు మట్టి పోసిన కట్టను తొలగించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.


రైతు పొలంలో వేసిన నీరు-చెట్టు పూడిక మట్టి కట్ట



సొంత పొలంలో మట్టి తవ్వి పోశారు

రామిశెట్టి శ్రీనివాసరావు, రైతు, కుంకుపాడు

బండేరుపు వాగులో నీరు-చెట్టు ద్వారా పనులు చేసేందుకు సర్వే చేయించారు. సర్వే ప్రకారం హద్దులు నిర్ణయించినప్పటికీ వాటిని పట్టించుకోకుండా సొంత పొలంలో పూడికతీత చేపట్టి కట్ట వేశారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతాను.

ఐటీడీఏలో వైద్యాధికారుల మధ్య రగడ

డాక్టర్ శ్రీనివాసరావుపై ఫిర్యాదు

అవినీతికి పాల్పడినట్టు డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో లక్ష్మానాయక్ ఆరోపణ

విచారణ చేపట్టిన కర్నూలు జేసీ-2

ఎర్రగొండపాలెం రూరల్ : ఐటీడీఏలో ఇద్దరు వైద్యాధికారుల మధ్య వివాదం రగిలింది. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడంతో కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్-2 రంగస్వామి విచారణ ప్రారంభించారు.

రాష్ట్ర విభజన తరువాత కర్నూలు, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు ఐటీడీఏ పరిమితమైంది. శ్రీశైలం ఐటీడీఏ పరిధిలో గతంలో ఎర్రగొండపాలెం వైద్యశాలలో పనిచేసే డాక్టర్ ఎం.శ్రీనివాసరావును ఐటీడీఏ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వోగా డిప్యుటేషన్‌పై నియమించారు. ఆ తరువాత తిరిగి ఎం.శ్రీనివాసరావు దోర్నాల వైద్యశాలకు బదిలీ అయ్యారు. అయితే 2016 నుంచి ఆయన స్థానంలో డాక్టర్ లక్ష్మానాయక్‌ను డిప్యూటీ డీఎంహెచ్‌వోగా నియమించారు. అప్పటి ఉంచి ఆయనే విధుల్లో కొనసాగుతున్నారు. డ్రాయింగ్ అథారిటీగా మాత్రం (డీడీవోగా) శ్రీనివాసరావు ఉన్నారు.

కానీ శ్రీనివాసరావు తనకు చార్జ్ అప్పగించనందున ఏడాది కాలంగా జీతం తీసుకోలేకపోతున్నానని డాక్టర్ లక్ష్మానాయక్ ఆరోపిస్తున్నారు. డాక్టర్ శ్రీనివాసరావుపై పెద్ద చిట్టాతో కూడిన అవినీతి ఆరోపణల ఫిర్యాదును కర్నూలు, ప్రకాశం, గుంటూరు జిల్లాలకు చెందిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు, రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్‌కు లిఖితపూర్వకంగా అందజేశారు. లక్ష్మానాయక్ చేసిన ఆరోపణల్లో ప్రధానంగా డాక్టర్ శ్రీనివాసరావు చెంచుల ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా త్రిపురాంతకంలో సొంత క్లినిక్ నడుపుకుంటున్నాడని ఫిర్యాదు. డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వోగా ఉండి కర్నూలు, గుంటూరు, ప్రకాశం జిల్లాల పరిధిలోని చెంచుగూడేల్లో పర్యటించి వైద్యసేవలు అందిస్తున్నట్లు, నెలకు రూ. 24 వేలు వాహన ఖర్చు స్వాహా చేశాడని, ఏప్రిల్ 2016 నుంచి ఇప్పటివరకు తప్పుడు సమాచారంతో ఏపీ 05టివి 1290 నెంబరుగల ప్రైవేటు కారును తన విధులకు వినియోగించినట్లు చూపి లక్షలాది రూపాయలు కాజేసినట్టు లక్ష్మానాయక్ ఫిర్యాదులో పేర్కొన్నాడు.

ఆయన ఎక్కడ, ఎప్పుడు తిరిగింది రికార్డులు, మూడు జిల్లాల పరిధిలో టోల్‌గేట్‌ల వివరాలు, లాగ్‌బుక్‌లను పరిశీలించి అతనిపై చర్యలు తీసుకోవాలని కోరాడు. ఈయనకు మద్దతుగా అప్పటి ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాసరావు ఉన్నారని, ఇద్దరూ కలిసి చెంచులకోసం ప్రభుత్వం ఖర్చు చేస్తున్న లక్షలాది రూపాయలను దోచుకున్నారని ఫిర్యాదు చేశారు. ఇవేకాకుండా దోమతెరల పంపిణీ, చెంచుల సౌకర్యాల కోసం ప్రభుత్వం ఇచ్చిన నిధుల్లో కూడా అక్రమాలకు పాల్పడినట్లు ఆయన ఆరోపిస్తున్నారు. దీనిపై స్పందించిన కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్-2 రంగస్వామి వీరందరికీ నోటీసులు జారీ చేశారు. ఫిర్యాదుదారుడు, ఆరోపణలు ఎదుర్కొంటున్నవారు వారి వద్ద ఉన్న ఆధారాలతో జూలై 7న హాజరుకావాలని నోటీసులు జారీ చేశారు. తనకు వ్యక్తిగత పనులు ఉన్న కారణంగా పీవో హాజరుకాలేకపోతున్నానని మరో రెండు వారాలు గడువు కావాలని కోరడంతో విచారణను వాయిదా వేశారు. కానీ విచారణ అనుకున్న రోజు జరగకపోవటంతో తిరిగి లక్ష్మానాయక్ జేసీని విచారణ జరపాలని కోరారు. తదుపరి విచారణ తేదీని తెలియజేస్తానని జేసీ వారికి తెలిపారు.

విచారణ జరిపితే బట్టబయలు..

నాకు డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వోగా బాధ్యతలు అప్పగించినా సంవత్సర కాలంగా శ్రీనివాసరావు ఎటువంటి రికార్డులు ఇవ్వలేదు. దీంతో ఇప్పటికీ నేనుజీతం తీసుకోలేకపోతున్నాను. నేను చేసిన ఆరోపణలే కాదు పూర్తిస్థాయిలో విచారణ జరిపితే ఎన్నో అక్రమాలు వెలుగులోకి వస్తాయి.

- డాక్టర్ లక్ష్మానాయక్

ఆరోపణల్లో వాస్తవం లేదు..

డిప్యూటీ కాదు డ్రాయింగ్ అథారిటీ కూడా అధికారులు ఆదేశిస్తే ఆయనకే అప్పగిస్తా. జీతం రాకపోవటానికి నేను కారణం కాదు. నాకు అదనపు బాధ్యతలు కావాలని కోరుకోవడంలేదు. ఉద్యోగిగా ఎన్నో అవార్డులు అందుకున్నాను. ఆయన చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదు. వాహనం లేకుండా 3 జిల్లాల పరిధిలో కాలినడకన తిరుగుతానా? అన్నీ త్వరలోనే బయటపడతాయి. అతనిపై కూడా కొన్ని ఆరోపణలపై మూడు విచారణలు జరుగుతున్నాయి.

-డాక్టర్ ఎం.శ్రీనివాసరావు

నేడు పాఠశాలలకు కొత్త టీచర్లు

ఒంగోలు విద్య : జిల్లాలోని అన్నిప్రభుత్వ, జడ్పీ ఉన్నత పాఠశాలకు కొత్త టీచర్లు రానున్నారు. నూతన ఉపాధ్యాయులతో పాఠశాలలు కళకళలాడనున్నాయి. 2009లో బదిలీ అయిన ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా బదిలీ కావాల్సి ఉండడంతో కొత్త పాఠశాలలు కోరుకున్నారు. అన్ని ఉన్నత పాఠశాలల్లో సుమారు 70 నుంచి 80 శాతం మంది ఉపాధ్యాయులకు కొత్త పాఠశాలకు చేరాలి.

2009లో సక్సెస్ పాఠశాలలకు కొత్త పోస్టులు మంజూరు కావడంతో అనేక మందికి కొత్తగా పదోన్నతులు లభించాయి. వీరందరికీ ప్రస్తుతం రెండు సంవత్సరాలు పూర్తి కావడంతో అందరూ బదిలీ అవుతున్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 166 మంది తప్పనిసరిగా బదిలీ కావాల్సి ఉండగా అదనంగా మరో 29 మంది మొత్తం 195 మంది బదిలీ అయ్యారు. జడ్పీ ఉన్నత పాఠశాలల్లో 2078 మంది బదిలీ కావాల్సి ఉండగా అదనంగా మరో 261 మందితో కలిపి మొత్తం 2339 మంది బదిలీ అయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో హెచ్ఎంలు ఆరుగురు, పీఈటీలు ఏడుగురు, స్కూలు అసిస్టెంట్లు తెలుగు 16 మంది, హిందీ 18 మంది, ఇంగ్లీషు 30 మంది, గణితం 23 మంది, వ్యాయామవిద్య 13 మంది, బయోలజికల్ సైన్సు 30, సోషల్ స్టడీస్ 21, ఫిజికల్ సైన్సు 31 , మొత్తం 195 మంది బదిలీ అయ్యారు. జడ్పీ హైస్కూళ్లలో హెచ్ఎంలు 90, పీఈటీలు 92, స్కూలు అసిస్టెంట్లు తెలుగు 118, హిందీ 105, ఇంగ్లీషు 399, గణితం 512, వ్యాయామ విద్య 42, బయోలజికల్ సైన్సు 322, సోషల్ స్టడీస్ 212, ఫిజికల్ సైన్సు 446 మొత్తం 2339 మంది బదిలీ అయ్యారు. వీరితో పాటు గ్రేడ్-2 తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం పండితులు కూడా బదిలీ ఆయ్యారు. వీరందరూ ఆగస్టు 1న కొత్త స్థానాలలో చేరాల్సి ఉంది.

బదిలీ ఉత్తర్వులు ఇలా

బదిలీ అయిన ఉపాధ్యాయులందరూ సోమవారం వెబ్‌సైట్ నుంచి బదిలీ ఉత్తర్వులు డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఈ నెల 30 తేది వరకు బదిలీ అయిన వారు 31 తేదిన ఆయా పాఠశాలల నుంచి రిలీవ్ అయి ఆగస్టు 1న కొత్తపాఠశాలల్లో చేరాలని డీఈవో బి.విజయభాస్కర్ జారీ చేసిన బదిలీ ఉత్తర్వులో పేర్కొన్నారు. 31 తేది బదిలీ అయిన ఉపాధ్యాయులు ఆగస్టు 1న ఉత్తర్వుల డౌన్‌లోడ్ చేసుకొని ఆదేరోజు సాయంత్రం ప్రస్తుతం పనిచేస్తున్న పాఠశాల నుంచి రిలీవ్ అయి ఆగస్టు 2న కొత్త పాఠశాలల్లో చేరాలి. ప్రస్తుత బదిలీ ఉత్తర్వులు సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్న ఎస్ఎల్‌పీ తుది తీర్పునకు లోబడే ఉంటాయి.

కొత్తపాఠశాలల్లో చేరిన ఉపాధ్యాయులకు అక్కడ సరిపడినంత వర్కులోడ్ లేక పోతే వారి సేవలను అవసరమున్న ఇతర పాఠశాలల్లో వినియోగించి ఆయా పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచుతామని డీఈవో తెలిపారు. బదిలీ అయిన సబ్జెక్టు టీచర్లలో కనీసం 50 శాతం మంది రెగ్యులర్ ఉపాధ్యాయులు ఉండేలా చూసి మిగిలిన టీచర్లను రిలీవ్ చేయాలని ఆదేశించారు.

ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీలో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు : గిద్దలూరు శాసనసభ్యుడు అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో విజయవాడలో సోమవారం రాత్రి పలువురు సర్పంచ్‌లు టీడీపీలో చేరారు. ఔరంగాబాద్ సర్పంచ్ గుంటిగ శ్రీనివాసులు, గుత్తి సత్యంలను అశోక్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీని బలోపేతం చేసేందుకు పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో లింగాపురం సర్పంచ్ రామసుబ్బారెడ్డి, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టీఆర్ గృహాలను త్వరగా నిర్మించుకోవాలి

● **హౌసింగ్ డీఈ శ్రీనివాస ప్రసాద్**

కొమరోలు : ఎన్‌టీఆర్ గృహాలు మంజూరైన లబ్ధిదారులు త్వరగా నిర్మాణాలు చేపట్టాలని గిద్దలూరు హౌసింగ్ డీఈ పి.శ్రీనివాస ప్రసాద్ పేర్కొన్నారు. ఎన్‌టీఆర్ గృహాలకు లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు సోమవారం నుంచి గ్రామసభల ప్రారంభయ్యాయి. ఇందులో భాగంగా ఇడమకల్లు, ముక్తాపురం గ్రామపంచాయతీల్లో సభలను నిర్వహించి లబ్ధిదారులు పేర్లు చదివారు. ఇటీవల ప్రజాసాధికార సర్వేలో గృహాలు లేనట్టు చెప్పిన అర్హులైన 272 మంది పేర్లను సభలో తెలిపినట్టు డీఈ శ్రీనివాస ప్రసాద్ చెప్పారు. మండలంలో 2016-17 ఆర్థిక సంవత్సరానికి 176 గృహాలు మంజూరయ్యాయని, ప్రస్తుతం నిర్మాణ దశల్లో ఉన్నాయన్నారు. కొంత మంది లబ్ధిదారులు గృహాలను నిర్మించుకోవడం లేదని, ఆలస్యమైతే రద్దు చేస్తామన్నారు. ఒకసారి గృహాలు వెనక్కు తీసుకుంటే మళ్లీ మంజూరు కావన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ దిలీప్‌కుమార్, ఎంపీడీవో నరసయ్య, ఎంఆర్‌ఐ భారతీభాయి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఈ శ్రీనివాస ప్రసాద్



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సైదాపురం గ్రామస్థులు

డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటుచేస్తే ఉద్యమిస్తాం

కంభం : సైదాపురం గ్రామ సమీపాన డంపింగ్ యార్డును ఏర్పాటు చేస్తే ఉద్యమిస్తామని గ్రామస్థులు తహసీల్దార్ ఉషారాణికి స్పష్టంచేశారు. మంగళవారం ఆమెకు వినతి ప్రతం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్ద కేఎల్ రమణారెడ్డి మాట్లాడుతూ కందులాపురం పంచాయతీలో సేకరించిన చెత్తను సైదాపురం గ్రామ సమీపాన కొండ దగ్గర డంపింగ్ చేసేందుకు మీరు అనుమతి ఇచ్చారని, దీని వల్ల చెత్తతోపాటు, కోళ్ల వ్యర్థాలు, జంతు కళేబరాలు అక్కడే పడవేస్తే దుర్వాసనకు తాము ఉండలేమని పేర్కొన్నారు. స్పందించిన తహసీల్దార్ తాను డంపింగ్ యార్డును పరిశీలించి, మారుస్తానని హామీ ఇవ్వడంతో గ్రామస్థులు వెనుదిరిగారు.

రూబెల్లా టీకాలతో పిల్లల్లో వ్యాధులు దూరం

● **బేస్తవారపేట పీహెచ్‌సీ వైద్యాధికారి చంద్రశేఖర్**

బేస్తవారపేట: రూబెల్లా టీకాలు ప్రతి చిన్నారికీ వేస్తే వ్యాధులు దరిచేరవని బేస్తవారపేట వైద్యాధికారి డి.చంద్రశేఖర్ అన్నారు. సోమవారం స్థానిక వైద్యశాలలో వైద్యసిబ్బందికి రూబెల్లా టీకాలపై శిక్షణ, సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుబెల్లా టీకాల వల్ల ప్రధానంగా రెండు రకాల వ్యాధుల నుంచి పిల్లలను రక్షించవచ్చన్నారు. పాఠశాలలు, గ్రామాల్లో వీటిపై అవగాహన కల్పించి, పిల్లలకు తప్పనిసరిగా వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి చంద్రశేఖర్

కరాటేలో విద్యార్థుల ప్రతిభ



కరాటే బెల్ట్‌లు సాధించిన విద్యార్థులు

గిద్దలూరు : పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో మావతేక షిటోరియో కరాటే డో ఇండియా ఆధ్వర్యంలో సోమవారం కరాటే కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఎన్.నరసింహం, షేక్ అబ్దుల్ రజాక్‌లు సీనియర్ గ్రీన్ బెల్ట్‌లు, పి.నజీర్‌ఖాన్, వైవి సాయిదినేషలు జూనియర్ గ్రీన్ బెల్ట్‌లు సాధించారు. కార్యక్రమంలో చీఫ్ ఇన్స్ట్రక్టర్ ఎన్ మోహన్‌రావు, కరాటే మాస్టర్ ఎస్.షాషావలి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం

గిద్దలూరు : లక్ష్మీదేవి అనే గర్భిణికి రఫి అనే జర్నలిస్ట్ ద్వారా, పొదలకొండపల్లికి చెందిన చెన్నయ్యకు మరో జర్నలిస్ట్ కె.పెద్దిరాజు అనే దాతల ద్వారా సోమవారం రక్తదానం చేయించి ఆదుకున్నట్లు యువా కేర్ సేవా సంస్థ అధ్యక్షుడు షేక్ ఆరిఫ్ ఉద్దీన్ తెలిపారు.

ఐటీడీఏలో వైద్యాధికారుల మధ్య రగడ

డాక్టర్ శ్రీనివాసరావుపై ఫిర్యాదు

అవినీతికి పాల్పడినట్టు డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో లక్ష్మానాయక్ ఆరోపణ

విచారణ చేపట్టిన కర్నూలు జేసీ-2

ఎర్రగొండపాలెం రూరల్ : ఐటీడీఏలో ఇద్దరు వైద్యాధికారుల మధ్య వివాదం రగిలింది. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడంతో కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్-2 రంగస్వామి విచారణ ప్రారంభించారు.

రాష్ట్ర విభజన తరువాత కర్నూలు, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు ఐటీడీఏ పరిమితమైంది. శ్రీశైలం ఐటీడీఏ పరిధిలో గతంలో ఎర్రగొండపాలెం వైద్యశాలలో పనిచేసే డాక్టర్ ఎం.శ్రీనివాసరావును ఐటీడీఏ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వోగా డిప్యుటేషన్‌పై నియమించారు. ఆ తరువాత తిరిగి ఎం.శ్రీనివాసరావు దోర్నాల వైద్యశాలకు బదిలీ అయ్యారు. అయితే 2016 నుంచి ఆయన స్థానంలో డాక్టర్ లక్ష్మానాయక్‌ను డిప్యూటీ డీఎంహెచ్‌వోగా నియమించారు. అప్పటి ఉంచి ఆయనే విధుల్లో కొనసాగుతున్నారు. డ్రాయింగ్ అథారిటీగా మాత్రం (డీడీవోగా) శ్రీనివాసరావు ఉన్నారు.

కానీ శ్రీనివాసరావు తనకు చార్జ్ అప్పగించనందున ఏడాది కాలంగా జీతం తీసుకోలేకపోతున్నానని డాక్టర్ లక్ష్మానాయక్ ఆరోపిస్తున్నారు. డాక్టర్ శ్రీనివాసరావుపై పెద్ద చిట్టాతో కూడిన అవినీతి ఆరోపణల ఫిర్యాదును కర్నూలు, ప్రకాశం, గుంటూరు జిల్లాలకు చెందిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు, రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్‌కు లిఖితపూర్వకంగా అందజేశారు. లక్ష్మానాయక్ చేసిన ఆరోపణల్లో ప్రధానంగా డాక్టర్ శ్రీనివాసరావు చెంచుల ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా త్రిపురాంతకంలో సొంత క్లినిక్ నడుపుకుంటున్నాడని ఫిర్యాదు. డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వోగా ఉండి కర్నూలు, గుంటూరు, ప్రకాశం జిల్లాల పరిధిలోని చెంచుగూడేల్లో పర్యటించి వైద్యసేవలు అందిస్తున్నట్లు, నెలకు రూ. 24 వేలు వాహన ఖర్చు స్వాహా చేశాడని, ఏప్రిల్ 2016 నుంచి ఇప్పటివరకు తప్పుడు సమాచారంతో ఏపీ 05టివి 1290 నెంబరుగల ప్రైవేటు కారును తన విధులకు వినియోగించినట్లు చూపి లక్షలాది రూపాయలు కాజేసినట్టు లక్ష్మానాయక్ ఫిర్యాదులో పేర్కొన్నాడు.

ఆయన ఎక్కడ, ఎప్పుడు తిరిగింది రికార్డులు, మూడు జిల్లాల పరిధిలో టోల్‌గేట్‌ల వివరాలు, లాగ్‌బుక్‌లను పరిశీలించి అతనిపై చర్యలు తీసుకోవాలని కోరాడు. ఈయనకు మద్దతుగా అప్పటి ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాసరావు ఉన్నారని, ఇద్దరూ కలిసి చెంచులకోసం ప్రభుత్వం ఖర్చు చేస్తున్న లక్షలాది రూపాయలను దోచుకున్నారని ఫిర్యాదు చేశారు. ఇవేకాకుండా దోమతెరల పంపిణీ, చెంచుల సౌకర్యాల కోసం ప్రభుత్వం ఇచ్చిన నిధుల్లో కూడా అక్రమాలకు పాల్పడినట్లు ఆయన ఆరోపిస్తున్నారు. దీనిపై స్పందించిన కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్-2 రంగస్వామి వీరందరికీ నోటీసులు జారీ చేశారు. ఫిర్యాదుదారుడు, ఆరోపణలు ఎదుర్కొంటున్నవారు వారి వద్ద ఉన్న ఆధారాలతో జూలై 7న హాజరుకావాలని నోటీసులు జారీ చేశారు. తనకు వ్యక్తిగత పనులు ఉన్న కారణంగా పీవో హాజరుకాలేకపోతున్నానని మరో రెండు వారాలు గడువు కావాలని కోరడంతో విచారణను వాయిదా వేశారు. కానీ విచారణ అనుకున్న రోజు జరగకపోవటంతో తిరిగి లక్ష్మానాయక్ జేసీని విచారణ జరపాలని కోరారు. తదుపరి విచారణ తేదీని తెలియజేస్తానని జేసీ వారికి తెలిపారు.

విచారణ జరిపితే బట్టబయలు..

నాకు డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వోగా బాధ్యతలు అప్పగించినా సంవత్సర కాలంగా శ్రీనివాసరావు ఎటువంటి రికార్డులు ఇవ్వలేదు. దీంతో ఇప్పటికీ నేనుజీతం తీసుకోలేకపోతున్నాను. నేను చేసిన ఆరోపణలే కాదు పూర్తిస్థాయిలో విచారణ జరిపితే ఎన్నో అక్రమాలు వెలుగులోకి వస్తాయి.

- డాక్టర్ లక్ష్మానాయక్

ఆరోపణల్లో వాస్తవం లేదు..

డిప్యూటీ కాదు డ్రాయింగ్ అథారిటీ కూడా అధికారులు ఆదేశిస్తే ఆయనకే అప్పగిస్తా. జీతం రాకపోవటానికి నేను కారణం కాదు. నాకు అదనపు బాధ్యతలు కావాలని కోరుకోవడంలేదు. ఉద్యోగిగా ఎన్నో అవార్డులు అందుకున్నాను. ఆయన చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదు. వాహనం లేకుండా 3 జిల్లాల పరిధిలో కాలినడకన తిరుగుతానా? అన్నీ త్వరలోనే బయటపడతాయి. అతనిపై కూడా కొన్ని ఆరోపణలపై మూడు విచారణలు జరుగుతున్నాయి.

-డాక్టర్ ఎం.శ్రీనివాసరావు

నేడు పాఠశాలలకు కొత్త టీచర్లు

ఒంగోలు విద్య : జిల్లాలోని అన్నిప్రభుత్వ, జడ్పీ ఉన్నత పాఠశాలకు కొత్త టీచర్లు రానున్నారు. నూతన ఉపాధ్యాయులతో పాఠశాలలు కళకళలాడనున్నాయి. 2009లో బదిలీ అయిన ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా బదిలీ కావాల్సి ఉండడంతో కొత్త పాఠశాలలు కోరుకున్నారు. అన్ని ఉన్నత పాఠశాలల్లో సుమారు 70 నుంచి 80 శాతం మంది ఉపాధ్యాయులకు కొత్త పాఠశాలకు చేరాలి.

2009లో సక్సెస్ పాఠశాలలకు కొత్త పోస్టులు మంజూరు కావడంతో అనేక మందికి కొత్తగా పదోన్నతులు లభించాయి. వీరందరికీ ప్రస్తుతం రెండు సంవత్సరాలు పూర్తి కావడంతో అందరూ బదిలీ అవుతున్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 166 మంది తప్పనిసరిగా బదిలీ కావాల్సి ఉండగా అదనంగా మరో 29 మంది మొత్తం 195 మంది బదిలీ అయ్యారు. జడ్పీ ఉన్నత పాఠశాలల్లో 2078 మంది బదిలీ కావాల్సి ఉండగా అదనంగా మరో 261 మందితో కలిపి మొత్తం 2339 మంది బదిలీ అయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో హెచ్‌ఎంలు ఆరుగురు, పీఈటీలు ఏడుగురు, స్కూలు అసిస్టెంట్లు తెలుగు 16 మంది, హిందీ 18 మంది, ఇంగ్లీషు 30 మంది, గణితం 23 మంది, వ్యాయామవిద్య 13 మంది, బయోలజికల్ సైన్సు 30, సోషల్ స్టడీస్ 21, ఫిజికల్ సైన్సు 31 , మొత్తం 195 మంది బదిలీ అయ్యారు. జడ్పీ హైస్కూళ్లలో హెచ్‌ఎంలు 90, పీఈటీలు 92, స్కూలు అసిస్టెంట్లు తెలుగు 118, హిందీ 105, ఇంగ్లీషు 399, గణితం 512, వ్యాయామ విద్య 42, బయోలజికల్ సైన్సు 322, సోషల్ స్టడీస్ 212, ఫిజికల్ సైన్సు 446 మొత్తం 2339 మంది బదిలీ అయ్యారు. వీరితో పాటు గ్రేడ్-2 తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం పండితులు కూడా బదిలీ ఆయ్యారు. వీరందరూ ఆగస్టు 1న కొత్త స్థానాలలో చేరాల్సి ఉంది.

బదిలీ ఉత్తర్వులు ఇలా

బదిలీ అయిన ఉపాధ్యాయులందరూ సోమవారం వెబ్‌సైట్ నుంచి బదిలీ ఉత్తర్వులు డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఈ నెల 30 తేది వరకు బదిలీ అయిన వారు 31 తేదిన ఆయా పాఠశాలల నుంచి రిలీవ్ అయి ఆగస్టు 1న కొత్తపాఠశాలల్లో చేరాలని డీఈవో బి.విజయభాస్కర్ జారీ చేసిన బదిలీ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 31 తేది బదిలీ అయిన ఉపాధ్యాయులు ఆగస్టు 1న ఉత్తర్వుల డౌన్‌లోడ్ చేసుకొని ఆదేరోజు సాయంత్రం ప్రస్తుతం పనిచేస్తున్న పాఠశాల నుంచి రిలీవ్ అయి ఆగస్టు 2న కొత్త పాఠశాలల్లో చేరాలి. ప్రస్తుత బదిలీ ఉత్తర్వులు సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్న ఎస్‌ఎల్‌పీ తుది తీర్పునకు లోబడే ఉంటాయి.

కొత్తపాఠశాలల్లో చేరిన ఉపాధ్యాయులకు అక్కడ సరిపడినంత వర్కులోడ్ లేక పోతే వారి సేవలను అవసరమున్న ఇతర పాఠశాలల్లో వినియోగించి ఆయా పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచుతామని డీఈవో తెలిపారు. బదిలీ అయిన సబ్జెక్టు టీచర్లలో కనీసం 50 శాతం మంది రెగ్యులర్ ఉపాధ్యాయులు ఉండేలా చూసి మిగిలిన టీచర్లను రిలీవ్ చేయాలని ఆదేశించారు.

ఎన్‌టీఆర్ గృహాలను త్వరగా నిర్మించుకోవాలి

● **హౌసింగ్ డీఈ శ్రీనివాస ప్రసాద్**

కొమరోలు : ఎన్‌టీఆర్ గృహాలు మంజూరైన లబ్ధిదారులు త్వరగా నిర్మాణాలు చేపట్టాలని గిద్దలూరు హౌసింగ్ డీఈ పి.శ్రీనివాస ప్రసాద్ పేర్కొన్నారు. ఎన్‌టీఆర్ గృహాలకు లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు సోమవారం నుంచి గ్రామసభల ప్రారంభయ్యాయి. ఇందులో భాగంగా ఇడమకల్లు, ముక్తాపురం గ్రామపంచాయతీల్లో సభలను నిర్వహించి లబ్ధిదారులు పేర్లు చదివారు. ఇటీవల ప్రజాసాధికార సర్వేలో గృహాలు లేనట్టు చెప్పిన అర్హులైన 272 మంది పేర్లను సభలో తెలిపినట్టు డీఈ శ్రీనివాస ప్రసాద్ చెప్పారు. మండలంలో 2016-17 ఆర్థిక సంవత్సరానికి 176 గృహాలు మంజూరయ్యాయని, ప్రస్తుతం నిర్మాణ దశల్లో ఉన్నాయన్నారు. కొంత మంది లబ్ధిదారులు గృహాలను నిర్మించుకోవడం లేదని, ఆలస్యమైతే రద్దు చేస్తామన్నారు. ఒకసారి గృహాలు వెనక్కు తీసుకుంటే మళ్లీ మంజూరు కావన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ దిలీప్‌కుమార్, ఎంపీడీవో నరసయ్య, ఎంఆర్‌ఐ భారతీభాయి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఈ శ్రీనివాస ప్రసాద్



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సైదాపురం గ్రామస్థులు

డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటుచేస్తే ఉద్యమిస్తాం

కంభం : సైదాపురం గ్రామ సమీపాన డంపింగ్ యార్డును ఏర్పాటు చేస్తే ఉద్యమిస్తామని గ్రామస్థులు తహసీల్దార్ ఉషారాణికి స్పష్టంచేశారు. మంగళవారం ఆమెకు వినతి ప్రతం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్ద కేవల్ రమణారెడ్డి మాట్లాడుతూ కందులాపురం పంచాయతీలో సేకరించిన చెత్తను సైదాపురం గ్రామ సమీపాన కొండ దగ్గర డంపింగ్ చేసేందుకు మీరు అనుమతి ఇచ్చారని, దీని వల్ల చెత్తతోపాటు, కోళ్ల వ్యర్థాలు, జంతు కళేబరాలు అక్కడే పడవేస్తే దుర్వాసనకు తాము ఉండలేమని పేర్కొన్నారు. స్పందించిన తహసీల్దార్ తాను డంపింగ్ యార్డును పరిశీలించి, మారుస్తానని హామీ ఇవ్వడంతో గ్రామస్థులు వెనుదిరిగారు.

రూబెల్లా టీకాలతో పిల్లల్లో వ్యాధులు దూరం


● **బేస్తవారపేట పీహెచ్‌సీ వైద్యాధికారి చంద్రశేఖర్**

బేస్తవారపేట: రూబెల్లా టీకాలు ప్రతి చిన్నారికీ వేస్తే వ్యాధులు దరిచేరవని బేస్తవారపేట వైద్యాధికారి డి.చంద్రశేఖర్ అన్నారు. సోమవారం స్థానిక వైద్యశాలలో వైద్యసిబ్బందికి రూబెల్లా టీకాలపై శిక్షణ, సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుబెల్లా టీకాల వల్ల ప్రధానంగా రెండు రకాల వ్యాధుల నుంచి పిల్లలను రక్షించవచ్చన్నారు. పాఠశాలలు, గ్రామాల్లో వీటిపై అవగాహన కల్పించి, పిల్లలకు తప్పనిసరిగా వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి చంద్రశేఖర్

కరాటేలో విద్యార్థుల ప్రతిభ



కరాటే బెల్ట్‌లు సాధించిన విద్యార్థులు

గిద్దలూరు : పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో మావతేక షిటోరియో కరాటే డో ఇండియా ఆధ్వర్యంలో సోమవారం కరాటే కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఎన్.నరసింహం, షేక్ అబ్దుల్ రజాక్‌లు సీనియర్ గ్రీన్ బెల్ట్‌లు, పి.నజీర్‌ఖాన్, వైవి సాయిదినేషలు జూనియర్ గ్రీన్ బెల్ట్‌లు సాధించారు. కార్యక్రమంలో చీఫ్ ఇన్స్ట్రక్టర్ ఎన్ మోహన్‌రావు, కరాటే మాస్టర్ ఎస్.షాషావలి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం

గిద్దలూరు : లక్ష్మీదేవి అనే గర్భిణికి రఫి అనే జర్నలిస్ట్ ద్వారా, పొదలకొండపల్లికి చెందిన చెన్నయ్యకు మరో జర్నలిస్ట్ కె.పెద్దిరాజు అనే దాతల ద్వారా సోమవారం రక్తదానం చేయించి ఆదుకున్నట్లు యువా కేర్ సేవా సంస్థ అధ్యక్షుడు షేక్ ఆరిఫ్ ఉద్దీన్ తెలిపారు.

ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీలో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు : గిద్దలూరు శాసనసభ్యుడు అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో విజయవాడలో సోమవారం రాత్రి పలువురు సర్పంచ్‌లు టీడీపీలో చేరారు. ఔరంగాబాద్ సర్పంచ్ గుంటిగ శ్రీనివాసులు, గుత్తి సత్యంలను అశోక్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీని బలోపేతం చేసేందుకు పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో లింగాపురం సర్పంచ్ రామసుబ్బారెడ్డి, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ వినయ్‌చంద్

ఒంగోలు కలెక్టరేట్ : దాడులకు గురైన ఎస్సీ, ఎస్టీ కుటుంబాల బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ వి.వినయ్ చంద్ సూచించారు. కలెక్టరేట్‌లోని సీపీవో సమావేశపు హాలులో సోమవారం ఎస్సీ, ఎస్టీ బాధిత కుటుంబాలకు కలెక్టర్ వినయ్‌చంద్ ఆర్థిక సహాయం మంజూరు పత్రాలను అందజేశారు. ఒంగోలు మండలం కరవది గ్రామానికి చెందిన దార్ల బాబూరావుకు రూ.1.50 లక్షలు, పామూరుకు చెందిన ఇండ్ల సుధాకర్‌కు రూ.50వేలు, వలేటివారిపాలెం మండలం పోలినేనివారి పాలెంకు చెందిన లింగబత్తిన మాల కొండయ్యకు రూ.50వేలు, చీమకుర్తి మండలం గోనుగుంటకు చెందిన కల్యాణ్‌కు రూ.50 వేలను కలెక్టర్ మంజూరు ఉత్తర్వులను అందజేశారు. కార్యక్రమంలో జేసీ నాగలక్ష్మీ, డీఆర్వో డాక్టర్ ఎన్.ప్రభాకర్‌రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ ఎం.మురళీ, హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



బాధితులకు ఆర్థిక సాయం పత్రాలను అందజేస్తున్న కలెక్టర్ వినయ్‌చంద్, జేసీ నాగలక్ష్మి, డీఆర్వో ప్రభాకర్‌రెడ్డి

టీచర్ల బదిలీల్లో 'ప్రకాశం' ప్రథమం

ఒంగోలు విద్య : ఉపాధ్యాయుల బదిలీల్లో రాష్ట్రంలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ప్రకటించే షెడ్యూలు ప్రకారం రోజువారీగా అందరు టీచర్లకు కౌన్సెలింగ్ విజయవంతంగా పూర్తి చేస్తున్నారు. గతంలో కౌన్సెలింగ్‌లో వాదోపవాదాలు గందరగోళం చోటుచేసుకునేది. ప్రస్తుతం స్వల్ప వివాదాలు మినహా కౌన్సెలింగ్ ప్రశాంతంగా సాగుతోంది. కౌన్సెలింగ్ నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలు మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తుండడంతో కౌన్సెలింగ్ సజావుగా సాగుతోంది. స్పౌజ్ పాయింట్లతో స్థానాలు కోరుకొనే వారి విషయంలో కఠినంగా వ్యవహరిస్తుండడంతో వివాదాలకు అవకాశం లేకుండా పోయింది. అన్ని జిల్లాల్లో కమిషనర్ కార్యాలయ అదికారులు పరిశీలకులుగా వ్యవహరిస్తుండగా జిల్లాలో జరుగుతున్న కౌన్సెలింగ్‌ను ప్రత్యక్షంగా పరిశీలించిన కమిషనర్ కౌన్సెలింగ్‌కు క్లీన్ చిట్ ఇస్తూ పరిశీలకులను కూడా ఉపసంహరించింది. బదిలీల కౌన్సెలింగ్ కమిటీ ఛైర్మన్ జడ్పీ ఛైర్మన్ ఈదర హరిబాబు, డీఈవో విజయభాస్కర్ కౌన్సెలింగ్ ప్రారంభం నుంచి చివరి వరకు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటున్నారు. కొత్తస్థానాలు కోరుకున్న వారికి బదిలీ ఉత్తర్వులను జనరేట్ చేసి వెబ్‌సైట్‌లో ఉంచడంలో కూడా ప్రకాశం జిల్లా ప్రథమ స్థానంలో ఉంది. బదిలీ అయిన ఉపాధ్యాయులు సోమవారం మధ్యాహ్నం ఉత్తర్వులు డౌన్‌లోడ్ చేసుకొని రిలీవింగ్‌కు సిద్ధంగా ఉన్నారు.

రాత్రి 7.15కి కౌన్సెలింగ్ పూర్తి

సోమవారం సెకెండరీగ్రేడ్ టీచర్ల బదిలీల కౌన్సెలింగ్ రికార్డు స్థాయిలో రాత్రి 7.15 గంటలకే పూర్తయింది. సోమవారం మొత్తం 800 మందికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఉదయం 400 మందికి, మధ్యాహ్నం నుంచి 400 మందికి కౌన్సెలింగ్ నిర్వహించారు. కౌన్సెలింగ్ నిర్వహణకు ఉదయం 6గంటలకే టీచర్లు చేరుకోగా ఆరున్నర గంటలకు సీనియారిటీ జాబితాలు, ఖాళీల వివరాలు ఆన్‌లైన్ లో జనరేట్ ఆయ్యాయి. ఉదయం 7.05 నిమిషాలకు కౌన్సెలింగ్ ప్రారంభించి రాత్రి 7.15 నిమిషాలకు ముగించారు.

నేడు 1801 నుంచి 2800 ర్యాంక్‌కు కౌన్సెలింగ్

మంగళవారం సెకెండరీగ్రేడ్ టీచర్లు వెయ్యి మందికి కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు డీఈవో విజయ భాస్కర్ తెలిపారు. ఉదయం 6గంటల నుంచి 1 గంటవరకు 1801 నుంచి 2300 ర్యాంకు వరకు, భోజన విరామం అనంతరం తిరిగి 1.30 గంటలకు 2301 ర్యాంకు నుంచి 2800 ర్యాంకు వరకు కౌన్సెలింగ్ జరుగుతుంది. ఆయా ర్యాంకుల వారు వారికి కేటాయించిన సమయంలోనే కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని డీఈవో తెలిపారు. ఉర్దూ సెకెండరీగ్రేడ్ టీచర్లకు కూడా మంగళవారం ఉదయం 6గంటలకు కౌన్సెలింగ్ జరుగుతుందని తెలిపారు. బదిలీ కోసం దరఖాస్తు చేసిన 130 మంది ఉర్దూ టీచర్లు కౌన్సెలింగ్ హాజరు కావాలని కోరారు. కాగా కొత్త స్థానాలు కోరుకున్న ఉపాధ్యాయులు నిబంధనల ప్రకారం రిలీవ్ చేయాలని ఉప విద్యాధికారులు, మండల విద్యాధికారులు, హెచ్‌ఎంలకు సూచించారు. జీవో నెం.32 రూల్ 20 ప్రకారం టీచర్లను రిలీవ్ చేయాలని డీఈవో సూచించారు. ఏ పాఠశాలలోనూ సగం కంటే ఎక్కువ మందిని రిలీవ్ చేయవద్దన్నారు.

అర్జీల పరిష్కారానికి చొరవ చూపాలి

జేసీ నాగలక్ష్మీ

ఒంగోలు కలెక్టరేట్ : మీకోసం, మీ-సేవా అర్జీలతో పాటు ఈ- ఆఫీసు అమలుపై జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రాష్ట్రంలో జిల్లా అగ్రస్థానంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మీ అదేశించారు. కలెక్టరేట్‌లోని సీపీవో సమావేశపు హాలులో సోమవారం జిల్లా అధికారులతో జరిగిన సమావేశంలో జేసీ మాట్లాడారు. మీ కోసం అర్జీల పరిష్కారంలో జిల్లా ఐదవ స్థానంలో ఉందన్నారు. గతంలో నాల్గో స్థానంలో ఉన్నామని, ప్రస్తుతం ఐదవ స్థానానికి వెళ్లడం సరైనది కాదన్నారు. గడువులోపు అర్జీలు 886, గడువు దాటిన అర్జీలు 572 పెండింగ్‌లో ఉన్నాయని, వాటని సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జేసీ అదేశించారు. మీసేవా కూడా అర్జీల పరిష్కారంలో ఐదో స్థానంలో ఉందన్నారు. గడువులోని అర్జీలు 50,742, గడువు దాటిన అర్జీలు 8839 పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. పెండింగ్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనిచేయాలన్నారు. సమావేశంలో డీఆర్వో ప్రభాకర్ రెడ్డి, ఎంఎస్ మురళి, పోలప్ప, శ్రీనివాసరావు, డా. రవి, లక్ష్మీసుధ, లక్ష్మీ దుర్గ, జయరాం, నాగేశ్వరరావు, మురళీ కృష్ణ, రెడ్డయ్య, రవీంద్ర, హరిప్రసాద్, వెంకటేశ్వరరావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

A J C ఆంధ్రజ్యోతి ప్రతి రోజు క్లాసిఫైడ్స్

సేల్స్ ప్రమోటర్స్ కావలెను

■ Idea Cellular Ltd లో పని చేయుటకు సేల్స్ ప్రమోటర్స్ కావలెను. మార్కాపురం, గిద్దలూరు, వైపాలెం, పొదిలి, దర్శి, కనిగిరి పట్టణ పరిసర ప్రాంతాలలో నివసించే వారికి ప్రాధాన్యత. జీతం 12,000/- సెల్: **9848102340, 9912004507**

AJO-395077

ఉపాధి అవకాశం(M/F)

■ **"జీతం, టూవీలర్, సొంత ఇల్లు పొందండి".** యువతి/యువకులకు అందరికి అవకాశం. ప్రకాశం జిల్లాలో ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం/ఫుల్ టైం జాబ్స్ చేయండి. సెల్: **7993065549.**

AJO-395365

కంప్యూటర్ ఆపరేటర్ కావలెను

■ ఒంగోలులోని ప్రముఖ RK కమ్యూనికేషన్ ఆఫీస్ నందు పని చేయుటకు ఆసక్తికలిగిన (M/F) కంప్యూటర్ ఆపరేటర్ / సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఒంగోలు పరిసర ప్రాంతాల వారు మాత్రమే సంప్ర॥ అనుభవజ్ఞులైన వారికి ప్రాధాన్యత. జీతం: 7వేలు నుండి12వేల వరకు. Mob: **9032532767, 8886526603**

AJO-395367

భైరవ ప్రొడక్షన్స్

■ **నూతనంగా నిర్మించబోవు చిత్రం కొరకు** నటీనటులు కావలెను. వయసు - 18 To 50 ఆసక్తిగలవారు 3-8-2017 అడిషన్‌కు హాజరు కావలెను. సెల్- **7799448301, 7013012117**

AJO-381989

S.S.C కానిస్టేబుల్స్ / ఆర్మీ ఉద్యోగాలు

■ యువకులకు త్వరలో 71,000 S.S.C కానిస్టేబుల్ ఉద్యోగాలు. ఆర్మీ సెలెక్షన్స్ కలవు. **అర్హత:**10th/ఇంటర్, **వయస్సు:**18-23, **ఎత్తు:**165-168, ఆన్‌లైన్ చేయబడును. హాస్టల్+జిమ్. **స్టార్ కోచింగ్ సెంటర్,** నంద్యాల, సెల్:**87908 44959**

AJL-371680

LOANS

■ అపరిమిత రుణాలు!!! ఆస్తిపై విద్యార్థులకు, రైతులకు, కొత్తవ్యాపారులకు, ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఉద్యోగులకు 1 లక్ష నుండి 10 కోట్ల వరకు రుణం ఇవ్వబడును. ఏజెంట్లు అవసరం. గమనిక: CIBIL బ్యాంక్ తిరస్కరించబడిన దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవచ్చు. UNLIMITED FINANCIAL LTD. ఫోన్: 8054949494, 8054959595.

AJH-274

శ్రీ భద్రకాళీ జ్యోతిష్యాలయం

■ **జరిగింది, జరగబోయేది, జరగబోతుంది, ప్రేమ,** కోర్టు, కుటుంబ ఏ సమస్యలు ఉన్న ముఖం చూసి జ్యోతిషం చెప్పబడును. సంప్ర. రాజు కోయదొర ట్రంక్ రోడ్, ఒంగోలు సెల్ : **97048 34306**

AJB-0011

WANTED

■ నూతనంగా ప్రారంభిస్తున్న మా బ్రాంచిలలో ట్రైనీ మేనేజర్‌గా పనిచేయుటకు 26 సం॥లోపు యువతీ, యువకులకు అవకాశం కలదు. Q : 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమ, నో ఫీజు, శ్రీరామ్. సెల్ : 9652196179

AJC-397114



GOLD FINANCE

■ **బంగారం బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో** తాకట్టులో ఉన్నవి విడిపించి మార్కెట్ ధర ప్రకారం కొనబడును స్పాట్ క్యాష్. సంప్ర. సెల్ : **93999 82777**

AJB-392163

ఆర్మీ క్లర్క్ N.A. ట్రేడ్‌మెన్ ర్యాలీ

■ పై జాబ్స్ 100% పొందుటకు (C.A.) ప్రత్యేకమైన కోచింగ్, హాస్టల్, గ్రౌండ్, ఆన్‌లైన్ అప్లికేషన్ చేయు వసతులు కలవు. వ్యవధి చాలా తక్కువ కలదు. వెంటనే సంప్ర: WIN Defence Academy, కడప, సెల్ : **8499868703, 9515471598**

AJC-397117

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

\- మేనేజర్

GOLD FINANCE

■ **బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో** తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్ : **81421 30517**

AJB-385928

GOLD FINANCE

■ **Govt. Regd. 100% Genuine** మీ బంగారం బ్యాంకుల నుండి తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. సెల్ : **96520 89999**

AJB-385924

LOANS

■ DHILLON HIRE PURCHASE PVT.LTD నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (R.O.C & RBI అప్రూవ్డ్) ద్వారా అన్ని రకముల లోన్స్ తక్కువ వడ్డీతో పొందగలరు. బ్యాంక్స్ రిజెక్ట్ చేసిన/ సిబిల్ ప్రాబ్లమ్స్ వారికి కూడా లోన్స్ ఇవ్వబడును. ఫోన్: 9115151517


AJH -384721

పుట్టగొడుగుల పెంపకం

■ పుట్టగొడుగుల పెంపకం ద్వారా నెలకు రూ. 5000-50,000 వరకు మీ ఇంటి వద్దనే సంపాదించండి. 1 రోజు శిక్షణ మెటీరియల్ ఇచ్చి మీరు పెంచిన పుట్టగొడుగులు మీ ఇంటి వద్దకొచ్చి మేమే కొంటాము. ప్రభ మష్రూమ్స్ ప్రొడక్ట్స్. సెల్ : **93923 71493**

AJB-392224





దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.

మిథునరాశి:(మే21-జూన్21): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితుల ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

సింహరాశి:(జూలై24-ఆగస్టు23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాల తీసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరుతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్



అర్జీదారుల సమస్యలను వింటున్న కలెక్టర్ వినయ్‌చంద్

ఒంగోలు కలెక్టరేట్ : ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సత్వరమే ప రిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్ ఆదేశిం చారు. స్థానిక కలెక్టరేట్‌లోని సిపివో సమావేశపు హాలులో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌సెల్‌లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజానీకం పలు రకాల సమస్యలను కలెక్టర్‌కు విన్నవించారు. సమస్యలపై స్పందించిన కలెక్టర్ వెంటనే ఆయా అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రీవెన్స్ సెల్‌లో జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మీ, డిఆర్వో డాక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి, ఒంగోలు ఆర్డీవో కే. శ్రీనివాసరావుతో పాటు పలు శాఖల అదికారులు పాల్గొన్నారు.

● వర్షాభావ పరిస్థితుల కారణంగా కంది పంట ఎండిపోయిందని, అందువల్ల పరిహారం ఇచ్చి ఆదుకోవాలని మార్కాపురం మండలం నికరంపల్లి చెందిన జి. నాగిరెడ్డి కోరారు.

● భర్త నిత్యం మద్యం సేవిస్తూ అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని కొండపి మండలం ఉప్పలపాడుకు చెందిన కే.గోవిందమ్మ ఫిర్యాదు చేశారు. అనేక రకాలుగా హింసించడంతో పాటు తనను ఇంట్లో బందించి ఇద్దరు పిల్లలను తీసుకొని పోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశానని, అయితే హైదరాబాద్‌లో జరిగినందున అక్కడ కేసు పెట్టుకోవాలని చెప్తున్నారని న్యాయం చేసి అదుకోవాలని విన్నవించారు.

● తన భర్త పోలయ్య అనారోగ్యంతో మృతి చెందారని, జాతీయ కుటుంబ భద్రత పథకం కింద ఆర్థిక సహాయం అందించాలని ఒంగోలు మండలం త్రోవగుంటకు చెందిన నిర్మల కోరారు.

● పట్టాదారుపాసుపుస్తకంలో పేరు మార్చాలని అనేక పర్యాయాలు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని పొదిలి మండలం రాములవీడుకు చెందిన అవులమంద రమణ మ్మ ఫిర్యాదు చేశారు. తన భర్త వెంకటయ్య పేరుతో ప్రభుత్వం పట్టా ఇచ్చిందని, ఆయన మృతి చెంద డంతో ఆ భూమిని తనపేరుమీదకు మార్చాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

● ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం పక్కన మద్యం షాపును ఏర్పాటు చేయడంతో ఇబ్బందికరంగా మారిందని కొనకనమిట్ల మండలం బొట్లగట్టు గ్రామానికి చెందిన మహిళలు ఫిర్యాదు చేశారు. మద్యంషాపు వద్ద నిరంతరం కొంత మంది మద్యం సేవిస్తూ ఇబ్బందులు పెడుతున్నారని, దీంతో మహిళలకు రక్షణ లే కుండా పోయిందని, అందువల్ల అక్కడి నుంచి మద్యం షాపును తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

● మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహాయం ఇప్పించి అదుకోవాలని వలేటివారిపాలెం మండలం పోలినేని పాలెంకు చెందిన షేక్ రసూల్ కోరారు. మైనార్టీ కార్పొరేషన్‌లో రుణం కోసం దరఖాస్తు చేసుకున్నానని, న్యాయం చేసి ఆదుకోవాలని కోరారు.

ఎక్స్‌ప్రెస్ హైవే పేరుతో బలవంతపు భూసేకరణను నిలుపుదల చేయాలి

● **రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటం**

● **సీపీఎం జిల్లా కార్యదర్శి పూనాటి ఆంజనేయులు**



మాట్లాడుతున్న పూనాటి ఆంజనేయులు

ఒంగోలు కలెక్టరేట్ : అనంతపురం- అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవే పేరుతో రాష్ట్ర ప్రభుత్వం బలవంతపు భూసేకరణ చేసే విధానాలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పూనాటి ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఎక్స్‌ప్రెస్ హైవే రైతుల పోరాట కమిటి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో అంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతపురం- అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవే కారణంగా ప్రకాశం జిల్లా రైతాంగం తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులకు తెలియకుండా ప్రభుత్వం భూసర్వే చేస్తుందని, ఈ విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాయలసీమ నుంచి రాజధానికి వెళ్ళేందుకు 480 కి.మీ.ల నాలుగు లైన్ల రోడ్డు ఉందని, దానిని అబివృద్ధి చేసుకుంటే సరిపోతుందన్నారు. కానీ ఒక గంట ముందుగా చేరాలనే ఉద్దేశంతో పాటు అంతర్జాతీయ కాంట్రాక్టర్ల ప్రయోజనం కోసం, బడా వ్యాపారుల ప్రయోజనాల కోసం వేలాది మంది జివనాధారమైన భూములు కోల్పోయి రైతులుకూలీలుగా మారే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎక్స్‌ప్రెస్ హైవే రోడ్డుపై ప్రభుత్వం పునరాలోచన చేయడంతో పాటు రైతుల అనుమతితోనే సర్వేలు నిర్వహించాలని కోరారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం ప్రాథమికంగా రిజస్ట్రేషన్ రేటు కాకుండా మార్కెట్ రేటును పరిగణలోకి తీసుకొని దానికి నాలుగు రేట్లు అధికంగా చెల్లింపు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ధర్నాలో సిపిఎం నాయకులు జివి కొండారెడ్డి, శ్రీనివాసులు, సోమయ్య, సిహెచ్ గంగయ్య, శ్రీరాం శ్రీను, షేక్ బడేసాహెబ్, శ్రీరాం తిరుపతిరావు, తిరుపతిరెడ్డి, వెంకటేశ్వర్లు, అంజమ్మ, రామయ్య, కాశీతో పాటు ఎక్స్‌ప్రెస్ హైవేలో భూములు కోల్పోతున్న పలు గ్రామాలు రైతులు ధర్నాలో పాల్గొన్నారు.

ఎస్పీకి వినతుల వెల్లువ

ఒంగోలు క్రైం : ఎస్పీ సత్యఏసు బాబుకు గ్రీవన్స్‌డే సందర్భంగా జిల్లా నలుమూలలనుంచి అనేక సమస్యలపై అర్జీదారులు అధిక సంఖ్యలో వచ్చారు. భూవివాదాలు, ఆర్థిక లావాదేవిలు, వరకట్నం వేధింపులగురించి ఎక్కువమంది ఎస్పీని కలిశారు. మొత్తం 53 అర్జీలను ఎస్పీ అందజేసి వారి సమస్యలను విన్నవించుకున్నారు.

మానవ అక్రమరవాణా నిరోధంపై వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ఒంగోలు క్రైం : మానవ అక్రమరవాణా నిర్మూలనకు వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలను చైత్యనంతులను చేయాల్సిన అవసరం ఉందని జిల్లా ఎస్పీ బి.సత్యఏసుబాబు తెలిపారు. సోమవారం హెల్ప్-గల్స్ అడ్వకసీ అలియన్స్, మహిశా శిశు సంక్షేమశాఖ, సిఐడి రూపొందించిన మానవ అక్రమరావాణ నిరోధించండి వాల్‌పోస్టర్‌ను ఎస్పీ సత్యఏసుబాబు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సబ్‌ఇన్ స్పెక్టర్ వెంకటేశ్వరరావు, హెల్ప్‌కో ఆర్డినేటర్ కె.రమేష్, ప్రోగ్రామ్ అధికారులు సాగర్, శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.

నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు

ఒంగోలు నగరం: తల్లిపాల వారోత్సవాలను జిల్లాలో మంగళవారం నుంచి నిర్వహించనున్నారు. తల్లి పాల విశిష్టతను తెలియజేసేందుకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఈ వారోత్సవాలను నిర్వహిస్తోంది. తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివని, బిడ్డకు పుట్టిన ఆరు నెలల వరకు తల్లిపాలనే ఇవ్వాలని తెలియజేస్తూ ఈ వారం పాటు అధికారులు విస్తృతంగా ప్రచారం చేయనున్నారు. జిల్లా నుంచి గ్రామ స్థాయి వరకు అన్ని ప్రాంతాల్లో ఈ కార్యక్రమాల్ని నిర్వహించే దిశగా స్త్రీశిశుసంక్షేమశాఖ అధికారులు ప్రణాళికను సిద్ధం చేశారు. మంగళవారం స్థానిక స్త్రీశిశు సంక్షేమశాఖ కార్యాలయంలో సీడీపీవోలకు ఓరియంటేషన్ నిర్వహించనున్నారు. 2వ తేదీన రిమ్స్ వైద్యశాల, మాతాశిశు వైద్యశాలలో పర్యటించి తల్లులకు, గర్భిణులకు తల్లి పాలు బిడ్డకు ఎంత శ్రేష్టమైనవో తెలియజేస్తారు. ఈ వారోత్సవాల్లో గ్రామ స్థాయిలో ఉండే ప్రజా ప్రతినిధులు, ఆశ, అంగన్‌వాడీ, పాఠశాలల ఉపాధ్యా యులను కూడా భాగస్వాములను చేయనున్నారు. వారోత్సవాల పట్ల ప్రజలు ఆకర్షితులయ్యే విధంగా వెల్‌బేబీ షోల కార్యక్రమాలను కూడా నిర్వహించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

నిందితుడి ఆచూకీ కోసం అంగన్‌వాడీల సహకారం



షియోని కుమారి (ఫైల్‌ఫొటో)

పీసీపల్లి : చిన్నారి షియోని కుమారి కేసులో పోలీసులు మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తల సహాకారం తీసుకుంటున్నారు. జూలై 20న పెద ఇర్లపాడులో హత్యకు గురైన విషయం విదితమే. హంతకుడు గతంలో పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు గుర్తించారు. గతంలో పీసీపల్లి మం డలంలోని పలుగ్రామాల్లో నివసించినట్లు గుర్తించిన పోలీసులు హంతకుడి కుటుంబ సభ్యుల పూర్తి సమాచారాన్ని సేకరించే క్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తల సహాకారాన్ని కోరుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆయా గ్రామంల్లోని ఇంటింటా సర్వే నిర్వహించి కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేస్తారు. ఆ వివరాలను బట్టి హంతుకుడిని పట్టుకునేందుకు సోమవారం పలు అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలను పీసీపల్లి పోలీసుస్టేషన్‌కు పిలిపించి రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ కేసు ఫలితంగా మండలంలోని నేరేడుపల్లి, మురుగమ్మి, వెలుతుర్లవారిపల్లి, అడవిలోపల్లి, కొత్తముద్దపాడు తదితర గ్రామాల్లో ఉన్న చిన్నారి షియోని కుమారి సామాజిక వర్గానికి చెందిన వారు పోలీసుల విచారణకు భయపడి గ్రామాలు వదిలివెళ్ళారు. హంతకుడు కూడా చిన్నారి సామాజికవర్గానికి చెందిన వాడు కావడంతోనే భయాందోళనకు గురై గ్రామాలువదిలి పారిపోయినట్లు సమాచారం.

కామధేనుకు నీటిపై కర్షకుల్లో కలవరం

కామ ధేను క్షేత్రానికి రాళ్లపాడు నీటి తరలింపునకు రంగం సిద్ధం

ఎత్తిపోతలకు ఉదయగిరి ఎమ్మెల్యే బొల్లినేని రామారావు శంకుస్థాపన

తక్షణం పనులు ప్రారంభించిన నిర్వాహకులు

నెల్లూరు జిల్లా చింతలదేవి సమీపంలో ఏర్పాటు కానున్న కామధేను క్షేత్రానికి రాళ్లపాడు రిజర్వాయరు నుంచి నీటి తరలింపునకు ఏర్పాటు చేయతలపెట్టిన ఎత్తిపోతల పథకం పనులకు నెల్లూరు జిల్లా అధికారులు శ్రీకారం చుట్టారు. రాళ్లపాడు ఆయకట్టు రైతులలో తీవ్ర ఆందోళన నెలకొన్న ఈ ఎత్తిపోతల పథకం నిర్మాణానికి ఉదయగిరి ఎమ్మెల్యే బొల్లినేని రామారావు మర్రిగుంట, కొత్తపేట గ్రామాల మధ్య రాళ్లపాడు రిజర్వాయరులో శనివారం శంకుస్థాపన చేసేశారు. ఈ సందర్భంగా ఆయన రాళ్లపాడు రిజర్వాయరు నుంచి కామధేను క్షేత్రం వరకు 15 కిలోమీటర్ల మేర పైపు లైను, పంప్ హౌస్, ఆ క్షేత్రంలో నీటినిల్వకు అవసరమైన నిర్మాణ పనులకు 12.5 కోట్ల రూపాయలతో టెండర్లు కూడా పూర్తయినందున పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లినేని రామారావు అధికారులకు సూచించటం విశేషం.



కామధేనుకు ఎత్తిపోతల పథకం పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఉదయగిరి ఎమ్మెల్యే

కందుకూరు : రాళ్లపాడు రిజర్వాయరు పరిధిలో ఐదేళ్లుగా వరిసాగును రైతులు వదిలేసుకుని పొలాలు బీళ్లు పెట్టుకుని ఉండటమే గాక కందుకూరు నియోజకవర్గంలోని రమారమి 100 గ్రామాలకు తాగునీరందించే మంచినీటి పథకాలు కూడా రాళ్లపాడులో నీరు లేని కారణంగా మూలనపడి ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో రాళ్లపాడుకి సోమశిల జలాలు వచ్చేనా ఆ కల నెరవేరేనా అన్న సందేహాలు రైతులను కలవరానికి గురి చేస్తుండగా సోమశిల జలాలను చూపి రాళ్లపాడు నీటిని కామధేను ప్రాజెక్టుకి తరలించేందుకు ప్రభుత్వం గత సంవత్సరం జీవో నెం. 40 జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ జీవోపై అప్పట్లో రాళ్లపాడు ఆయకట్టు రైతుల్లోను కందుకూరు నియోజకవర్గంలోను పెద్ద ఎత్తున ఆందోళన రేకెత్తగా అప్పట్లో ఎమ్మెల్యే పోతుల రామారావు, మాజీఎమ్మెల్యే దివి శివరాం రాళ్లపాడు ఆయకట్టు కమిటీ ప్రతినిధులతో కలిసి వెళ్లి మంత్రి దేవినేని ఉమకు పరిస్థితిని వివరించారు. సోమశిల జలాలు రాళ్లపాడు రిజర్వాయరులోకి చేరాక నికరంగా కేటాయింపు ప్రకారం నీరందాకే కామధేను ప్రాజెక్టుకి నీటిని వినియోగించుకునేలా జీవోను సవరించాలని అప్పటివరకు పనులు చేయకూడదని కోరగా మంత్రి ఇందుకు హామీ ఇచ్చారు. ఏడాది క్రితం ఈ వ్యవహారం జరగటంతో ఈ ఎత్తిపోతల విషయం మరుగునపడగా ప్రస్తుతం వారు పనులన్నీ చక్కబెట్టుకుని టెండర్లు పూర్తి చేసుకుని యుద్ధప్రాతిపదికన నీటి తరలింపునకు సిద్ధమవుతుండటంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది.

రాళ్లపాడు అధికారులకు తెలియకుండా..

రాళ్లపాడు రిజర్వాయరు ఆయకట్టు రైతులలో నెలకొన్న ఆందోళనను అప్పట్లో అధికారులు కూడా ప్రభుత్వానికి నివేదించటంతో ప్రస్తుతం ఉదయగిరి ఎమ్మెల్యే, అక్కడి అధికారులు కనీసం రాళ్లపాడు ప్రాజెక్టు అధికారులకు కూడా తెలియకుండా శంకుస్థాపన కార్యక్రమం పూర్తిచేసి పనులు మొదలు పెట్టడంపై ఆందోళన వ్యక్తమవుతోంది. అయితే ఒకప్పుడు ఓ వెలుగు వెలిగిన చింతలదేవి గో క్షేత్రాన్ని పునరుద్ధరించటం, అక్కడ మేలుజాతి ఆవులు, కోడెలు అభివృద్ధి చెందేలా చూసేందుకు కామధేను క్షేత్రాన్ని ఏర్పాటు చేస్తుండటాన్ని అందరూ స్వాగతిస్తున్నప్పటికీ రాళ్లపాడు ఆయకట్టు రైతుల ఆందోళనను, వారి దుస్థితిని పట్టించుకోకుండా రాళ్లపాడు నీటి తరలింపునకు సిద్ధమవటం ఎంతవరకు న్యాయమని ప్రశ్నిస్తున్నారు. జీవో నెం. 40 ప్రకారం రాళ్లపాడు రిజర్వాయరు నుంచి ప్రతి రోజు 5 లక్షల లీటర్ల చొప్పున ఏడాది పొడవునా కామధేను క్షేత్రానికి నీటిని పంపింగ్ చేసుకోవచ్చు. అంటే ఏడాదికి 8 ఎంసీఎఫ్‌టీల నీటిని కామధేను క్షేత్రానికి వాడుకోవచ్చన్నమాట. ఇప్పటికే ఈ రిజర్వాయరు ఆధారంగా ఏర్పాటై ఉన్న మూడు భారీ మంచినీటి పథకాలకు లక్షల లీటర్ల నీటి అవసరం ఉండటం, ఇది కూడా తోడైతే ఇక ఓ మోస్తరు వర్షాలకు 16, 17 అడుగుల మేర నీరు చేరినా అవి ఈ పథకాల అవసరాలకే సరిపోతాయి తప్ప రాళ్లపాడు ఆయకట్టుకి నీరు వదిలే అవకాశం ఉండదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సోమశిల పనులకు అడ్డంకులు న్యాయమేనా?

సోమశిల ఉత్తర కాలువ పొడిగింపు పనులకు సంబంధించి భూసేకరణ సమస్యతో కాలువ పనులు నిలిచిపోయి ఉన్నది కూడా ప్రస్తుతం కామధేను క్షేత్రం ఏర్పాటవుతున్న చింతలదేవి గ్రామం పరిధిలోనే కావటం తెలిసిందే. అక్కడి రైతులు మా భూములకు తగిన పరిహారం, అర్హత కలిగిన రైతులకు దక్కేలా చూడాలని కోరుతూ దాదాపు ఎనిమిదేళ్లుగా పనులను నిలిపివేసి ఉన్న విషయం తెలిసిందే. ఇటీవల పలు దఫాలు కందుకూరు ఎమ్మెల్యే పోతుల రామారావు అక్కడి రైతులతో చర్చించటమే గాక వారిని స్వయంగా మంత్రి దేవినేని వద్దకు తీసుకెళ్లి హామీ ఇప్పించినా లాభం లేకుండా పోయింది. ఈ పరిస్థితుల్లో ఎగువనుంచి రాళ్లపాడులోకి సోమశిల నీరు రాకుండా వారే అడ్డుకోవటం, మరోపక్క అసలు రాని నీటిని చూయించి రాళ్లపాడు నీటిని తరలించుకుపోవటానికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టడం ఏమిటని ఈ ప్రాంత రైతులు ఆక్రోశిస్తున్నారు. ఇప్పటికైనా కామధేను ప్రాజెక్టుకి నీటి తరలింపునకు ఎత్తిపోతల ఏర్పాటు కోసం చూయిస్తున్న శ్రద్ధను రాళ్లపాడుకి సోమశిల జలాలు వచ్చేలా చింతలదేవి సమస్యను పరిష్కరించటానికి ఉదయగిరి ఎమ్మెల్యే చొరవ చూపాల్సిన బాధ్యత లేదా అని ఈ ప్రాంత రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగం ఈ వ్యవహారంపై దృష్టిసారించి ఈ సీజన్‌కి రాళ్లపాడుకి సోమశిల జలాలు వచ్చేలా చూడటంతో పాటు సోమశిల ఉత్తర కాలువలో రాళ్లపాడుకు కేటాయింపు సామర్థ్యం పెంచాలని కోరుతున్నారు.



నోడల్ దుకాణంలో కొనుగోలు చేస్తున్న మహిళలు

డ్వాక్రా మహిళల్లో నోడల్ స్టోర్ వెలుగు

ధరలు తక్కువ- నాణ్యత ఎక్కువ

మహిళలే నిర్వహణ

ప్రజల్లో ఆదరణ

టంగుటూరు : ధరలు తక్కువ,నాణ్యత ఎక్కువ.ఇదీ గ్రామీణ చిన్న వర్తకుల మండల నోడల్ స్టోర్ పరిస్థితి. వెలుగు సారథ్యంలోని మండల మహిళా చిన్న కిరాణా వర్తకుల సంఘం ఆధ్వర్యంలో టంగుటూరులో నెలకొల్పిన ఈదుకాణం ఇప్పుడిప్పుడే ప్రజలకు చేరువవుతోంది.డీఆర్‌డీఏ, వెలుగు వారు డ్వాక్రా మహిళలకు సరసమైన ధరలకు నాణ్యమైన నిత్యావసర సరుకులు అందించేందుకు దీన్ని ఏర్పాటు చేశారు. డ్వాక్రా మహిళల్లో చిన్న వ్యాపారాలు చేసే వారిని గుర్తించి వారి ద్వారా నిత్యావసర సరుకులు తమ డ్వాక్రా మహిళలకు చేరవేయాలని నిర్ణయించారు. డ్వాక్రా మహిళలలో ఇష్టపడి ముందుకొచ్చిన 52 మంది చిన్నవర్తకులతో మండల స్థాయిలో చిన్నవర్తకుల వ్యాపార సముదాయాన్ని ఏర్పాటు చేశారు. ఈసముదాయంలో చేరిన వ్యాపారులలో ఒక్కొక్కరి నుంచి సభ్యత్వరుసుంగా రూ100, అలాగే వాటా ధనంగా రూ.5వేలు కట్టించుకున్నారు.ఈప్రక్రియ ఈఏడాది మార్చిలో జరిగింది. మార్చిలోనే వీరు టంగుటూరులోని కొండపి రోడ్డులోని కార్పొరేషన్ బ్యాంకు ప్రక్కన మండల నోడల్ స్టోర్ పేరు మీద ఒక దుకాణం ఏర్పాటు చేశారు.తొలుత కొన్ని చిన్న చిన్న వస్తువులతో ఈదుకాణం ప్రారంభమై ఇప్పుడిప్పుడే అన్నిరకాలు నిత్యావసర సరుకులతో పూర్తి స్థాయికి చేరుకుంది. ఈదుకాణం ద్వారా కేవలం ఇందులో సభ్యులుగా ఉన్న చిన్న వర్తకులకే కాకుండా ఇతర చిన్న వర్తకులకు,నేరుగా కొనుగోలుకు వచ్చే వినియోగదారులకు సరుకులు అమ్ముతారు.ధరల్లో ఎలాంటి వ్యత్యాసం లేకుండా అందరికీ ఒకే ధరలకు సరుకుల పంపిణీ జరుగుతోంది.అయితే సాధారణ వినియోగదారులకంటే కూడా ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేసే చిన్నవర్తకులకు కొద్దిగా ధరలు తగ్గే అవకాశాలు లేకపోలేదు

వస్తు తయారీ కంపెనీలతో ఒప్పందాలు

వస్తుతయారీ కంపెనీలతో ఒప్పందాలు చేసుకొని వారి నుంచి సరుకులను నేరుగా కొనుగోలు చేసి అత్యంత తక్కువ ధరలకు ప్రజలకు అందించేందుకు ఈ దుకాణాన్ని ద్వారా ఏర్పాటు చేశారు.మధ్యవర్తులు లేక పోవడంతో ధరలు తక్కువగా ఉండే అవకాశం ఉంది. తొలి విడతలో వీరు కొన్ని కంపెనీలతో కొనుగోలు ఒప్పందం చేసుకున్నారు.ఐటీసీ,హిందుస్థాన్,ప్యార్లీ,పీఎన్‌జీ,కోల్‌గేట్,ప్యారాచూట్, గోద్రేజ్ తదితర కంపెనీలతో ఒప్పం దం ఉంది. ఈ కంపెనీలు తయారు చేస్తున్న గోధుమ పిండి,కారం,పసుపు,సర్ఫ్‌లు,అగ్గిపెట్టెలు,అన్ని రకాలు సోపులు,పేస్టులు,బ్రెష్‌లు,ఇతర కాస్మోటిక్స్,బిస్కెట్లు,విష్‌పర్లు,నూనెలు తదితర వస్తువులు కంపెనీల నుంచి నేరుగా కొనుగోలు చేసి తెస్తారు.దీని వలన ధరలు చాలా వరకు తగ్గే అవకాశం ఉంది.కంపెనీ తన ధరకు ఇంకా 2నుంచి4శాతం ధరలు తగ్గించి వీరికి సరుకులు ఇస్తారు.

హోల్‌సేల్ దుకాణాల నుంచి కొనుగోళ్లు

జిల్లా కేంద్రం ఒంగోలులోని పేరుమోసిన హోల్‌సేల్ దుకాణాల నుంచి సరుకులు కొనుగోలు చేసి తెస్తున్నారు.బెల్లం,పంచదార,కందిపప్పు,మినపపప్పు,శనగలు ఈ విధంగా కొనుగోలు చేసి తెస్తున్నారు.ఒక వైపు కంపెనీల నుంచి నేరుగా కొనుగోలు చేయడం,రెండవ వైపు హోల్‌సేల్ దుకాణాల నుంచి తీసుకరావడంతో ధరలు పూర్తిగా సామాన్యులకు అందుబాటులో ఉంటున్నాయి. చిన్న వర్తకులు ఇక్కడ కొనుగోలు చేస్తే వారు తమ వినియోగదారులకు తక్కువ ధరలకే వస్తువులు ఇచ్చే అవకాశం ఉంది.ఇతరులకు లాభదాయకంగానూ ఉంటుంది

ధరలు ఇలా..

నోడల్ స్టోర్‌లో.. (కేజీల్లో)	దుకాణాల్లో..
కందిపప్పు రూ.53	రూ.60
ఇడ్లీరవ్వ రూ.25	రూ.30
బెల్లం రూ.50	రూ.56
రుచిగోల్డ్ .రూ.59	రూ.65
సన్‌ఫ్లవర్ రూ.73	రూ.80
శనగపప్పు రూ.85	రూ.95
వేరుశనగపప్పురూ.90	రూ.120
శనగపిండి రూ.70	రూ.90
మినపప్పు రూ.67	రూ.80
కొబ్బరి రూ.108	రూ.120
గోధుమపిండి రూ.39	రూ.44
ఉప్మారవ్వ రూ.31	రూ.36
గోధుమరవ్వరూ.27-50	రూ.32
విష్‌పర్స్.రూ.28-50	రూ.34



లాభాపేక్ష లేనేలేదు

- తూమాటి రాజారావు, ఏపీఎం,వెలుగు

ఈ దుకాణంలో జరిగే అమ్మకాల్లో లాభాపేక్ష అన్న మాటే ఉండదని వెలుగు ఏపీఎం అన్నారు. కేవలం డ్వాక్రా మహిళలకు తక్కువ ధరలకు, నాణ్యమైన నిత్యావసర సరుకులు అందివ్వాలన్నదే ఈస్టోర్ ఏర్పాటు లక్ష్యం. అందుకే నిర్వహణ ఖర్చుల నివి ఎత్తం కొనుగోలు మీద 2శాతం మాత్రమే అదనంగా వసూలు చేస్తారు

ధ్రువీకరణ పత్రాలు పొందడం ఇలా...

అందుబాటులో ఉన్న మీ సేవా కేంద్రాల ద్వారా జారీ

బల్లికురవ: ప్రభుత్వం ప్రజలందరికి కావాల్సిన ధ్రువీకరణ పత్రాలు అందించేందుకు చర్యలు చేపట్టినా కొందరికి ఇప్పటికి సరైన అవగాహన లేక దళారుల బారిన పడి వేలకి వేలు వదిలించుకుంటున్నారు. రెవెన్యూ శాఖకి సంబంధించి రైతులు, విద్యార్థులకు బాగా అవసరం అయిన ధ్రువీకరణ పత్రాలు ఏ విధంగా పొందవచ్చు, ఎవరిని సంప్రదించాలి అనే వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

కుల ధ్రువీకరణ సర్టిఫికేట్ ఇలా...

కుల ధ్రువీకరణ పత్రాల కోసం ముందుగా దగ్గరలోని మీ సేవా కేంద్రంలో లభించే దరఖాస్తు ఫారం తీసుకొని అందులో పూర్తి వివరాలు నింపాలి. అవసరమైన జిరాక్స్ కాపీలను జత చేసి 45 రూపాయలు ఫీజు చెల్లించి మీ సేవా కేంద్రంలోనే దరఖాస్తు చేయాలి. వెంటనే మీ సేవ కేంద్రం నుంచి సర్టిఫికెట్ తహసీల్దార్ కార్యాలయానికి ఆన్‌లైన్‌లో పంపితే తహసీల్దార్ విచారణ చేసి సంతకం చేస్తారు. 30 పని దినాల్లోపు కుల ధ్రువీకరణ పత్రం మీ సేవా కేంద్రం జారీ చేస్తుంది. అత్యవసరం అయితే అధికార్లు కొన్నిసార్లు వెంటనే సర్టిఫికెట్ జారీ చేస్తారు. దరఖాస్తు దారులు కూడా దరఖాస్తుతో కావాల్సిన పత్రాలు ఇవ్వకుంటే తిరస్కరించే అ వకాశం ఉంది.

ఆదాయ ధ్రువీకరణ ఇలా..

ఆదాయ ధ్రువీకరణ పత్రం కోసం మీ సేవా కేం ద్రంలో దరఖాస్తు నింపి దీంతోపాటు ప్రైవేట్ సంస్థలో పనిచేసే ఆదాయ డిక్లరేషన్, వేతన సర్టిఫికెటును జత చేయాలి. దారి ద్ర రేఖకి దిగువన ఉన్న వారు తెల్ల రేషన్ కార్డు ఉంటే కార్డులో ఉన్న ఆదాయ ధ్రువీకరణ సరిపోతుంది. వీటితో పాటు అడ్రస్సు ప్రూఫ్, ఐడీ ప్రూఫ్ పత్రాలను జత చేస్తే వాటిని పరిశీలించి తహసీల్దార్ కార్యాలయం నుంచి ధ్రువీకరణ పత్రం మంజూరు చేస్తారు. దరఖాస్తుదారులు మీ సేవ కేంద్రం లోనే సర్టిఫికెట్ పొందవచ్చు.

నివాస ధ్రువీకరణ ఇలా...

గ్రామంలో నివశిస్తున్నట్లు కావలిసిన ధ్రువీకరణ ప త్రాల కోసం దరఖాస్తుదారులు మీసేవా కేంద్రంలో దరఖాస్తు నింపాలి. విద్యా సంస్థల నుంచి ఇచ్చే సర్టిఫికెట్‌తో పాటు అడ్రస్ ప్రూఫ్ ఐడీ, ప్రూఫ్ పత్రాలు జత చేసి 45 రూపాయల ఫీజు చెల్లించాలి. ఈ దరఖాస్తు తహసీల్దార్ కార్యాలయం ద్వారా వీఆర్‌వోకి చేరగానే దానిపై విచారణ జరిపి అన్ని ఆధారాలు సరిపోతే 7 రోజుల్లో నివాస ధ్రువీకరణ పత్రాన్ని అందిస్తారు.

గ్యాప్ సర్టిఫికేట్ ఇలా..

మండల తహసీల్దార్ కార్యాలయాల్లో గ్యాప్ సర్టిఫికేట్ పొందవచ్చు. విద్యలో వెనకబడిన విద్యార్థులు అనారోగ్య కారణాలతో చదవలేని వారు విధిగా ఉన్నత విద్య కోసం ఈ గ్యాప్ సర్టిఫికేట్‌లు సమర్పించాల్సి ఉంటుంది. ప్రభుత్వం ద్వారా స్కాలర్ షిప్‌లు పొందేందుకు అవసరం ఉంటుంది. దీనికోసం మీ సేవా కేంద్రాల్లో పది రూపాయల స్టాంప్ పేపరుపై ఎందుకోసం గ్యాప్ సర్టిఫికేట్ కావాలో సూచిస్తూ అఫిడవిట్ నోటరీ చేయించడంతో పాటు ఇద్దరు గెజిటెడ్ అధికారులతో సంతకాలతో కూడిన సర్టిఫికెట్లు విద్యార్హతల సర్టిఫికేట్లు జత చేయాల్సి ఉంటుంది. వీటన్నింటిని పరిశీలించిన రెవెన్యూ అధికారులు 15 పనిదినాల్లో గ్యాప్ సర్టిఫికేట్ జారీ చేస్తారు.

ఈబీసీ సర్టిఫికేట్ ఇలా..

ఈబీసీ అంటే ఎకనమికల్ బ్యాక్ వర్డ్ క్లాస్‌సెస్ సర్టిఫికెట్ ఆర్థికంగా వెనుకబడిన ఉన్నత వర్గాలు అని అంటారు. దీనిని ఓబీసీ కులస్థులు,నాయుడు, రెడ్డి, వైశ్య, బ్రాహ్మణ ఉన్నత వర్గాల వారు మీ సేవా కేం ద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలి. ఈబీసీ సర్టిఫికేట్ ఉంటే ప్రభుత్వం చదువుకునేందుకు స్కాలర్ షిఫ్‌లను ఇస్తుంది. వీటి కోసం సర్టిఫికెట్ అడ్రస్సు ఐడీ ప్రూఫ్‌లతో పాటు దరఖాస్తు చేసుకుంటే అన్నింటిని విచారించి 7 రోజుల్లో సర్టిఫికెట్‌ను అందిస్తారు.

ఓబీసీ సర్టిఫికేట్

ఓబీసీ సర్టిఫికేట్‌ను పొందేందుకు దరఖాస్తుదారుడు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు నింపి దీంతోపాటు కులం సూచించే సాక్ష్యంతో కూడిన పత్రం, ఆదాయ ధ్రువీకరణ ప త్రం ప్రైవేట్ ఉద్యోగి అయితే వేతన స్లిప్, దారిద్ర రేఖకి దిగువన ఉన్న వారు అయితే రేషన్ కార్డు విద్యార్హతల పత్రాలు జత చేసి మీ సేవలో దరఖాస్తుచేసుకోవాలి. అన్ని రకాల ఆధారాలను పరిశీలించిన రెవెన్యూ అధికార్లు అర్హులైన వారికి 15 దినాల్లో ఓబీసీ సర్టిఫికెట్ జారీ చేస్తారు.

అడంగల్ 1 బి పొందడం ఇలా..

రైతులు తమ భూములకు సంబంధించిన హక్కు పత్రం అడంగల్ 1బి, 1ఎ సర్టిఫికేట్లను మీ సేవ కేంద్రాల ద్వారా పొందవచ్చు. మీ సేవా కేంద్రాలలో దరఖాస్తును నింపి పట్టాదారు పాసు పుస్తకం, రేషన్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను దరఖాస్తుతో అందిస్తే మీ సేవా కేంద్రం వారు రెవెన్యూ శాఖకు ఆన్‌లైన్‌లో వివరాలు పంపితే విచారణ జరిపి 15 రోజుల్లో సర్టిఫికెట్లను మీ సేవ ద్వారానే జారీ చేస్తారు.



బల్లికురవలోని కస్తూర్బా విద్యాలయం

ఒట్టిపోయిన బోర్లు

రెండు వందల మంది విద్యార్థినులకు ఒకే చేతి పంపు

అందులోనూ అరగంటకు మించి రాని నీరు

నీరు లేక స్నానాలు కూడా మానుకుంటున్న బాలికలు

తాగేందుకు ఆర్వో ప్లాంటు నీటిని కొనుగోలు చేస్తున్న సిబ్బంది

కస్తూర్బాలో దాహం కేకలు

బల్లికురవ: బాలికలకు మెరుగైన విద్యను అందించేందుకు ఏర్పాటు చేసిన కస్తూర్బా బాలికల విద్యాలయంలో దాహం కేకలు వినిపిస్తున్నాయి. రోజూ బాలికలు బాత్రూమ్‌లకు, స్నా నాలకు, దుస్తులు ఉత్తుక్కునేందుకు సరిపడా నీరు లేక తీవ్ర అ వస్థలు పడుతున్నారు. కొందరు విద్యార్థినులు అయితే ఒక పూట స్నానం చేస్తున్నారు. కొందరు స్నానాలే చేయడం లేదు. విద్యార్థినులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించినా క్షేత్ర స్థాయిలో ఆచరణకు నోచుకోవడం లేదు. బల్లికురవ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రెండు వందల మంది బాలికలు విద్యను అభ్యసిస్తున్నారు. విద్యార్థులకు ప్రభు త్వం బోరు ఏర్పాటు చేయగా అందులో నీరు ఒట్టిపోయి నెలలు గడుస్తున్నది. పాఠశాల ఆవరణలో దాతలు చేతి పంపు వేయించారు. చేతి పంపు నీటితో గత కొంత కాలం నుంచి విద్యార్థినులు కాలం వెళ్లదీస్తున్నారు. ఉన్న చేతి పంపులో నీరు కూడా అరగంటకి మించి రాకపోవడంతో వారు అవస్థలు పడుతున్నా రు. సోమవారం చేతి పంపు కూడా మరమ్మతులకు గురి కావడంతో విద్యాలయంలో చుక్క నీరు లేకపోవడం తో విద్యార్థినులు స్నానాలు, మరుగుదొడ్లకి నీరు అందక తీవ్ర ఇబ్బందులకు లోనయ్యారు. విద్యాలయ ప్ర త్యేక అధికారి సరళకుమారి వెంటనే చేతి పంపు మరమ్మతులు చేయించినా నీరు ఒకేసారి వసరం కావడంతో విద్యార్థులు ఎదురు చూపులు చూశారు. రన్నింగ్ వాటర్ లేకపోవడంతో చేతి పంపు నీటిని బక్కెట్లతో బాలికలు మరుగుదొడ్లలోకి మోసుకు పోవాల్సి వస్తుంది. తాగునీరు మాత్రం ఆర్వో ప్లాంటు నుంచి కొనుగోలు చేసి విద్యార్థులకు అందిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పాలకులు స్పందించి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బోరు వేయించాలని విద్యార్థినులు, పాఠశాల సిబ్బంది కోరుతున్నారు.



దూరం నుంచి నీటిని తెచ్చుకుంటున్న చిన్నారి



ఎండి పోయిన బోరు



చేతి బోరు వద్ద నీరు పట్టుకుంటున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులు



నీరు లేక స్నానాలు మానుకున్నా

-పొన్నూరి సరోజని, పదో తరగతి విద్యార్థిని


విద్యాలయంలో బోరు ఎండిపోవడం, ఉన్న చేతి పంపు చెడిపోవడం, రక్షిత పథకం నీరు రాకపోవడంతో స్నానాలు కూడా ఒక పూటే చేస్తు న్నాం. రోజూ నీటి గురించి పెద్ద సమస్య అవుతుంది.

చేతి పంపుతో చేతులు నొప్పొస్తున్నాయి

-ఎన్. జ్యోతి, పదో తరగతి విద్యార్థిని



చేతి పంపులో ఎక్కడో అడుగున ఉన్న నీటిని బయటకు తీసుకురావాలంటే చేతులు నొప్పి పుడుతున్నాయి. రన్నింగ్ వాటర్ వచ్చే బోరు ఎండిపోయింది. మరుగుదొడ్ల వినియోగానికి బక్కెట్లతో నీటిని మోసుకుంటున్నాం. అధికారులు వెంటనే కొత్త బోరు వేయించాలి.



వంతుల వారీగా మంచినీటిని పట్టిస్తున్న విద్యార్థిని

At present member nations of NATO?

Current Affairs & GK

1. **ICC Women's Cricket World Cup 2017 won by…**
   1) England 2) India
   3) South Africa 4) Australia
2. **105th Indian Science Congress 2018 to be held in**
   1) Osmania University, Hyderabad
   2) S.V.University, Tirupati
   3) University of Mysore, Mysore
   4) University of Mumbai, Mumbai
3. **Find the wrong pair?**
   1) National Voters Day : January 25
   2) National Science Day : February 28
   3) National Mathematics Day : March 22
   4) National Civil Services Day : April 21
4. **Name the largest economy in the European Union (EU)?**
   1) United Kingdom 2) France
   3) Germany 4) None of these
5. **Which union ministry has launched an online complaint system "sexual harassment e-box" at workplace?**
   1) Ministry of Home Affairs
   2) Ministry of Law and Justice
   3) Ministry of Women and Child Development
   4) Ministry of Human Resource Development
6. **The United Nations declared 2017 as…..**
   1) International Year of Family Farming
   2) International Year of Soils
   3) International Year of Pulses
   4) International Year of Sustainable Tourism for Development
7. **Nobel Prizes are awarded every year in …..**
   1) 5 categories 2) 6 categories
   3) 7 categories 4) 8 categories
8. **Find the Indirect Tax?**
   1) Income Tax 2) Corporate Tax
   3) Gift Tax 4) Goods and Service Tax
9. **National Democratic Alliance (NDA) was founded in**
   1) 1998 2) 1999 3) 2000 4) None of these
10. **At present member nations of NATO?**
    1) 27 2) 28 3) 29 4) None of these
11. **Who is associated with Bachpan Bachao Andolan?**
    1) Medha Patkar 2) Anna Hazare
    3) Baba Amte 4) Kailash Satyarthi
12. **Income Tax Day observed every year in India on…..**
    1) June 29 2) July 24
    3) August 29 4) September 15
13. **Which country has recently declared total independence from IMF and World Bank (WB)?**
    1) North Korea 2) South Korea
    3) Bolivia 4) Myanmar
14. **Who is Takehiko Nakao?**
    1) The President of New Development Bank
    2) The President of Asian Development Bank
    3) The President of World Bank
    4) The President of Asian Infrastructure Investment Bank
15. **Who is the captain of Indian Cricket Team in ICC Women's World Cup 2017?**
    1) Harmanpreet Kaur 2) Poonam Raut
    3) Rajeshwari Gayakwad
    4) Mithali Raj
16. **Mossack Fonseca & Co., a law firm and corporate service provider, belongs to**
    1) Mauritius 2) Trinidad and Tobago
    3) Jamaica 4) Panama
17. **Ram Nath Kovind, the 14th President of India, assumed office on…..**
    1) 24 July 2017 2) 25 July 2017
    3) 26 July 2017 4) 27 July 2017
18. **Who was conferred with the Japan's imperial decoration 'Order of the Rising Sun' award for his contribution to fostering Japan-India ties?**
    1) Veerappa Moily 2) Shashi Tharoor
    3) Ashwani Kumar 4) None of these



A. Ravi Prakash Reddy
Senior Faculty

19. **Rahul Chaudhari is associated with which sport?**
    1) Billiards 2) Hockey
    3) Shooting 4) Kabaddi
20. **Who among the following person is NOT associated with BRICS countries?**
    1) Mauricio Macri 2) Vladimir Putin
    3) Jacob Zuma 4) Xi Jinping
21. **Which of the following is correct regarding Grand Slim (Tennis) 2017?**
    1) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Australia Open 2017, by defeating Rafael Nadal (Spain).
    2) Rafael Nadal (Spain) is the winner of Men's Singles in French Open 2017, by defeating Stan Wawrinka (Switzerland).
    3) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Wimbledon Open 2017, by defeating Marin Cilic (Croatia).
    4) All of the above

FOR ALL COMPETITIVE EXAMS

22. **Who is the ambassador for Central Government's flagship Skill India campaign, with the National Skill Development Corporation?**
    1) Amitabh Bachchan
    2) Shah Rukh Khan
    3) Priyanka Chopra 4) None of these



23. **Match the following?**

Company	Chairman
A. Amazon.com	(i) Mary Barra
B. General Motors	(ii) Jeff Bezos
C. IBM	(iii) Larry Ellison
D. Orcale Corporation	(iv) Mark Zuckerberg
E. Facebook	(v) Ginni Rometty

	A	B	C	D	E
1)	(v)	(iv)	(iii)	(ii)	(i)
2)	(i)	(ii)	(iii)	(iv)	(v)
3)	(i)	(iii)	(v)	(ii)	(iv)
4)	(ii)	(i)	(v)	(iii)	(iv)

24. **Shikha Sharma is the MD & CEO of……**
    1) Kotak Mahindra 2) AXIS Bank
    3) HDFC Bank 4) ICICI Bank
25. **The Fiscal Responsibility and Budget Management (FRBM) Committee headed by...**
    1) Arvind Subramanian
    2) Arvind Panagariya
    3) Ajit Kumar Doval
    4) Nand Kishore Singh (N. K. Singh)
26. **The 18th Anniversary of 'Kargil Vijay Diwas' was observed recently on…..**
    1) 24 July 2) 25 July 3) 26 July 4) 27 July
27. **The Insurance Regulatory and Development Authority of India (IRDAI) is head quartered at..**
    1) New Delhi 2) Mumbai
    3) Chennai 4) Hyderabad
28. **Mayawati is resigned from Rajya Sabha recently. She is the national President of …..**
    1) Bahujan Samaj Party (BSP)
    2) Samajwadi Party (SP)
    3) Nationalist Congress Party (NCP)
    4) All India Trinamool Congress (AITC)
29. **The World Economic Outlook (WEO) is a survey conducted and published by…..**
    1) World Trade Organisation (WTO)
    2) World Economic Forum (WEF)
    3) International Monetary Fund (IMF)
    4) Organisation for Economic Co-operation and Development (OECD)
30. **Which of the following is a nodal statutory agency responsible for protecting and promoting public health in India through the regulation and supervision of food safety?**
    1) FICCI 2) FIPO
    3) FSSAI 4) None of these
31. **Which of these are payment banks in India?**
    1) Airtel Payments Bank
    2) Paytm Payments Bank
    3) India Post Payments Bank
    4) All of the above
32. **Global Conference on Cyber Space (GCCS) 2017, the world's largest conference on cyber space and related issues, will be held in November 2017 in..**
    1) New Delhi 2) Mumbai
    3) Bengaluru 4) Hyderabad
33. **What is the 'Malabar Exercise 2017'?**
    1) It is the naval exercise amongst USA, UK and India.
    2) It is the naval exercise amongst Russia, Japan and India.
    3) It is the naval exercise amongst USA, Japan and South Korea.
    4) It is the naval exercise amongst USA, India and Japan.
34. **Which country faced highest number of terrorist attacks in 2016? (According to the Country Report on Terrorism released by the US State Department)**
    1) Iraq 2) Afghanistan 3) India 4) Pakistan
35. **Tedros Adhanom Ghebreyesus (Ethiopia) is the Director General of………**
    1) WTO 2) WHO 3) ILO 4) WEF
36. **Find the correct statement?**
    1) The Cabinet Committee on Economic Affairs (CCEA) has approved sale of government's 51.11% stake along with management control in HPCL to ONGC.
    2) The Union Ministry of Rural Development launched Aarambh mobile app for performance based maintenance contracting and community contracting for maintenance of rural roads.
    3) The Union Ministry of Earth Science has launched Sagar Vani, an integrated information dissemination system that will serve the coastal community, especially the fishermen community with the advisories and alerts towards their livelihood as well as their safety at Sea.
    4) All of the above
37. **Name the trophies/Cups which are associated with Tennis?**
    1) Davis Cup 2) Hopman Cup
    3) Fed Cup 4) All of the above
38. **The current Central Vigilance Commissioner of India?**
    1) K.K.Venugopal 2) K.V.Chowdary
    3) Achal Kumar Jyoti 4) R.K.Mathur

Answers

		11) 4	18) 3	25) 4	32) 1
		12) 2	19)4	26) 3	33) 4
1) 1	6) 4	13) 3	20) 1	27) 4	34) 1
2) 1	7) 2	14) 2	21) 4	28) 1	35) 2
3) 3	8) 4	15) 4	22) 3	29) 3	36) 4
4) 3	9) 1	16) 4	23) 4	30) 3	37) 4
5) 3	10) 3	17) 2	24) 2	31) 4	38) 2

JOBS ఉద్యోగాలు

పవర్ గ్రిడ్

న్యూఢిల్లీలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్-నార్త్ ఈస్టరన్ రీజియన్ పవర్ సిస్టం ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్‌కోసం కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 382

పోస్టులు - ఖాళీలు: ఫీల్డ్ ఇంజనీర్(ఎలక్ట్రికల్ 80, సివిల్ 42), ఫీల్డ్ సూపర్‌వైజర్(ఎలక్ట్రికల్ 192, సివిల్ 63), ఫీల్డ్ ఆఫీసర్(ఎన్విరాన్‌మెంట్ & సోషల్ మేనేజ్‌మెంట్)5

కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు

అర్హత: 55 శాతం మార్కులతో ఇంజనీర్ పోస్టులకు (బిఇ/ బిటెక్)(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్)/ బిఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి. సూపర్‌వైజర్ పోస్టులకు సంబంధిత విభాగంలో 55 శాతం మార్కులతో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: 29 ఏళ్లు మించరాదు

ఎంపిక: ఇంజనీర్ పోస్టులకు అభ్యర్థులను రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. సూపర్‌వైజర్ పోస్టులకు టెక్నికల్ నాలెడ్జ్ టెస్ట్, ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ ద్వారా ఎంపిక ఉంటుంది.

ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3 నుంచి

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16

వెబ్‌సైట్: www.powergridindia.com

హెచ్‌సిఎల్

హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్(హెచ్‌సిఎల్)- ట్రేడ్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్‌కు దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 42

ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 20, ఎలక్ట్రీషియన్ 16, వెల్డర్ 3, మెషినిస్ట్ 1, టర్నర్ 2

అర్హత: పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు 60 శాతం మార్కులతో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి.

వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి.

ట్రైనింగ్ వ్యవధి: ఏడాది

స్టయిపెండ్: రెండేళ్ల ఐటిఐ అభ్యర్థులకు నెలకు రూ.5148 కాగా ఏడాది ఐటిఐ కోర్సు చేసిన అభ్యర్థులకు రూ.4576

ఎంపిక: రాత పరీక్ష ద్వారా

రాత పరీక్ష: సెప్టెంబరు 10న

దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 19

చిరునామా: Ch Mgr.(HR)R&E, Indian Copper Complex, PO- Moubhandar - 832103, East Singhbhum, Jharkhand

వెబ్‌సైట్: www.hindustancopper.com

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్(బిఇసిఐఎల్)- **ఆఫీస్ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

ఖాళీలు: 25

అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. అడ్మినిస్ట్రేషన్ రంగంలో మూడేళ్ల అనుభవం ఉండాలి.

వయసు: 21 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి

వేతనం: నెలకు రూ.21,000

ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటరాక్షన్/ డిస్కషన్ ద్వారా

పరీక్షల వివరాలు: జనరల్ అవేర్‌నెస్, ఇంగ్లీష్ గ్రామర్, ఇంగ్లీష్ రైటింగ్ అంశాలకు సంబంధించి రాత పరీక్ష ఉంటుంది. స్కిల్ టెస్ట్‌లో వర్డ్, ఎక్సెల్& పవర్ పాయింట్ అంశాలమీద కంప్యూటర్ నాలెడ్జ్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ఉంటాయి.

దరఖాస్తు ఫీజు: 300

ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.

దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 18

చిరునామా: Assistant General Manager (HR), Corporate Office , BECIL Bhawan, c - 56/ A-17, Sector - 62, Noida 201307

వెబ్‌సైట్: www.becil.com

స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?

ఉష్ణం

1. **ఆర్‌సిసి రూఫ్‌లో స్టీలు కడ్డీలను వాడడానికి కారణం?**
ఎ) కాంక్రీటులోకి స్టీలు వ్యాపనం
బి) స్టీలు, కాంక్రీటు వ్యాకోచ గుణకాలు సమానం
సి) స్టీలు వ్యాకోచ గుణకం, కాంక్రీటు వ్యాకోచ గుణకం కంటే చాలా తక్కువ
డి) స్టీలు, కాంక్రీటు మధ్య ససంజన బలం, అసంజన బలం ఏర్పడేందుకు
2. **పరమ శూన్య ఉష్ణోగ్రతలను కొలిచేందుకు ఉపయోగించే ఉష్ణమాపకం?**
ఎ) వికిరణ ఉష్ణమాపకం
బి) పైరో హీలియో ఉష్ణమాపకం
సి) అయస్కాంత ఉష్ణమాపకం
డి) సీబెక్ ఉష్ణమాపకం
3. **ఒక లోహపు పలకలో వృత్తాకార రంధ్రం ఉన్న పలకను వేడిచేస్తే రంధ్రం వ్యాసం?**
ఎ) పెరుగుతుంది బి) మారదు
సి) తగ్గుతుంది డి) పైవేవీకావు
4. **కిందివాటిలో ఉష్ణోగ్రత మారినపుడు స్థితిస్థాపకత స్థిరత్వం కల్గిన పదార్థం?**
ఎ) ద్విలోహ పలక బి) ఎలిన్ వాక్
సి) ఇన్‌వార్ స్టీల్ డి) ఆల్‌నికో
5. **ఘనపరిమాణ వ్యాకోచ గుణకం?**
ఎ) దైర్ఘ్య వ్యాకోచ గుణకం కంటే తక్కువ
బి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి రెట్టింపు
సి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి సమానం
డి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి మూడు రెట్లు
6. **కింది వానిలో సరైన దానిని గుర్తించండి**
ఎ) $1^0C < 1^0F$ బి) $1^0C > 1^0F$
సి) $1\ ^0C \leq 1\ ^0F$ డి) $1^0C \geq 1\ ^0F$
7. **ఒక కెలోరి/ గ్రా. సెంటిగ్రేడ్ = -------- జౌల్/ కిగ్రా. కెల్విన్**
ఎ) 10^3 బి) 4.186 సి) 4.2×10^3 డి) 4.186×10^2
8. **ఒక స్టీలు కడ్డీ ఉష్ణోగ్రత 330K. దాని ఉష్ణోగ్రత సెంటీగ్రేడ్స్‌లో**
ఎ) 55 బి) 57 సి) 59 డి) 63
9. **బాహ్య పీడనం పెరిగితే**
ఎ) నీరు మరిగే ఉష్ణోగ్రత పెరుగుతుంది
బి) మంచు ద్రవీభవన ఉష్ణోగ్రత పెరుగుతుంది
సి) రెండూ పెరుగుతాయి డి) రెండూ తగ్గుతాయి
10. **విశిష్టోష్ణం--------- పై ఆధారపడుతుంది**
ఎ) పదార్థ ఉనికి బి) పదార్థ తొలి ఉష్ణోగ్రత
సి) పదార్థ తుది ఉష్ణోగ్రత డి) పదార్థ ద్రవ్యరాశి
11. **a, b, g మధ్య సంబంధం?**
ఎ) 2:3:1 బి) 1:2:3 సి) 2:1:3 డి) 3:2:1
12. **పైరో హీలియో మీటర్‌ను దేనిని కొలవడానికి ఉపయోగిస్తారు?**
ఎ) అల్ప ఉష్ణోగ్రత బి) అధిక ఉష్ణోగ్రత
సి) సౌర స్థిరాంకం డి) శోషణ సామర్థ్యం
13. **సూర్యుని ఉపరితల ఉష్ణోగ్రతను ఏ సూత్రం నుంచి అంచనా వేయవచ్చు?**
ఎ) న్యూటన్ శీతలీకరణ సూత్రం
బి) కిర్కాఫ్ సూత్రం సి) జౌల్ సూత్రం
డి) స్టీఫెన్ సూత్రం
14. **అధమ ఉష్ణ శోషకాలు?**
ఎ) అధమ ఉద్గారిణులు
బి) ఉత్తమ ఉద్గారిణులు
సి) ఎక్కువ పాలిష్‌తో ఉంటాయి
డి) ఉద్గారాలు కావు
15. **వికిరణ శక్తిని కొలవడానికి ఉపయోగపడని పరికరం**
ఎ) పైరోమీటర్ బి) బారోమీటర్
సి) కెలోరిమీటర్ డి) రేడియో మైకోర మీటర్
16. **సూర్యుని నుంచి వచ్చే ఉష్ణం భూమికి ఎలా చేరుతుంది?**
ఎ) వహనం బి) సంవహనం
సి) కణ పుంజం డి) వికిరణం



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ


గ్రూప్స్ ప్రత్యేకం - జనరల్ స్టడీస్ - ఫిజిక్స్

17. **ఏ ఉష్ణోగ్రత వద్ద వస్తువు వికిరణాన్ని ఉద్గారించదు?**
ఎ) 0^0C బి) -273^0C సి) 100^0C డి) 273^0C
18. **మానవ శరీర ఉష్ణోగ్రత?**
ఎ) $37^\circ C$ బి) $98.4^\circ F$ సి) $36.9^\circ C$ డి) ఎ, బి
19. **ప్రెషర్ కుక్కర్‌లో ఎంత వరకు ఉష్ణోగ్రత పెరుగుతుంది?**
ఎ) $110^\circ C$ బి) $120^\circ C$ సి) $130^\circ C$ డి) $150^\circ C$
20. **$10^\circ C$ గల A అనే వస్తువుకు 10K వద్ద B వస్తువుతో ఉష్ణీయ స్పర్శలో ఉంచితే ఉష్ణం ప్రవహించే దిశ?**
ఎ) B నుంచి A బి) B నుంచి B
సి) A నుంచి B డి) A నుంచి A
21. **సురక్షిత అగ్గిపుల్ల తల భాగంలో ----- ఉంటుంది?**
ఎ) ఆంటిమొని ట్రై సల్ఫైడ్
బి) ఆంటిమొని డై సల్ఫైడ్
సి) ఆంటిమొని ట్రై సల్ఫేట్
డి) ఆంటిమొని డై సల్ఫేట్
22. **సురక్షిత అగ్గి పెట్టె పక్క తలంలో ------ ఉంటుంది?**
ఎ) తెల్ల పాస్ఫరస్ బి) ఎర్ర పాస్ఫరస్
సి) పిండి డి) బంకమన్ను
13. **వేసవి రోజుల్లో ఉక్కపోతకు కారణం?**
ఎ) అధిక బాష్పీభవనం బి) అధిక ఉష్ణోగ్రత
సి) కరెంట్ కోత డి) సాంద్రీకరణం
24. **ఊర్ధ్వ స్థిర స్థానాన్ని గుర్తించేందుకు వాడే సాధనం?**
ఎ) ఆల్టిమీటర్ బి) హైగ్రో మీటర్
సి) హైడ్రో మీటర్ డి) హిప్సా మీటర్
25. **ఒక పదార్థ విశిష్టోష్ణం, దాని కెలోరిఫిక్ విలువలు సాధారణంగా**
ఎ) సమానం బి) అసమానం
సి) పోల్చలేం డి) పైవేవీకావు
26. **తాపన నియంత్రకాల్లో ఉపయోగించేది?**
ఎ) స్విచ్ బి) డయోడ్
సి) ద్విలోహ పట్టీ డి) ట్రయోడ్
27. **నీటి విశిష్టోష్ణం --------- cal/gr°C**
ఎ) 1 బి) 0.94 సి) 0.03 డి) 0.52
28. **స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?**
ఎ) పీడనం ఎక్కువైతే ద్రవీభవన స్థానం తగ్గుతుంది
బి) పీడనం ఎక్కువైతే నీరు మరిగే స్థానం పెరుగుతుంది
సి) పీడనం తక్కువైతే మంచు ద్రవీభవన స్థానం తగ్గుతుంది
డి) పీడనం తక్కువైతే నీరు మరిగే స్థానం తగ్గుతుంది
29. **అధిక దైర్ఘ్య వ్యాకోచ గుణకం గల పదార్థం?**
ఎ) అల్యూమినియం బి) రాగి సి) మంచు డి) సీసం
30. **ఉష్ణగతిక శాస్త్ర మొదటి నియమం?**
ఎ) $du = dq + dw$ బి) $dw = dq + dv$
సి) $dq = du + pdv$ డి) $dw = dq + pdv$
31. **అత్యధిక విశిష్టోష్ణం గల పదార్థం?**
ఎ) పాదరసం బి) నీరు సి) ఇనుము డి) వజ్రం
32. **ఏ ఉష్ణోగ్రత వద్ద సెంటీగ్రేడ్, ఫారన్‌హీట్ కొలతలు సమానంగా ఉంటాయి?**
ఎ) $0^\circ C$ బి) $32^\circ C$ సి) $-40^\circ C$ డి) $40^\circ F$
33. **ఏ ఉష్ణోగ్రత వద్ద వాయు ఘనపరిమాణం సున్న అవుతుంది?**
ఎ) $0^\circ C$ బి) $273^\circ C$ సి) $-273^\circ C$ డి) $546^\circ C$
34. **ఎస్‌టిపి వద్ద 1 మోల్ వాయువు ఘనపరిమాణం విలువ లీటర్లలో**
ఎ) 11.2 బి) 22.4 సి) 5.2 డి) 18.6
35. **$pv = nRT$ సమీకరణంలో n అనేది?**
ఎ) అవగాడ్రో సంఖ్య బి) మోల్స్ సంఖ్య
సి) వాయు పరమాణువుల సంఖ్య
డి) వాయు భారం
36. **టార్ అనేది దేని ప్రమాణం?**
ఎ) పీడనం బి) ఘనపరిమాణం
సి) సాంద్రత డి) ఉష్ణోగ్రత
37. **వాయు ఘనపరిమాణం, పీడనానికి మధ్య సంబంధాన్ని తెలిపేది?**
ఎ) చార్లెస్ నియమం బి) గెలూసాక్ నియమం
సి) బాయిల్ నియమం డి) డాల్టన్ నియమం
38. **ఒకే వ్యాపన వేగం గల వాయువుల జంటను గుర్తించండి?**
ఎ) CO, NO బి) N_2O, CO_2
సి) N_2O, CO డి) CO_3, CO_2
39. **కింది వాటిలో శీతలీకరణ పదార్థం?**
ఎ) క్లోరిన్ ద్రవం బి) అమ్మోనియా ద్రవం
సి) సంపీడ్యత ఆక్సిజన్ డి) సంపీడ్యత హీలియం
40. **స్థిరోష్ణక ప్రక్రియలో వాయువు వ్యాకోచం చెందితే అది**
ఎ) చల్లగా మారుతుంది బి) వేడెక్కుతుంది
సి) చల్లగా మారదు, వేడెక్కదు డి) పైవేవీ కాదు
41. **వాయువుపై ----------పెంచి ద్రవీకరిస్తారు**
ఎ) ద్రవ్యరాశి బి) ఘనపరిమాణం
సి) పీడనం డి) ఉష్ణోగ్రత
42. **వాయువుల అణు సిద్ధాంతాన్ని మొదట ప్రతిపాదించింది?**
ఎ) న్యూటన్ బి) బాయిల్ సి) బెర్నొలి డి) క్లాసియస్
43. **పీడనాన్ని పెంచి వాయు ఘనపరిమాణాన్ని తగ్గించే విధానాన్ని ఏమంటారు?**
ఎ) సంపీడ్యత బి) వ్యాపనం
సి) విసరణం డి) అధిశోషణం
44. **గ్రాహం విసరణ నియమాన్ని ఉపయోగించి బొగ్గు గనుల్లోని ఏ వాయువును గుర్తించవచ్చు?**
ఎ) ఆక్సిజన్ బి) మార్ష్ సి) హైడ్రోజన్ డి) క్లోరిన్
45. **O_2, N_2, H_2, CO_2 వంటి వాయువుల పీడనాన్ని దేని ద్వారా నిర్ణయిస్తారు?**
ఎ) బారోమీటర్ బి) మానోమీటర్
సి) స్టెరోమీటర్ డి) హైడ్రోమీటర్
46. **కింది వానిలో మంచి ఉష్ణ వాహకం?**
ఎ) గాజు బి) చెక్క సి) రాగి డి) కాగితం
47. **రసాయన శక్తిని ఉష్ణ శక్తిగా మార్చేది?**
ఎ) విద్యుత్ హీటర్ బి) టార్చిలైట్
సి) గ్యాస్ స్టవ్ డి) ఎలక్ట్రిక్ బల్బ్
48. **గాలిని ద్రవీకరించిన శాస్త్రవేత్త?**
ఎ) ఫారడే బి) లిండే
సి) దేవార్ డి) కామర్ లింగ్ ఓన్స్
49. **హైడ్రోజన్‌ను ద్రవీకరించిన మొదటి శాస్త్రవేత్త?**
ఎ) ఫారడే బి) లిడే సి) దేవార్ డి) కపిట్జా
50. **సీబెక్ ప్రభావానికి విపర్యం?**
ఎ) ఓమ్ నియమం బి) కిర్కాఫ్ నియమం
సి) జౌల్ నియమం డి) కూలోంబ్ నియమం

సమాధానాలు

1) బి	9) ఎ	17) బి	25) సి	34) బి	43) ఎ
2) సి	10) ఎ	18) డి	26) సి	35) బి	44) బి
3) ఎ	11) బి	19) బి	27) ఎ	36) ఎ	45) బి
4) బి	12) సి	20) సి	28) ఎ	37) సి	46) సి
5) డి	13) డి	21) ఎ	29) సి	38) బి	47) సి
6) బి	14) ఎ	22) బి	30) సి	39) బి	48) బి
7) సి	15) సి	23) ఎ	31) బి	40) ఎ	49) సి
8) బి	16) సి	24) డి	32) సి	41) సి	50) సి
			33) సి	42) సి	

అడ్మిషన్స్



బార్క్

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్(బార్క్) - **డిప్లొమా** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది ఏడాది వ్యవధి గల పోస్ట్ ఎమ్మెస్సీ ప్రోగ్రామ్.
విభాగం: రేడియోలాజికల్ ఫిజిక్స్
సీట్లు: 30(నాన్ స్పాన్సర్డ్ 25 కాగా స్పాన్సర్డ్ 5)
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(ఫిజిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 26 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నాన్ స్పాన్సర్డ్ అభ్యర్థులకు నెలకు రూ.9,300 ఇస్తారు
ఎంపిక: కామన్ ఎంట్రెన్స్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
కామన్ ఎంట్రెన్స్ టెస్ట్: సెప్టెంబరు 3
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 4 నుంచి 6 వరకు
పరీక్ష కేంద్రం & ఇంటర్వ్యూ వేదిక: New Training School Complex, Anushakti nagar, BARC, Trombay, Mumbai- 400094
అడ్మిషన్ ఫీజు: రూ.3000 **దరఖాస్తు ఫీజు:** రూ.200
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
వెబ్‌సైట్: recruit.barc.gov.in

క్యాట్ 2017

దేశంలోని పలు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) & ఇతర మేనేజ్‌మెంట్ సంస్థల్లో ప్రవేశానికి ఉద్దేశించిన **కామన్ అడ్మిషన్ టెస్ట్** (క్యాట్) 2017కు ప్రకటన విడుదలయింది.
అర్హత: ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
క్యాట్ 2017 స్కోర్ వ్యాలిడిటీ: 2018 డిసెంబరు 31 వరకు
అభ్యర్థుల ఎంపిక: షార్ట్ లిస్ట్, రిటెన్ ఎబిలిటీ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
క్యాట్ 2017 జరుగు తేదీ: నవంబరు 26న
అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 18 నుంచి
దరఖాస్తు ఫీజు: రూ.1800(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.900)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం ప్రారంభం: ఆగస్టు 9 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
వెబ్‌సైట్: www.iimcat.ac.in

JOBS ఉద్యోగాలు

విశాఖ వైద్య విధాన పరిషత్

విశాఖపట్నంలోని ఏపీ వైద్య విధాన పరిషత్ - సంబంధిత ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 35
పోస్టులు - ఖాళీలు: గైనకాలజిస్ట్ 3, అనెస్థటిస్ట్ 5, పీడియాట్రీషియన్ 6, స్టాఫ్ నర్స్ 21
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణత + సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నర్స్ పోస్టులకు ఇంటర్ + డిప్లొమా(జనరల్ నర్సింగ్/ మిడ్ వైఫరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 5
చిరునామా: District Coordinator of Hospital Services, Peda Waltair, Opp. Govt. ENT Hospital, Dt. Cold Chain Complex Building, Visakhapatnam.

ఎన్ఐఆర్‌డిపిఆర్

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ & పంచాయితీ రాజ్ (ఎన్ఐఆర్‌డిపిఆర్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జాయింట్ డైరెక్టర్
విభాగం: ట్రైనింగ్ & డెవలప్‌మెంట్
అసిస్టెంట్ డైరెక్టర్ **ఖాళీలు:** 2
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
ప్రాజెక్ట్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 12
వెబ్‌సైట్: www.nird.org.in, www.ddugky.info

నేడు 'ఉపాధి'పై బహిరంగ ప్రజావేదిక

త్రిపురాంతకం: అన్ని గ్రామాల పరిధిలో 2016 ఫిబ్రవరి 1 నుంచి 2017 మార్చి 31 వరకు నిర్వహించిన ఉపాధి హామీ పనులపై బహిరంగ ప్రజావేదిక మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతుందని ఎంపీడీవో కె.మాణిక్యరావు తెలిపారు. అటవీ శాఖ ద్వారా చేపట్టిన పనులు, పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన పనులు, హార్టి కల్చర్ ద్వారా చేపట్టిన పనులు, సామాజిక భద్రత పింఛన్‌లపై వేదిక నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజావేదికకు సంబంధిత మండల, గ్రామ స్థాయి అధికారులు, పోస్టల్ సిబ్బంది రికార్డులతో హాజరుకావాలన్నారు.

సర్వేలో గుర్తించిన వారికే గృహాలు


గ్రామసభలో విచారిస్తున్న తహసీల్దార్, అధికారులు

తహసీల్దార్ రత్నకుమారి

ఎర్రగొండపాలెం : ప్రజాసాధికారిక సర్వేలో గుర్తించిన లబ్ధిదారులకు పక్కాగృహాలు మంజూరవుతాయని తహసీల్దార్ రత్నకుమారి అన్నారు. సోమవారం గోళ్ళవీడిపీ గ్రామంలో సర్పంచ్ ఆవులయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ పల్స్‌సర్వేలో 199 మంది పక్కాగృహాలకు అర్హులను గుర్తించారని తెలిపారు. ఇప్పటికే కొంత మందికి మొదటి విడత ఇండ్లు మంజూరై నిర్మాణ పనులు చేపట్టారని అన్నారు. గ్రామ సభలో గుర్తించిన 190 పేర్లు మంజూరుకోసం ప్రభుత్వానికి పంపుతామని హౌసింగ్ ఏఈ ఆనందబాబు అన్నారు. ఈ సమావేశంలో ఏఆర్‌ఐ కేశవభట్టు, వీఆర్వో అచ్చయ్య, కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు గ్రామసభలో పాల్గొని లబ్ధిదారుల దరఖాస్తులను పరిశీలించారు. గ్రామ ప్రజలు అర్జీలు అందజేశారు.

పుల్లలచెరువు : పల్స్ సర్వే ఆధారంగా ఇల్లులేని పేదలకు ప్రధానమంత్రి ఆయోజన ద్వారా ఇంటి నిర్మాణానికి కేంద్రం రూ.2 లక్షలు మంజూరు చేస్తుందని హౌసింగ్ ఏఈ రమణమూర్తి తెలిపారు. సోమవారం చాపలమడుగు, చెన్నంపల్లి గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక జరిగింది. ఎంపీడీవో సూపరింటెండెంట్ గంగాధర్ రావు, కార్యదర్శి అంజిరెడ్డి పాల్గొన్నారు.

పాసుపుస్తకాల రద్దు విచారణలో జాప్యం

ఆందోళనలో బోయలపల్లి రైతులు


అక్రమ పాసుపుస్తకాల రద్దు కోరుతూ నిరసన తెలుపుతున్న రైతులు (ఫైల్‌ఫోటో)

ఎర్రగొండపాలెం : బోయలపల్లి ఎద్దులబీడు పట్టాదారు పాసుపుస్తకాలపై విచారణ నత్తనడకన సాగుతోంది. ఎద్దులబీడుకు చెందిన సర్వే నెంబరు 145 నుంచి 163 సర్వే నెంబర్లలో 97.69 ఎకరాల భూమిలో ఎర్రగొండపాలెం, వీరభద్రాపురం గ్రామానికి చెందిన వ్యక్తులు అక్రమంగా పాసుపుస్తకాలు పొందారని బోయలపల్లి రైతులు జులై 19వ తేదీన మీకోసంలో ఫిర్యాదు చేశారు. పాసుపుస్తకాలు రద్దుచేస్తారని తెలియడంతో పాసుపుస్తకాలు పొందిన వీరభద్రాపురం గ్రామవాసి డి.మౌళాలి మార్కాపురం పీఎన్‌సీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెల్సిందే. దీంతో బోయలపల్లి రైతులకు, పాసుపుస్తకాలు పొందినవారికి మధ్య ఘర్షణ జరిగింది. ఇరుగు వర్గాలపై ఎస్‌ఐ కేసు నమోదు చేయడం జరిగింది. 20వ తేదీ రాత్రి కొందరు బోయలపల్లి రైతులపై దాడికి పాల్పడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు 21వ తేదీన దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేశారు. అనంతరం బోయలపల్లి రైతులు తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న మార్కాపురం ఆర్డీవో పెంచలకిశోర్ రైతులతో మాట్లాడుతూ అక్రమంగా పొందిన పట్టాలను రద్దు చేస్తామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేశారే తప్ప, అక్రమ పట్టాలు రద్దు చేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

తహసీల్దార్ వివరణ

బోయలపల్లి ఎద్దులబీడు భూమిలో ఇతర గ్రామాల ప్రజలు పొందిన పట్టాదారు పాసుపుస్తకాలపై నివేదికను ఆర్డీవో కార్యాలయానికి పంపించినట్లు తహసీల్దార్ ఎం.రత్నకుమారి తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని అన్నారు.

'ఆరోగ్య రక్ష'పై అవగాహన

త్రిపురాంతకం: జడ్పీ పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్యరక్షపై అవగాహనా కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా డీటీఎల్ హుస్సేన్‌వలి మాట్లాడుతూ గులాబీరంగు రేషన్‌కార్డు, ఏకార్డు లేనివారు ఆరోగ్యరక్ష పథకంలో చేరేందుకు ఒక సభ్యుడికి ఏడాదికి రూ.1200 చెల్లించి ఎన్‌టీఆర్ వైద్యసేవలో అనుమతి పొందిన ప్రైవేటు వైద్యశాలల్లో 1048 వ్యాధులకు ఉచితంగా వైద్య సేవలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డీఎం నవీన్, వైద్య మిత్రలు లింగయ్య, ప్రభాకర్, పాల్గొన్నారు.

ఆరుగురు జూదరుల అరెస్టు

ఎర్రగొండపాలెం : గురిజేపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి పేకాట ఆడుతున్న 6 ఆరుగురు జూదరులను పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామని ఏఎస్‌ఐ రఫీద్దీన్ తెలిపారు. జూదరుల నుంచి రూ.4280 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను కోర్టులో హాజరు పెట్టనున్నట్లు తెలిపారు.

అట్రాసిటీ కేసుపై డీఎస్పీ విచారణ

పెద్ద దోర్నాల : పొలం తగాదా విషయమై చోటు చేసుకున్న ఇరువర్గాల ఘర్షణ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుకు దారితీసింది. పెద్ద బొమ్మలాపురానికి చెందిన బేతం జాన్, ఏగిలిశెట్టి ఏడుకొండలు మరో 6గురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయింది. ఈ క్రమంలో మార్కాపురం డీఎస్పీ రామాంజనేయులు, సీఐ మల్లికార్జునరావు, ఎస్‌ఐ జీ.రామకోటయ్య గ్రామంలో విచారణ నిర్వహించారు.


మాట్లాడుతున్న తహసీల్దార్ ప్రసాదరావు

వ్యాధులపట్ల అప్రమత్తం

పెద్ద దోర్నాల : సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ కేవీఆర్వీ ప్రసాదరావు అన్నారు. మండలంలోని చింతల గ్రామంలో తహసీల్దార్ ప్రసాదరావు పర్యటించారు. సమస్యలను గిరిజనుల ద్వారా తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రతతో పాటు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన అన్నారు. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో వీఆర్వో చలమారెడ్డి ఎంపీటీసీ పోతన్నతదితరులు పాల్గొన్నారు.

బంజరు భూములకై వినతి

పెద్ద దోర్నాల : నిరుపేదలకు బంజరు భూములు పంపిణీ చేయాలని తిమ్మాపురం గ్రామ దళితులు, బీసీలు తహసీల్దారు కార్యాలయం వద్ద సోమవారం ఆందోళనకు దిగారు. స్థానికేతరులు అయిన ముక్కుల పరిధిలోని 250 ఎకరాల బంజరుభూములను రెవెన్యూ అధికారులు అక్రమంగా కట్టబెట్టారని వారు ఆరోపించారు. దీనిపై విచారణ చేసి స్థానిక దళితులకు, బీసీలకు, గిరిజనులకు భూములను పంపిణీ చేయాలని డిప్యూటీ తహసీల్దారు వేణుగోపాల్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పి.తిరుమలయ్య, వెంకటయ్య, దానమయ్య, ప్రభావతి, ఆదిలక్ష్మి, అల్లూరమ్మ, బాలనాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

పెద్ద దోర్నాల : అయినముక్కుల గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ ఎం.ప్రభాకర్‌రావు, సర్పంచ్ మరియమ్మ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాసా రఘునాథరెడ్డి, జంగిలి పిచ్చయ్య, యక్కంటి వెంకటేశ్వర్‌రెడ్డి, బోళ్ల బాలక్రిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మామపై అల్లుడి దాడి

ఎర్రగొండపాలెం : మామపై అల్లుడు అంబు వేసిన ఘటన మండలం పోతురాజుపెంట గిరిజన గూడెంలో సోమవారం చోటుచేసుకుంది. భూమని బెడ్డయ్యపై స్వయాన అల్లుడు కుంచర్ల చంద్రయ్య అంబు వేయడంతో బెడ్డయ్య తీవ్రంగా గాయపడి ఎర్రగొండపాలెం వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. సోమవారం తన భార్య కన్పించడంలేదని మద్యం సేవించిన చంద్రయ్య మామ బెడ్డయ్య ఇంటి వద్దకు వచ్చి నా భార్యను ఎక్కడ దాచారు అని నిలదీశాడు. తమకు తెలియదని మామ చెప్పడంతో చంద్రయ్య మామపై అంబు వేయగా అది ఛాతీ కిందబాగాన గుచ్చుకుపోయింది. వెంటనే 108లో బెడ్డయ్యను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం మార్కాపురం వైద్యశాలకు పంపించారు. బెడ్డయ్య ఫిర్యాదు మేరకు చంద్రయ్యపై కేసు నమోదు చేశామని ఏఎస్‌ఐ రఫీద్దీన్ తెలిపారు.

తట్టు, పొంగు వ్యాధిపై అవగాహన

పెద్ద దోర్నాల : తట్టు, పొంగు వ్యాధిపై వైద్యాధికారి చంచయ్య ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంచయ్య మాట్లాడుతూ 9 నుంచి 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీంద్రనాథ్, ఆరోగ్య సిబ్బంది ఎలి యాజర్, భరత్‌భూషణ్ సమత తదితరులుపాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఇబ్బందుల్లో 'భోజన పథకం'

బిల్లుల చెల్లింపులో జాప్యం

అవస్థల్లో వంట ఏజెన్సీలు

పెద్దారవీడు: గ్రామీణ ప్రాంత నిరుపేదల కుటుంబాలకు చెందిన విద్యార్థులకు పోషక ఆహారం అందించాలనే ఉద్దేశంతో ప్రారంభించిన మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు కావడం లేదు. వివిధ నిబంధనలు, జీవోల పేరుతో ఈ పథకాన్ని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టాలని ప్రభుత్వం చూస్తుంది. ఇంత కాలం ఇబ్బందుల నడుమ ఏజెన్సీలు నిర్వహించిన వంట కార్మికులు నేడు అభద్రతకు గురవుతున్నారు. ఎప్పుడు తమ వంట ఏజెన్సీలను ప్రభుత్వం రద్దు చేస్తుందోనని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా మొత్తం 61 పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలవుతోంది. మొత్తం విద్యార్థులు 5680 మంది భోజన పథకాన్ని వినియోగించుకుంటున్నారు. ప్రభుత్వ తీరు కారణంగా మండలంలోని మొత్తం 32 పాఠశాలల్లో వంట గదులు ఉన్నాయి. పాఠశాలల్లో 10 నుంచి 15 వరకు వంట గదుల నిర్మాణాలు జరుగుతున్నాయి. విద్యార్థులకు అందించే మెనూ 7 శాతానికి పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చి నెలలు గడుస్తున్నా ఆచరణలో అమలు కావటం లేదు. మండల వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు ఇవ్వాల్సిన వేతనాలు సక్రమంగా అందటం లేదని వంట కార్మికులు వాపోతున్నారు. దీంతో కార్మికులు పూర్తి స్థాయిలో విద్యార్థులకు న్యాయం చేయలేని పరిస్థితి ఉంది. ఆహార విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాల్సిన అధికారులు నిర్లక్ష్య కారణంగా విద్యార్థులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. మరో వైపు మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలో ప్రైవేటు కంపెనీలకు అప్పచెప్తామని ప్రభుత్వం జారీ చేసింది. మెను ఇవ్వడంతో 114 మంది కార్మికుల జీవితాలు రోడ్డున పడే ప్రమాదం నెలకొంది. మండలంలోని ఏజెన్సీ కార్మికులకు వేతనాలు, బిల్లులు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. ప్రతి నెలా పెండింగ్ బిల్లులు చెల్లించి, వంట ఏజెన్సీలు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

శ్రీచైతన్యలో గణిత క్లబ్ ప్రారంభం

మార్కాపురం వన్‌టౌన్ : పట్టణంలోని స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో గణిత క్లబ్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దుర్గాలక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థుల్లో గణితంపై ఆలోచనా పద్ధతి, ప్లేవే మెథడ్ పరంగా అభివృద్ధిచేసే కోణంలో సృజనాత్మకత వెలికితీయడం కోసం ఈ క్లబ్‌ను ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో ఏజీఎం అంజయ్య, ఆర్ఐ పెద్దిరెడ్డి, ఏవో కృష్ణారెడ్డి, డీన్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతికూలతలు



సాగుచేసిన కొర్ర, కంది పంటలు

- వర్షాభావంతో ఖరీఫ్ సాగు ప్రశ్నార్థకం
- ఎండలతో పంటలు వాడుముఖం
- వర్షం కోసం రైతుల ఎదురుచూపులు

తర్లుపాడు : వాతావరణ ప్రతికూలతలతో ఖరీఫ్ సాగు ప్రశ్నార్థకమైంది. వేసిన పంటలకు తడుల లేక రైతులు ఆందోళన పడుతుంటే.. చినుకు జాడలేకపోగా ఎండలు వారిని కలవరపెడుతున్నారు.

మండలంలో 40 రోజుల క్రితం 750 హెక్టార్లలో కంది, 250 హెక్టార్లలో సజ్జ, 150 హెక్టార్లలో కొర్ర, 50 హెక్టార్లల్లో మినుము, 100 హెక్టార్లలో పశుగ్రాసం కోసం జొన్న పంటలను సాగు చేశారు.

నెల రోజుల నుంచి వర్షాలు లేవు. రెండు రోజుల నుంచి కాస్తున్న ఎండలకు పంటలు ఎండుముఖం పట్టడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో ఏ ఒక్క చెరువులో కూడా చుక్క నీరు లేకపోవటంతో పశువులు దాహార్తితో అలమటిస్తున్నాయి. గ్రాసం కూడా దొరక్కపోవడంతో వాటిని కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం వర్షం కురిస్తే వ్యవసాయ పనులు ముమ్మరం కానున్నాయి. ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలకు ఫసల్ బీమా పథకం నమోదు చేసుకునేందుకు ఈ నెల 31వ తేదీతో ముగియనున్న గడువును పెంచాలని రైతులు కోరుతున్నారు.

సత్యనారాయణరెడ్డి సేవలు అభినందనీయం



సత్యనారాయణరెడ్డిని సన్మానిస్తున్న కందుల తదితరులు

మార్కాపురం వన్‌టౌన్ : సమయ పాలన పాటించి, క్రమశిక్షణతో డివిజన్‌లోనే అతిపెద్ద పాఠశాలను సమర్థవంతంగా నడిపించిన వ్యక్తి సత్యనారాయణరెడ్డి అని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. స్థానిక జడ్పీ బాలుర ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై.సత్యనారాయణరెడ్డి బదిలీపై దేవరాజుగట్టు జడ్పీ ఉన్నతపాఠశాలకు వెళుతున్న సందర్భంగా సోమవారం ఆత్మీయ సత్కారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కందుల మాట్లాడుతూ సత్యనారాయణరెడ్డి అందరి సహకారం కోరి పాఠశాలలో అనేక సౌకర్యాలు కల్పించారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా నాణ్యమైన విద్య బోధించటంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. బదిలీలు సహజమే అయినా బాధ్యతగా పనిచేసే వ్యక్తులు వెళుతుంటే ఎంతో బాధగా ఉంటుందన్నారు. వేలాది మంది విద్యార్థులకు మంచి భవిష్యత్ అందించిన సత్యనారాయణరెడ్డి తన పదవీకాలంలో మరిన్ని సేవలు చే యాలని ఆకాక్షించారు. అనంతరం సత్యనారాయణరెడ్డిని ఘనంగా సన్మానించారు. బదిలీలపై వెళుతున్న మరో 23 మంది ఉపాధ్యాయులను కూడా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.సత్యనారాయణరెడ్డి, టీఎన్ జగన్నాథ్, చలపతిరావు, రవిచంద్రా, రమేష్‌బాబు పాల్గొన్నారు.

మానవ సేవే మాధవ సేవ

మార్కాపురం వన్‌టౌన్ : మానవసేవలోనే మాధవ సేవ ఉందనే సత్యాన్ని గ్రహించి దాతృత్వం కలిగి ఉండటం అభినందనీయమని ఆర్‌టీసీ డిపో మేనేజర్ ఎ.ఎస్ నరసింహులు అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపోలో పెద్దారవీడు మండలం కలనూతలకు చెందిన దివ్యాంగులు, మానసిక దివ్యాంగులైన 5వ తరగతిలోపు విద్యార్థులు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు అవసరమైన రాయితీ నగదు రూ. 4 వేలు పెద్దారవీడు మండల వైసీపీ అధ్యక్షుడు పి.కృష్ణారెడ్డి సోమవారం అందజేశారు.

• సినిమాలు

మార్కాపురం

శ్రీనివాస	- వైశాకం
రాధాకృష్ణ	- డిజె
సాయిబాలాజి	- ఫిదా
విశ్వేశ్వర	- దండుపాళ్యం-2
జగదీశ్వరీ	- గౌతమ్‌నంద
విజయా	- నిన్ను కోరి

పొదిలి

వెంకటేశ్వర	- ఫిదా
హరికృష్ణ	- గౌతమ్‌నంద
రాఘవేంద్ర	- పటేల్ ఎస్ఐఆర్

వినతుల వెల్లువ



అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

మార్కాపురం వన్‌టౌన్ : ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావిజ్ఞప్తుల కార్యక్రమానికి అర్జీలు వెల్లువెత్తాయి. పలు సమస్యలపై ప్రజలు ఆర్డీవో పి.కిశోర్‌కు వినతిపత్రాలు ఇచ్చారు. పలు మండల కార్యాలయాల్లో అధికారు లు తమకు పనులు చేయకుండా తి ప్పుతున్నారని ఫిర్యాదు చేశారు. వెంటనే ఆర్డీవో సంబంధిత అధికారులకు ఫోన్లు చేసి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ సూపరింటెండెంట్ సరోజిని, సీడీపీవోలు జి.లక్ష్మీదేవి, షేక్ రమిజాబాను పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయాలి

పొదిలి : ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి మంచిపేరు తెచ్చుకోవాలని ఎంపీపీ కె. నరసింహారావు సూచించారు. సోమవారం స్థానిక ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీ అయిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చి గురుతరమైన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. జడ్పీటీసీ సభ్యుడు వి.సాయిరాజేశ్వరరావు మాట్లాడుతూ ఏ ఉద్యోగికి అయిన బదిలీ సహజమని, పనిచేసిన చోట మంచి పేరు తెచ్చుకుంటే ప్రజలకు ఎల్లప్పుడూ గుర్తు ఉంటారన్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పొదిలి సర్పంచ్ గంగవరపు దీప, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి



ధర్నా చేస్తున్న నాగులవరం గ్రామస్థులు

మార్కాపురం వన్‌టౌన్ : తమకు ఇళ్ల స్థలాలు కేటాయించి, పట్టాలు మంజూరు చేయాలని పెద్దనాగులవరం గ్రామస్థులు స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఎన్నో ఏళ్లుగా ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చిన అధికారులు తమను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం రైతు సంఘ మండల కార్యదర్శి టి.ఏడుకొండలుతో కలిసి ఇంచార్జి తహసీల్దారు శర్మకు వినతిపత్రం అందజేశారు.

ఉపాధ్యాయులకు సన్మానం

మార్కాపురం వన్‌టౌన్ : మండలంలోని భూపతిపల్లె ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలిపై వెళుతున్న ఉపాధ్యాయులకు సోమవారం సన్మానం నిర్వహించారు. పి.ఆనంద్‌బాబు, ఎన్. విజయభాస్కర్‌రెడ్డి, బి.విక్టర్, టీఎన్ మూర్తి, కె. హెప్సిబా, వై.భాగ్యమ్మ, వి.ఉదయభాస్కర్, ఎన్. మల్లికార్జున, రాజులను ప్రధానోపాధ్యాయుడు తోటా రామకృష్ణ ఆధ్వర్యంలో సన్మానించారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

ప్రమాదకరంగా చిన్న బ్రిడ్జి

● మురుగు పారక దెబ్బతిన్న పునాదులు ● కూలేందుకు సిద్ధంగా ఉన్న వైనం

మార్కాపురం వన్‌టౌన్: పట్టణం శరవేగంగా విస్తరిస్తున్నా ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించడంలో పాలక వర్గాలు, అధికారులు విఫలమవుతున్నారు. పట్టణంలోని 8, 9 వార్డుల పరిధిలో వందల సంవత్సరాల క్రితం సప్లయ్ చానల్‌పై ఆంగ్లేయులు బ్రిడ్జిని నిర్మించారు. ఏబీఎం కాంపౌండ్ వద్ద పెద్ద బ్రిడ్జి, 15, 9 వార్డుల్లో చిన్న బ్రిడ్జిలు ఏర్పాటుచేశారు. 15వ వార్డులో కూలిపోగా, 9వ వార్డులో చిన్న బ్రిడ్జి శిథిలావస్థకు చేరింది. బ్రిడ్జి కింద మురుగు నీరు చేరి పారకపోవడంతో పునాదులు దెబ్బతిన్నాయి. గతంలో పటిష్ఠంగా నిర్మించినందునే ఇన్నేళ్లు బ్రిడ్జి పునాదులపై నిలిచింది. ఇటీవల స్వల్ప మరమ్మతులు చేపట్టినా అడుగు భాగాన గోడలు దెబ్బతిని రాళ్లు ఊడుతున్నాయి. నిత్యం అనేక మోటారు సైకిళ్లు, పాదాచారులు ఈ దారినే వెళ్తుంటారు. దీని స్థానంలో నూతన బ్రిడ్జిని నిర్మించి, విశ్వేశ్వర థియేటర్ నుంచి తూర్పువీధి, తేరు వీధి, గొర్లగడ్డల నుంచి ఆర్‌టీసీ బస్టాండ్ వరకు వన్‌వే ఏర్పాటు చేస్తే ట్రాఫిక్ రద్దీని తగ్గించవచ్చు.



సప్లయ్ చానల్‌పై చిన్న బ్రిడ్జి

కూలడానికి సిద్ధంగా ఉన్న బ్రిడ్జి గోడలు



పునాదులను దెబ్బతీస్తున్న మురుగు నీరు

నవ్వుల్ నవ్వుల్



మిస్టర్ మేధావి : అరేయ్! ఈ రోజు టీవీలో 30 అడుగుల పామును చూపిస్తారట! కానీ ఏం లాభం నేను మాత్రం కేవలం తోకనే చూడగలను.

నిరంజన్ : అలా ఎందుకు రా?

మిస్టర్ మేధావి : మా టీవీ 24 అంగుళాలదే రా!

నిరంజన్ : !!!!!!!!!!!!!

ఔనా !



ఉత్తరంపై అడ్రస్ రాస్తేనే.. గమ్యస్థానానికి చేరవేస్తారనేది అందరికీ తెలిసిన విషయం. కానీ ఐస్‌లాండ్‌లో అడ్రస్ రాయక పోయినా.. గమ్యం తాలూకు మ్యాప్ గీస్తే సరిపోతుంది.

మీకు తెలుసా?



మనిషి మెదడు పెరుగుదల... 18 ఏళ్లకు ఆగిపోతుంది.

చెప్పగలరా?

సరుకులో ఉన్నా గానీ ఉరుకులో లేను

మరుపులో ఉన్నా గానీ మెరుపులో లేను

గాయంలో ఉన్నా గానీ గానంలో లేను

అయితే ఇంతకీ నేనెవరో చెప్పగలరా?



చిట్టి హృదయాలు

పదకొండు ఫేస్‌బుక్ పోస్టులు.. యాభై ఏడు ఈ-మెయిల్స్.. వంద ఫోన్ కాల్స్.. రెండొందల వాట్సాప్ మెసేజ్‌లు.. మూడొందల ఎస్‌ఎమ్‌ఎస్‌లు... ఐదుగురికి ప్రాణం పోశాయి. ఎలా?

* * *

అందరూ స్కూలు విద్యార్థులే. కానీ అందరిలోనూ ఏదో చేయాలనే ఆరాటమే. వాళ్ల ముందున్నది.. కొండంత లక్ష్యం అయినా అధైర్యపడకుండా అడుగు ముందుకు వేశారు. హృదయ సంబంధ లోపంతో బాధపడుతున్న 41 మంది చిన్నారుల బతుకుల్లో నవ్వుల వెలుగులు పూయించారు.

అద్భుతం చేశాయ్!

కాంజెన్షియన్ హార్ట్ డిసీజ్(సీహెచ్‌డీ).. అంటే హృదయాకార లోపంతో పుట్టడం. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. మన దేశంలో ఏటా 1.6 లక్షల పిల్లలు.. హృదయ సంబంధ లోపాలతో పుడుతున్నారు. వారిలో దాదాపు 78 వేల మంది చనిపోతున్నారు. 33 శాతం మంది మాత్రమే ఈ వ్యాధికి చికిత్స చేయిస్తున్నారు. పేదలు, దిగువ మధ్యతరగతి కుటుంబాలు మాత్రం తమ పిల్లలకు ప్రాణాంతక వ్యాధి ఉందని తెలిసినా.. నయం చేయించడానికి తగినంత డబ్బులు లేక వారిని కోల్పోతున్నారు. ఎంతో తీవ్ర సమస్యగా పరిణమిస్తున్న దీని గురించి తెలుసుకున్న 'ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బెంగళూరు నార్త్' (డీపీఎస్‌బీఎన్) విద్యార్థులు తమ వంతుగా ఏమైనా చేయాలని భావించారు. అందుకోసం 60 రోజుల్లో 20 లక్షల రూపాయల విరాళాలు సేకరించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. సీహెచ్‌డీతో బాధపడే పేద చిన్నారులకు గుండె ఆపరేషన్ చేయించే ఉద్దేశంతో 'డీపీఎస్ బిగ్ హార్ట్స్' పేరుతో ఆన్‌లైన్ క్యాంపెయిన్‌కు శ్రీకారం చుట్టారు. 'ఫ్యుయల్ ఏ డ్రీమ్' ఆన్‌లైన్ క్రౌడ్ ఫండింగ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్యాంపెయిన్‌ను ముందుకు నడిపించారు.

ఇంటింటికీ వెళ్లి విరాళాలు సేకరించాలంటే.. ఎంతో సమయం వృథా అవుతుంది. అందుకే విద్యార్థులంతా ఆన్‌లైన్ మార్గాన్ని ఎంచుకున్నారు. విద్యార్థులు తమ కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్న వాళ్ల అందరికీ మెసేజ్‌ల రూపంలో తమ సందేశాన్ని పంపించారు. ఫేస్‌బుక్, యూట్యూబ్, వాట్సాప్, ఈ-మెయిల్.. ఇలా ప్రతి మాధ్యమాన్నీ వాడుకున్నారు.

- ఒక పిల్లోడికి 'గుండె ఆపరేషన్' చేయించాలంటే.. కనిష్ఠంగా 40 వేల రూపాయలు ఖర్చవుతుంది.
- 'డీపీఎస్‌బీఎన్'లో చదువుతున్న యాభై మంది విద్యార్థులు స్వచ్ఛందంగా ఈ క్యాంపెయిన్‌లో పాల్గొన్నారు.
- ఒక్కో విద్యార్థి విరాళాల ద్వారా మినిమమ్ 40 వేల రూపాయల సేకరించాలి.
- ఈ క్యాంపెయిన్ ద్వారా విద్యార్థులు 17 లక్షల రూపాయలను సేకరించారు. దాదాపు 41 మంది పేద చిన్నారులకు ఆయువు పోశారు.

'రెండు నెలల్లోనే.. మా విద్యార్థులు 41మంది చిన్నారుల జీవితాలను కాపాడారంటే. ఒక్కసారి ఊహించండి.. మనం తలుచుకుంటే ఎంతోమందికి జీవితాన్నివ్వగలం. సంతోషాలను పంచగలం. మంచి కోసం సమయాన్ని కేటాయించండి. వీలైనంత సాయం చేయండి. అందుకోసం టెక్నాలజీని వాడుకోండి'

- డీపీఎస్‌బీఎన్ ప్రిన్సిపాల్



'24 గంటల్లోనే నేను అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నాను. 40 వేలు పోగయ్యాయి. నాకు డబ్బులు ఇచ్చిన వాళ్లంతా సాయం చేయలేదు. ఓ ప్రాణాన్ని కాపాడారు. కేవలం ఒకే ఒక్క రోజులో.. ఓ ప్రాణం నిలబడింది. అప్పుడే నాకో ఆలోచన మొదలైంది. ఎంతోమంది మనసున్నవారున్నారు. సాయం చేయడానికి ముందుకు వస్తున్నారు. ఇక్కడితో ఆగిపోకూడదని అనుకున్నాను. ఐదు వారాలు నిరంతరాయంగా ఫోన్‌కాల్స్, మేసేజెస్, ఈమెయిల్స్ చేస్తూనే ఉన్నాను. నా ప్రయత్నం ఫలించింది. మొత్తంగా 2 లక్షల ఐదు వందల రూపాయల విరాళాలు సేకరించాను. ఐదుగురు చిన్నారుల ప్రాణం కాపాడాను. ఈ ఆనందాన్ని మాటల్లో చెప్పలేకపోతున్నాను'

- క్రిష్ చెంగప్ప.

పదవినోదం


ఆధారాలకు సరైన ఆంగ్లపదాలను గడుల్లో రాయండి

1. మంచు			W
2. తక్కువ			W
3. విల్లు			W
4. ఆవు			W
5. వరుస			W

దారి కనుక్కోండి



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. సపంమీ ▸ ....
2. జబులు ▸ ....
3. వుకొలు ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. CWRO ▸ ....
2. CERA ▸ ....
3. DWIN ▸ ....

- పత్తిపాక అంకిత, హైదరాబాద్

చుక్కలు కలపండి



జవాబులు

చెప్పగలరా? : సమయం జంబ్లింగ్ వర్డ్స్ : 1.CROW 2.RACE 3.WIND
జంతర్‌మంతర్ : 1. సమీపం 2. జలుబు 3. కొలువు పదవినోదం : 1.dew 2.low 3.bow 4.cow 5.row 6.new

రిజిస్ట్రేషన్ కార్యాలయాలు కిటకిట

ఒంగోలు క్రైం : భూముల విలువ మంగళవారం నుంచి పెరుగుతున్న నేపథ్యంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద సోమవారం రద్దీ ఏర్పడింది. భారీ సంఖ్యలో రిజిస్ట్రేషన్‌లు జరిగాయి. పెద్దఎత్తున దస్తావేజులు రావడం, సర్వర్‌పై భారం పడి తరచూ మొరాయించడంతో తీవ్ర జాప్యం జరిగింది. దీంతో అధికారులు అర్ధరాత్రి వరకూ రిజిస్ట్రేషన్‌లు చేశారు.

ప్రభుత్వం ఏడాదికి ఒకసారి, కొన్ని సందర్భాల్లో రెండేళ్లకు ఒకసారి భూముల విలువ పెంచుతుంది. ఆ ప్రకారం రెండేళ్ల క్రితం గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, ముఖ్యమైన ప్రదేశాలలో మార్కెట్ విలువకు సమాంతరంగా భూముల విలువను నిర్దేశించింది. గత ఏడాది ఆగస్టులో మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌ల పరిధిలో మాత్రమే 10శాతం పెంచింది. గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం పాత ధరలను అమలు చేసింది. ఈ ఏడాది అన్ని ప్రాంతాల్లోనూ పెంచుతూ ఇటీవల నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ వ్యవసాయ భూములు, ప్లాట్లు, ఫ్లాట్‌లు, ఇతర అన్ని రకాల ఆస్తుల విలువను సరాసరిన పదిహేను శాతం పెంచింది. కొన్ని ప్రాంతాల్లో ఐదుశాతం పెరగ్గా, కొన్ని చోట్ల పెరుగుదల 25 శాతం వరకూ ఉంది. కొత్త ధరలు మంగళవారం నుంచి అమల్లోకి తీసుకురానున్నట్లు ప్రకటించింది. దీంతో చివరి రోజైన సోమవారం భారీ సంఖ్యలో రిజిస్ట్రేషన్‌లు జరిగాయి. గత వారం రోజుల్లో 2600 దస్తావేజులు రిజిస్ట్రేషన్ కాగా ప్రభుత్వానికి రూ. 3 కోట్ల వరకూ ఆదాయం లభించింది. ఒక్క సోమవారం 700 దస్తావేజుల రిజిస్ట్రేషన్‌లు జరగ్గా ప్రభుత్వ ఖజానాకు రూ. కోటి వరకూ సమకూరింది. ఒంగోలు, చీరాల, మార్కాపురం, కందుకూరు, తదితర ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్‌లు అధికంగా జరిగాయి. ఒంగోలులో జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వందకు పైగా రిజిస్ట్రేషన్‌లు జరిగాయి. కనిగిరిలో 70కి పైగా రిజిస్ట్రేషన్‌లు చేశారు.



ఒంగోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద రిజిస్ట్రేషన్‌ల కోసం వేచి ఉన్న ప్రజలు

సర్వర్ సమస్యతో జాప్యం

భూముల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ప్రభుత్వం ఆన్‌లైన్ విధానాన్ని అమలు చేస్తోంది. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్‌లు భారీగా జరగడంతో పలు పర్యాయాలు సర్వర్ సమస్య నెలకొంది. దీంతో రిజిస్ట్రేషన్‌లలో తీవ్ర జాప్యం జరిగింది. సాయంత్రం ఐదు గంటల వరకూ వచ్చిన దస్తావేజులకు టోకెన్ నెంబర్‌లు ఇచ్చిన అధికారులు అర్ధరాత్రి వరకూ రిజిస్ట్రేషన్‌లు చేశారు.

నేటి నుంచి అమల్లోకి కొత్త ధరలు

మురళీ కృష్ణ, జిల్లా రిజిస్ట్రార్

జిల్లాలో భూముల విలువ ప్రాంతాల వారీగా ఐదు నుంచి 25 శాతం వరకు పెంచినట్లు ఒంగోలు జిల్లా రిజిస్ట్రార్ మురళీ కృష్ణ తెలిపారు. కొత్త ధరలు మంగళవారం నుంచి అమల్లోకి వస్తాయన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచామన్నారు. గత ఏడాది భూముల విలువ పెరిగినప్పుడు ఇంతకంటే ఎక్కువ సంఖ్యలో రిజిస్ట్రేషన్‌లు జరిగాయని ఆయన చెప్పారు.

హెడ్ రెగ్యులేటరీకి మార్గం సుగమం

ఒంగోలు, ఆంధ్రజ్యోతి : వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పుష్కరకాలంగా పెండింగ్‌లో ఉన్న హెడ్‌రెగ్యులేటరీ పనులకు పచ్చజెండా ఊపింది. టెండర్‌ను కూడా ఖరారు చేసింది. త్వరలో ఈ పనులు ప్రారంభమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి.

జిల్లాలో అత్యంత కీలకమైన వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు 2005 అక్టోబర్‌లో ఐదు ప్యాకేజీలుగా ప్రారంభమయ్యాయి. అందులో ఒకటో ప్యాకేజీలోనే తొలి టన్నెల్, హెడ్‌రెగ్యులేటరీ, ఐదో ప్యాకేజీలో రెండో టన్నెల్, దానికి సంబంధించిన హెడ్‌రెగ్యులేటరీ నిర్మాణాలు ఉన్నాయి. వీటన్నింటినీ కలిపి టెండర్లు పిలిచి ఏజెన్సీలు ఖరారు చేశారు. తొలి టన్నెల్ పనులు 2005లోనూ, రెండో టన్నెల్ పనులు 2007లోనూ ప్రారంభించారు. ఒక్కో టన్నెల్ 18.80 కి.మీ తవ్వకం చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు తొలి టన్నెల్ 14.50 కి.మీ, రెండో టన్నెల్ సుమారు 10 కి.మీ తవ్వకం జరిగింది. అయితే ఆ టన్నెళ్లకు సంబంధించి కృష్ణానది నుంచి నీరు తీసుకొనేందుకు నదికి దగ్గరలో కొల్లంవాగు వద్ద నిర్మించాల్సిన హెడ్ రెగ్యులటరీల పనులు మాత్రం సదరు ఏజెన్సీలు చేపట్ట లేదు.

ప్రత్యేకంగా టెండర్‌ల ఆహ్వానం

ఈ నేపథ్యంలో 2018లోపు వెలిగొండ పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది. హెడ్ రెగ్యులేటరీ పనులు చేపట్టకపోతే టన్నెళ్ల తవ్వకాలు, ఇతర అన్ని పనులు పూర్తి చేసినా నీరు వచ్చేదారి లేదన్న విషయాన్ని ఈ ఏడాది మార్చిలో సీఎం స్థాయిలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ప్రభుత్వం గుర్తించింది. దీంతో సదరు పనులను ఆ ఏజెన్సీల నుంచి తొలగించి మరో ఏజెన్సీ ద్వారా చేయించాలని మొత్తం ప్రక్రియ నెలలో పూర్తి చేసి పనులు చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తదనుగుణంగా ప్రాజెక్టు అధికారులు చర్యలు చేపట్టగా పలు ఆటంకాలు ఎదురవుతూ వచ్చాయి. ఏప్రిల్ ఆఖరులో ఇంచుమించు టెండర్ల దశకు వచ్చింది. తొలుత నది వైపు నుంచి కూడా టన్నెల్ తవ్వకాలు చేపట్టాలని అధికారులు నిర్ణయం తీసుకున్నా ప్రభుత్వ సాంకేతిక సలహా మండలి అభ్యంతరంతో దానిని ఉపసంహరించుకున్నారు. తర్వాత రెండు టన్నెళ్లకు కలిపి మూడు పెద్ద గేట్లతో హెడ్ రెగ్యులేటరీ, దానికి అనుబంధంగా ఒక టన్నెల్‌ను 108 మీటర్ల తవ్వకం, అప్రోచ్ కాలువ ఏర్పాటు పనులను కలిపి రూ. 91.15 కోట్లతో ఏప్రిల్ ఆఖరులో టెండర్ పిలిచారు. తొలుత ఎవరూ టెండర్ దాఖలు చేయకపోవడంతో మరోసారి ఆహ్వానించారు. ఆ సమయంలో హైదరాబాద్‌కు చెందిన ఆర్కే ఇన్‌ఫ్రా సంస్థ 4.71 శాతం అధికంతో బిడ్ దాఖలు చేసింది. సదరు సంస్థ కడప జిల్లా టీడీపీకి చెందిన ముఖ్యనేతకు చెందినదని సమాచారం. ఆ విషయం అలా ఉంచితే దాదాపు రెండు మాసాలపాటు సదరు టెండర్‌లోని సాంకేతిక, ఆర్థిక అంశాలపై ప్రాజెక్టు అధికారులు, రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీ, హైపవర్ కమిటీలు పరిశీలన చేసి ఆమోదం తెలిపాయి. దీంతో ఆ పనులను ఆర్కే ఇన్‌ఫ్రాకు 4.71శాతం అధిక మొత్తంతో రూ 95.44 కోట్లతో చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ ఇచ్చిన ఉత్తర్వులు ఇక్కడి ప్రాజెక్టు అధికారులకు అందాయి. దీంతో తదుపరి చర్యలకు ప్రాజెక్టు అధికారులు సిద్ధమవుతున్నారు.

మందకొడిగా టన్నెళ్ల తవ్వకం

మరో కీలకమైన టన్నెళ్ల తవ్వకాల పనులు మాత్రం సాగుతూ, ఆగుతూ నడుస్తున్నాయి. తొలి టన్నెల్ పనులు ఒక రోజు ఐదు మీటర్లు, మరో రోజు 8 మీటర్లు జరుగుతుండగా రెండో టన్నెల్ పనులు మరింత మందకొడిగా జరుగుతున్నాయి. ఒక రోజు రెండు, మూడు మీటర్లు జరిగితే మరో రెండు, మూడు రోజులు పూర్తిగా నిలిచిపోతున్నాయి. ఇలా ఆగుతూ సాగుతున్న టన్నెళ్ల పనులు జరుగుతుంటే ప్రభుత్వ లక్ష్యం లోపు వెలిగొండ ప్రాజెక్టు పూర్తి ఏమేరకు సాధ్యమన్నది ప్రశ్నార్థకంగా మారింది.

ఆ మూడు సెగ్మెంట్‌లకు అదనంగా ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

కేటాయిస్తూ వాటి మంజూరు అధికారాన్ని కలెక్టర్‌కు కల్పించారు.

గ్రామీణ గృహ నిర్మాణ పథకం కింద ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 1250 గృహాలను ప్రభుత్వం ఇప్పటికే కేటాయించిన విషయం విదితమే. వీటికితోడు వచ్చే రెండేళ్లకు కూడా గృహాలను ఆయా నియోజకవర్గాలకు కేటాయిస్తూ లబ్ధిదారుల ఎంపికకు చర్యలు తీసుకోవాలని కూడా ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఈ నేపథ్యంలో నియోజకవర్గాల్లో ఉన్న డిమాండ్‌ను తెలియజేస్తూ అదనపు గృహాల మంజూరు కోసం అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచారు. తదనుగుణంగా ఆ సిఫార్సులపై ప్రభుత్వం పరిశీలన ప్రారంభించింది. అయితే అద్దంకి, కందుకూరు, గిద్దలూరు శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్, పోతుల రామారావు, ముత్తుముల అశోక్‌రెడ్డి నియోజకవర్గాల్లో ఉన్న పరిస్థితిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముందుగా సంబంధిత అధికారులకు కూడా అదనపు గృహాల మంజూరు ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతిపాదనలు ఇచ్చారు. దీంతో ముఖ్యమంత్రి ఆయా నియోజకవర్గాల్లో ఉన్న పరిస్థితిపై అధికారులతో సమాచారం తెప్పించుకున్నట్లు తెలిసింది. తదనుగుణంగా ఎమ్మెల్యేల సిఫార్సుల్లో న్యాయం ఉందని భావించి ఆ మూడు నియోజకవర్గాలకు అదనపు గృహాలను మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అద్దంకి నియోజకవర్గానికి వెయ్యి, గిద్దలూరుకు 500, కందుకూరుకు 350 పక్కా గృహాలను అదనంగా కేటాయించారు. ఎమ్మెల్యేల సిఫారసుతో ముఖ్యమంత్రి పేషీ నుంచి వచ్చిన ఆదేశాలకు అనుగుణంగా వీటిని మంజూరు చేస్తున్నట్లు గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీరికి తోడు కలెక్టర్ పరిధిలో అదనంగా 250 గృహాలను కేటాయించారు. ఆ ప్రకారం చూస్తే జిల్లాకు మొత్తం 2100 గృహాలు అదనంగా మంజూరైనట్లయింది. ఈ గృహాలకు లబ్ధిదారుల ఎంపిక, నిర్మాణాలకు సంబంధించి నిబంధనలకు అనుగుణంగా సత్వరం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.



దరఖాస్తు.. తిరకాసు!

(మొదటి పేజీ తరువాయి)

కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకోగా, విషయం తెలియని వేలాది మంది దరఖాస్తు చేసుకోలేకపోయారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు రెండేళ్ల నుంచి ఆన్‌లైన్ విధానం ద్వారా అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. దరఖాస్తుదారుడి రేషన్ కార్డు, ఆధార్, కులం సర్టిఫికెట్ నంబర్లను ఆన్‌లైన్ ద్వారా నమోదు చేస్తేనే దరఖాస్తు స్వీకరిస్తుంది. ఇలా గత ఆర్థిక సంవత్సరం (2016-17)లో ఎస్సీ కార్పొరేషన్ రుణాలు కోసం జిల్లాలో దాదాపు 50 వేల మంది దరఖాస్తు చేసుకోగా 4200 మందికి మాత్రమే అధికారులు రుణం మంజూరు చేశారు. వాటిలో ఇప్పటి వరకూ సగం యూనిట్లు కూడా గ్రౌండింగ్ చేయ లేదు. అధికారుల నిర్లక్ష్యంగా గత ఏడాది దరఖాస్తు చేసుకుని రుణం పొందని వారు ఇప్పుడు మళ్లీ దాఖలు చేసుకునే అవకాశం లేకుండా పోయింది.

వాస్తవానికి గత ఆర్థిక సంవత్సరంలో దరఖాస్తు చేసుకుని రుణం మంజూరు కాని నిరుద్యోగులకు ఈ ఏడాది మళ్లీ అవకాశం కల్పించాల్సి ఉంది. అందుకు సంబంధించి ఎస్సీ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలోనే అధికారులు ఆన్‌లైన్‌లో మార్పులు చేయాలి. వారు అలా చేయకపోవడంతో నిరుద్యోగులకు అన్యాయం జరిగింది. తమ దరఖాస్తులు తిరస్కరణకు గురవుతుండటంతో వందలాది మంది నిరుద్యోగులు సోమవారం ఒంగోలులోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయానికి పరుగులు పెట్టారు. తమకు మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని అధికారులను కోరారు. దీంతో ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో మాత్రమే ఆన్‌లైన్‌లో గత ఏడాది దరఖాస్తును రద్దు చేసి మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించారు. సమాచారం తెలియని వారు, జిల్లాలోని ఇతర ప్రాంతాల్లోని వేలాది మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకునే అవకాశం కోల్పోయారు.

భారీగా దరఖాస్తులు.. తక్కువ సంఖ్యలో రుణాలు

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా ఆ సామాజిక వర్గాల కోసం ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తోంది. రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని విస్తృత ప్రచారం చేస్తోంది. దీంతో నిరుద్యోగులు ఎగబడుతున్నారు. వేల సంఖ్యలో దరఖాస్తులు చేసుకుంటున్నారు. వారిలో ఐదు వేల మందికి లోపు మాత్రమే ప్రభుత్వం రుణాలను మంజూరు చేస్తోంది. దీంతో నిరుద్యోగులు డీలా పడిపోతున్నారు. ఈ ఏడాది ఎస్సీ కార్పొరేషన్ ఉన్నతాధికారుల నిర్లక్ష్యం వలనే అనేక మంది నిరుద్యోగులకు దరఖాస్తు చేసుకునే అవకాశం కూడా లేకపోయింది. ఈ నేపథ్యంలో దరఖాస్తు గడువును పొడిగించాలని ఎస్సీ నిరుద్యోగులు ఉన్నతాధికారులను కోరుతున్నారు.



దరఖాస్తు కోసం ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయానికి వచ్చిన నిరుద్యోగులు

రైతాంగంపై పక్షపాత వైఖరి తగదు

- జిల్లాకు ఒక ధర దారుణం
- వెనుకబడిన జిల్లా అభివృద్ధికి చర్యలు
- మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు డిమాండ్



ధర్నాలో మాట్లాడుతున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు

ఒంగోలు కలెక్టరేట్ : రైతాంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వం పక్షపాత వైఖరి, కక్షసాధింపు చర్యలను ఉపసంహరించుకోకపోతే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తోందని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు హెచ్చరించారు. జిల్లాలో సుబాబుల్, జామాయిల్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో రైతు సంఘాలు, రాజకీయ పక్షాలతో సోమవారం కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వెనుకబడిన జిల్లాను అన్ని విధాలుగా అదుకోవాల్సిన ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం సాగర్ కుడికాలువకు నీరు రాకపోవడంతో రైతాంగం ప్రత్యామ్నాయంగా సుబాబుల్, జామాయిల్ పంటను సాగు చేస్తున్నారని తెలిపారు. అయితే గతంలో ప్రకాశం జిల్లాలో సుబాబుల్, జామాయిల్ ధరలను నిర్ణయించి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేవారని, కానీ ప్రస్తుతం అందుకు భిన్నంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. జిల్లాకు ఒక ధరను నిర్ణయించి అమలు చేయడం వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సుబాబుల్, జామాయిల్ సమస్యను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరో వైపు జిల్లా అభివృద్ధి విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. జిల్లా అభివృద్ధికి దోహదపడే రామాయపట్నం పోర్టును వెంటనే ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కనిగిరి ప్రాంతంలో నిమ్జ్, దొనకొండ ప్రాంతంలో పారిశ్రామిక కారిడార్‌లను ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు జిల్లా అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. సభకు అధ్యక్షత వహించిన జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షుడు చుండూరు రంగారావు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల కారణంగా రైతాంగం రోడ్డున పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో పేపరు మిల్లు ఏర్పాటు చేసిన గతంలో మార్కెట్ కమిటీల ద్వారా కొనుగోళ్లు చేసిన విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఐ సీనియర్ నాయకుడు రావుల వెంకయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని విధంగా జిల్లాలో జామాయిల్ తాట తీసి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కొత్త నిబంధనలు పెట్టడం దారుణంగా ఉందన్నారు. జిల్లాలో చేసిన ఒప్పందాలు కూడా అమలు కాని పరిస్థితి ఏర్పడిందన్నారు. వర్జీనియా పొగాకు రైతుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చుంచు శేషయ్య మాట్లాడుతూ గత రెండేళ్లుగా ఉద్యమం రూపంలో సుబాబుల్, జామాయిల్ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాకపోవడం బాధాకరమన్నారు. అవసరమైతే వేలాది మంది రైతులతో కలిసి రాజధానిలో ముఖ్యమంత్రిని కలిసి పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ధర్నాలో వైసీపీ రైతు విభాగం అధ్యక్షుడు మారెడ్డి సుబ్బారెడ్డి, రౌతు సంఘం నాయకుడు టి.వి.శేషయ్య, వర్జీనియా పొగాకు రైతుల సంక్షేమ సంఘం కార్యదర్శి మారెళ్ళ బంగారుబాబు, ఓపీడీఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చావలి సుధాకర్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కన్వీనర్ వల్లంరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఈదా సుధాకర్‌రెడ్డి, అభివృద్ధి వేదిక నాయకుడు కొమ్మూరి కనకారావు మాదిగ, వివిధ సంఘాల నాయకులు వి.హనుమారెడ్డి, వీరారెడ్డి, ఎన్.నాగేంద్రనాథ్, శ్రీపతి ప్రకాశం, షేక్ సైదా, జి.అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ వ్యవస్థలో మార్పుతోనే యువతకు మంచిరోజులు

- ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు ఉల్లా ఖాద్రీ



లాంగ్‌మార్చ్ బస్సు యాత్రలో పాల్గొన్న ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు

ఒంగోలు కార్పొరేషన్ : రాజకీయ వ్యవస్థలో మార్పుతోనే యువతకు మంచిరోజులు వస్తాయని ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు ఉల్లా ఖాద్రీ పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ విద్య, వైద్యం, ఉపాధి ప్రైవేటు రంగాలలో రిజర్వేషన్ల సాధనకు అఖిల భారత విద్యార్థి సమాఖ్య, అఖిల భారత యువజన సమాఖ్య నేతృత్వంలో చేపట్టిన లాంగ్ మార్చ్ బస్సు యాత్ర సోమవారం ఒంగోలు చేరింది. జూలై 15న కన్యాకుమారి నుంచి బయలుదేరిన బస్సు యాత్ర సెప్టెంబరు 12న హుస్సేనీలా వరకు కొనసాగనుంది. ఈ సందర్భంగా అద్దంకి బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్లు కుమారి నంద, పురిణి గోపిలు అధ్యక్షత వహించారు. ముందుగా వల్లీ ఉల్లా ఖాద్రీ మాట్లాడుతూ దేశం ఆర్ఎస్ఎస్, హిందూ మతోన్మాద శక్తుల వలలో ఉందన్నారు. దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. ఎన్నికల చట్టాలను సవరించేలా ఉద్యమించి గూండాలు, మాఫియాలు, మతోన్మాద శక్తుల నుంచి దేశాన్ని కాపాడుకుందామన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికలలో చేసిన హామీలను మరిచి యువతకు ఉపాధిని దూరం చేశారన్నారు. ఇప్పటికీ రాష్ట్రంలో పదివేల పాఠశాలల్లో విద్యుత్ లేకపోగా కనీస వసతులు కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. యువత ఉజ్వల భవిష్యత్ కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలోకి వస్తున్న లాంగ్ మార్చ్‌ను అడ్డుకునేందుకు పోలీసులు చేసిన కుట్ర అప్రజాస్వామికమన్నారు. ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి తిరుమలై మాట్లాడుతూ విద్యార్థులకు ఎల్‌కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందించాలన్నారు. సర్దార్ భగత్‌సింగ్ పేరున నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ చట్టాన్ని తెచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కె.అరుణ మాట్లాడుతూ ఒంగోలులో నిర్వహించిన బహిరంగ సభను అడ్డుకునేందుకు పోలీసులు, ప్రభుత్వం చేసిన కుట్రలను భగ్నం చేస్తూ విజయవంతంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సభలో ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి విశ్వజిత్ కుమార్, జేఎన్‌యూ విద్యార్థి సంఘం నాయకురాలు అపారజిత్, విక్కీ మహేష్, ప్రచార జాతీయ నాయకులు రాణా, ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నక్కి లెనిన్ బాబు, తెలంగాణా నాయకులు శర్వాణ్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు చర్చి సెంటర్ నుంచి నిర్వహించిన ర్యాలీలో యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రనాయక్, ప్రజా నాట్య మండలి కళాకారుల ఆధ్వర్యంలో ఆలపించిన అభ్యుదయ గీతాలు అలరించాయి.

ఎంఆర్ వ్యాక్సిన్‌ను విజయవంతంగా నిర్వహించాలి: కలెక్టర్

ఒంగోలు నగరం: జిల్లాలో మంగళవారం నుంచి జరగనున్న ఎంఆర్ టీకాల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ వినయ్ చంద్ అన్నారు. ప్రకాశం భవనంలోని ఆయన చాంబర్‌లో ఎంఆర్ వ్యాక్సిన్ క్యాంపెయిన్‌పై మాట్లాడారు. 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు వయసు వారందరికీ ఎంఆర్ టీకాలను తప్పనిసరిగా వేయాలన్నారు. 17వ తేదీ వరకు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కోరారు. తట్టు, పొంగు రాకుండా శిశు మరణాలు జరగకుండా ప్రభుత్వం రెండు రోగాలకు ఒకే వ్యాక్సిన్ వేయించే కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. జిల్లాలో దాదాపు 8,95,517 మంది ఉన్నారన్నారు. వారిలో తొలి విడతగా అన్ని ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాలల్లోని 5,71,925 మందికి టీకాలు వేయాలని ఆదేశించారు. 4320 పాఠశాలల్లోని విద్యార్థులకు ఈ టీకాలు వేయాలని కోరారు. టీకాలు వేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం నియమించిన 3764 బృందాల్లోని వారికి తగిన సూచనలు చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని వైద్యఆరోగ్య శాఖతో పాటు స్త్రీ శిశు సంక్షేమశాఖ, విద్యాశాఖ, వెలుగు, మెప్మా శాఖలు సమన్వయంతో విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ యాస్మిన్, అదనపు వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పద్మావతి, జిల్లా టీకాల అధికారి డాక్టర్ సరళ దేవి, రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వల్లీశ్వరి, సాంఘిక సంక్షేమశాఖ డీడీ లక్ష్మీసుధ, స్త్రీశిశు సంక్షేమశాఖ పీడీ లక్ష్మీదుర్గ తదితరులు పాల్గొన్నారు.

దామచర్లను పరామర్శించిన మంత్రి శిద్దా

ఒంగోలు కార్పొరేషన్ : స్వల్ప అస్వస్థతకు గురైన ఎమ్మెల్యే దామచర్ల జ నార్దన్‌ను రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి శిద్దా రాఘవరావు పరామ ర్శించారు. కోలుకుని హాస్పటల్ నుంచి జనార్దన్ సోమవారం ఇంటికి వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి శిద్దా ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితి గురించి అడిగారు.

నష్టపరిహారం అందించడంలో వైఫల్యం

ఒంగోలు క్రైం : ప్రధానమంత్రి ఫసల్ బీమా పేరుతో వందల కోట్ల రూపాయలు రైతుల నుంచి వసూలు చేసి పంట దెబ్బతిన్నా నష్టపరిహారం అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి గురునాథరావు విమర్శించారు. డీసీసీ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫసల్ బీమా పథకం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిమ్మకు ధరలేక, కరువు వల్ల నీరులేక తోటలు కొట్టేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని విమర్శించారు. వెంటనే నిమ్మకాయలను మార్కెట్ కమిటీల ద్వారా నిమ్మకోళ్లు జరిపించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్ అధ్యక్షుడు వల్లంరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఈదా సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాష్ట్ర కిసాన్ అధ్యక్షుడు గురునాథరావు, సుధాకర్‌రెడ్డి, ప్రకాశం తదితరులు

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చర్యలు

జిలాలో కాంగ్రెస్ పార్టీని సంస్థాగతం బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అధికారులు టికార్, గులామ్‌అహమ్మద్‌లు పేర్కొన్నారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి ఇద్దరు బీఆర్‌వోలను నియమించామని చెప్పారు. వారికి కేటాయించిన బ్లాకుల్లో ఒక్కో బ్లాకుకు 19 మందిని ఏర్పాటు చేయాలని, ప్రతిబూత్‌లో ఇద్దరు ఏజంట్లను నియమించాలని పేర్కొన్నారు.

కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ఈదా సుధాకర్‌రెడ్డి, నాయకులు శ్రీపతి ప్రకాశం, సీతారామాంజనేయులు, వేమా శ్రీనివాసరావు, షేక్ సైదా, యాదాల రాజశేఖర్, గాదె లక్ష్మారెడ్డి, బి. సతీష్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

- ఎంపీడీవో ఎం.వెంకటేశ్వరరావు

ఒంగోలు రూరల్ : ప్రభుత్వ పథకాలను అర్హులైన వారందరూ పొందాలని ఎంపీడీవో ఎం. వెంకటేశ్వరరావు చెప్పారు. మండలంలోని చింతాయిగారిపాలెం, బొద్దులూరివారిపాలెం గ్రామాలలో సోమవారం గ్రామసభలు జరిగాయి. ఈ సభల్లో ఎంపీడీవో మాట్లాడుతూ చింతాయిగారిపాలెం నుంచి 116 మంది నివాసగృహాలకు అర్జీలు పెట్టారని, వారిలో 108 మంది మాత్రమే అర్హత కలిగి ఉన్నారని తెలిపారు. అదేవిధంగా బొద్దులూరివారిపాలెంలో తహసీల్దార్ కెవి. శశికుమార్ గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డీ ఎ.బాలచెన్నయ్య, గృహనిర్మాణ శాఖ ఏఈ నరసింహారావు, గ్రామ కార్యదర్శులు కె.వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీడీవో వెంకటేశ్వరరావు

ఉద్యోగ విరమణ అనంతరం రాయితీలను వెంటనే ఇవ్వాలి

ఒంగోలు క్రైం : పోలీసు శాఖలో ఉద్యోగ విరమణ చేసిన వారిని జిల్లా ఎస్పీ బి.సత్యఏసుబాబు సత్కరించారు. జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో సోమవారం జరిగిన కార్యక్రమంలో తాలూకా ఎస్సై పి.వెంకటేశ్వర్లు, నాల్గో తరగతి ఉద్యోగి ఎన్.వీరాంజనేయులు, కానిస్టేబుల్ ఎం.వెంకటయ్య, చీరాల హోంగార్డు ఎస్‌కె. హస్సేన్ సాహెబ్‌లను సత్కరించి వారికి రావాల్సిన రాయితీలు వెంటనే వచ్చే విధంగా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.బి.టి.ఎస్. ఉదయరాణి, ఎస్బీడీఎస్పీ యు.నాగరాజు, పోలీసు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్.వెంకటరెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎల్. రామనాథం, ఆర్ఐలు అంకమరావు, మనోహర్, ఐజక్, పోలీసు సంఘం నాయకులు సిహెచ్.ప్రభాకర్, మాధవి, జిల్లా హోంగార్డు అసోసియేషన్ నాయకులు హనుమంతరావు పాల్గొన్నారు.

నగర వీధుల్లో పుట్టగొడుగుల కట్టలు



కొనుగోలు చేస్తున్న ప్రజలు



పుట్టగొడుగులు... ఆరోగ్యానికి అడుగులు

వర్షాకాలం వచ్చే సరికి పుట్టగొడుగులు కూడా వచ్చాయి. ముఖ్యంగా కంటి ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూర్చే వీటిని తినడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. అయితే వాటి ధరే గుడ్లు తేమలేస్తోంది. సోమవారం నగరంలో ఒక కట్ట ధర 60 రూపాయలు పలకడంతో ప్రజలు హడలిపోయారు. ధర ఎక్కువైనా కొందరు కొనుగోలు చేశారు. -ఫొటోలు సర్వేశ్వరరావు

పసుపు పంటకు ఎంతో డిమాండ్

ఒంగోలు వ్యవసాయం : రాష్ట్రంలో పండించే సుగంధ ద్రవ్యాల పంటల్లో పసుపు ప్రథమ స్థానంలో ఉందని, దీనికి అంతర్జాతీయంగా మంచి డిమాండ్ ఉందని ఉద్యానశాస్త్రవేత్త డి.సత్యనారాయణరెడ్డి చెప్పారు. స్థానిక ఉద్యాన శిక్షణ సంస్థ ఆవరణలో సోమవారం పసుపు పంట సాగుపై జరిగిన శిక్షణా కార్యక్రమానికి ఆ సంస్థ ప్రిన్సిపాల్ ఈదర వెంకటేశ్వర్లు అధ్య క్షత వహించారు. శాస్త్రవేత్త సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రకాశం, గుంటూరు, కృష్ణ, కడప జిల్లాల్లో పసుపు సాగు విస్తీర్ణం ఎక్కువుగా ఉందన్నారు. సమగ్ర సాగు పద్ధతులను పాటిస్తే నాణ్యమైన దిగుబడులను పెంచుకోవచ్చునని చెప్పారు. నీరు నిల్వ లేకుండా ఉండే మెరక నేలల్లో సాగు చేయాలని, సారవంతమైన ఎర్రగరప నేలలు, ఒండ్రు నేలలు పసుపు పంటకు ఎంతో అనుకూలమన్నారు. ఉద్యానశాఖ సహాయ సంచాలకులు హరిప్రసాద్ మాట్లాడుతూ భూగర్భ జలాలు బాగా అడుగంటుతున్నాయని, ఉద్యాన పంటలు సాగు చేసే ప్రతి రైతులు విధిగా డ్రిప్ విధానాన్ని పాటించాలని చెప్పారు. ప్రిన్సిపాల్ ఈదర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సేంద్రియ ఎరువుల వాడకం ఎంతో ఆవశ్యకమన్నారు.

బత్తిన కుటుంబాన్ని పరామర్శించిన పురందేశ్వరి

ఒంగోలు కలెక్టరేట్ : భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు దివంగత బత్తిన నరసింహారావు కుటుంబాన్ని సోమ వారం కేంద్ర మాజీ మంత్రి దగ్గుబాటి పురందేశ్వరి పరామర్శించారు. ఈ సందర్భంగా బత్తిన కుటుం బ సభ్యులతో పలు అంశాలపై మాట్లాడారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నరసింహారావు మృతి జిల్లాలో పార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పి.వి. కృష్ణారెడ్డి, నగర అధ్యక్షుడు మలిశెట్టి శ్రీనివా సరావు, బొద్దులూరి ఆంజనేయులు, తాటి రామచంద్రరావు, డాక్టర్ ఎం. వెంక టేశ్వర్లు, సిహెచ్. చంద్రమౌళి, కొమ్ము శ్రీనివాసరావు, సి.వి. రామకృష్ణ, డి. రాము, కుంచాల సుబ్బారావు, కె. ఆంజనేయులు, మల్లి, యాదాల సుబ్బా రావు, కే రాఘవులు పాల్గొన్నారు.


నరసింహారావు భార్యను పరామర్శిస్తున్న పురందేశ్వరి

ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే కేసుల నమోదు

ఒంగోలు క్రైం : విద్యార్థులు ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్‌కు పాల్పడితే కేసులు నమోదు చేసేందుకు వెనుకాడబోమని ఒంగోలు వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ వై.రామారావు హెచ్చరించారు. సోమ వారం నగరంలోని ఎస్.ఆర్‌కె డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ తోటి విద్యార్థులపై గౌరవభావంతో మెలగాలని ర్యాగింగ్ నాటి దుశ్చర్యలకు పాల్పడి జీవితాలను పాడుచేసుకోవద్దని సూచించారు. విద్యార్థినులపై అసభ్యంగా వ్యవహరించకూడదని ఆయన పేర్కొన్నారు. కేసులు నమోదైతే జీవితాలు నాశనం అవుతాయని చెప్పారు. కార్యక్రమంలో ఏఎస్సై బాబూరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఐ రామారావు

పేదల సంక్షేమానికి చంద్రబాబు కృషి

దర్శి : పేదల సంక్షేమానికి చంద్రబాబునాయుడు పాటు పడుతున్నట్టు రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవరావు తెలిపారు. దర్శి నియోజకర్గంలోని పలువురు బాధితులకు ఒంగోలులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే కాకుండా ఆపరేషన్లు అవసరమైన వారికి కోట్లాది రూపాయల సహాయనిధిని అందజేస్తోందన్నారు. దర్శి మండలం రాజంపల్లి పంచాయతీలోని అన్నవరం గ్రామానికి చెందిన కె. చెన్నయ్యకు రూ.1.80వేలు, కె. పాపారావుకు రూ.30వేలు, ముండ్లమూరు మండలం పులిపాడు చెందిన తిరుమలయ్యకు రూ.61వేలు వైద్యఖర్చుల కోసం అందజేశారు.

తాళ్లూరులో...

తాళ్లూరు : అనారోగ్యానికి గురైన కంభంపాటి పాపారావుకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన నగదును రాష్ట్ర మంత్రి శిద్దారాఘవరావు సోమవారం అందజేశారు. తాళ్లూ రుకు చెందిన పాపారావు అనారోగ్యానికి గురై మంత్రి శిద్దాను ఆశ్రయించగా, సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.30వేలు అందజేశారు.

ఆంధ్రజ్యోతి
4
ప్రకాశం ● మంగళవారం
1 ఆగస్టు 2017
అద్దంకి
అద్దంకి । మేదరమెట్ల । బల్లికురవ । పంగులూరు । సంతమాగులూరు

ఓటుహక్కుపై అవగాహన

పంగులూరు: మండలంలోని బూదవాడ, కొండమంజులూరు, ముప్పవరం గ్రామాల్లో ఉన్నత పాఠశాలల్లో ఓటుహక్కు దాని ప్రాధాన్యత అంశాలపై సోమవారం బాలబాలికలకు అవగాహన కార్య క్రమం నిర్వహించారు. తహసీల్దార్ టి.పార్వతి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కుకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు

సంతమాగులూరు: మండలంలోని పరిటాలవారిపాలెం, కుందుర్రు గ్రామాల్లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో సోమవారం గ్రామ సభలు జరిగాయి. గతంలో గ్రామాల్లో జరిగిన సాధికారత సర్వేలో నివాసం లేనివారు గృహాల కోసం, నివేశన స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న వారిని విచారించారు.

16 మందిపై కేసుల నమోదు

బల్లికురవ: మండలంలోని కూకట్లపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన ఘర్షణలో ఇరు వర్గీయుల ఫిర్యాదు మేరకు 16 మందిపై కేసులు నమోదు చేసినట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ బి.వి.సుబ్బారావు తెలిపారు. కూకట్లపల్లి గ్రామానికి చెందిన కుర్రా అనూరాధ, దద్దుకూరి చిన్న వీరయ్య ఇచ్చిన ఫిర్యాదుల మేరకు రెండు కుటుంబాలకు చెందిన 16 మందిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం

బల్లికురవ: మండలంలోని కూకట్లపల్లి ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం అదే గ్రామానికి చెందిన దాత పాలడుగు ప్రసాద్ సోమవారం రూ.10 వేల నగదును ప్రధానోపాధ్యాయురాలు జి.వరలక్ష్మికి అందజేశారు. పాఠశాల అభివృద్ధికి చేయూతనిచ్చిన దాతను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

ఉపాధి కూలీలకు ఆధార్ నమోదు

బల్లికురవ: ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు ఆధార్ కార్డుల ఎన్‌రోల్‌మెంట్ కోసం ఈ నెల 14 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఏపీవో మురళీ తెలిపారు. కొన్ని గ్రామాల్లో ఉపాధి కూలీలు ఆధార్ కార్డులు బ్యాంకులో అనుసంధానం కాకపోవడంతో కూలి సొమ్ము వారి ఖాతాలో జమ కావడం లేదన్నారు. ఉన్నతాధికారుల సూచన మేరకు అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ సిబ్బంది ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు వివరించారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు

బల్లికురవ: వాహనాలు నడిపేటప్పుడు నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని ఎస్సై కె.అనూక్ హెచ్చరించారు. సోమవారం బల్లికురవలో వాహన తనిఖీలు నిర్వహించి జరిమానా విధించారు. హెల్మెట్ ధరించకున్నా, డ్రైవింగ్ లైసెన్సు, వాహన పత్రాలు లేకుంటే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

రెండు గ్రామాల్లో సభలు

సంతమాగులూరు: మండలంలోని పరిటాలవారిపాలెం, కుందుర్రు గ్రామాల్లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గ్రామసభలు జరిగాయి. గతంలో గ్రామాల్లో జరిగిన సాధికారత సర్వేలో నివాసం లేనివారు గృహాల కోసం నివేశన స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న వారిని విచారించారు. అర్హులకు నివేశన స్థలాలు, గృహాలు మంజూరు చేయడం జరిగిందని తహసీల్దార్ టి.ఎల్.కాంతారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హేమాద్రి నాయుడు, హౌసింగ్ ఏఈ ప్రకాశరావు, వీఆర్వోలు శ్రీనివాసరెడ్డి, రాధిక తదితరులు పాల్గొన్నారు.




బ్రిడ్జి ఎస్ పాయింట్ల వద్ద ఏర్పాటు చేస్తున్న ఇనుప కమ్మీలు, మరమ్మతులు చేస్తున్న బ్రిడ్జి

ఊపందుకున్న గుండ్లకమ్మ బ్రిడ్జి మరమ్మతులు

అద్దంకి: అద్దంకి పట్టణానికి సమీపంలోని గుండ్లకమ్మ నదిపై ఉన్న బ్రిడ్జి మరమ్మతులకు గురైన నేపథ్యంలో రూ.35 లక్షలతో మరమ్మతు పనులను చేపట్టారు. ఇప్పటికే బ్రిడ్జికి రెండు వైపులా రెయిలింగ్ వాల్‌ల నిర్మాణం పూర్తికాగా ప్రస్తుతం బ్రిడ్జి కానాల మధ్య ఉన్న ఎస్ పాయింట్ల వద్ద పాత శ్లాబును తొలగించి కొత్తగా ఇనుప కమ్మీలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ కమ్మీల ఏర్పాటుతో బ్రిడ్జి సంకోచ వ్యాకోచాలకు అనువుగా ఉండి మరికొంత కాలం రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని ఆర్అండ్‌బీ అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే బ్రిడ్జి పలు చోట్ల శిథిలావస్థలో ఉన్న నేపథ్యంలో వాహనాల రాకపోకల సమయంలో వాహన చోదకులు ఆందోళనకు గురవుతున్నారు. మరమ్మతులు పూర్తయితే వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తొలగే అవకాశం ఉంది.

ఆధ్యాత్మిక వారధి వివేకానంద

అద్దంకిటౌన్ : మానవ సేవే మాధవ సేవ అని భారతీయాత్మను ప్రపంచానికి పరిచయం చేసిన వేదాంతి వివేకానంద స్వామి అని షేక్ మస్తాన్ అన్నారు. సోమవారం కమలేశ్వరస్వామి ఆలయంలో సృజన సాహిత్య సమావేశం అద్దంకి లేవీ ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వివేకానందుని జీవితం-సందేశం అనే అంశంపై మస్తాన్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక వారధి వివేకానంద అని కొనియాడారు. మానవులు- వైవిధ్యాలు అనే అంశంపై రిటైర్డ్ సైన్స్ అధ్యాపకులు గోరంట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జన్యూ బేధాల వల్ల మానవుల రూపాలు, ఆలోచన, భావ వ్యక్తీకరణలోనూ తేడాలు కనబడతాయన్నారు. జన్యు శాస్త్రం చదవడం ద్వారా అంతు చిక్కని మానవ మేధా రహస్యాలు ప్రపంచానికి తెలుస్తాయని అవి మానవ వికాసానికి తోడ్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరవల్లి రుద్రయ్య, పుట్లురాజు శ్రీరామచంద్రమూర్తి, గాడేపల్లి దివాకర్ దత్తు, జ్యోతి చంద్రమౌళి, నారాయణం బాలసుబ్రహ్మణ్యం, కె.అనిల కుమార సూరి, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

నగదు రహిత లావాదేవీలకు ప్రోత్సాహక బహుమతులు

మేదరమెట్ల: కొరిశపాడు మండలంలోని రేషన్ షాపులలో నగదు రహిత లావాదేవీలు నిర్వహించిన 15 మందికి ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నట్లు తహసీల్దార్ నయీమ్ అహ్మద్ తెలిపారు. సోమవారం మండల కార్యాలయం వద్ద మేదరమెట్ల గ్రామానికి చెందిన 10 మందికి సెల్ కాన్ సెల్‌ఫోన్‌లను అందించారు.

చోరీ కేసులో ఇద్దరి అరెస్టు

పంగులూరు: మండలంలోని రేణింగవరంలో శ్రీబా కంపెనీలో రాగిలీగ, ఇత్తడి సామగ్రి చోరీ చేసిన కేసులో ఇద్దరు మహిళలను సోమవారం అరెస్టు చేశారు. చీరాల ప్రాంతానికి చెందిన కుంజా లక్ష్మి, వల్లభ కుమారి అనే ఇద్దరు మహిళలు శ్రీబా కంపెనీలో 85 కిలోల రాగి, 60 కిలోల ఇత్తడి దొంగిలించారు. కేసులో వీరిని అలవలపాడు జంక్షన్ వద్ద అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

పంగులూరులో వర్షం

పంగులూరు: పంగులూరు పరిసర గ్రామాల్లో సోమవారం రాత్రి 7 గంటల సమయంలో ఓ మోస్తరు వర్షం కురిసింది. కొద్దిరోజులుగా ఉక్కపోత, వాతావరణం వేడెక్కిన సందర్భంలో ఈ వర్షం ఉపశమనం కలిగించింది.

నేడు నూతన స్థానాల్లో చేరనున్న ఉపాధ్యాయులు

పంగులూరు: మండలంలోని 5 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, 5 ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి గ్రేడ్ 2 ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు, భాషా పండితులు 65 మందికి పైగా బదిలీ అయ్యారు. వీరు ఆయా పాఠశాలల్లో సోమవారం సాయంత్రం రిలీవ్ అయ్యారు. మంగళవారం వారు కోరుకున్న స్థానాల్లో చేరనున్నారు. కొండమంజులూరు, అలవలపాడు, పంగులూరు, బూదవాడ, చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 8 సంవత్సరాల పాటు పనిచేసి బదిలీపై వేరే పాఠశాలలకు వెళ్తున్న వారిని ఆయా పాఠశాలల్లో జరిగిన ప్రత్యేక కార్యక్రమాల్లో సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంలు జి.శ్రీనివాసరావు, జి.వేణుగోపాలరావు, గిరిజ, రూస్వీలక్ష్మిలతో పాటు ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, పాఠశాల విద్యాకమిటీల ఛైర్మన్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గృహాల మంజూరుకు గ్రామసభలు

పంగులూరు: ప్రజాసాధికార సర్వే సమాచారం మేరకు నివాస గృహాలు లేని వారందరికీ ప్రభుత్వం ద్వారా పక్కాగృహాలు మంజూరు చేసేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ పి.పార్వతి, ఎంపీడీవో ఎం.శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. 1వ తేదీన జనకవరం, పంగులూరు, 2న తూర్పు కొప్పెరపాడు, తూర్పు తక్కెళ్లపాడు, 3న కొండమంజులూరు, కల్లంవారిపాలెం, 4న రామకూరు, భగవాన్‌రాజుపాలెం, 5న రేణింగవరం, కశ్యాపురం, 7న జాగర్లమూడివారిపాలెం, అలవలపాడు, 8న కోటపాడు, కొండమూరు, 9న ముప్పవరం, బైటమంజులూరు, 10న ఆరికట్లవారిపాలెం, చిన్నమల్లవరం, బూదవాడ గ్రామాల్లో గ్రామసభలు జరుగుతాయని వారు తెలిపారు.

ఎంఆర్ వ్యాక్సినేషన్‌కు ఏర్పాట్లు పూర్తి

మేదరమెట్ల: మండలంలోని ప్రాసంగులపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లోని విద్యార్థులకు, చిన్న పిల్లలకు ఎంఆర్ టీకా వేయడానికి ఏర్పాట్లు చేసినట్లు హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి.రాజు తెలిపారు. సోమవారం ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ, ఆశావర్కర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యాక్సిన్ వేయడానికి అవసరమైన ప్రత్యేక కిట్‌లను వీరికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పక్కాగృహ లబ్ధిదారుల ఎంపికకు విచారణ

శింగరకొండపాలెం(అద్దంకి రూరల్): పక్కాగృహాల కోసం గ్రామంలో నిర్వహించిన ప్రజా సాధికారత సర్వేలలో తమ కుటుంబ వివరాలు నమోదు కాని వారు వెంటనే జిల్లా జాయింట్ కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేయాలని తహసీ ల్దార్ బ్రహ్మయ్య అన్నారు. సోమవారం శింగరకొండపాలెం, కొటికలపూడి గ్రామాలలో నిర్వహించిన ప్రజాసాధికారక సర్వే విచారణలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ 2016లో నిర్వహించిన ప్రజా సాధికారక సర్వేలో పక్కాగృహాల కోసం అర్జీలు దాఖలు చేసుకున్న వారిని విచారణ చేపట్టటం జరుగుతుందన్నారు. ఇళ్ల లేకుండా అద్దెకు ఉంటున్న వారి వివరాలు, పూరిళ్లు, రేకుల ఇళ్లలో నివసించే వారి వివరాలను నమోదు చేయటం జరిగిందన్నారు.



శింగరకొండపాలెం గ్రామంలో విచారణ చేపడుతున్న తహసీల్దార్ బ్రహ్మయ్య

ఈ జాబితాలో పక్కాగృహాల కోసం తమ వివరాలు నమోదు కాని వారు కుటుంబ వివరాలతో వినతిపత్రం అందజేసినట్లయితే విచారించి అర్హులైన వారికి గృహాలు మంజూరు చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ విజయశేఖరరెడ్డి, వీఆర్వో లక్ష్మయ్య, గ్రామ సర్పంచ్ సురభి కోటయ్య, మానం వీరాంజనేయులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

సినిమాగైడ్

అద్దంకి

కళామందిర్ - ఫిదా
శ్రీరామ - డీజే
మినీ వినఎస్ - గౌతమ్‌నందా

మేదరమెట్ల

నారాయణ
చిత్రాలయ - గౌతమ్‌నందా

శరీరం కాలి ఒకరికి తీవ్రగాయాలు

చీరాల టౌన్ : శరీరంపై ప్రమాదవశాత్తు కిరోసిన్ ఒలికి మంటలు అంటుకోవడంతో ఒకరికి తీవ్రగాయాలైన ఘటన వేటపాలెం మండలం రావూరిపేటలో సోమవారం చోటుచేసుకుంది. గౌరాబత్తుని నాగమల్లేశ్వరరావు కిరోసెన్‌తో కట్టెల పొయ్యి వెలిగిస్తుండగా శరీరంపై ఒలికి మంటలు అంటుకుని గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని 108లో చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. శరీరం 80 శాతం కాలిపోవటంతో ఇతని పరిస్థితి ఆందోళనకరంగా మారింది.

ప్రజా సమస్యలపై గళం విప్పిన కౌన్సిలర్లు

చీరాల : మున్సిపల్ పరిధిలోని ప్రజా సమస్యలపై పాలక, ప్రతిపక్ష సభ్యులు మూకుమ్మడిగా గళం విప్పారు. ప్రధానంగా పారిశుధ్యం అధ్వానంగా ఉందని, అలాంటి పరిస్థితులు ఏర్పడటానికి కారణం ఏంటని ఉమ్మడిగా ప్రశ్నించారు. చైర్మన్ మోదడుగు రమేష్‌బాబు అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం సోమవారం కౌన్సిల్ హాలులో జరిగింది. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ కొరబండ సురేష్, కౌన్సిలర్లు కళ్ళగుంట అంజమ్మ, మసనం కోటేశ్వరమ్మ, బుదరగుంట ఆశీర్వాదం, పొదిలి ఐ.స్వామి తదితరులు గళం విప్పారు. కౌన్సిలర్ శ్యాం ప్రభుత్వ ఆసుపత్రి నుంచి మృతదేహాల తరలింపునకు సంబంధించి వాహనం ఏర్పాటులో జాప్యాన్ని ప్రశ్నించారు. అందుకు డీఈఈ గణపతి వివరణ ఇచ్చారు. వాహనం తయారీ జరుగుతోందన్నారు. చీరాల కూరగాయల మార్కెట్‌లో ఎండు చేపలు విక్రయించే వారి ఇబ్బందులను ఫ్లోర్‌లీడర్ బుదరగుంట ఆశీర్వాదం పరిష్కరించాలని కోరారు. కౌన్సిలర్ పొదిలి ఐ.స్వామి సబ్‌ప్లాన్ నిధులు మంజూరులో జరుగుతున్న జాప్యం, తక్కువ కేటాయింపులకు సంబంధించి ప్రశ్నించారు. దీనిపై చైర్మన్ రమేష్‌బాబు మాట్లాడుతూ ఇటీవల మంత్రిని కూడా కలిశామని, కౌన్సిలర్ శ్యాం కూడా వచ్చారని మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. అవసరమైతే కౌన్సిలర్లు తిరిగి ఒకసారి మంత్రిని కలసి వద్దామని పేర్కొన్నారు. అజెండాలోని అంశాలకు సంబంధించి కొన్ని అభివృద్ధి పనులు సంబంధించి ప్రస్తావన జరిగే సమయంలో చైర్మన్ రమేష్‌బాబు అన్నీ వైసీపీకేనంటూ చమత్కరించారు. అయితే ఆ మాట కౌన్సిలర్ల కు వైశ్యాస్‌గా వినిపించింది. దీంతో కౌన్సిలర్‌లో ఒకరు వైసీపీ అంటూ వివరణ ఇచ్చారు. అనంతరం అజెండాలోని అంశాలను ఆమోదించారు.

ఎంపీడీవో సేవలు అభినందనీయం

ఎంపీపీ బండ్ల తిరుమలాదేవి


ఎంపీడీవో దంపతులను సన్మానిస్తున్న ఎంపీపీ

వేటపాలెం: మండల అబివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు అందించిన ఎంపీడీవో సిహెచ్.వి.బాలకృష్ణారావు సేవలు అబినందనీయమని ఎంపీపీ బండ్ల తిరుమలాదేవి కొనియాడారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయాల ప్రాంగణంలో ఎంపీడీవో బాలకృష్ణారావు పదవీ విరమణ సన్మాన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, కింది స్థాయి ఉద్యోగులతో మన్ననలు పొంది పదవీ కాలంలో మంచి వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారన్నారు. మండల ప్రత్యేక అధికారి రంగనాథబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులు పదవీ విరమణ చేయడం తప్పనిసరిగా ఉంటుందన్నారు. అందరి మన్ననలు పొందిన బాలకృష్ణారావు తన పదవీకాలంలో మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. అనంతరం ఎంపీడీవో బాలకృష్ణారావు దంపతులను ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, మండల పరిషత్ కార్యాలయం ఉద్యోగులు, పంచాయతీ కార్యాదర్శులు సన్మానించారు. ఈ సమావేశంలో ఈఓఆర్‌డీ సుబ్రహ్మణ్యం, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జంగిలి కోటేశ్వరరావు, వైస్ ఎంపీపీ గౌసియా, సూపరింటెండెంట్ రూతమ్మ, సర్పంచ్‌లు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మాదిగాని ఆశయాలకు అనుగుణంగా నడుస్తాం

చీరాల : స్వాతంత్ర్య సమరయోధుడు మాదిగాని వెంకటేశ్వర్లు 18వ వర్ధంతిని సోమవారం రామకృష్ణాపురంలోని ఏకలవ్య నర్సింగ్ ఇనిస్టిట్యూట్ వద్ద ఆయన కుటుంబసభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తనయుడు రాష్ట్ర టీడీపీ నాయకుడు మాదిగాని గుర్నాదం మాట్లాడుతూ వెంకటేశ్వర్లు ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటామని పేర్కొన్నారు. వెంకటేశ్వర్లు దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండా సత్యన్నారాయణ, సుజన, తరుణ్, మోగ్నా, అంజలి, రంగనాయకమ్మ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ క్రీడాకారుడి మృతి

చీరాల : జాతీయస్థాయిలో కబడ్డీ, ఫుట్‌బాల్ పోటీలలో గుర్తింపు పొందిన ఇంకొల్లుకు చెందిన వేల్పుల రత్నం(70) సోమవారం మృతిచెందారు. కబడ్డీ, బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు కరణం పున్నయ్య చౌదరి ఆయన మృతికి సంతాపం తెలిపారు.

ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

చీరాల రూరల్ : గత 34 సంవత్సరాలుగా ఉపాధ్యాయుని ఎనలేని సేవలు అందించిన విజయనగర్‌కాలనీ ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం గవిని నాగేశ్వరరావు సేవలు మరువలేనివని సహోపాధ్యాయులు కొనియాడారు. సోమవారం స్కూలులో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కె.వీరాంజనేయులు, కాంప్లెక్స్ చైర్మన్ డి.రత్నకుమారి, జనవిజ్ఞాన వేదిక ప్రతినిధి కుర్రా రామారావు, ఎంపీటీసీ రూబి సుహాసిని, యూటీఎఫ్ ప్రతినిధి ఎస్.కె. జానీ బాషా, కె.శ్రీనివాసరావు, డి.పిచ్చయ్య పాల్గొన్నారు.

చీరాలలో సినిమాలు

థియేటర్	సినిమా
మోహన్	ఫిదా
సంగం	గౌతమ్‌నందా
సాయిప్యాలెస్	శమంతకమణి
శాంతి	డీజే

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి


ప్రతిజ్ఞ చేయిస్తున్న వెంకటేశ్వరప్రసాద్

చీరాల : మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని డాక్టర్ పి.వెంకటేశ్వరప్రసాద్ సీఈసీ ఎస్ఎస్ఎస్ విద్యార్థులకు సూచించారు. చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం యాంటీ డ్రగ్స్‌పై నిర్వహించిన అవగాహన సదస్సుకు డాక్టర్ వెంకటేశ్వరప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల సంయుక్త కార్యదర్శి తేళ్ళ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టరు సయ్యద్ కమాలుద్దీన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సురేష్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

మ్యాథ్స్ క్లబ్ ఏర్పాటు

కొత్తపేట(చీరాల) : కొత్తపేటలోని శ్రీ చైతన్య స్కూల్లో మ్యాథ్స్ క్లబ్ ఏర్పాటు చేసినట్లు స్కూలు ప్రిన్సిపాల్ కె.హరిబాబు, వైస్ ప్రిన్సిపాల్ ప్రశాంతిలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెరుగైన బోధన అందేందుకు ఈ క్లబ్ ఏర్పాటు చేశామని తెలిపారు.

గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి

చీరాల రూరల్ : మండల పరిధిలోని ప్రజలు గ్రామసభలను సద్వినియోగం చేసుకుని సమస్యలు పరిష్కరించుకోవటంతో పాటు ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఆర్.శ్రీనివాసులు అన్నారు. ఈపురుపాలెం పంచాయతీ కార్యాలయంలో సోమవారం సర్పంచ్ గుద్దంటి సరోజని అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో తహసీల్దార్ మాట్లాడుతూ ఇళ్లు లేని వారు ఏ విధంగా లబ్ధిపొందవచ్చు, ఇతర సమస్యలను ఎలా పరిష్కరించుకోవచ్చు అనే అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు, ఈవో, వీఆర్వో పాల్గొన్నారు.

ఎస్టీఐ కృషి ప్రశంసనీయం

చీరాల అర్బన్ : ఎస్టీఐ రవివర్మ పదవీ విరమణ సందర్భంగా బస్టాండు ఆవరణలో సోమవారం సన్మానం జరిగింది. సహాయ మేనేజరు శ్యామల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రవివర్మ దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిపో మేనేజరు డి.శ్రీనివాసరెడ్డి, టీఐలు పి.ధనలక్ష్మి, డి.అశోక్, కంట్రోలర్లు షేక్ షరీఫ్, టి.సుబ్బారావు, బి.పోతురాజు, ఐజాక్ తదితరులు పాల్గొన్నారు.

టెండర్లు నిలిపివేయాలి

చీరాల : మున్సిపల్ పరిధిలో జీవో నెంబరు 279కి లోబడి పిలిచిన టెండర్లను వెంటనే నిలుపుదల చేయాలని కోరుతూ సీఐటీయూ చీరాల డివిజన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మిక, ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు సోమవారం మున్సిపల్ చైర్మన్ మోదడుగు రమేష్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ చీరాల డివిజన్ కార్యద ర్శి ఎన్.బాబూరావు మాట్లాడుతూ జీవో నెంబరు 279 కార్మికుల భద్రతకు భంగం కల్పించే విధంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఆ జీవోకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు ఈ నెల 12,13,14 తేదీలలో సమ్మె చేసిన విషయాన్ని వివరించారు. ఆ సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీకి విరుద్ధంగా ప్రస్తుతం టెండర్లు పిలవటాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. టెండర్లను నిలుపుదల చేయాలని కోరుతూ ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎం.జె.ఆర్, వై.సింగయ్య, పి.మోషే, ఎం.బుజ్జమ్మ, వై.వసంత, కె.కుమారి తదితరులు పాల్గొన్నారు.


చైర్మన్‌కు వినతిపత్రం ఇస్తున్న సీఐటీయూ నాయకులు

తైక్వాండో పోటీల్లో జిల్లా క్రీడాకారుల ప్రతిభ

వేటపాలెం: అంతర్ జిల్లాల తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనబరిచి వివిధ పతకాలు సాదించారని తైక్వాండో జిల్లా సెక్రటరీ చెరుకూరి వెంకట రమణ సోమవారం తెలిపారు. ఈ నెల 28. 29 తేదీల్లో 3వ క్యాడెట్ ఆంతర జిల్లాల తైక్వాండో పోటీలు నిర్వహించారని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. ఈ పోటీల్లో జిల్లా క్రీడాకారులు పది పతకాలు సాధించారని తెలిపారు. బాలికల విభాగంలో శైలజ, ఝాన్సీజ్యోతి, స్వాతిలు బంగారు, రజత, కాంస్య పతకాలు, బాలుర విభాగంలో గౌతమ్ నాయక్, వంశీ, కృష్ణబాబు, పరుశురాం రజత, కాంస్య పతకాలు సాధించినట్లు పేర్కొన్నారు. బంగారు పతకాలు సాధించిన నిత్యశ్రీ, ఝాన్సీ, శైలజలు ఆగస్టు 4 నుంచి 6 వరకు ఢిల్లీలో జరగనున్న 3వ క్యాడెట్ జాతీయ స్థాయి చాంపియన్ పోటీల్లో పాల్గొననున్నారని చెప్పారు. క్రీడాకారులను డీఎస్‌డీవో యతిరాజు, అసోసియేషన్ ఆర్గనైజింగ్ సభ్యులు మధుబాబు, నాగమల్లి సుబ్రమణ్యం, స్పోర్ట్స్ స్కూల్ శిక్షకుడు బండారు చంద్రమోహనరావు అభినందించారు.

బీబీహెచ్ విద్యాసంస్థలకు విరాళం

వేటపాలెం: బండ్ల బాపయ్య విద్యాసంస్థలకు కళాశాల్లో కామర్స్ అధ్యాపకుడిగా పనిచేసి పదవీ విరమణ చేసిన బీరక సుబ్రహ్మణ్యం రూ.లక్ష విరాళం చెక్కును సంస్థ అధ్యక్షుడు బండ్ల అంకయ్యకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ కరస్పాండెంట్ బండ్ల శరత్‌బాబు మాట్లాడుతూ విద్యాసంస్థల అబివృద్ధికి పూర్వ విద్యార్థులు, విశ్రాంత అధ్యాపకులు, ఉపాధ్యాయుల సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కోడూరి ఏకాంబరేశ్వర బాబు, జాయింట్ సెక్రటరీ కొసనం నాగమాండ, ప్రిన్సిపాల్ పి.బాలసుబ్రహ్మణ్యం, బట్టా బద్రీనాథ్ పాల్గొన్నారు.

సానుకూల ఆలోచనా విధానంతో సత్ఫలితాలు

చీరాల : ఏ పనిలో అయినా సానుకూల ఆలోచనా విధానంతో సత్ఫలితాలు సాధించవచ్చని రామకృష్ణ మిషన్ తిరుపతి శాఖ ప్రతినిధి అనుపమానంద స్వామీజీ అన్నారు. సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం విద్యార్థు లకు వ్యక్తిత్వ వికాసంపై ఆయన ఉపన్యాసం ఇచ్చారు. విద్యార్థులు ప్రాథమికంగా ప్రతి సబ్జెక్టులో ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంతో చదివితే సబ్జెక్టుపై మంచి పట్టు వస్తుందన్నారు. లక్ష్యం గొప్పదయితే ఫలితం కడా గొప్పగా ఉంటుందన్నారు. లక్ష్యసాధనకు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తే సత్ఫలితాలు సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రవికుమార్, ఇసీఇ విభాగాధిపతి డాక్టర్ జగదీష్, రామకృష్ణామిషన్ చీరాల శాఖ ప్రతినిధులు,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థిని ఉపకార వేతనం పొందాలి

చీరాల : వైఎ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రతి విద్యారిని ఉపకారవేతనం పొందాలని ప్రముఖ బిల్డింగ్ ఇంజనీర్, రొటేరియన్ కరణం శ్రీనివాసబాబు అన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం వైఎ ప్రభు త్వ మహిళా డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.రమణమ్మ అధ్యక్షతన విద్యార్థినులు-ఉపకారవేతనాలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో కరణం శ్రీనివాసబాబు, వలివేటి మురళీకృష్ణ, సీఈసీ ఏవో హనుమాన్ తదితరులు మాట్లాడుతూ విద్యార్థినులు ఎలా ఉపకార వేతనం పొందాలి, అందుకు రొటరాక్ట్ క్లబ్ ఏ విధంగా సహకరిస్తుంది అపూది వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ డి.వెంకయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా గ్రీవెన్స్

దర్శి : దర్శి తహసీల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్ డేను సోమవారం మొక్కుబడిగా నిర్వహించారు. చాలామంది అధికారులు రాకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. గృహ నిర్మాణ శాఖ, ఐసీడీఎస్ శాఖల అధికారులు మాత్రమే గ్రీవెన్స్‌కు హాజరయ్యారు. సోమవారం జరిగిన గ్రీవెన్‌సెల్‌కు కేవలం 7 అర్జీలు మాత్రమే దాఖలు అయ్యాయి. అందులో చాలావరకూ రెవెన్యూ శాఖకు సంబంధించినవి ఉన్నాయి. సోమవారం నాటి గ్రీవెన్స్‌కు రెండు శాఖల మినహా మిగిలిన అధికారులు రాలేదని తహసీల్దార్ బి. సత్యనారాయణ చెప్పారు. డుమ్మా కొట్టిన వారి వివివరాలను జిల్లా అధికారులకు నివేదిస్తానని ఆయన చెప్పారు.

అర్హులందరికీ పక్కా ఇళ్లు

• ఎంపీపీ పూసల సంజీవయ్య

దర్శి : అర్హులందరికీ పక్కా ఇళ్లు నిర్మిస్తామని దర్శి ఎంపీపీ పూసల సంజీవయ్య తెలిపారు. దర్శి, రామచంద్రపురంలో ఎంపీడీవో ఆంజనేశాస్త్రి ఆధ్వర్యంలో, జముకులదిన్నెలో తహసీల్దార్ బి. సత్యనారాయణ అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం పేదలందరికీ పక్కా ఇళ్లు నిర్మిస్తామని చెప్పారు. గతంలో జరిగిన ప్రజాసాధికారిక సర్వే ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. దర్శిలో గత సాధికార సర్వేలో 2734 మంది రామచంద్రాపురంలో 131 మంది, జముకులదిన్నెలో 47 మంది ఇళ్ల కోసం దరఖాస్తులు చేసినట్టు తహసీల్దార్ బి. సత్యనారాయణ, ఎంపీడీవో ఆంజనేయశాస్త్రితెలిపారు. గ్రామసభ ద్వారా అర్హులను ఎంపిక చేస్తామన్నారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద పక్కాగృహాలు మంజూరు అవుతాయని తెలిపారు. ఒక్కొక్క లబ్ధిదారునికి రూ.2లక్షలు గృహ నిర్మాణం కోసం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో దర్శి సర్పంచ్ జీసీ గురవయ్య, దర్శి పంచాయతీ కార్యదర్శి ఆవుల సుధాకర్, హౌసింగ్ ఏఈ రమణ, ఉపసర్పంచ్ విరేశ్వరరావు, జముకులదిన్నె సర్పంచ్ మాగం సుబ్బారావు, వీఆర్వో రాయవరపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ సంజీవయ్య


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో సత్యం

మరుగుదొడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయండి

తాళ్లూరు : గ్రామాల్లో మరుగుదొడ్లనిర్మాణాలను వేగవంతం చేయాలని ఇంచార్జీ ఎంపీడీవో ఎస్ సత్యం సూచించారు. తన కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో సర్వే ఆధారంగా 1314 మంది లబ్ధిదారులకు మరుగుదొడ్లు లేవని గుర్తించామని చెప్పారు. వారంతా మరుగుదొడ్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల్లో ఉపాధి కూలీలకు ఆధార్ అనుసంధానం కోసం ప్రత్యేక సభలు నిర్వహిస్తున్నందున కార్యదర్శులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఉద్యాన శాఖ ద్వారా మొక్కలు అందేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో సి సుధాకర్, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

చిన్నారులందరికీ ఎంఆర్ వ్యాక్సిన్

దర్శి : చిన్నారులు మీజిల్స్, రుబెల్లా వ్యాధులకు గురికాకుండా ఉండేందుకు ఎంఆర్ వ్యాక్సిన్ అందించాలని చందలూరు పీహెచ్‌సీ డాక్టర్ విజయ్‌కుమార్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీపై ఉపాధ్యాయులకు అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు బాలబాలికలందరికీ వ్యాక్సిన్ అందించాలని సూచించారు. ఎంపీహెచ్ ఈవో సురేష్‌కుమార్ మండలంలోని ఉపా ధ్యాయులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

నేటి నుంచి పుణ్యక్షేత్రాల యాత్రలు

రాచర్ల : పుణ్యక్షేత్రాల యాత్రలు మంగళవారం స్థానిక రాముల వారి ఆలయం ప్రారంభమవుతాయని మం డల జన్మభూమి కమిటీ సభ్యుడు సూరా పాండురంగారెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. మండలంలోని మొత్తం 180 మంది భక్తులు యాత్రలో పాల్గొంటారని, నాలుగు రోజుల పాటు మహానంది, శ్రీశైలం, త్రిపురాంతకం, ఒంటిమిట్ట, శ్రీకాళహస్తి, తిరుపతి వంటి పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారని వివరించారు.

దర్శి సినిమాలు

వెంకటేశ్వర	:	ఫిదా
శ్రీనివాస	:	దండుపాళ్యం-2
శివశంకర్	:	గౌతమ్‌నంద
భాస్కర్	:	దువ్వాడ జగన్నాథం


రమణాలవారిపాలెంలో పరిశుభ్రతపై ఆరా తీస్తున్న ఎంపీడీవో

రమణాలవారిపాలెంలో పారిశుధ్య కార్యక్రమం

తాళ్లూరు : రమణాలవారిపాలెంలో సోమవారం పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. ఆ గ్రామంలోని యర్రంశెట్టి నందిని డెంగూతో మృతి చెందారు. దీంతో చలించిన గ్రామపంచాయతీ పాలకవర్గం సోమవారం పారిశు ధ్య పనులకు శ్రీకారం చుట్టారు. స్థానిక ఇంచార్జి ఎంపీడీవో ఎస్ సత్యం గ్రామాన్ని సందర్శించి గ్రామంలోని పారిశుధ్యాన్ని పరిశీలించారు. రోడ్ల పక్కనే నెలకొన్న చెత్తకుప్పలను తక్షణమే తొలగించాలని గ్రామ కార్యదర్శిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఓటుహక్కు

తాళ్లూరు : అర్హులందరికీ ఓటుహక్కు కల్పిస్తామని తహసీల్దార్ కేవీ కృష్ణారావు చెప్పారు. తన కార్యాలయంలో సోమవారం జరిగిన బీఎల్వోల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నెలరోజులుగా సేకరించిన దరఖాస్తులన్నింటినీ పరిశీలిస్తామని చెప్పారు. కార్య క్రమంలోడీటీ రామ్మోహనరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

కుల దూషణపై విచారణ

పామూరు : కుల దూషణ కేసుపై చిలంకూరులో డీఎస్పీ ప్రకాశరావు సోమవారం విచారించారు. బాకీ అడిగినందుకు కులంపేరుతో దూషించిన వ్యక్తిపై గత నెల 24న పామూరు పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. హెడ్‌కానిస్టేబుల్ ఎంవీ రమణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గంధం సామియేల్ అనే వ్యక్తి బడ్డీకొట్టుపెట్టుకొని పెట్రోలు, డీజిల్ అమ్ముకొని జీవిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన మందాడి బాలకృష్ణ అప్పుకింద పెట్రోలు పోయించుకున్నాడు. పెట్రోలు బాకీ అడగడంతో కులంపేరుతో దూషించాడని బాధితుడు పిర్యాదు చేశాడు. ఎస్ఐ ఉసా సాంబశివయ్య కేసు నమోదు చేశారు. కందుకూరు డీఎస్పీ కె. ప్రకాశరావు సోమవారం చిలంకూరు గ్రామానికి చేరుకొని సాక్షులను విచారించారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తానని తెలిపారు. ఆయన వెంట సీఐ ఎం. రాజేష్ కుమార్ ఉన్నారు.

ప్రీమియం గడువు పెంచాలి

గిద్దలూరు : ఫసల్ బీమా ప్రీమియం గడువును పెంచాలని రైతులు సోమవారం బీజేపీ నాయకులకు కలిసి, వినతిపత్రం అందజేశారు. ప్రీమియం గడువు జూలై 31వతేదీ కాగా మీ సేవా సెంటర్లలో కంప్యూటర్లు మొరాయించడం, డీడీలు కట్టేందుకు వెళ్లగా బ్యాంకుల్లో చాంతాడంత క్యూలు ఉండటం వల్ల ప్రీమియం చెల్లించడం సాధ్యపడలేదని వివరించారు.

'దేవకి'కి సత్కారం

కనిగిరి : వాసవీసత్ర సముదాయాల అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లును సోమవారం సత్కరించారు. అమరావతి ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రంలో జరిగిన ఆత్మీయ సన్మాన సమావేశంలో అల్‌ఇండియా వైశ్య ఫెడరేషన్ అధ్యక్షులు గంజి రాజమౌళి గుప్తా, సత్ర అధ్యక్షుడు పరుచూరి వెంకటేశ్వర్లు వెండి కిరీటాన్ని బహూకరించారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షుడు ప్రతాప్, కోలిపర శ్రీనివాస్, మంగళగిరి గోపాలకృష్ణ, ఇమ్మిడిశెట్టి సత్యనారాయణ, కనమర్లపూడి హరిప్రసాద్ రావు, బొగ్గవరపు సుందరరాజా పాల్గొన్నారు.


దేవకిని సత్కరిస్తున్న వైశ్య ఫెడరేషన్ అధ్యక్షుడు రాజమౌళి గుప్త


సీఎం సహాయనిధిని అందజేస్తున్న మంత్రి శిద్దా

పేదల సంక్షేమానికి చంద్రబాబు కృషి

దర్శి : పేదల సంక్షేమానికి చంద్రబాబునాయుడు పాటు పడుతున్నట్టు రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవరావు తెలిపారు. దర్శి నియోజకర్గంలోని పలువురు బాధితులకు ఒంగోలులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే కాకుండా ఆపరేషన్లు అవసరమైన వారికి కోట్లాది రూపాయల సహాయనిధిని అందజేస్తోందన్నారు. దర్శి మండలం రాజంపల్లి పంచాయతీలోని అన్నవరం గ్రామానికి చెందిన కె. చెన్నయ్యకు రూ.1.80వేలు, కె. పాపారావుకు రూ.30వేలు, ముండ్లమూరు మండలం పులిపాడు చెందిన తిరుమలయ్యకు రూ.61వేలు వైద్యఖర్చుల కోసం అందజేశారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాళ్లూరులో...

తాళ్లూరు : అనారోగ్యానికి గురైన కంభంపాటి పాపారావుకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన నగదును రాష్ట్ర మంత్రి శిద్దారాఘవరావు సోమవారం అందజేశారు. తాళ్లూరుకు చెందిన పాపారావు అనారోగ్యానికి గురై మంత్రి శిద్దాను ఆశ్రయించగా, సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.30వేలు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు యిడమకంటి శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

పల్స్ సర్వే ఆధారంగా ఎంపికలు


గృహ పరిశీలన చేస్తున్న ఇంచార్జి ఎంపీడీవో సత్యం

తాళ్లూరు : పల్స్ సర్వే అధారంగానే ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక చేయనున్నట్టు ఇంచార్జి ఎంపీడీవో ఎస్ సత్యం తెలిపారు. రజానగరం, తాళ్లూరులో సోమవారం గ్రామసభలు నిర్వహించారు. రజానగరం సభలో ఎంపీడీవో మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ గ్రామాల్లో ప్రజాసాధికారిక సర్వే నిర్వహించి ఇళ్లు లేని వారిని గుర్తించినట్టు చెప్పారు. ఈ మేరకు లబ్ధిదారుల ఎంపిక చేస్తామన్నారు. సర్వే అధారంగా రజానగరంలో 22 మందికి స్థలాలు వున్నప్పటికి గృహాలు లేవని గుర్తించామన్నారు. గ్రామంలోని పలుగృహ లబ్ధిదారులను కలిసి విచారించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సూర్యప్రకాష్ రావు, గ్రామ సర్పంచ్ హెప్సీబా, గ్రామ కార్యదర్శి బి నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ షేక్ కాశీంసైదా పాల్గొన్నారు.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు

దర్శి : ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సమష్టి కృషి అవసరమని దర్శి ఎస్ఐ ఎం. సుబ్రహ్మణ్యం అన్నారు. విజుబుల్ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా అద్దంకి రోడ్డులో సోమవారం ఆయన ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ప్రజలకు, వాహనదారులకు, చిరువ్యాపారులకు అవగాహన కల్పించారు.

పుల్లాయిపల్లెలో ఆక్రమణల తొలగింపు

దొనకొండ : పుల్లాయిపల్లెలో నెలకొన్న ఆక్రమణలను రెవెన్యూ అధికారులు సోమవారం తొలగించారు. అక్కడ పశువులమేత భూమిని కొందరు ఆక్రమించుకొని సాగు చేయడంతో "ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలు" అనే శీర్షికతో సోమవారం 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనానికి తహసీల్దార్ కావేటి వెంకటేశ్వర్లు స్పందించారు. గ్రామంలో ఆక్రమణల తొలగింపునకు చర్యలు చేపట్టారు. ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. భవిష్యత్‌లో ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా వీఆర్వో, వీఆర్‌ఏలు పర్యవేక్షించాలని సూచించారు. తహసీల్దార్ వెంట ఆర్‌ఐ రాజేష్, సర్వేయర్ సీహెచ్ వెంకటరావు, వీఆర్వో వై.రంగయ్య ఉన్నారు.

ఇంటర్వ్యూ



బి. గంగాధర రావు, తహసీల్దార్, ముండ్లమూరు

ఆక్రమణదారులపై కఠిన చర్యలు

ప్ర : ఆక్రమణదారులపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జ : మండలంలో ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని సాగుచేసుకుంటే చర్యలు తీసుకుంటాం.సంబంధిత వీఆర్వోల ద్వారా నోటీసులు జారీ చేశాం.

ప్ర : రెవెన్యూ రికార్డులు తప్పుల తడకగా మారడానికి కారణాలు ఏమిటి?

జ : అలాందేమీ లేదు. రైతులకు సంబంధించిన భూముల రికార్డులలో తప్పులు దొర్లి ఉంటే రికార్డులు పరిశీలిస్తాం. సవరణ కోసం ఏ రైతు వద్ద నగదు తీసుకున్నా చర్యలు తప్పవు.

ప్ర : పలు గ్రామాలలో చెరువులు అక్రమించుకొని సాగుచేసుకుంటున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జ : పులిపాడు చెరువు కింద భూమి ఆక్రమించుకొని సాగుచేసుకుంటున్న మాట వాస్తవమే.వీఆర్వో ద్వారా ఇప్పటికే నోటీసులు జారీచేశాం.

ప్ర : కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ ఎంతవరకు వచ్చింది?

జ : మండలంలో కొత్తగా ఓటరు నమోదుకోసం 568 ఖాస్తులు వచ్చాయి. బీఎల్వోలు విచారణ చేపట్టారు.

- ముండ్లమూరు

ముమ్మరంగా రిజిస్ట్రేషన్లు

- **దర్శిలో 25 శాతం వరకూ పెరిగిన భూములు, స్థలాల ధరలు**
- **నేటి నుంచి అమలు**



దరఖాస్తుదారులతో కిటకిటలాడిన దర్శి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

దర్శి : దర్శి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సోమవారం రిజిస్ట్రేషన్లు ముమ్మరంగా జరిగాయి. ప్రభుత్వం భూములు, స్థలాల విలువలు మంగళవారం నుంచి పెరుగుతుండడంతో పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్లను పూర్తి చేశారు. దర్శి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో 25శాతం ధరలు పెరిగాయి. పట్టణ ప్రాంతాలోని ఇళ్ల స్థలాలకు గజానికి రూ.500 నుంచి రూ.1000 వరకు పెరిగాంది. వ్యాపార సంస్థలకు గజానికి రూ.3వేలు పెరిగింది. పొలాల విషయానికి వస్తే ఎకరానికి రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు పెరిగింది. దర్శి పట్టణంలో పెంచిన విలువల ప్రకారం పొదిలి రోడ్డులో గజం రూ.3,500, అద్దంకి రోడ్డు రూ.3,000, కురిచేడు రోడ్డు రూ.3,000లు, వ్యాపారసంస్థలకు సంబంధించి గజం రూ.8,000 చొప్పున పెరిగిన ధరల ప్రకారం మంగళవారం నుంచి రిజిస్ట్రేషన్లు చేయించుకోవలసి ఉంది. గత కొంతకాలంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం నిలిచిపోవడంతో రిజిస్ట్రేషన్లు మందగించాయి.గతంలో జరిగిన కొనుగోలుకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు అధికశాతం పెండింగ్‌లో ఉన్నాయి. ఎంతోకాలంగా అగ్రిమెంట్లపై కొనసాగుతున్న కొనుగోలు భూములు కుటుంబసభ్యుల భాగం పంపిణీలు, గిఫ్ట్ రిజిస్ట్రేషన్లు రెండురోజులుగా జరిగాయి. దర్శి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ పరిధిలో దర్శి, కురిచేడు, దొనకొండ, తాళ్ళూరు, ముండ్లమూరు మండలాలతోపాటు అద్దంకి మండలంలోని కొన్ని గ్రామాలు ఉండడంతో వారంతా తరలివచ్చారు.

చిన్నారులందరికీ ఎంఆర్ వ్యాక్సిన్

దొనకొండ : తట్టు, రూబెల్లా వ్యాధుల నివారణ కోసం ఎం.ఆర్ వ్యాక్సిన్లను 10 నెలల నుంచి 15 ఏళ్ల లోపుగల పిల్లలందరికీ వేయాలని ఆరోగ్య కేంద్రం ఇంచార్జ్ వైద్యాధికారి విజయ్ కుమార్ సూచించారు. ఎం.ఆర్ వ్యాక్సిన్ పట్ల సోమవారం ఆరోగ్యకేంద్ర సిబ్బందికి ఆయన అవగాహన కల్పించారు. నెలరోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో అన్ని వసతి గృహాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు వేయాలని సూచించారు. హెచ్‌ఈవో కె.చంద్రశేఖర్‌బాబు, సూపర్‌వైజర్ ఇజ్రాయేలు పాల్గొన్నారు.



వ్యాక్సిన్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి

ఇళ్ల నిర్మాణాలకు అనుమతి తీసుకోవాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో వెంకటరెడ్డి

ముండ్లమూరు : ప్రభుత్వం ఇచ్చిన కొలతల ప్రకారం ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని ఎంపీడీవో ఎం. వెంకటరెడ్డి సూచించారు. తన కార్యాలయంలో సోమవారం నిర్వహించన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తగా గృహాలు నిర్మించుకునేవారు అనుమతులు పొందాలన్నారు. ప్రభుత్వం అనుమతి లేకుండా నిర్మిస్తే ఇబ్బందులు తప్పవన్నారు. వర్షాకాలం సమీపించిన నేపథ్యంలో పారిశుధ్యాన్ని మెరుగు పరచాలని సూచించారు.

గృహ పథకానికి లబ్ధిదారుల ఎంపిక



లబ్ధిదారులను ఎంపిక చేస్తున్న తహసీల్దార్ శ్రీనివాస రావు

బయ్యవరం(కురిచేడు): ఇళ్ల పథకానికి లబ్ధిదారుల ఎంపిక చేపడుతున్నారు. అందుకోరం గ్రామసభలు నిర్వహిస్తున్నారు. తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో శ్రీనివాసరావు నేతృత్వంలో వాటిని చేపట్టారు. గ్రామ సభల్లో ఇళ్లు లేనివారి జాబితాను చదివి వినిపిస్తున్నారు. దరఖాస్తుదారుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు పరిశీలించి వారి ఇంటి స్థితి గతులను పరిశీలిస్తున్నారు. బయ్యవరం, పడమర వీరాయపాలెంలో సోమవారం గ్రామ సభలు నిర్వహించారు.

బయ్యవరం గ్రామసభకు తహసీల్దార్ శ్రీనివాసరావు హాజరయ్యారు. మొత్తం 47 మందికి గృహాలు లేవని జాబితాలో రాగా వారిలో 41 మందిని అర్హులుగా తేల్చారు. పడమర వీరాయపాలెంలో 263 మందికి గృహాలు లేవని జాబితా రాగా, వారందర్నీ అర్హులుగా గుర్తిస్తున్నారు. కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీను, వీఆర్వో నాగరాజు, పంచాయతీ కార్యదర్శి జగన్మోహనరెడ్డి పాల్గొన్నారు.

'శిద్దా' షష్టి పూర్తికి ఆహ్వానం

కురిచేడు : రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవరావు దంపతుల షష్టిపూర్తి మహోత్సవం ఈ నెల 10న జరుగనున్నది. దానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలు మండలానికి చేరుకున్నాయి. జెడ్పీటీసీ సభ్యుడు వరికూటి వెంకటేశ్వర్లు పడమర గంగవరంలో మంగళవారం వాటిని పంపిణీ చేశారు. పసుపు కుంకుమలతో ఆహ్వాన పత్రికలు టీడీపీ కార్యకర్తలకు అందజేశారు.



శిద్దా రాఘవరావు షష్టిపూర్తి మహోత్సవ పత్రికలను అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వర్లు



వ్యవసాయ కార్యాలయాన్ని చుట్టుముట్టిన రైతులు

ప్రీమియం చెల్లింపునకు రైతుల అగచాట్లు

దొనకొండ :ఫసల్ బీమా ప్రీమియం కట్టడానికి రైతులు సోమవారం నానా అగచాట్లు ఎదుర్కొన్నారు. వ్యవసాయశాఖ నుంచి సాగు ధ్రువీకరణ పత్రం పొందిన రైతులు ఎకరా కందికు రూ.300, సజ్జ రూ. 200, వరి రూ.580, మిర్చి రూ.4వేలు ప్రకారం నగదు చెల్లించి ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలి. లేదా బ్యాంకు డీడీ తీసి ఏజంట్ ద్వారా బీమా పథకంలో పేర్లు నమోదు చేసుకోడానికి ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. సోమవారం చివరితేది కావడంతో మండలంలోని అన్ని గ్రామాల రైతులు ఒక్కసారిగా వ్యవసాయ కార్యాలయాన్ని, ఇంటర్నెట్ కేంద్రాన్ని ముట్టడించారు. బీమాకు చెందిన ఆన్‌లైన్ సర్వర్ సక్రమంగా పనిచేయకపోవడం... బీమా ఏజెంట్ ఎవరో తెలియకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.


బాధితులకు చెక్కుల పంపిణీ



చెక్కు అందజేస్తున్న మంత్రి శిద్దా రాఘవరావు

కురిచేడు : సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవరావు సోమవారం ఒంగోలులోని తన క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబాలకు అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్మికులు, రైతుల పక్షపాతి అని పేర్కొన్నారు.ఆ కుటుంబాలు నిరాదరణకు గురికాకూడదన్న ఉద్దేశంతో చంద్రన్న బీమా పథకాన్ని ప్రారంభించారన్నారు. నమశ్శివాయపురానికి చెందిన పాతకోట పెద్దక్క అనారోగ్యానికి గురయ్యారు. ఈవిషయాన్ని మండల టీడీపీ కన్వీనర్ కాట్రాజు నాగరాజు మంత్రి శిద్దా దృష్టికి తీసుకెళ్ళారు. ఈ మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.50వేలను అందజేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ కాట్రాజు నాగరాజు, గడ్డం బాలయ్య, కిలారి కొండయ్య, కమతం నాగిరెడ్డి, బొల్లేపల్లి ఆదినారాయణ, మేరువ పెద్ది రెడ్డి, కోటిలింగయ్య, కొండలు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత



చెక్కు అందజేస్తున్న ఎంపీపీ వెంకట్రావు

ముండ్లమూరు: బాధితులకు అందజేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మందలపు వెంకటరావు కోరారు. పులిపాడుకు చెందిన పి. తిరుమలయ్యకు సీఎం రిలీఫ్ కింద మంజూరైన రూ.61 వేలు చెక్కు ను ఎంపీపీ సోమవారం అందజేశారు. ఏఎమ్‌సీ డైరెక్టర్ జి. చిన్ననారాయణరెడ్డి, సర్పంచ్‌లు ఇంధూరి పిచ్చిరెడ్డి, సూరపురెడ్డి ఏడుకొండలురెడ్డి, ఆదినారాయణ ఉన్నారు.

నేడు దక్షిణాది తేలికనేలల పొగాకు రైతుల సమావేశం

కందుకూరు : దక్షిణాది తేలిక నేలల పొగాకు రైతుల సమావేశం కందుకూరు 2 పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం మధ్యాహ్నం జరుగుతుందని రైతు నాయకులు తానికొండ రమణయ్య ప్రకటనలో తెలిపారు. కందుకూరు, కనిగిరి, పొదిలి, డిసిపల్లి, కలిగిరి వేలం కేంద్రాల పరిధిలోని రైతులు, రైతు నాయకులు , పొగాకు బోర్డు అధికారులు ఈ సమావేశానికి హాజరవుతారని పేర్కొన్నారు. పొగాకు రైతుల సమస్యలు, గిట్టుబాటు ధరలు, రానున్న సీజన్‌కి పంట సాగు తదితర అంశాలపై చర్చించేందుకు నిర్వహిస్తున్న ఈ సమావేశానికి పొగాకు రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి తమ అభిప్రాయాలను తెలియజేయాలని ఆయన కోరారు.

అధ్వానంగా ఫైర్‌స్టేషన్ రోడ్డు

● **సిమెంటు రోడ్డు నిర్మించాలని స్థానికుల వినతి**

కందుకూరు : పట్టణంలోని ఫైర్ స్టేషన్ రోడ్డు అధ్వానంగా మారింది. విప్పగుంట రోడ్డు, కరెంటు ఆఫీసు కార్నర్ నుండి ఫైర్ స్టేషన్, కేసరిగుంట కాలనీలు, సింహాద్రినగర్ తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రధానమైన ఈ రోడ్డు అడుగుకో గుంతతో అధ్వానంగా మారటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సింహాద్రినగర్‌లో అంతర్గత రహదారులు ఇరుకు రోడ్లు కావటంతో ప్రస్తుతం కేసరిగుంట, ఎస్‌టి కాలనీలతో పాటు సింహాద్రినగర్‌లోని వివిధ వీధులకు వెళ్లాల్సిన వారు కూడా వాహనాల రాకపోకలకు ఇదే మార్గాన్ని ఎంచుకుంటున్నారు. అత్యంత ప్రధానమైన రహదారి అభివృద్ధి పట్ల మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ప్రజలకు తిప్పలు తప్పటం లేదు. 30 సంవత్సరాల క్రితం నిర్మించిన తారు రోడ్డు లేచిపోయి గుంటలు పడిపోగా ఇటీవలి కొద్దిపాటి వర్షాలకు ఈ గుంతల్లో నీరు చేరి రాకపోకలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


గుంతలమయంగా మారి వర్షపునీరు నిలిచిన రోడ్డు


ర్యాలీ నిర్వహిస్తున్న పిహెచ్‌సి వైద్యాధికారులు

వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

లింగసముద్రం: ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 8 వరకు జరిగే మీజిల్స్ రూబెల్లా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని లింగసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. సునీల్‌గవాస్కర్ చెప్పారు. సోమవారం లింగసముద్రంలో ఆరోగ్యసిబ్బంది, ఆశావర్కర్లతో కలిసి మీజిల్స్ రూబెల్లా టీకాపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 నెలల నుండి 15 సంవత్సరాల వయస్సు గల బాలలకు ఈ టీకా వేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ముందుగా మండలంలోని పెదపవని గ్రామ పంచాయతీలో నిర్వహిస్తామన్నారు. సూపర్‌వైజర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పొలిమేర హద్దుల సమస్యను పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతిపత్రం

లింగసముద్రం:మండలంలోని అన్నెబోయినపల్లి- తూనుగుంట గ్రామాల మధ్య నెలకొన్న పొలిమేర హద్దుల సమస్యను త్వరగా పరిష్కరించాలని ఆ గ్రామ సర్పంచ్ కొనికి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు బాసం చెంచయ్య, ఎందోటి ప్రసాదు, డి.వెంకట నరసింహం, రవి, మరికొందరు జిల్లా కలెక్టర్‌కు గ్రీవెన్స్ సెల్‌లో సోమవారం ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. పొలిమేర హద్దుల సమస్య పరిష్కారం కానందున గ్రామంలోని ప్రజలందరికి ఉపాధిహామీ పనులను తీసివేశారని చెప్పారు. మన్నేరులోని తమ గ్రామానికి చెందిన మంచినీటి పథకాల సమీపంలో తూనుగుంట గ్రామ రైతులు వారి పొలాలకు నీరు పెట్టుకొనుటకు బోర్లు వేశారని దీంతో మంచినీటి పథకాలకు ఇబ్బందికరంగా ఉందన్నారు. తమ గ్రామస్థులు పశువులను మేత కోసం తీసుకెళ్తే అడ్డుకుంటున్నారని చెప్పారు. తమ రెండు గ్రామాల మధ్య నెలకొన్న పొలిమేర హద్దుల సమస్యను సత్వరమే పరిష్కరించి తమకు ఉపాధిహామీ పనులు కల్పించాలని వారు చెప్పారు.

గ్రామ సభల షెడ్యూల్ విడుదల

వలేటివారిపాలెం: వలేటివారిపాలెంలో సోమవారం నుండి ఆగస్టు 10వ తేదీ వరకు గ్రామసభలు జరగనున్నట్లు తహసీల్దార్ ఎస్‌వి సుబ్బారావు ఎంపిడిఓ విజయ్‌శేఖర్‌లు తెలిపారు. గ్రామాల వారీగా గ్రామసభలు జరిగే వివరాలిలా ఉన్నాయి. ఆగస్టు 1న నేకునాంపురం, నూకవరం, 2న పోకూరు, శింగమనేనిపల్లె, 3న కళ్ళవళ్ళ, నలదలపూరు, 4న శాఖవరం, కొండారెడ్డిపాలెం, 5న కొండసముద్రం, శామీరపాలెం, 7న జమీన్ ఉప్పలపాడు, పోలినేనిపాలెం, 8న వలేటివారిపాలెం, లింగపాలెం, 9న అమ్మపాలెం, పోలినేనిచెరువు, 10న అంకభూపాలపురం, అయ్యవారిపల్లె గ్రామాలలో గ్రామసభలు జరగనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన గృహ నిర్మాణ లబ్దిదారులను గుర్తించనున్నట్లు పేర్కొన్నారు.

ఉత్తమ డ్రైవరుకి ఘనంగా వీడ్కోలు

కందుకూరు : కందుకూరు ఆర్టీసి డి పోలో గత 30 సంవత్సరాలుగా డ్రైవరుగా పనిచేసి ఉత్తమ డ్రైవరుగా పలు అవార్డులు అందుకుని ఉద్యోగ విరమణ చేసిన కె.నాగేశ్వరరావుని ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వ ర్యంలో కార్మికులు సోమవారం రాత్రి ఘనంగా సన్మానించారు. స్థానిక యూనియన్ కార్యాలయంలో నాగేశ్వరరావు దంపతులను సత్కరించిన కార్మికులు, నాయకులు ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రామమూర్తి, రాజు, ఎన్.సుబ్బారావు, గంగాధర్, వెంకటేశ్వర్లు, సీపీఐ ఏరియా కార్యదర్శి కె.వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నాగేశ్వరరావుని సన్మానిస్తున్న దృశ్యం

మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి

● **నేటినుంచి ఆధార్ సీడింగ్‌పై గ్రామసభలు**

లింగసముద్రం:మండలంలో మరుగుదొడ్ల లబ్దిదారుల కోసం మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయించాలని ఎంపిడిఓ వై.మహాలక్ష్మి చెప్పారు. లింగసముద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం ఉపాధిహామీ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు గ్రామాలలో లబ్దిదారుల ఇళ్ళకు వెళ్లి మరుగుదొడ్ల ప్రాముఖ్యతను వివరించి వారు మరుగుదొడ్లు నిర్మించుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. నిబంధనల ప్రకారం మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి బిల్లులు జాప్యం లేకుండా ఇచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలో ఉపాధిహామీ పనుల కూలీలకు వారి బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానం లేనికారణంగా కూలీ డబ్బులు ఖాతాలలో పడడం లేదన్నారు. వీటికోసం అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించి బ్యాంకు అధికారుల ద్వారా ఈ సమస్యను పరిష్కరించాలని చెప్పారు. ఆధార్ అనుసంధానం సమస్యను పరిష్క రిం చేందుకు గ్రామసభలు ఆగస్టు 1న యర్రారెడ్డిపాలెం, మాలకొండ రాయునిపాలెం, 2న విఆర్ కోట, విశ్వనాధ పురం, 3న తిమ్మా రెడ్డిపాలెం, లింగసముద్రం, 4న మొగిలిచర్ల, ఆర్‌ఆర్‌పాలెం, 5న పెంట్రాల ,గంగపాలెం, 7నఅన్నె బోయినపల్లి,అంగిరేకులపాడు, 8న చినప వని, ముత్యాలపాడు, 9న మేదరమిట్లపాలెం, పెదపవని గ్రామ పంచాయ తీలలో నిర్వహిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీడీఓ మహాలక్ష్మి

అర్హులైన వారందరికీ పక్కాగృహాల మంజూరు

లింగసముద్రం: గత ఏడాది ప్రభుత్వం నిర్వహించిన ప్రజా సాధికార సర్వేలో ఇళ్లు లేనివారిని గుర్తించిన వారిలో అర్హులైన వారందరికి పక్కాగృహాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని ఎంపిడిఓ వై మహాలక్ష్మి అన్నారు. మండలంలోని యర్రారెడ్డిపాలెం, తిమ్మారెడ్డిపాలెం గ్రామాలలో సోమవారం పక్కా గృహాల సర్వేపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక సర్వేలో పక్కా గృహాలకు గుర్తించిన లబ్దిదారుల స్థితిగతులపై కూడా వివరాలు సేకరిస్తామన్నారు. అర్హులైన వారిని గుర్తించి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామన్నారు.

చిన్నారులకు స్టీలు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

లింగసముద్రం: లింగసముద్రం పంచాయతీలోని జంగం రెడ్డిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు సోమవారం స్థానిక నివాసులు కొట్టే శేషు ఆయన భార్య నవీనలు విద్యార్థులకు ఉచితంగా స్టీలు ప్లేట్లు, గ్లాసులు అందజేశారు. సుమారు 2వేల విలువైన స్టీలు ప్లేట్లు, గ్లాసులు 20 మంది విద్యార్థులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త ఎ.సరోజనమ్మ తదితరులు పాల్గొన్నారు.


ప్లేట్లు, గ్లాసులు అందిస్తున్న కొట్టే శేషు దంపతులు

పింఛన్ల నగదు విడుదల

లింగసముద్రం:మండలంలోని 16 గ్రామ పంచాయతీలలో ఉన్న 3,802 మంది లబ్దిదారులకు 41,82,000ల రూపాయల పింఛన్లు విడుదలైనట్లు ఎంపిడిఓ వై.మహాలక్ష్మి సోమవారం చెప్పారు. పంచాయతీ కార్యదర్శులు, విఆర్‌ఓలు తదితరులు ఈ పింఛన్ డబ్బులను మంగళవారం నుంచి గ్రామాలలో లబ్దిదారులకు అందజేస్తామని చెప్పారు. పింఛన్ డబ్బులను పంచాయతీ భవనాలు, పాఠశాలల్లో, దేవాలయాలు లాంటి బహిరంగ ప్రదేశాలలో పంపిణీ చేయాలన్నారు.

శ్మశానాలకు స్థలం కేటాయింపు

వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని పలు గ్రామాలలో 12 శ్మశానాలకు సర్వే పూర్తి చేసి స్థలం కేటాయించి హద్దులు చూపించి పంచాయతీరాజ్ అధికారులకు అప్పగించినట్లు తహసీల్దార్ ఎస్‌వి సుబ్బారావు తెలిపారు. శ్మశానాల హద్దులు చూపించి గ్రామాల వారీగా... పోలినేనిచెరువులో 2, పోకూరులో ఒకటి, కాకర్లపాలెం1, కళ్లవళ్ళ1, శామీరపాలెం1 శ్మశానాలకు హద్దులు చూపించామన్నారు. మిగిలిన 14 శ్మశానాలకూ త్వరలో హద్దులు చూపించనున్నట్లు తహసీల్దార్ తెలిపారు.

మూడు రోజుల్లోగా పింఛన్‌లు పంపిణీ చేయాలి

గుడ్లూరు: సామాజిక పింఛన్‌లు ఆగస్టు 1 నుంచి 3వ తేదీ లోగా పంపిణీ చేయాలని ఎంపిడిఓ శ్రీనివాసులు గ్రామ కార్య దర్శులను, విఆర్‌ఓలను ఆదేశించారు. మండలంలోని అన్నీ గ్రామ పంచాయతీలలో పింఛన్‌లను ఏకకాలంలో పంపిణీ మొదలుపెట్టి మూడు రోజులలోగా పూర్తి చేయాలన్నారు. స్థానిక మండల పరి షత్ కార్యాలయంలో సామాజిక పింఛన్‌ల పంపిణీపై అవగాహన సదస్సు సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడి నాగరాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు,విఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

రేపు సమాచార దినోత్సవం

వలేటివారిపాలెం: సమాచార దినోత్సవం సందర్భంగా ఆగస్టు 2వ తేదీ స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయనున్నట్లు తహసీల్దార్ ఎస్‌వి సుబ్బారావు తెలిపారు. ఆ రోజు సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి అప్పటికప్పుడే సమాచారం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. గతంలో సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆ రోజే సమాచారం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

● సినిమాలు

కందుకూరు

రాజ్	- మరకతమణి
యువరాజ్	- మాయామాల్
ప్రశాంతి	- వాసుకి
కోటేశ్వర	- దండుపాళ్యం2
రాఘవ స్క్రీన్-1	- ఫిదా
రాఘవ స్క్రీన్-2	- గౌతమ్‌నంద

గృహనిర్మాణ లబ్ధిదారుల అర్హులు గుర్తింపు

వలేటివారిపాలెం: మండలంలోని బడేవారిపాలెం, కాకుటూరు, చుండి గ్రామాలలో సోమవారం జరిగిన గ్రామసభలలో గృహనిర్మాణ లబ్దిదారులలో అర్హుల జాబితాను తయారు చేసినట్లు తహసీల్దార్ ఎస్‌వి సుబ్బారావు తెలిపారు. గతంలో ప్రజాసాధికారిత సర్వేలో సర్వే అధికారులు పక్కాగృహాలు లేని జాబితా ప్రకారం గ్రామ సభలలో అర్హులను గుర్తిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ గ్రామసభలలో ఎంపిడిఓ విజయ్‌శేఖర్ గృహనిర్మాణశాఖ ఏఈ ।నివాసరావు, పంచాయతీ కార్యదర్శిలు, విఆర్‌ఓలు పాల్గొన్నారు.


బహిరంగ వేలం నిర్వహిస్తున్న ఇన్‌ఛార్జ్ కమీషనర్ శ్రీనివాసన్ తదితరులు

మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో రూములకు అద్దె వేలం

కందుకూరు : పట్టణంలోని వెంకట నారాయణ బజారులో ఉన్న కల్లూరి కోటేశ్వరరావు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లోని 8 రూములను వ్యాపారులకు అద్దెకు ఇచ్చేందుకు సోమవారం బహిరంగ వేలం నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఇన్‌ఛార్జ్ కమీషనర్ సిహెచ్ ।నివాసన్ ఆధ్వర్యంలో షాపులను మూడేళ్ల కాలపరిమితికి అద్దెకు ఇచ్చేందుకు బహిరంగ వేలం పాట నిర్వహించగా పలువురు వ్యాపారులు పాటలో పాల్గొన్నారు. 8 షాపులకు కలిపి నెలకు రూ. 50,700లు చెల్లించేవిధంగా వ్యాపారులు పాడుకున్నారు. నెలకు రూ. 50,700 చొప్పున ఏడాదికి రూ. 6,08,400 లు మున్సిపాలిటీకి ఆదాయం వస్తుందని, ఈ అద్దెతో మూడేళ్లపాడు పాటలో దక్కించుకున్న వారికి గదులపై హక్కు ఉంటుందని కమీషనర్ ।నివాసన్ తెలిపారు. ఇప్పటివరకు నెలకు రూ. 27,200 చొప్పున ఏడాదికి రూ. 3,26,400 మాత్రమే ఆదాయం వస్తున్నదని ఆయన చెప్పారు. ప్రస్తుతం ఏడాదికి రూ. 2,82,000 ఆదాయం పెరిగినట్లయిందని ఆయన తెలిపారు.

ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

కందుకూరు : మండలం లోని మహదేవపురం ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సోమవారం పాఠశాలలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రదానోపాధ్యాయులు షేక్ హసన్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో బి.ఇడి అసిస్టెంట్ ఎన్.పద్మజ, ఎస్ జిటిలు సిహెచ్ ఉమామహేశ్వరరావు, ప్రసాద్‌లను పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసి ఛైర్మన్ బ్రహ్మయ్య, ఉపాధ్యాయినిలు ఝాన్సీలక్ష్మీభాయి, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.


ఉమామహేశ్వరరావును సన్మానిస్తున్న దృశ్యం

నేటి నుంచి బాలబాలికలకు ఎంఆర్ వ్యాక్సిన్

కందుకూరు : 9 నెలలు నుండి 15 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన బాల బాలికలందరికీ మీజిల్స్ రూబెల్లా (ఎంఆర్) వ్యాక్సిన్‌ను ఆగస్టు 1 నుండి నెలాఖరు వరకు వేయనున్నట్లు కందుకూరు అర్బన్, రూరల్ వైద్యాధికారులు డా. ఎన్.శ్రీనివాసరావు, డా. కె.చంద్రకళలు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 15 వరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఈ కార్యక్రమం జరుగుతుందని, 18 నుండి నెలాఖరు వరకు అంగన్‌వాడీ సెంటర్లు, ఇతర ప్రాంతాలలో కవర్ చేస్తామని తెలిపారు. కందుకూరు రూరల్‌కిసంబంధించి మాచవరం పిహెచ్‌సి పరిధిలో 4వేల మందికి పాఠశాలల్లో, 2వేల మందికి అంగన్‌వాడీ కేంద్రాలలోను ఎంఆర్ వ్యాక్సిన్ వేయనున్నట్లు డా.కె.చంద్రకళ తెలిపారు. అర్బన్‌లో 14వేల మందికి పాఠశాలల్లోను, 6వేల మంది అంగన్‌వాడీ కేంద్రాలలోను ఎంఆర్ వ్యాక్సిన్ ఒక డోసు ఇస్తామని డా.ఎన్.శ్రీనివాసులు తెలిపారు. తల్లిదండ్రులంతా వారి పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని విజ్ఞప్తి చేశారు.

భారీగా భూముల రిజిస్ట్రేషన్లు

● **విలువ పెరుగుతున్న ఫలితం**

● **పనిలోపనిగా మామూళ్లు పెంచేసిన అధికారులు**

కందుకూరు : ఆగస్టు 1 నుండి భూముల విలువ పెరుగుతుండటంతో సోమవారం ప్రజలు ఆస్తుల రిజిస్ట్రేషన్ల కోసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి పోటెత్తారు. భూముల విలువ కనీసం 30 శాతంకు తక్కువ కాకుండా 100 శాతం వరకు పెరుగుతుండటంతో ఒక్కసారిగా రిజిస్ట్రేషన్ ఫీజుల భారం 30 శాతం నుండి రెట్టింపయ్యే పరిస్థితి నెల కొనటంతో గతంలో కొనుగోలు చేసుకుని రిజిస్ట్రేషన్లు చేసుకోకుండా ఉన్నవారు, అగ్రిమెంట్లపై కొనుగోళ్లు చేసుకున్నవారితో పాటు అగ్రిమెంటు గడువు ఉన్న వారు సైతం సోమవారం రిజిస్ట్రేషన్లు చేయించుకునేందుకు పరుగులు తీశారు. దీంతో కందుకూరులో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కిక్కిరిసింది. ఆదివారం సెలవు కావటం, సోమవారం నెలాఖరు కావటం కూడా ఒక్కరోజే హడావుడి ఎక్కువైంది. గత కొద్ది నెలలుగా పెద్దనోట్లు రద్దు, ఆర్థిక మాంద్యం ప్రభావంతో రిజిస్ట్రేషన్లు పూర్తిగా తగ్గిపోవటంతో రోజుకి సరాసరిన ఆరేడు డాక్యుమెంట్లు మాత్రమే రిజిష్టర్ అవుతూ ఉన్నాయి. అయితే సోమవారం ఇంతకు పదిరెట్లు డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ కోసం రావటమే గాక డాక్యుమెంట్లు విలువ కూడా చాలా ఎక్కువగా ఉందని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులు తెలిపారు. ప్రతిరోజు జరిగే ఆరేడు డాక్యుమెంట్లు కూడా చిన్న చిన్న ఆస్తులతో కూడుకున్నవే ఎక్కువ ఉండేవని ఈరోజు పెద్ద ఆస్తులు రిజిస్ట్రేషన్లు ఎక్కువ జరిగాయని వారు వివరించారు. మరోపక్క సాయంత్రం 4 గంటల వరకు కూడా బ్యాంకులో ఛలానాలు చెల్లించి ఆ తర్వాత డాక్యుమెంట్లు సిద్ధం చేసి సమర్పించటంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రాత్రి తొమ్మిదిన్నర వరకు కూడా రిజిస్ట్రేషన్లు జరుగుతూనే ఉన్నాయి. మంగళవారం నుండి పెంచిన భూముల ధరలు అమలులోకి వస్తుండటంతో ప్రజలు రిజిస్ట్రేషన్ కోసం పడుతున్న హడావుడిని ఆసరా చేసుకుని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మామూళ్లు కూడా దండిగా వసూలు చేశారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. చిన్న చిన్న కొర్రీలు పెట్టి రిజిస్ట్రేషన్ ఆగిపోతే 30 శాతం వరకు అదనపు భారం పడుతుందన్న ఆందోళనతో ప్రజలు కూడా కిమ్మనకుండా వారు అడిగినంత ఇచ్చేసి రిజిస్ట్రేషన్లు పూర్తి చేయించుకోవటం విశేషం. స్టాంప్ డ్యూటీ మొత్తంలో 2శాతంసబ్ రిజిస్ట్రార్ కార్యాలయ మామూలుగా స్టాంప్ రైటర్లే వసూలు చేసి ముట్టజెప్పటం విశేషం.


కందుకూరులో రిజిస్ట్రేషన్ కోసం ఎదురుచూస్తున్న ప్రజలు

'అన్నివర్గాల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం'

కందుకూరు : అన్నివర్గాల ప్రజల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఆపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, నాయకత్వ శిక్షణ శిబిరం డైరక్టర్ దాసరి రాజామాష్టారు పేర్కొన్నారు. స్థానిక ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న టిడిపి నాయకత్వ శిక్షణ శిబిరంలో 7వ బ్యాచ్ ప్రారంభ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజా మాష్టారు మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ వర్గాల ప్రజలకు కార్పోరేషన్లు, ఫెడరేషన్ల ద్వారా వందల కోట్ల రూపాయలు కేటాయించి వారి సంక్షేమానికి పాటుపడుతున్న ఘనత టిడిపి ప్రభుత్వానిదేనన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉంటే అణగారిన వర్గాల సంక్షేమం కోసం అమలయ్యే కార్యక్రమాలు, ఇతర ప్రభుత్వాలు అధికారంలో ఉంటే జరిగే కార్యక్రమాలకు వ్యత్యాసం స్పష్టంగా ఉంటుందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన గత మూడేళ్లలో వివిధ వర్గాల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం, ఎన్టీఆర్ విదేశీ విద్య, దీవెన, జగ్జీవన్‌జ్యోతి పథకం, ఎస్‌సి ఎస్‌టిల కోసం అమలు చేస్తున్న ఉచిత విద్యుత్ తదితర పథకాలను వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లటం ద్వారా ప్రభుత్వం పట్ల వారిలో సానుకూల దృక్పథం పెంపొందించాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు జడ్‌పిటిసి సభ్యుడు కంచర్ల శ్రీకాంత్ చౌదరి, కోఆర్డినేటర్లు కాకర్ల మల్లిఖార్జున, శిక్షకులు పసుపులేటి పాపారావు, కృష్ణభరత్, జె.చైతన్య తదితరులు పాల్గొన్నారు.


ఎన్టీఆర్‌కి నివాళులర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు


సమీక్షిస్తున్న ఆర్డీఓ మల్లిఖార్జునరావు

గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

● **ఆర్డీఓ మల్లిఖార్జునరావు**

కందుకూరు : కందుకూరు డివిజన్‌లో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద పక్కాగృహాలు మంజూరైన లబ్దిదారులంతా నిర్మాణాలను తక్షణం ప్రారంభించేలా చూడటంతో పాటు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న గృహాలను త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కందుకూరు ఆర్డీఓ జి. మల్లిఖార్జునరావు కోరారు. సోమవారం సాయంత్రం ఆయన తన కార్యాలయంలో ఎంపిడిఓలు, తహసిల్దార్‌లు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా మూడు విడతలలో మంజూరైన పక్కా గృహాలు, పూర్తయిన గృహాలు, పురోగతి, ప్రారంభం కాని గృహాలపై ఆయన సమీక్షించారు. ఇటీవల మంజూరైన గృహాలలో అధికశాతం నేటికీ శంకుస్థాపనలు కూడా జరగనందున తక్షణం లబ్దిదారులు నిర్మాణాలు ప్రారంభించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. 2015-16, 2016-17లలో మంజూరైన గృహాలను తక్షణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పొజిషన్ సర్టిఫికేట్లు ఇవ్వటంలో తహసిల్ధార్‌లు జాప్యం జరగకుండా తగినచర్యలు తీసుకోవాలని సూచించారు.

నివాస గృహాల మధ్య మద్యం షాపు వద్దు

కందుకూరు : నివాస గృహాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటు చేయవద్దంటూ పట్టణంలోని నాంచారమ్మ కాలనీ మహిళలు సోమవారం సాయంత్రం ఆందోళన నిర్వహించారు. ఓవి రోడ్డులోని టింబర్ డిపోల సమీపంలో నివాస గృహాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటుకి ప్రయత్నిస్తుండగా వారు అడ్డగించి తహసిల్ధార్ కార్యాలయంలోను,ఎక్సైజ్ కార్యాలయంలోను వినతిపత్రాలు అందజేశారు. పాశం కొండయ్య ఆధ్వర్యంలో మహిళలు ఈ ఆందోళన నిర్వహించారు.


తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న మహిళలు

పొగాకు ధరలు

వేలం కేంద్రం	వచ్చిన బేళ్లు	కొనుగోళ్లు జరిగినవి	గరిష్ఠ ధర కిలో రూ.లలో	కనిష్ఠ ధర కిలో రూ.లలో
టంగుటూరు-1	925	825	181.00	35.00
టంగుటూరు-2	829	761	178.00	35.00
కొండపి	882	671	193.00	55.00
కందుకూరు- 1	1040	949	100.00	40.00
కందుకూరు-2	646	588	182.00	40.00

నలుగురికి జైలు శిక్ష

గుడ్లూరు: ముత్యాలంపాడులో 2013వ సంవత్సరంలో పొలంలో ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర ఇరువర్గాల మధ్య వివాదం చెలరేగడంతో అదే గ్రామానికి చెందిన అశోక్ కుమార్ ఫిర్యాదు మేరకు మధు, రాఘవేంద్ర, సురేష్, ఆదినారాయణ అనే వారు ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర వివాదం చెలరేగి అశోక్‌కుమార్‌ను కొట్టి గాయపరచడంతో బాధితుడి ఫిర్యాదు మేరకు కందుకూరు కోర్టు జడ్జి ఆరు నెలల పాటు జైలు శిక్ష, ఒక్కొక్కరికి 2వేల రూపాయల చొప్పున జరిమానా విధించినట్లు గుడ్లూరు పోలీస్‌స్టేషన్ ఏఎస్‌ఐ ఎస్‌కె మస్తాన్‌షరీఫ్ సోమవారం తెలిపారు.

ఆధార్ అనుసంధానం తప్పనిసరి

సింగరాయకొండ : ఉపాధి పథకం వేతనదారులు తమ ఆధార్‌ను బ్యాంక్ ఖాతాలకు అనుసంధానం చేయాలని ఎంపీడీవో షేక్ జమీవుల్లా తెలిపారు. అనుసంధానం కోసం గ్రామాల్లో క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 1న పాకల, పాతసింగరాయకొండ, 5న ఊళ్లపాలెం, కనుమళ్ల, 8న సింగరాయకొండ , మూలగుంటపాడు, 11న శానంపూడి, బింగినపల్లి, 13న సోమరాజుపల్లి, కలికివాయ గ్రామాల్లో క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆధార్ కార్డు, బ్యాంకుఖాతా, జాబ్ కార్డు ప్రతులతో హాజరుకావాలని సూచించారు.

నేటి నుంచి తట్టు నివారణకు వ్యాక్సిన్

కొండపి : వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం (ఆగస్టు 1) నుం చి ఎంఆర్ (మీజిల్స్, రూబెల్లా) కార్యక్ర మం మండలంలోని అన్ని స్కూళ్లలో చే పడుతున్నదని పెట్లూరు పీహెచ్‌సీ వై ద్యాధికారి డా.కల్యాణ్ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో 9 నెలల నిండిన, 15 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలను 9,453 మందిని గుర్తిం చామని, వీరికి వ్యాక్సిన్ వేస్తారని తెలిపారు. 8 టీమ్‌లు అన్ని, ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలోని పిల్లలకు 15 రోజు లపాటు వాక్సిన్ వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కొండపి సీహెచ్‌సీ డీసీఎస్ వాణిశ్రీ పర్యవేక్షిస్తారని వివరించారు. సోమవారం సన్నాహ క కార్యక్రమంలో భాగంగా ఆశా, హెల్త్ సిబ్బందికి సమావేశం నిర్వహించామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు డా.ఒనారియేల్, డా. శ్రీధర్ పాల్గొన్నట్లు తెలిపారు.

వైద్య శిబిరానికి సర్వం సిద్ధం

టంగుటూరు: క్యాండీపోర్టు ఆవరణలో మంగళవారం జరుగనున్న ఉచిత మెగా వైద్య శిబిరానికి సోమవారం సాయంత్రానికి సర్వం సిద్ధం చేశారు. మక్కెన వెంకటక్రిష్ణారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రముఖ పారిశ్రామికవేత్త బెల్లం కోటయ్య సౌజన్యంతో ఈఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఈసారి వైద్య శిబిరంలో ప్రధానంగా కేన్సర్ నిర్ధారణ పరీక్షలకు ప్రాధాన్యతనిచ్చారు. ఇందుకోసం హైదరాబాద్ నుంచి బసవతారకం ఇండో - అమెరికన్ కేన్సర్ హాస్పటల్ నుంచి వైద్య బృందం సోమవారం మధ్యహానానికే టంగుటూరు చేరుకున్నారు. కేన్సర్ పరీక్షల నిమిత్తం అత్యాధునిక వైద్య పరీక్షల కోసం కోటి రూపాయిలతో ఏర్పాటు చేసిన మొబైల్ వాహనం క్యాండీపోర్టుకు చేరింది. అలాగే విజయవాడ ఆంధ్రాఆసుపత్రి నుంచి వైద్యులు చేరుకుంటున్నారు. హైదరాబాద్ మెడ్‌విజన్ ఐకేర్ వైద్య సిబ్బంది చేరుకున్నారు. ఒంగోలు రిమ్స్ బ్లడ్ బ్యాంకు వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరానికి రక్తదానం చేసే యువకులను నిర్వాహకులు సమీకరించారు. శిబిరం ఏర్పాట్లను, హైదరాబాద్ నుంచి వచ్చిన వైద్య పరికరాలు, మొబైల్ వ్యాన్‌లను బెల్లం కోటయ్య సోమవారం పరిశీలించారు.

మూడు రోజులుగా టంగుటూరుతో పాటు చుట్టు పక్కల గ్రామాల్లో మైకుల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఏర్పాట్లను ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, సర్పంచ్ బెల్లం జయంత్‌బాబు దగ్గరుండి పర్య వేక్షిస్తున్నారు. వైద్య విభాగాల వారీగా పరీ క్షలకు వీలుగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వినయ్‌చంద్, జిల్లా ఎస్పీ బీ.సత్యఏసుబాబు, ఒంగోలు, కొండపి ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి ముఖ్యఅతిథులుగా పాల్గొంటారు.

వైద్య శిబిరం వద్ద రెండు వేల మందికి భోజనాలు ఏర్పాటు చేశారు.అత్యాధునిక వైద్య పరీక్షలతో కూడిన ఈ ఉచిత వైద్య శిబిరాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బెల్లం కోటయ్య కోరారు.



శిబిరానికి చేరుకున్న కేన్సర్ పరీక్షల వ్యాన్‌ను పరిశీలించిన సర్పంచ్, ఎంపీపీ



లిఖిత్ అభినందిస్తున్న కరస్పాండెంట్

కుంగ్ ఫూలో లోటస్ విద్యార్థికి స్వర్ణం

సింగరాయకొండ : రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ పోటీల్లో లోటస్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి స్వర్ణ పతకం సాధించినట్లు స్కూల్ కరస్పాండెంట్ నక్కా శ్రీనివాసులు తెలిపారు. నెల్లూరు జిల్లా కావలిలోని డీబీఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన స్టేట్ లెవల్ కుంగ్ ఫూ జూనియర్స్ విభాగంలో రెండవ తరగతి చదువుతున్న యా. లిఖిత్ స్వర్ణ పతకం సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్వర్ణ పతకం సాధించిన లిఖిత్‌ను పాఠశాల కరస్పాండెంట్, కుంగ్ ఫూ కోచ్ సాయి వేణు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలి

సింగరాయకొండ : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పాటును అందించాలని పడమర ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయిని కేఏఏ మేరీ అన్నారు. మేరీ బదిలీపై చీమకుర్తి మండలం ముండ్లమూడి పాఠశాలకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో నిర్వహించిన సత్కార కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి గ్రామస్తుల తోడ్పాటు, సహచర ఉపాధ్యాయులు, సిబ్బంది సేవలు, సహకారం మర్చిపోనని అన్నారు.

దాదాపు ఎనిమిది సంవత్సరాలు ఈ పాఠశాలలో పని చేసి బదిలీపై మరో పాఠశాలకు వెళ్లడం బాధగా ఉందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపక సిబ్బంది మేరీకి పూలమాలలు, దుశ్శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సేరేంద్ర కుమార్, కృష్ణకుమారి, ఉమా మహేశ్వరి, ఎస్ఎంసీ కోఆప్షన్ సభ్యుడు షేక్ హుమాజ్ తదితరులు పాల్గొన్నారు.



సన్మానం పొందిన ఉపాధ్యాయురాలు, సిబ్బంది

పెద్దదిక్కుగా పనిచేసిన సీడీపీవో విజయకుమారి



విజయకుమారి దంపతులను సత్కరిస్తున్న సహచర ఉద్యోగులు, సిబ్బంది

కొండపి : కొండపి ఐసీడీఎస్ సీడీపీవో విజయకుమారి నొప్పించక తానొవ్వక అన్నట్లు పనిచేసి అందరి మన్ననలు పొందారని పలువురు వక్తలు కొనియాడారు.

సీడీపీవో పదవీ విరమణ సందర్భంగా సోమవారం కొండపిలోని చందు కల్యాణ మండపంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఎంపీడీవో ఎ.ప్రభాకరరావు మాట్లాడుతూ కుటుంబంలో పెద్ద మాదిరిగా తాను పనిచేసి, విధులను నిర్వహించారని అన్నారు. తహసీల్దార్ శ్రీశిల్ప మాట్లాడుతూ సిబ్బందితో చక్కగా పనిచేయించి తానూ పనిచేసి అందరి మన్ననలు పొందారన్నారు. కార్యక్రమంలో ఏసీడీపీవో బేగం మాట్లాడుతూ ప్రాజెక్ట్ పరిధిలో ఎటువంటి విమర్శలు రాకుండా, బాధ్యతగా పనిచేశారని విజయకుమారిని కొనియాడారు. కార్యక్రమంలో సీడీపీవో విజయకుమారి మాట్లాడుతూ అంగన్‌వాడీలు, కార్యాలయ సిబ్బంది సహకారంతో తన బాధ్యతలు నిర్వర్తించానని ఆమె అన్నారు.

సమావేశంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు సీడీపీవో దంపతులను సన్మానించారు.

225 మంది రోగులకు వైద్య సేవలందించిన కిమ్స్ వైద్యులు

కందులూరు(టంగుటూరు) : ఒంగోలు కిమ్స్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో కందులూరులో సోమవారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఈశిబిరం ద్వారా 225 మంది రోగులకు వైద్య పరీక్షలు జరిగాయి. ముం దుగా ఈవైద్య శిబిరాన్ని మాజీ ఎంపీటీసీ సభ్యుడు బొట్లా రామారావు ప్రారంభించారు. కిమ్స్ వైద్యులు డాక్టర్ సుధీర్, డాక్టర్ నం దకిశోర్ ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బంది శిబిరానికి వచ్చిన వారికి వైద్య పరీక్షలు చేశారు. గుండె, బీపీ, షుగర్ తదితర వ్యాధులకు పరీక్షలు జరి పారు. అవసరమైన వారికి ఈసీజీ కూడా తీశారు. పరీక్షలు చే యించు కున్న వారికి వై ద్యుల సూచన మేర కు రూ.35 వేల విలువైన మందులు పంచి పెట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ జెల్లి చిన్నబ్బాయి, ఎంపీటీసీ సుప్రజ, కిమ్స్ మార్కెటింగ్ ఏజెన్సీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేస్తున్న వైద్యులు

సాధికార సర్వేలో తప్పుల సవరణ

సింగరాయకొండ : ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన ప్రజా సాధికార సర్వేలో మండలానికి సంబంధించి కొన్ని గ్రామాల్లో సొంత ఇల్లు లేని వారికి ఇల్లు ఉన్నట్లు తప్పుగా నమోదైనట్లు తహసీల్దార్ కామేశ్వరరావు తెలిపారు. 6,700 మందికి సంబంధించి సాధికార సర్వేలో ఇళ్ల వివరాలలో తప్పుగా నమోదు అయినట్లు తెలిపారు. వీటిని పరిశీలించాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చిన నేపథ్యంలో తహసీల్దార్, ఎంపీడీవోలు రెండు బృందాలుగా ఏర్పడి ఒక బృందం ఊళ్లపాలెం, రెండవ బృందం పాకల గ్రామాల్లో మంగళవారం ఉదయం తొమ్మిది గంటల నుంచి పర్యటించి మరోసారి తప్పుగా వచ్చినవాటిని సక్రమంగా నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

మన్ననలు పొందినవారే నిజమైన గురువులు

జరుగుమల్లి : విద్యార్థుల మన్ననలు పొందిన ఉపాధ్యాయులే నిజమైన గురువులని పలువురు వక్తలు కొనియాడారు. మండలంలోని చిరికూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల బదిలీ కారణంగా ఉపాధ్యాయులకు సన్మానకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కామేపల్లి ప్రధానోపాధ్యాయులు కొటపాటి నారాయణరావు మాట్లాడుతూ హెచ్ ఎమ్ షేక్ సలీం బాషా ఇక్కడ పనిచేసిన అనతి కాలంలోనే మంచి గుర్తింపు పొందారని వివరించారు.పలువురు వక్తలు మాట్లాడుతూ విద్యార్థుల్లో జ్ఞానం, క్రమశిక్షణ ఉపాధ్యాయులతీరును అనుసరించి వస్తుందని వివరించారు.

చిరికూరపాడు ఉన్నత పాఠశాల నుంచి 11 మంది ఉపాధ్యాయులు ఒక్కసారిగా బదిలీ కావడంతో విద్యార్థుల గురయ్యారు. ఈ కార్యక్రమంలోపాఠశాల కమిటీ చైర్మన్ నార్నే చెంచురామయ్య, జిల్లా డైయిరీ డైరెక్టర్ కంచర్ల ప్రసాద్ ఉపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావు, రామారావు, తిరపతయ్య తదితరులు పాల్గొన్నారు.



విప్పగుంటలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్తులు

ఉద్యోగులకు బదిలీలు సహజమే

పొన్నలూరు: ప్రతి ఉద్యోగికి బదిలీలు సహజమేనని కానీ వారు అందించిన సేవలు మాత్రం నిరంతరం గుర్తుంటాయని విప్పగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.శివరామక్రిష్ణ అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న పది మంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లడం వలన సోమవారం వారికి పాఠశాలలో ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు. వారికి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమారస్వామి, ఎంపీటీసీ సభ్యుడు వెంకటేశ్వర్లు, వైస్ సర్పంచ్ ఉప్పం నరసింగరావు, గ్రామ పెద్దలు ముప్పా సుబ్బారావు, మట్టపనేని సుబ్బారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అదేవిధంగా ముండ్లమూరివారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీ ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులు మాధవరావు అధ్యక్షతన వీడ్కోలు సభ నిర్వహించారు. ద్రోణాదుల సుబ్రమణ్యం సహకారంతో ప్రకాశం జిల్లా వాసవీసేవాదళ్ కోశాధికారి చక్కా వెంకటకేశవరావు బదిలీపై వెళుతున్న 8 మంది ఉపాధ్యాయులకు శాలువాతో సన్మానించడమేగాకుండా నూతన వస్త్రాలను అందజేశారు. చెన్నుపాడు జడ్పీ పాఠశాలలో 9 మంది ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు. ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మాధవరావు, సర్పంచ్ వెన్నపూస లక్ష్మీ, వెన్నపూస శ్రీనివాసులరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ముప్పవరం (కొండపి): మండలంలోని ముప్పవరం జడ్పీహెచ్ఎస్ నుంచి బదిలీ అయిన 8 మంది ఉపాధ్యాయులను సోమవారం గ్రామస్తులు సన్మానించారు.

ఈ సందర్భంగా హెచ్ఎం బీవీఎస్సార్ ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల జన్మభూమి కమిటీ సభ్యుడు బత్తుల నారాయణస్వామి మాట్లాడుతూ ఉపాధ్యాయులు కష్టించి పనిచేసి ఉత్తమ ఫలితాలను మండల స్థాయిలో సాధించారన్నారు. ఈ ఏడాది పదో తరగతిలో మండలంలో ప్రథమ స్థాయిలో ప్రథమ స్థానం తమ గ్రామంలో స్కూల్‌కు రావడానికి ఉపాధ్యాయులు చేసిన కృషి శ్లాఘనీయమన్నారు. ఎన్నో ఏళ్లుగా పాఠశాలలో సేవలందించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులు కూడా మంచి ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. బదిలీ అయిన పి. శితారామయ్య (మ్యాథ్స్), గుండా సుబ్బారావు (ఫిజికల్ సైన్స్), పి.ఎల్. సరస్వతి (మ్యాథ్స్), కల్లూరి విశాల (తెలుగు), హరి మాధవి (తెలుగు) పి. కాదంబరి (ఇంగ్లీషు), ఎస్ ప్రభాకర్ (సోషల్), ఎం. సుభాషిణి (పీఈటీ)లను శాలు వాలతో గ్రామస్తులు, విద్యార్థులు సన్మానించారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న జన్మభూమి కమిటీ సభ్యుడు నారాయణస్వామి, హెచ్ఎం

ఈ- పాస్ ద్వారా ద్వారా ఎరువులు

కొండపి : మండలంలోని 9 మంది ప్రైవేటు రిటైల్ ఎరువుల డీలర్లు రైతులకు ఈ- పాస్ మెషీన్ల ద్వారా ఎరువులు మంగళవారం నుంచి ఇవ్వాల్సి ఉంటుందని ఏవో వి. రాము తెలిపారు. సోమవారం డీలర్లకు తన కార్యాలయంలో ఈ-పాస్ మెషీన్ల ద్వారా (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్) డీబీటీ పద్ధతిలో ఎరువులు ఎలా ఇవ్వాలనేది ఈ-పాస్ మెషీన్ల ద్వారా వివరించారు. ఎమ్మార్పీ రేట్లకే ఎరువులు రైతులకు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. పాస్ పుస్తకం ఆధారంగా, రైతుల ఆధార్ అనుసంధానంతో ఎరువులు రైతులకు ఇవ్వాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో రిటైల్ ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టాలి

టంగుటూరు: కాకుటూరివారిపాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టాలని బహుజన విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. ఈమేరకు సంఘ ప్రతినిధులు సోమవారం మీకోసంలో గ్రామస్తులతో కలిసి తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం లేనందున నిరుపేద తల్లిదండ్రులు తమ బిడ్డలను అప్పులు చేసి ప్రైవేట్ పాఠశాలలకు పంపించాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాపరంగా మారిన పరిస్థితుల దృష్ట్యా ఇంగ్లీషు మీడియం అత్యవసరం అయిందని, అందుకే పేదల బిడ్డల కోసం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ ఇంగ్లీషు మీడియం ప్రవేశ పెట్టాలని వారు అధికారులను కోరారు. తమ డి మాండ్‌ను ప్రభుత్వానికి తెలియజే యా లని వారు తహసీల్దార్‌ను కోరారు. కార్య క్రమంలో బీఎస్ఏయూ జిల్లా కోకన్వీనర్ ప్రమోద్, గ్రామస్తులు ఎల్.బాల కోట య్య, కల్యాణ్, అజయ్, అవినాష్, బ్రహ్మ పాల్గొన్నారు.

జడ్పీ ఉన్నత పాఠశాలకు నీటి వసతి ఏర్పాటు



నీటిబోరును ప్రారంభిస్తున్న సర్పంచ్

పొన్నలూరు: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పంచాయతీ నిధులు సుమారు 35వేలతో నిర్మించిన నీటి బోరు, మోటారును సర్పంచ్ పల్ల పోతు ప్రసాదు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువు తున్న 300ల మంది విద్యార్థులు, సిబ్బంది వాడుక నీటి కోసం ఇబ్బందులు పడుతుం డడంతో పంచాయతీ నిధులతో నీటిబోరు, మోటారును ఏర్పాటు చేసినట్లు నీటివసతిని కల్పించా మని సర్పంచ్ అన్నారు. అలాగే పాఠశాల నీటి అవసరాల దృష్ట్యా పంచాయతీ నిధులతో త్వరలోనే మరో నీటిబోరును ఏర్పాటు చేస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయులు రాధాకృష్ణమూర్తి, పొన్నలూరు మాజి ఎంపీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, మాజి నీటి సంఘం అధ్యక్షులు కంచర్ల రమణయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ సొంత ఇల్లు

టంగుటూరు : ప్రతి కుటుంబం సొంతంగా పక్కా గృహం కలిగి ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీవో హనుమంతురావు, తహసీల్దార్ కామేశ్వరరావు అన్నారు. పక్కా గృహాలు లేనివారిని గుర్తించి వారికి ఇళ్ల మంజూరుకై ప్రభుత్వానికి సిఫార్సు చేసేందుకు వీలుగా గ్రామసభల నిర్వహణ సోమవారం మండలంలో ప్రారంభం అయింది.తొలి రోజున ఆలకూరపాడు, అనంతవరం గ్రామాల్లో ఈసభలు జరిగాయి. ఆలకూరపాడులో ఎంపీడీఓ,అనంతవరంలో తహశీల్దార్ నేతృత్వంలో ఈసభలు జరిపారు. ఈ సభల్లో వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించిన ప్రజాసాధికారిక సర్వేలో పక్కా గృహాలు లేని కుటుంబాలను గుర్తించడం జరిగిందని, సర్వేలో గుర్తించి వారిని విచారించేందుకు ఈ గ్రామసభలు జరుగుతున్నాయన్నారు. ఆలకూరపాడులో 420, అనంతవరంలో 220 కుటుం బాలకు పక్కా గృహాలు లేనట్లుగా గుర్తించారని, వీరిని మరోసారి విచారిస్తారన్నారు. వీరి ఆధార్, రేషన్‌కార్డు తదితర ఆధారాల ద్వారా ఆనాటి సర్వేలో ఇళ్లు లేని వారిని విచారిస్తాం అన్నారు.ఆధారాల పరిశీలనతో వీళ్ల పేర్లున ఒక వేళ ఇళ్లు నిర్మించి ఉంటే తెలిసి పోతుందన్నారు. ఇప్పటికీ ఇళ్లు నిర్మించుకోని వారి ఇళ్ల మంజూరుకై నివేదిస్తామన్నారు. ఇళ్లు లేని పేదలు ఈఅవకాశాన్ని వినియోగించు కోవాలని వారు కోరారు.

ఎన్‌టీ ఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా ఇళ్లు లేని ప్రతి ఒక్కరికీ ఇళ్లు నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్య క్రమంలో హౌసింగ్ ఏఈ కోటిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు వెంక టేశ్వర్లు, శారద పాల్గొన్నారు.

చంద్రన్న బీమా నగదు అందజేత

పొన్నలూరు: మండలంలోని సుం కిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన నూ తలపాటి గోవర్దనమ్మ ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో చంద్రన్న బీమా ద్వారా మొదటగా 5వేల రూపాయల నగదును గ్రామ సర్పంచ్ చెరుకూరి బ్రహ్మారెడ్డి చేతుల మీదుగా మృతురాలి భర్తకు సోమవారం నాడు అందజేశారు. ఈ సందర్భంగా వెలుగు సిబ్బంది మాట్లాడుతూ చంద్రన్న బీమాలో గోవర్ధనమ్మ తన పేరును న మోదు చేసుకున్నందున చంద్రన్న బీమా ద్వారా 5లక్షలు మంజూరవుతాయన్నారు. ముందుగా మట్టి ఖర్చులకు 5వేల రూపాయలు వారి కుటుంబసభ్యులకు అందించామని ఈ నగదు మొత్తాన్ని త్వరలో వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భీమామిత్ర హరిత, గెట్టబోయిన మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

మూగచింతల, గుర్రప్పడియల్లో గ్రామసభలు

కొండపి: మూగచింతల, గుర్రప్పడియ గ్రామాల్లో సోమవారంనాడు ఎంపీడీవో ఎ.ప్రభాకరరావు, తహసీల్దార్ శ్రీశిల్ప గ్రామసభలు నిర్వ హించారు. ప్రజా సాధికార సర్వేలో ఇళ్లు లేని వారిగా నమోదు చేసు కున్న వారి జాబితాలను గ్రామసభల్లో చదివి వినిపించారు. పున: పరి శీలన చేసి గ్రామ సభ ద్వారా జాబితాలను నిర్ధారిస్తూ తీర్మానం చేశారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు, ఆయా గ్రామాల వీఆ ర్వోలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

సింగరాయకొండ : వైసీపీ కొండపి ఇన్‌చార్జి అశోక్‌కుమార్‌పై టీడీపీ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బి .ప్రభాకర్ అన్నారు. మర్లపాడుకు చెందిన దళిత యువకుడు మృతి చెందిన ఘటనపై న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అశోక్‌కుమార్ అన్న మాటలను టీడీపీ నాయకులు వక్రీకరిస్తున్నారని అన్నారు. చవుకబారు మాటలకు స్వస్తి చెప్పాలని వైసీపీ నాయకులు నాయకులు మన్నం నరసింహం, నాశం బాలయ్య, దామతోటి శ్రీను, గడ్డం బాస్కర్ హితవుపలికారు.

'గురుకుల'లో బాలికను కరిచిన పాము

కొండపి: కొండపిలోని దామచర్ల ఆంజనేయులు, సక్కుబాయమ్మ బాలికల కళాశాలలో పదో తరగతి చదువుతున్న ఉలవపాడు మండలం బల్లికూరపాడు గ్రామానికి చెందిన బల్లికూర దేవి (15) అనే బాలికను సోమవారం రాత్రి 8 గంటల ప్రాంతంతో పాము కరిచింది. భోజనశాల వద్ద భోజనం చేసి హాస్టల్‌కు వస్తుండగా పాము కరిచింది. బాలిక కేకలు వేయడంతో కళాశాల సిబ్బంది సమాచారం 108 వాహనానికి ఇచ్చి, బాలికను ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. బాలికకు ప్రాథమిక వైద్యం అందించిన 108 సిబ్బంది ప్రాణాపాయం లేదని వివరించారు.

ఉపాధి సిబ్బందిపై దాడి

జరుగుమల్లి : కొత్తపాలెం గ్రామం పంచాయతీ పీరాపురంలో సోమవారం ఉదయం జరిగిన వివాదంలో టీఏపై దాడి చేసినట్టు జరుగుమల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కొత్తపాలెం పంచాయతీలో కొలతలు తీసేందుకు వెళ్లిన తనను పీరాపురంకు చెందిన మారంరెడ్డి మాలకొండరావు, అతని అనుచరులు వచ్చి దుర్భషలాడి, కులం పేరుతో దూషించినట్టు టీఏ రవికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జరుగుమల్లి ఎస్ఐ సోమశేఖర్ కేసు నమోదు చేశారు.

వయోజన విద్యా కేంద్రాల పనితీరు మెరుగుపడాలి

జరుగుమల్లి : వయోజన విద్యా కేంద్రాల ద్వారా వయోజనులకు అక్షరాస్యత పెంచుకోవాలని కోఆర్డినేటర్ బెల్లం ప్రవీణ్ సూచించారు. సోమవారం చింతలపాలెం వయోజనవిద్యా కేంద్రాన్ని పరిశీలించారు. వయోజన విద్యా కేంద్రాల పనితీరు మెరుగుపరుచుకోవాలని ఆయన సూచించారు.

టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

జరుగుమల్లి : ఆగస్టు 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించనున్న తట్టు, పొంగు టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్య ఆరోగ్య శాఖ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డా.వసంతకుమారి కోరారు. కామేపల్లి పీహెచ్‌సీలో ఏర్పాట్లను పరిశీలించారు. ఆమెవెంట డాక్టర్ రహిమున్నీసా ఉన్నారు.

బాలికా విద్యకు ప్రాధాన్యం

సీఎస్‌పురం(పామూరు) : బాలిక విద్యను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నట్లు కదిరి ప్రకాష్‌రావు, ఎంపీపీ తోడేటి పెద అల్లూరయ్య చెప్పారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యను అభ్యసిస్తున్న పలువురు బాలికలకు బడికొస్తా పథకం కింద సోమవారం సైకిళ్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దూర ప్రాంతాలకు చెందిన విద్యార్థినులు విద్యను మధ్యలో ఆపివేయకుండా ఉండడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా సైకిళ్లను అందజేస్తుందన్నారు. విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బండారు సాలమ్మ, హెచ్‌ఎం డేవిడ్ పాల్గొన్నారు.

ఆ సొమ్ము ఏమి చేశారు

కనిగిరి నగర పంచాయతీ సమావేశంలో టీపీవోకు వైఎస్ చైర్మన్ సూటిప్రశ్న


టీపీవోని ప్రశ్నిస్తున్న వైస్‌చైర్మన్ చిరంజీవి

కనిగిరి టౌన్ : జరిమానాల రూపంలో వసూలు చేసిన నగదును ఏమి చేశారని టీపీవో శాంతిని నగర పంచాయతీ వైస్‌చైర్మన్ చిరంజీవి ప్రశ్నించారు. సోమవారం జరిగిన నగర పంచాయతీ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. నగర పంచాయతీలో దాదాపుగా రూ.60లక్షల వసూలు చేసినందున, ఆ సొమ్ముకు లెక్కలు చెప్పాలని చిరంజీవి కోరారు. దీనికి స్పందించిన టీపీవో అంతమొత్తంలో వసూలు చేయలేదని, వసూలు చేసిన నగదుకు రసీదు ఇచ్చామన్నారు. కౌన్సిలర్ రాచమల్ల శ్రీనువాసులురెడ్డి మాట్లాడుతూ నవ నిర్మాణ దీక్షా కార్యక్రమాల నిర్వహణ ఖర్చు పక్కదోవ పడుతుందన్నారు.

దొరువుని తీర్చిదిద్దాలని కోరారు. నగర పంచాయతీ చైర్మన్ షేక్ చినమస్తాన్ మాట్లాడుతూ దొరువు ప్రాంతం సుందరీకరణకు సభ్యుల ఆమోదం లభించాల్సి ఉందన్నారు. త్వరలోనే దొరువు సుందరీకరణకు చర్యలు చేపడతామన్నారు. వైసీపీ కౌన్సిలర్లు ఎర్రబల్లి జార్జి, బుల్లా బాలబాబు, తమ్మినేని నాగేంద్రమ్మ మాట్లాడుతూ, పలు వార్డులకు మంచినీటి సరఫరా సక్రమంగా సరఫరా కావడంలేదన్నారు. కౌన్సిలర్లు దిల్‌షాద్ బేగం మాట్లాడుతూ ఇందిరా కాలనీలో భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.

కమిషనర్ కె.వి పద్మావతి మాట్లాడుతూ ఇందిరాకాలనీ, కొత్తూరు, శంఖవరం, చింతలపాలెం, పాతూరు ప్రాంతాల్లో ట్యాంకర్లను ఏర్పాటు చేసి నీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. సమావేశంలో మేనేజర్ ప్రసాద్, సిబ్బంది, కౌన్సిలర్ చింతం శ్రీను, షేక్ వాజిదా, రాధిక, కో ఆప్షన్ సభ్యుడు పీర్ల మస్తాన్‌వలి, బుజ్జా తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

కనిగిరి టౌన్ : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ నంబుల వెంకటేశ్వర్లు, టీడీపీ మండల అధ్యక్షుడు భేరి పుల్లారెడ్డి అన్నారు. పునుగోడులో ఎన్టీఆర్ గ్రామీణ గృహకల్ప పథకం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఎంపీపీ నంబుల మాట్లాడుతూ కనిగిరి మండలంలో 2016-17 పథకం 267 ఇళ్ళు మంజూరయ్యాయని, వాటిని ఆగస్టులోపు పూర్తిచేసి పేదలకు పక్కా ఇళ్లు అందజేస్తామన్నారు. 2017-18కి సంబంధించి 168 ఇళ్ళు 2018-19కి సంబంధించి 185 ఇళ్ళు మంజూరయ్యాయని, వాటికి సంబంధించిన పునుగోడు లబ్ధిదారుల వివరాలను గ్రామసభలో వినిపించారు.


భూమి పూజ చేస్తున్న ఎంపీపీ నంబుల, భేరి పుల్లారెడ్డి


ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ

ప్రాణాంతక వ్యాధులపై అప్రమత్తం

కనిగిరి టౌన్ : ప్రాణాంతక వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ ఎన్. నాగరాజ్యలక్ష్మి సూచించారు. ఎంఆర్ వ్యాక్సిన్‌పై సోమవారం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీ బాస్కర్, నాగార్జున, హృదయరంజన్, అనూరాధ, రత్నశోభ, సుశీలమ్మ, రాజసులోచన పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు

సీఎస్‌పురం(పామూరు) : ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం సోమవారం పలు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించినట్లు ఎంపీడీవో కె. శ్రీనివాసులు తెలిపారు. గ్రామసభల్లో ఇళ్ల స్థలం ఉండి ఇళ్లు కట్టుకోని వారిని, స్థలం లేనివారిని గుర్తించి ఎన్టీఆర్ గృహ పథకం కింద ఎంపిక చేశామన్నారు ఆయన వెంట హౌసింగ్ ఏఈ రామనాథం ఉన్నారు.

జోరుగా స్థిరాస్థి రిజిస్ట్రేషన్లు

కనిగిరి : కనిగిరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సోమవారం స్థిరాస్తి రిజిస్ట్రేషన్లు జోరుగా సాగాయి. ఆస్తి కొనుగోలుదారులు, విక్రయదారులతో కిటకటలాడింది. భూములు, కొనుగోళ్ళు అమ్మకాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ఫీజు మంగళవారం నుంచి పెరగనున్న నేపథ్యంలో సోమవారం పెద్దఎత్తున రిజిస్ట్రేషన్లు జరిగాయి. కనిగిరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గత మూడు రోజులుగా 200 రిజిస్ట్రేషన్లు జరుగగా ప్రభుత్వానికి సుమారుగా రూ 30 లక్షలు ఆదాయం వచ్చింది. సోమవారం స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 70 రిజిస్ట్రేషన్లు జరిగాయి. ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ఫీజును 10 నుంచి 20 శాతం వరకు పెంచనున్నది. గత మూడు రోజులుగా జరిగిన రిజిస్ట్రేషన్‌లో అధికశాతం ఒకే కుటుంబంలో భాగపంపకాలు, గిఫ్ట్ రిజిస్ట్రేషన్లు ఉన్నాయి. గతంలో వ్యవసాయ భూములు కొనుగోలు చేసిన వారు సోమవారం రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలకు చెందిన వారు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి తరలిరావడంతో సందడి నెలకొంది. కనిగిరి సబ్ రిజిస్ట్రార్ విజయప్రసాద్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ ఫీజు 10 నుంచి 20శాతం వరకూ పెరగనున్న నేపథ్యంలో ఒకస్థాయిలోనే రిజిస్ట్రేషన్లుజరిగాయన్నారు. రూ. 30లక్షల వరకూ ప్రభుత్వానికి ఆదాయం వచ్చినట్లు ఆయన చెప్పారు.

ఇంటర్వ్యూ


మైదుకూర్ దేవదానం, విద్యుత్ ఏఈ, పామూరు

లో వోల్టేజీ పరిష్కారానికి చర్యలు

ప్రశ్న : లోవోల్టేజీ నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

సమాధానం : మండలంలో లో వోల్టేజీ ఉన్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన చోట ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తాం.

ప్ర : ఎస్సీ, ఎస్టీలకు రాయితీల అమలు ఎలా ఉది?

స : మండలంలోని ఎస్సీఎస్టీ కాలనీ వాసులు కుల ధ్రువీకరణ పత్రాలు సమర్పిస్తే రూ.225లకే విద్యుత్ మీటర్లు అందజేస్తాం. 75 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందజేస్తాం.

ప్ర : వ్యవసాయ రంగానికి, గృహాలకు ఎన్ని గంటలపాటు విద్యుత్ సరఫరా చేస్తున్నారు?

స : వ్యవసాయ రంగానికి 7 గంటలపాటు నిరంతరం విద్యుత్‌ను సరఫరా చేస్తాం. గృహాలకు సింగిల్ ఫేస్ కింద 24 గంటలపాటు విద్యుత్ సౌకర్యం కల్పిస్తాం.

ప్ర : విద్యుత్ ఆదాకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

స : విద్యుత్ ఆదాకు ప్రభుత్వం ఎల్ఈడీ బల్బులతోపాటు సోలార్ సిస్టమ్ ద్వారా విద్యుత్‌ను ప్రోత్సహిస్తు 50శాతం రాయితీ కల్పిస్తోంది.

ప్ర : ట్రాన్స్‌ఫార్మర్లకు పెన్సింగ్ ఏర్పాటు చేశారా ?

స : ట్రాన్స్‌ఫార్మర్లకు పెన్సింగ్ లేని కారణంగా ప్రమాదవశాత్తు పలువురు దుర్మరణం పాలయ్యారు. అందువల్ల రక్షణ చర్యలు చేపడతాం.

- పామూరు

సైకిళ్ల పంపిణీ

కనిగిరి టౌన్ : పాతపాడు జడ్పీహెచ్ఎస్‌కు చెందిన విద్యార్థినులకు బడికి వస్తా పథకం కింద సైకిళ్లను పంపిణీ చేశారు. ఎంపీపీ నంబుల వెంకటేశ్వర్లు, మండల టీడీపీ అధ్యక్షుడు భేరి పుల్లారెడ్డి సోమవారం పంపిణీ చేశారు. ఆ పాఠశాలలోని రూ.5లక్షలతో కూడిన ప్లే ట్రాక్‌కు వారు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ నంబుల మాట్లాడుతూ బాలికా విద్యను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో సీఎం బడికొస్తా పథకాన్ని రూపొందించారన్నారు.

సినిమాలు

కనిగిరి

శ్రీనివాస : ఫిదా
సుదర్శన్ : గౌతమ్‌నంద


మాట్లాడుతున్న పీసీ కేశవరావు

279 జీవో రద్దుకు ఉద్యమం

కనిగిరి : కార్మికులకు సంబంధించి 279 జీవో రద్దయ్యే వరకూ కార్మికులు ఉద్యమించాలని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి పీసీ కేశవరావు పిలుపునిచ్చారు. స్థానిక సుందరయ్యభవనం నందు సోమవారం ఎన్. రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 2న అంబేద్కర్ విగ్రహాలకు అర్జీలు ఇవ్వడం, 5న మానవహారాలు, 8నుంచి నిరసన ప్రదర్శనలు చేపడతామని, కార్మికులు పెద్దసంఖ్యలో హాజరు కావాలని కోరారు.జీవో అమలుకు ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందన్నారు. సమావేశంలో సీఐటీయూ నాయకులు ఖాదర్‌వలి, మార్క్, కాశీంవలి, నారాయణ, టోపివలి, రామయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సత్కారాలు


తాళ్ళూరు హైస్కూల్‌లో బదిలీ టీచర్లకు వీడ్కోలు

కనిగిరి : కనిగిరి నియోజకవర్గంలోని ఆరుమండలాల్లోని బదిలీ అయిన ఉపాధ్యాయులను ఆయా ప్రాంతీయులు ఘనంగా సత్కరిస్తున్నారు. కాగా, ఇప్పటి వరకు స్కూల్ అసిస్టెంట్లు, పండిట్‌లు, ఎస్జీటీల బదిలీలు జరిగాయి. ఆరు మండలాల్లో 70 మంది ఉపాధ్యాయుల స్కూల్ అసిస్టెంట్ల బదిలీలు జరిగాయి. 150 మంది వరకూ తెలుగు, హింది పండిట్‌ల బదిలీలు జరుగగా, 100 మంది ఎస్జీటీ ఉపాధ్యాయులు బదిలీలు జరిగాయి. ఇప్పటి వరకు బదిలీలు జరిగిన స్కూల్ అసిస్టెంట్లు ఆయా పాఠశాలల నుంచి రిలీవ్ అయ్యారు. తాళ్ళూరు హైస్కూల్‌లో బదిలీ అయిన ఉపాధ్యాయులు పి. సత్యగోపాల్, జానీ, వెంకటరెడ్డి, హరికృష్ణ, శ్రీనివాసులు, శివకుమార్‌కు ఆ పాఠశాల హెచ్‌ఎం మస్తాన్‌వలి, విద్యాకమిటీ చైర్మన్ బాషా సన్మానించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రమేష్ రేపల్లెకు బదిలీకాగా హెచ్‌ఎంలు దేవిరెడ్డి రామిరెడ్డి,రాజాల కొండారెడ్డి,నారాయణరెడ్డి, శ్రీనివాసచారి, మస్తాన్‌వలి సత్కరించారు.

బధిరుల విద్యార్థులకు అన్నదానం

కనిగిరి టౌన్ : పట్టణంలోని ఎస్కేఆర్ మానసిక వికాసకేంద్రం, బధిరుల పాఠశాల విద్యార్థులకు సోమవారం అన్నదానం చేశారు. వాసవీ వనితా క్లబ్ అధ్యక్షుడు సోమిశెట్టి లక్ష్మీరాజ్యం జన్మదినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జన్మదిన కేక్‌ను విద్యార్థుల మధ్య కట్‌చేసి పంచిపెట్టారు. భవిష్యత్‌లో విద్యార్థులకు తనవంతు సహకారాన్ని అందిస్తానన్నారు. కార్యక్రమంలో సోమిశెట్టి శ్రీనివాసులు, మునగాల శివలక్ష్మి, కావ్య, గోవిందొరెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరికీ పక్కా గృహాలు

పీసీపల్లి : అర్హులందరికీ పక్కా గృహాలు మంజూరు చేస్తామని ఎంపీడీవో డీ. సురేష్‌బాబు తెలిపారు. వెంగళాయపల్లి, పెద యిర్లపాడులో తహసీల్దార్ మౌలాసాహెబ్‌తో కలిసి గ్రామసభలు నిర్వహించారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన ప్రజాసాధికారిత సర్వేలో చాలామంది సొంత ఇళ్లులేక అద్దె ఇళ్లలో నివసిస్తున్నారన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించిందన్నారు. వివిధ గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి అర్హుల జాబితాను రూపొందిస్తున్నట్టు తెలిపారు. ఇందులో స్థలం ఉండి ఇళ్లు లేనివారికి ఒక జాబితా, స్థలం లేని వారి కోసం మరో జాబితాను రూపొందిస్తామని ఆయన తెలిపారు. అధికారులు నిర్వహించే గ్రామసభల్లో ప్రజలు పాల్గొనాలని కోరారు.

విద్యుత్ దుబారా

• పట్టపగలు వెలుగుతున్న వీధి దీపాలు
• రూ.లక్షల్లో బిల్లులు • పట్టించుకోని పంచాయతీ పాలక వర్గాలు



బోడవాడలో పట్టపగలు వెలుగుతున్న వీధి లైట్లు

పామూరు : ఇంధనం పొదుపుతోనే దేశాభివృద్ధి సాధ్యమని ఒకపక్క ప్రచారం జరుగుతున్నా వాటిని ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదు. మండలంలో 25 గ్రామపంచాయతీలుండగా, పామూరు మేజర్ పంచాయతీకు మాత్రమే వీధిలైట్లకు సిబ్బందిని నియమించారు. దీంతో మిగిలిన మిగిలిన 24 గ్రామపంచాయతీల్లో వీధిలైట్లు 24 గంటలు వెలుగుతూ వెలుగుతునే ఉన్నాయి. అసలే ఆర్థిక భారంతో అల్లాడుతున్న గ్రామపంచాయతీలు విద్యుత్ బకాయిలతో మరింత సతమతమవుతున్నాయి.పల్లెల్లో నిరంతరం వీధిలైట్లు దివిటీల్లా వెలుగుతున్నా, పంచాయతీలు స్పందించడం లేదు. మండలంలో కేటగిరి - 6 పరిధిలో వచ్చే రక్షిత నీటి పథకాలు 128 వుండగా, వీధిలైట్లు సుమారు 10వేలకు పైగా ఉన్నాయి. వాటి విద్యుత్ బకాయిలు రూ. 2.24కోట్ల వరకు ఉన్నాయి. విద్యుత్‌ను పొదుపుగా వాడుకొని బకాయిల భారాన్ని తగ్గించుకోవాల్సిన గ్రామ పంచాయతీలు బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నాయి. అందువల్లే విద్యుత్ బకాయిలు లక్షల్లో



కొత్తపల్లిలో నిరంతరం వెలుగుతున్న వీధి దీపాలు

పేరుకుపోతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ దుబారాను తగ్గించాలని పలువురు కోరుతున్నారు.

విద్యుత్ ఆదా లేదు

మితికల నారాయణ, కందురోల్లపల్లి



ఇంటి పన్నుల వసూలు కోసం వచ్చే పంచాయతీ సిబ్బంది గ్రామాల్లో నిరంతరం వీధి దీపాలు వెలుగుతున్నా, పట్టించుకోవడం లేదు.విద్యుత్ బకాయిలు పేరుకు పోతున్నాయన్న ఉద్దేశంతో విద్యుత్ సిబ్బంది విద్యుత్‌ను కట్ చేస్తున్నా, పంచాయతీ అధికారులు స్పందించడం లేదు.

సిబ్బంది నిర్లక్ష్యమే...

పీ. ప్రభాకర్, పామూరు.



ప్రతి గ్రామపంచాయతీ కార్యదర్శులు, కింది స్థాయి సిబ్బంది ఉన్నారు. వారు ఉద్యోగ కేంద్రాల్లో నివసించకపోవడంతో పలు సమస్యలు ఏర్పడుతున్నాయి. వీధిలైట్ల నిర్వహణ చేపట్టేవారు లేకపోవడంతో విద్యుత్ దుబారా అవుతోంది.

కార్యదర్శులదే బాధ్యత

కె. రాజారావు, ఎంపీడీవో, పామూరు.



24 పంచాయతీలకు 8 మంది కార్యదర్శులు ఉండడంతో పలు సమస్యలు ఏర్పడుతున్నాయి. వీధిలైట్ల నిర్వాహణ బాధ్యతను కార్యదర్శులే చూసుకోవాలి. గ్రామ ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు సమన్వయంగా వ్యవహరించి విద్యుత్ దుబారాను అరికట్టాలి.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న సీపీఎం శ్రేణులు

మరుగుదొడ్ల బిల్లుల కోసం వినతి

పామూరు : మరుగుదొడ్ల బిల్లులు, వెంటనే మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో పలువురు లబ్ధిదారులు తహసీల్దార్ వై. మేర్సికుమారికి విజ్ఞప్తిచేశారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా వినతిపత్రాన్ని అందజేశారు. మరుగుదొడ్లు నిర్మించుకొని ఏళ్ళు గడుస్తున్నా అధికారుల మధ్య సమన్వయం లేకపోవటంతో బిల్లులు చెల్లింపులో జాప్యం జరుగుతుందని, దీనివల్ల లబ్ధిదారులు ఆర్థికంగా నష్ట పోతున్నారని సీపీఎం డివిజన్ కార్యదర్శి ఎస్‌డీ హనీఫ్ తెలిపారు.నడికుడి శ్రీకాళహస్తి రైల్వేలైన్ ద్వారా భూ ములు కోల్పోనున్న బాధితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూమికి భూమి ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఉపాధి బిల్లులు సకాలంలో చెల్లించి ఉపాధి కూలీలను అందుకోవాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్‌ను కలిసిన వారిలో కె. మాల్యాద్రి, వై. వీరనారాయణ, ఎస్. శ్రీనివాసులు, షేక్ నాయబా, రమణయ్య, వెంకటరెడ్డి,చాంద్‌బాషా, చిన్నయ్య, తదితరులు ఉన్నారు.

ప్రాణాంతక వ్యాధులపై అవగాహన



వ్యాక్సిన్‌పై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ చెన్నకృష్ణ

పామూరు : ప్రాణాంతక వ్యాధులపై అవగాహన అవసరమని ప్రముఖ చిన్నపిల్లల వైద్యనిపుణులు, స్థానిక చైతన్య నర్సింగ్‌హోమ్ డాక్టర్ టి. చెన్నకృష్ణ పేర్కొన్నారు. బొట్లగూడూరు పీహెచ్‌సీలో ఎంఆర్ వ్యాక్సిన్‌పై సోమవారం వైద్యసిబ్బందికి అవగాహన కల్పించారు. 9 నెలల నుంచి 15 ఏళ్ల వయసు కలిగిన పిల్లలకు ప్రభుత్వ ఉచితంగా ఎంఆర్ వ్యాక్సిన్‌ను సరఫరా చేస్తామన్నారు. స్థానిక ఆల్ఫా హైస్కూలో మంగళవారం జరిగే ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఎంపీపీ ఆవుల నాగేశ్వరరావు ప్రారంభిస్తారని మండల వైద్యాధికారి డాక్టర్ పీ. రాజశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌డీఎస్ కమిటీ చైర్మన్ టి. అహ్మద్ ఉస్మాన్, డాక్టర్ ఏ. సునీత, సీహెచ్‌వో మురళి కృష్ణ పాల్గొన్నారు.

నారాయణ స్వామి ఆదాయం లెక్కింపు

సీఎస్‌పురం(పామూరు) : ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి ఆలయానికి ఆదివారం ఆదాయం రూ.1,13,190లు వచ్చినట్టు దేవస్థాన ఈవో కెపీవీ ప్రసాద్ తెలిపారు. దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 40,125లు, తీర్థప్రసాదాలకు రూ.15,400లు, ఇతర విరాళాలు రూ. 2,516లు, శాశ్విత అన్నదానంకు రూ. 55,149లు రాగా కోవిలంపాడుకు చెందిన శ్రీ దాసరి నారాయణ స్వామి, శ్రీలత దంపతుల కుమారుడు గౌతమ్ రూ.10,116లు, పొదిలికి చెందిన మెడా నరసింహరావు, రమాదేవి దంపతులు రూ. 10,116లు చొప్పున అందజేసినట్టు ఈవో కేపీవీ ప్రసాద్ తెలిపారు.

ప్రగతి పనులకు శ్రీకారం



యేరువారిపల్లి హైస్కూల్‌లో ప్రగతి పనులకు శ్రీకారం చుడుతున్న ఎంపీపీ నంబుల, పుల్లారెడ్డి

కనిగిరి : మండలంలోని వివిధ ప్రాంతాల్లో ప్రగతి పనులకు పలువురు ప్రజాప్రతినిధులు సోమవారం శ్రీకారం చుట్టారు. యేరువారిపల్లి, తాళ్ళూరు, కంచర్లవారిపల్లి, చీర్లదిన్నె, గురువాజీపేట హైస్కూల్‌లో క్రీడా ట్రాక్‌ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. యేరువారిపల్లి, తక్కెళ్ళపాడు, బల్లిపల్లిలో అంగన్‌వాడీ కేంద్రాల భవనాలకు చెరో రూ.7లక్షలు చొప్పున మంజూరు కావడంతో సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నంబుల వెంకటేశ్వర్లు, మండల టీడీపీ అధ్యక్షుడు భేరి పుల్లారెడ్డి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్లే ఫీల్డ్ ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో పీ కోదండరామయ్య,ఎన్ఆర్ఈజీఎస్ ఏపీడీ భాస్కరరావు, పంచాయతీరాజ్ డీఈ చెంచురామయ్య, వైస్ఎంపీపీ పాలూరి రమణారెడ్డి, సర్పంచ్‌లు సైకం మాలకొండారెడ్డి,ముచ్చుమారి చెంచిరెడ్డి,నాగిరెడ్డి, ఓబులురెడ్డి పాల్గొన్నారు.



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

వాటర్ ప్లాంట్ ప్రారంభం

హనుమంతునిపాడు : నల్లగండ్లలో బత్తుల నాగార్జునరెడ్డి ఏర్పాటు చేసిన సురక్షిత మంచినీటి ప్లాంట్‌ను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగండ్ల ప్రజల దాహార్తిని దృష్టిలో ఉంచుకొని బత్తుల నాగార్జునరెడ్డి, ఎన్ఆర్ఐలు డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి అందించిన ఆర్థిక సహకారంతో మంచినీటి ప్లాంట్ ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. ఫ్లోరైడ్ సమస్య ఉన్న ఈ ప్రాంతంలో మంచినీటి వసతి కల్పించడం శుభ పరిణామమన్నారు. ఎన్ఆర్ఐలు ఈ ప్రాంతాన్ని దత్తత తీసుకొని వైద్య,తాగునీటి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. అనంతరం పొలేరమ్మ గుడిలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు గ్రామ ప్రజలు మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఉగ్ర సేన నాయకులు సానికొమ్ము రాఘవరెడ్డి, షరీఫ్, జయపాల్‌రెడ్డి, పెన్నా నాగయ్య, ఇంద్రభూపాల్, చెన్నుపాటి బ్రహ్మయ్య, పెన్నా నాగయ్య,సుబ్రహ్మణ్యం, సుబ్బారెడ్డి, మనోజ్, నాగేశ్వరరెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
12
పర్చూరు
ప్రకాశం ● మంగళవారం 1 ఆగస్టు, 2017
పర్చూరు | మార్టూరు | కారంచేడు | ఇంకొల్లు | చినగంజాం | యద్దనపూడి

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పర్చూరు: విద్యుత్ మరమ్మతుల నేపథ్యంలో మండలంలోని పర్చూరు, నాగులపాలెం గ్రామాల్లో మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలుపుదల చేయనున్నట్లు ఏడీఈ పీ.వీ.భాస్కర్‌రావు సోమవారం తెలిపారు. లోఓల్టేజీ సమస్యను అధిగమించే కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయనున్నామని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

నేటి నుంచి అదనపు బాదుడు

పెరగనున్న రిజిస్ట్రేషన్ చార్జీలు
ఇళ్ల స్థలాలకు 20శాతం, పొలాలకు 25 శాతం చొప్పున పెరుగుదల
కిటకిట లాడుతున్న కార్యాలయాలు

పర్చూరు: రిజిస్ట్రేషన్ చార్జీలు నేటి నుంచి పెరగనున్నాయి. నూటికి 20నుంచి, 25 రూపాయలు అదనంగా చెల్లించాల్సి రావటంతో రిజిస్ట్రేషన్ల కోసం ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి రావటంతో కార్యాలయం కిటకిట లాడింది. ఇంటి స్థలానికి 20శాతం, పొలాలకు 25శాతం అదనంగా చెల్లించాల్సి ఉంది. మంగళవారం నుంచి పెరిగిన చార్జీలు చెల్లించాల్సి రావడంతో ముందుగానే సోమవారం రిజిస్ట్రేషన్ల కోసం కార్యాలయం వద్ద ప్రజలు బారులు తీరారు. దీన్ని అదునుగా చేసుకొన్న మధ్య వర్తులు బాధితుల వద్ద నుంచి వసూళ్ల పర్వం [illegible] పెట్టారు. పెరగనున్న అదనపు భారం చెల్లించే కంటే కొంత మేర ముట్టచెబితే తమ పనిఅయిపోతుందన్న ఆశతో కొంత మంది దళారులను ఆశ్ర[illegible]. గతంలో ఎన్నడూ లేని విధంగా [illegible] 8గంటల నుంచే రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద పెద్ద సంఖ్యలో ప్రజలు బారులు తీరటం గమనార్హం. వృద్ధులు, రోగులను సైతం వాహనాలమీద తరలించి మరీ రిజిస్ట్రేషన్లు నిర్వహించారు.


పర్చూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఉన్న ప్రజలు

ఒక్కరోజులో రూ.10.23 లక్షల ఆదాయం

ఇంకొల్లు : స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో భూములు రిజిస్ట్రర్ చేయించుకోవటం ద్వారా సోమవారం ఒక్కరోజులో ప్రభుత్వ ఖజానాకు రూ.10.23 లక్షల ఆదాయం చేకూరిందని సబ్‌రిజిస్ట్రార్ షేక్ అల్లాభక్షు తెలిపారు. ఈ నెల 1వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్ చార్జీలు పెరగనుండటంతో ఎక్కువ మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. దీంతో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం రద్దీగా మారింది.


నంద్యాలలో టీడీపీ తరఫున ప్రచారంలో పాల్గొన్న ఏలూరి

నంద్యాల ప్రచారంలో
ఎమ్మెల్యే ఏలూరి

మార్టూరు: నంద్యాలలో జరుగుతున్న ఉప ఎన్నిక ప్రచార కార్యక్రమంలో పర్చూరు శాసన సభ్యుడు ఏలూరి సాంబశివరావు చురుకుగా పాల్గొంటున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు చేస్తున్న కృషిని చూసి పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ సోమవారం పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి ప్రచారంలో పాల్గొన్నారు.


దేగరమూడిలో సర్వేలో పాల్గొన్న ఎంపీడీవో సింగయ్య

సొంత గృహాలు లేనివారు
92 మంది గుర్తింపు

మార్టూరు: మండలంలోని దేగరమూడి గ్రామంలో ఎన్‌టీఆర్ హౌసింగ్ పథకంలో భాగంగా అధికారులు జరిపిన సర్వే ప్రకారం 92 మంది సొంత గృహాలు లేనివారుగా గుర్తించినట్లు ఎంపీడీవో సింగయ్య తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో బి. సింగయ్య, హౌసింగ్ ఏఈ శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు ప్రజానీకంతో సమావేశమయ్యారు. వారందరికి ఎన్‌టీఆర్ హౌసిం గ్ పథకం కింద అవకాశాన్ని పొందాలని వారు కోరారు.


పిల్లలకు ఆహారం అందజేస్తున్న దృశ్యం

అనాథ బాల బాలికలకు బిర్యానీ పంపిణీ

మార్టూరు: మార్టూరులోని శ్రీ శారద విద్యానికేతన్‌లో అనాథ బాల బాలికలకు కోరిసంటలో నివాసముంటున్న షేక్ మీరావలి దంపతులు సోమవారం బిర్యానీ పంపించారు. వారు తమ కుమారుడు నిహాల్ రెండో పుట్టిన రోజు సందర్భంగా స్కూల్‌లోని 250 మంది విద్యార్థులకు బిర్యానీ పంపిణీ చేశారు. వారు స్వయంగా బాల బాలికలకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో షేక్ ఖాజాఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణరావు సేవలు ఆదర్శనీయం

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ఆర్ఎం ప్రతాపరెడ్డి

పర్చూరు: ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ పర్చూరు శాఖలో మేనేజర్‌గా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలను అందించి, బ్యాంక్ ఉన్నతికి తోడ్పాటునందించిన తాళ్లూరి నారాయణరావు సేవలు అభినందనీయమని ఏపీజీ బ్యాంక్ రీజనల్ మేనేజర్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. నారాయణరావు పదవీ విరమణ సందర్భంగా సోమవారం స్థానిక రోటరీ భవనంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆర్ఎం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంకిత భావంతో పనిచేసిన వారికి ప్రజల్లో గుర్తింపు ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వం ద్వారా మంజూరయిన పథకాలను సమర్ధవంతంగా నిర్వహించి ప్రజలనుంచి మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకొన్న ఘనత నారాయణరావుకు దక్కిందన్నారు. అనంతరం నారాయణరావు దంపతులను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది డి.దశరథ, ఆయా బ్యాంక్ ప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న ఆర్ఎం ప్రతాపరెడ్డి

ఇబ్బందుల్లో 'భోజన పథకం'

బిల్లుల చెల్లింపులో జాప్యం
అవస్థల్లో వంట ఏజెన్సీలు

పెద్దారవీడు: గ్రామీణ ప్రాంత నిరుపేదల కుటుంబాలకు చెందిన విద్యార్థులకు పోషక ఆహారం అందించాలనే ఉద్దేశంతో ప్రారంభించిన మధ్యాహ్న భో జన పథకం సక్రమంగా అమలు కావడం లేదు. వివిధ నిబంధనలు, జీవోల పేరుతో ఈ పథకాన్ని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టాలని ప్రభుత్వం చూస్తుంది. ఇంత కాలం ఇబ్బందుల నడుమ ఏజెన్సీలు నిర్వహించిన వంట కార్మికులు నేడు అభద్రతకు గురవుతున్నారు. ఎప్పుడు తమ వంట ఏజెన్సీలను ప్రభుత్వం రద్దు చేస్తుందోనని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా మొత్తం 61 పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలవుతోంది.

మొత్తం విద్యార్థులు 5680 మంది భోజన పథకాన్ని వినియోగించుకుంటున్నారు. ప్రభుత్వ తీరు కారణంగా మండలంలోని మొత్తం 32 పాఠశాలలో వంట గదులు ఉన్నాయి. పాఠశాలలో 10 నుంచి 15 వరకు వంట గదుల నిర్మాణాలు జరుగుతున్నాయి. విద్యార్థులకు అందించే మనూ 7 శాతానికి పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చి నెలలు గడుస్తున్నా ఆచరణలో అమలు కావటం లేదు. మండల వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు ఇవ్వాల్సిన వేతనాలు సక్రమంగా అందటం లేదని వంట కార్మికులు వాపోతున్నారు. దీంతో కార్మికులు పూర్తి స్థాయిలో విద్యార్థులకు న్యాయం చేయలేని పరిస్థితి ఉంది. ఆహార విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాల్సిన అధికారులు నిర్లక్ష్య కారణంగా విద్యార్థులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. మరో వైపు మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలో ప్రైవేటు కంపెనీలకు అప్పచెప్తామని ప్రభుత్వం జారీ చేసింది. మెను ఇవ్వడంతో 114 మంది కార్మికుల జీవితాలు రోడ్డున పడే ప్రమాదం నెలకొంది. ప్రతి నెలా పెండింగ్ బిల్లులు చెల్లించి, వంట ఏజెన్సీలు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

వీఆర్‌వో కాంతారావును సత్కరించిన తహసీల్దార్

మార్టూరు: మండలంలో బొబ్బేపల్లి, రాజుగారిపాలెం గ్రామాలకు వీఆర్‌వోగా పనిచేసి సోమవారం పదవి విరమణ చేసిన కాంతారావును మండల తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. మండల తహసీల్దార్ మధుసూదనరావు, డిప్యూటీ తహసీల్దార్ రాజేష్, సీనియర్ అసిస్టెంట్ మహ్మద్ బాషాతో పాటు పలువురు వీఆర్‌వోలు, ఉద్యోగులు కాంతారావు దంపతులను శాలువ కప్పి సత్కరించారు.

విద్యార్థులకు నగదు బహుమతుల అందజేత

ఇంకొల్లు : మండలంలోని దుద్దుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంజీవని కల్చరల్ అండ్ స్పోర్ట్స్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 2016-17 విద్యాసంవత్సరంలో 10వ తరగతిలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థిని గద్దె రిశ్వకు డాక్టరు రాయని హనుమంతరావు కుమారులు డాక్టరు బసంత్‌కుమార్, రాధాకృష్ణమూర్తి రూ.10,116 నగదు బహుమతిని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిని అభినందిస్తూ ప్రతి విద్యార్థి మంచి మార్కులు సాధించి భవిష్యత్ శిఖరాలు అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పావులూరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే ఇంకొల్లు ఎన్ఆర్ అండ్ వీఎస్ఆర్ బాలికోన్నత పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసిన పేద విద్యార్థులు ఎస్‌కె పర్విన్, కొప్పోలు సంధ్య, దుడ్డు సుప్రియ, ఎ.త్రివేణిలకు ఇంటర్ చదివేందుకు ఒక్కొక్కరికి రూ.4,500 చొప్పున దాతలు కొల్లూరి శ్రీదేవి, మురళీకృష్ణ దంపతులు నగదును, ఈ ఏడాది పదో తరగతి చదివే పేద విద్యార్థి కె.సుకన్యకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. హెచ్ఎం ఉమామహేశ్వరి దాతలను అభినందించారు.

సాంబశివశాస్త్రి సేవలు మరువలేనివి

చినగంజాం : పర్చూరు నియోజకవర్గంలో సుమారు 35 సంవత్సరాలు సుదీర్ఘకాలం పనిచేసి సోమవారం ఉద్యోగ విరమణ చేసిన చినగంజాం డిప్యూటీ తహసీల్దార్ సాంబశివశాస్త్రి సేవలు మరువలేనివని చినగంజాం మండల తహసీల్దార్ కె.హరిబాబు అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మోటుపల్లి ఎంపీటీసీ సత్యన్నారాయణ అధ్యక్షతన సాంబశివశాస్త్రి ఉద్యోగ విరమణ సభ జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ హరిబాబు మాట్లాడుతూ పనిచేసిన ప్రతి చోటా అందరి ఆదరాభిమానులు పొందటం ఆయన పనితనానికి నిదర్శనమన్నారు. అనంతరం సాంబశివశాస్త్రి దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వి.ప్రద్యుమ్న కుమార్, ఎంపీడీఓ కార్యాలయ పర్యవేక్షకుడు పి.పాల్, సీనియర్ అసిస్టెంట్ రాజేశ్వరరావు, ఆర్ఐ హిమబిందు, పర్చూరు మండల తహసీల్దార్ బి. శ్రీనివాసరావు, డిప్యూటీ తహసీల్దార్ ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి టీకా మందు పంపిణీ

పర్చూరు(చెరుకూరు): తట్టు, రూబెల్ల వ్యాధులు సోకకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ప్రభుత్వం ద్వారా టీకామందులను సెప్టెంబర్ 1నుంచి 11తేదీ వరకు చెరుకూరు పీహెచ్‌సీ పరిధిలోని 15సంవత్సరాలు వయస్సు లోపు పిల్లలందరికీ వేయటం జరుగుతుందని చెరుకూరు పీహెచ్‌సీ వైద్యురాలు కమలశ్రీ సోమవారం తెలిపారు.

నందిపాడు సొసైటీ కోఆప్షన్ సభ్యుడిగా శ్యామ్

మద్దిపాడు : నందిపాడు సొసైటీ కోఆప్షన్ సభ్యుడిగా మండవ శ్యామ్ ఎన్నికయ్యారు. సోమవారం జరిగిన పాలకవర్గ సమావేశంలో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు కొమ్మాలపాటి సుబ్బారావు మాట్లాడుతూ సొసైటీ ద్వారా రైతులకు విరివిగా పంట రుణాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో చంద్రారెడ్డి, రాయిపాటి శ్రీనివాసరావు, మండవ రవి, చింతల సుబ్బారావు, రావి మారుతి తదితరులు పాల్గొన్నారు.

నివేశన స్థలాల కోసం వినతి

నాగులుప్పలపాడు : నాగులుప్పలపాడులోని 216 జాతీయ రహదారిలో ఇళ్లు కోల్పోయిన వారికి నివేశన స్థలాలు ఇవ్వాలని నిర్వాసితులు కోరారు. ఈమేరకు సోమవారం తహసీల్దార్ జి. సుజాతకు వినతిపత్రం సమర్పించారు.

చీమకుర్తి కౌన్సిల్ సమావేశం మొక్కుబడి

ప్రజా సమస్యల ప్రస్తావన కరువు

పరిపాలనా అంశాలకే ప్రాధాన్యం

చీమకుర్తి : నగర పంచాయితీ కౌన్సిల్ సమావేశం సోమవారం మొక్కుబడిగా జరిగింది. ప్రధాన సమస్యలపై ఎటువంటి చర్చ జరగకుండానే ముగిసింది. పరిపాలనా అంశాలకు సంబంధించి పలు తీర్మానాలు చేశారు. చైర్మన్ కౌత్రపు రాఘవరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కాంట్రాక్టు ఉద్యోగులు, కంప్యూటర్ ఆపరేటర్ల వేతనాలను జీవో నెంబరు 151 ప్రకారం రూ. 15వేలకు పెంచేందుకు కౌన్సిల్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ప్రజల ఉపయోగార్థం తాగునీటికి కోసం క్రిష్ణసాయి గ్రానైట్ అధినేత శిద్దా వెంకటేశ్వరరావు, శిద్దా హనుమంతరావులు స్వచ్ఛందంగా ఆర్వో ప్లాంట్లు నిర్మించి నగర పంచాయతీకి అప్పగిస్తామని చేసిన వినతికి ఆమోదం తెలిపింది. నగర పంచాయతీ కార్యాలయానికి ఇన్వర్టర్



నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ రాఘవ, హాజరైన కౌన్సిలర్లు

కొనుగోలు చేయాలని సమావేశంలో తీర్మానించారు. కె.వి.పాలెంలోని కరెంటు ఆఫీసు నుంచి నగర పంచాయతీ వరకు, హరిహర క్షేత్రం వద్ద, ఎన్ఎస్పీ కాలనీ నుంచి పారిశ్రామిక ప్రాంతం వరకు, గంగవరం రోడ్డు నుంచి కమలాకర్‌రెడ్డి పార్కు వరకు వీధి స్తంభాల ఏర్పాటుకు లక్ష రూపాయల అంచనాకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సమావేశంలో వైస్ చైర్మన్ కందిమళ్ల గంగాధరరావు, మేనేజర్ రాజు, కౌన్సిలర్లు గొల్లపూడి కోటేశ్వరరావు, కాటేపల్లి యల్లమంద, చల్లా అంకులు, ఎస్.కె. షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షిరామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక హోమం

చీమకుర్తి : పట్టణంలోని సాక్షి రామలింగేశ్వరాలయంలో సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ మన్నం శ్రీధర్ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక హోమాలు జరిగాయి. అపమృత్యుంజయ యాగం, శుబ్రమణ్యేశ్వరస్వామి, నవగ్రహ, లక్ష్మీగణిపతి హోమాలు నిర్వహించారు. శ్రీధర్ దంపతులకు ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ కె. సుబ్బారావు స్వామివారి శేషవస్త్రం బహూకరించారు. సోమరాజు పల్లి కోటేశ్వరశర్మ, రాఘవేంద్రశర్మల ఆధ్వర్యంలో వేదపండితులు ఈ యాగాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆశోక్‌వర్ధన్, నగర పంచాయతీ చైర్మన్ కౌత్రపు రాఘవరావు, ఎంపీపీ మేదరమెట్ల ఈశ్వరమ్మ, శ్రీనివాసులు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు రావిపాటి రాంబాబు, జిల్లా కార్యదర్శులు మన్నం ప్రసాదు, అవిశినేని వెంగన్న, టీడీపీ మండల అధ్యక్షుడు గోగినేని చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పక్కా గృహాలు

చీమకుర్తి : మండలంలోని అర్హులందరికీ ప్రభుత్వం పక్కా గృహాలను మంజూరు చేస్తుందని ఎంపీపీ మేదరమెట్ల ఈశ్వరమ్మ తెలిపారు. ప్రజా సాధికార సర్వేలో గృహాలు లేని వారి వివరాలు నమోదయ్యాయని తెలిపారు. వాటిని పరిశీలించే నిమిత్తం సోమవారం నుంచి ప్రత్యేక గ్రామసభలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ఇలపావులూరు, పి. నాయుడుపాలెం, పిడతలపూడి. మువ్వావారి పాలెంలలో నిర్వహించిన సభల్లో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను గుర్తించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్, తహసీల్దార్ ఆశోక్‌వర్ధన్, మేదరమెట్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడులో..

నాగులుప్పలపాడు : నాగులుప్పలపాడులో సోమవారం జరిగిన గ్రామ సభలో తహసీల్దార్ జి. సుజాత మాట్లాడారు. ఇల్లు నిర్మించుకోవాలనుకున్న వారు గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకుంటే తప్పని సరిగా మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మారెళ్ల రాజ్యలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు వరమ్మ, సొసైటీ అధ్యక్షుడు మారెళ్ల శాంత, కార్యదర్శి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు ఎంఆర్‌టీకాను విధిగా వేయించాలి

ఉప్పుగుండూరు (నాగులుప్పలపాడు): పిల్లలకు మీజిల్స్ రూబెల్లా (ఎంఆర్) టీకాను వేయించి ప్రాణాంతకమైన వైరస్‌ను పారదోలేందుకు తల్లిదండ్రులు సహకరించాలని నాగులుప్పలపాడు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కులదీప్ కోరారు. సోమవారం ఉప్పుగుండూరులో ఆక్స్‌ఫర్డ్ స్కూల్ విద్యార్థులచే ఎంఆర్ టీకాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కులదీప్ ఎంఆర్ టీకా ఆవశ్యకతను వివరించారు. 9నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలందరికీ టీకా వేయించాలన్నారు. ఇందుకోసం ప్రతి ఆరోగ్య కేంద్రం నుంచి ఐదు టీమ్‌లను సిద్ధం చేశామని కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదాశివరావు, సూపర్ వైజర్ కె.ఎల్. నాగేశ్వరరావు, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. నాగులుప్పలపాడు, పోతవరం, అమ్మనబ్రోలు, తిమ్మసముద్రం ఆరోగ్య కేంద్రాల పరిధిలోనూ అవగాహన ర్యాలీలు నిర్వహించారు.

జోరుగా రిజిస్ట్రేషన్‌లు

చీమకుర్తిలో ఒకే రోజు 23 డాక్యుమెంట్లు పూర్తి

నేటి నుంచి పెరగనున్న భూముల విలువ

చీమకుర్తి : చీమకుర్తి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సోమవారం రిజిస్ట్రేషన్‌లు జోరుగా జరిగాయి. ఏడాదిలో ఎప్పుడూ లేని విధంగా ఒక్క రోజే 23 డాక్యుమెంట్‌లు చేశారు. మంగళవారం నుంచి భూముల విలువ పెరుగుతుండంతో చివరి రోజు భారీగా రిజిస్ట్రేషన్‌లు జరిగినట్లు అధికారులు తెలిపారు. మండలంలో భూముల విలువ 15 నుంచి 25శాతం వరకూ పెరిగింది. చీమకుర్తి నగర పంచాయతీ పరిధిలోని 1నుంచి 5వ వార్డు వరకూ, 16వ వార్డు పరిధిలో ఉన్న ప్రస్తుతం చదరపు గజం రూ. 2200 ఉండగా దాన్ని రూ. 2500కు పెంచారు. 6,10 వార్డుల్లో రూ. 2800 నుంచి 3100కు, 7,8,9,11,12,14 వార్డుల్లో రూ. 33300 నుంచి రూ. 3700కు



చీమకుర్తిలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

చేరింది. ఇక మండల పరిధిలోని బూదవాడలో ప్రస్తుతం ఎకరా రూ. 12లక్షలు ఉండగా అది రూ. 14లక్షలకు పెరిగింది. ఆర్ఎల్‌పురంలో రూ. 9నుంచి 10లక్షలు, గోనుగుంట, కె.వి. పాలెం రూ. 2లక్షల నుంచి 2.5లక్షలు, చంద్రపాడు, ఇలపావులూరు, పల్లామల్లి గ్రామాల్లో రూ1.70 లక్షల నుంచి రూ. 2లక్షలకు పెరిగింది. ఆ ప్రకారం ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదాయం సమకూరనుంది.

ఉపాధ్యాయులకు సత్కారం

సంతనూతలపాడు : ఉద్యోగ విరమణ చేసిన, బదిలీపై వెళ్తున్న టీచర్లకు సోమవారం ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. వారిని సత్కరించారు. మద్దులూరు ఉన్నత పాఠశాల హెచ్‌ఎం హైమావతి ఉద్యోగ విరమణ సభలో జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు పాల్గొన్నారు. హైమావతి సేవలను కొనియాడారు. గ్రామస్థులు ఆమెను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు తన్నీరు శ్రీనివాసరావు, తహసీల్దార్ ఆర్. ప్రభాకరరావు, ఎంపీడీవో కె. మాలకొండయ్య, ఎంఈవో ఎ. దాయానందం, ఎం పీటీసీ సభ్యురాలు శ్రీదేవి, నాయకులు మీరయ్య తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాడులో..

మద్దిపాడు : కడియాల యానాదయ్య పాఠశాల వ్యాయాయ ఉపాధ్యాయురాలు కల్యాణి ఉద్యోగ విరమణ సభలో ప్రిన్సిపాల్ వై. సాంబశివరావు పాల్గొన్నారు. కల్యాణి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ బత్తిన దేశింగరరావు, వెంకటరెడ్డి, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడులో..

నాగులుప్పలపాడు : నాగుప్పలపాడు ఎస్సీ కాలనీలోని ఎలిమెంటరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రావినూతల శ్యామల ఉద్యోగ విరమణ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్యామలను ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈవో జి. శేషయ్య, సొసైటీ అధ్యక్షుడు మారెళ్ల శాంత, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బదిలీపై వెళుతున్న 11 మంది ఉపాధ్యాయులను స్థానిక హైస్కూల్‌లో ఘనంగా సన్మానించారు.

ఎర్రగుడిపాడులో..

చీమకుర్తి : బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు యర్రగుడిపాడు గ్రామస్థులు సోమవారం ఘనంగా వీడ్కోలు పలికారు. హెచ్.ఎం అన్నంనేని రత్నకుమార్, ఉపాధ్యాయులు సిహెచ్. ఆంజనేయులు, రాఘవరావు, విజయ్‌కుమార్‌లను సత్కరించారు. కార్యక్రమంలో కొండ్రగుంట వెంకయ్య, వేల్పుల శ్రీనివాసరావు, ఎస్ఎంసీ చైర్మన్ రామాంజనేయులు, ఓగూరి బుర్రెయ్య, బసవయ్య, రామారావు, అనిల్‌కుమార్, గీతావాణి తదితరులు పాల్గొన్నారు.

గృహ లబ్ధిదారుల ఎంపికకు నేటి నుంచి గ్రామసభలు

నాగులుప్పలపాడు : ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద లబ్ధిదారుల ఎంపికకు మంగళవారం నుంచి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శిలార్ తెలిపారు. తాను, గృహనిర్మాణ సంస్థ ఏఈ ఒకటీంగా, తహసీల్దార్, హౌసింగ్ వర్కు ఇన్‌స్పెక్టర్ మరో టీంగా గ్రామసభలు జరుగుతాయన్నారు. 1న ఉప్పుగుండూరు, అమ్మనబ్రోలు, మద్దిరాలపాడు, 2న బి. నిడమానూరు, చీ ర్వానుప్పలపాడు, 3న ఎం.ముప్పాళ్ల, ఈదుమూడి, 4న రాపర్ల, చవటపాలెం, ఒమ్మెవరం గ్రామాల్లో సభలు జరుగుతాయ న్నారు. 5న మాచవరం, చేకూరపాడు, 7న తిమ్మసముద్రం, మట్టిగుంట, 8న కె.తక్కెళ్ళపాడు, కండ్లగుంట, 9నపోతవరం, చదలవాడ, 10న కొత్తకోట, వినోదరాయునిపాలెం పంచాయతీల్లో సభలు ఉంటాయన్నారు.

ఒంగోలు సబ్‌డివిజన్‌లో 30 పోలీస్ యాక్టు

ఒంగోలు క్రైం : ఒంగోలు సబ్‌డివిజన్ పరిధిలో సెక్షన్ 30 పోలీసు చట్టం అమలులో ఉందని డీఎస్పీ గుంటుపల్లి శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 1నుంచి 31వ తేదీ వరకు ఈ చట్టం అమ లులో ఉంటుందని, పోలీసు అనుమతి లేకుండా సభ లు, సమావేశాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. నిబంధనలు పాటించని వారిపై చట్టప్రకారం చర్య లు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసుశాఖ తీసుకున్న నిర్ణయాన్ని రాజకీయపార్టీలు, ప్రజాసంఘాలు గౌరవించాలని ఆయన కోరారు.

జడ్పీ పాఠశాలల్లో ప్లాస్టిక్ నిషేధం

ఒంగోలు కలెక్టరేట్ : జిల్లా పరిషత్ పాఠ శాలల్లో ప్లాస్టిక్ వినియోగ నిషేధం అమలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటానని జిల్లా పరిషత్ ఛైర్మన్ ఈదర హరిబాబు చెప్పారు. స్థానిక లాయర్‌పేటలోని రైతు బజారు వద్ద సోమవారం లయన్ క్లబ్ ఒంగోలు సిటిజన్స్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ సంచులను నివారిద్దాం, కాటన్ సంచులను వాడుదాం అనే నినాదంతో క్లబ్ అధ్యక్షుడు బొమ్మల శ్రీనివాసరావు అధ్య క్షతన జరిగిన కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ నోబుల్ చెరియన్ మాట్లాడుతూ కొత్త మా ర్కెట్ సెంటర్, సత్యనారాయణపురం రైతు బజారు, కొత్తపట్నం బస్టాండులోని రైతు బజారు వద్ద కాటన్ సంచులను పంపిణీ చే స్తామన్నారు. ఈ కార్య క్రమంలో ఈదా సుధా కర్ రెడ్డి, మాంటిస్సోరి ప్రకాష్, కూరపాటి రమేష్, డి.వి. రాఘవ య్య, పువ్వాడ రాజేష్, విజేత రమణ, సోమినే ని సురేష్, సిబి మైఖేల్, తాతా మధు, గోపాల్ రెడ్డి, రామస్వామి, శ్రీహరి పాల్గొన్నారు.



కాటన్ సంచులను పంపిణీ చేస్తున్న ఈదర హరిబాబు

క్రీడలతో మానసిక ఒత్తిడి దూరం

- కలెక్టర్ వినయ్‌చంద్

ఒంగోలు కలెక్టరేట్ : విద్యార్థులు క్రీడల ద్వారా మానసిక ఒత్తిడిని అధిగ మించవచ్చునని జిల్లా కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్ పేర్కొన్నారు. స్థానిక హెచ్ సీఎం జూనియర్ కాలేజీ, హైస్కూలు ఆవరణలో సోమవారం అక్షరం వెలుగు అందరూ చదవాలి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కలెక్ట ర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సంస్థ అధ్యక్షుడు చుండి దేవదాసు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థు లకు ఉచితంగా నోటు పుస్తకాలు, పెన్ను లను కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ టి. డేవిడ్, అధ్యాపకులు వి.ఎల్‌పి. రాజు, హైస్కూలు హెచ్ఎం పీ వీ పద్మావతి, ఎలిమెంటరీ స్కూలు హెచ్ ఎం మేరిరాణి క్రిష్టాఫర్ పాల్గొన్నారు.

104 ఉద్యోగుల రిలే దీక్షలు

ఒంగోలు కలెక్టరేట్ : చంద్రన్న సం చార చికిత్స ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చంద్ర న్న సంచార చికిత్స(104) ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కలెక్టరేట్ వద్ద రిలే దీక్షలు చేపట్టా రు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్ర మంలో యూనియన్ నాయకులు మాట్లా డుతూ ప్రభుత్వం జారీ చేసిన 151 జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. చంద్రన్న సంచార చికిత్స పథకా న్ని రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా నిర్వహిం చాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా డైలీఫుడ్ అలవెన్సును రూ. 150కు పెంచా లని, పీఎఫ్, ఈఎస్ఐలు సక్రమంగా అమలు చేయడంతో పాటు మహిళలకు 180 రోజులు వేతనంతో కూడిన మెట ర్నటీ లీవ్ సౌకర్యం కల్పించాలని డిమాం డ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎస్‌కే ఫయాజ్, ఎం. మురళీ, వి.ఎస్.ఎన్.వి. ప్రసాద్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్స్ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం


ధర్నా చేస్తున్న విద్యార్థులు

- ఏపీవీబీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

ఒంగోలు కలెక్టరేట్ : వసతి గృహాల్లో కనీ స సౌకర్యాలు లేక విద్యార్థులు అనేక ఇబ్బం దులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ సురేంద్ర ధ్వజమెత్తారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో హాస్టళ్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్‌ను ముట్టడిం చారు. ముందుగా ఏబీవీపీ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద జరిగిన కార్యక్రమంలో సురేంద్ర మాట్లాడుతూ వసతిగృహాలు ప్రారం భమైన నెలలు గడుస్తున్నా ప్రభుత్వ అధికా రులు ఏ ఒక్క హాస్టల్‌ను సందర్శించిన పరిస్థితి లేదన్నారు. ప్రతి నెలా వసతి గృహంలో మెడికల్ క్యాంపులను నిర్వహిం చాలని, ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను వెంటనే భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకో వాలని కోరారు. మరో వైపు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను మంజూరు చేయడంతో పాటు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచి పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘటనా కార్యదర్శి హనుమంతు, శ్రీకాంత్, సాయితేజ, మూర్తి, సాయి, నాగార్జున, వినయ్, శివ, రాఘవ, కిషోర్, బాలు, మురళీ, వైష్ణవి, శ్రీనివాస్, వీరేష్, రామకృష్ణ పాల్గొన్నారు.

2న మునిసిపల్ కార్యాలయాల వద్ద ధర్నాలు

ఒంగోలు కలెక్టరేట్ : అంగన్‌వాడీ కేంద్రాలను కుదించాలన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చే స్తూ ఆగస్టు 2వ తేదీన మునిసిపల్ కార్యా లయాల వద్ద ధర్నాలు నిర్వహిస్తున్నట్లు ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు ఎస్. ఈశ్వరమ్మ, ఈదర అన్నపూ ర్ణలు సంయుక్త ప్రకటనలో తెలిపారు.

గుర్తింపు కార్డులు ఇవ్వాలి

ఒంగోలు కలెక్టరేట్ : విద్యుత్ మీటర్ రీడర్స్‌కు గుర్తింపు కార్డులను ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. శ్రీనివా సులు డిమాండ్ చేశారు. స్థానిక కార్యాల యంలో సోమవారం ఐక్య విద్యుత్ కాం ట్రాక్టు మీటర్ రీడర్స్ యూనియన్ సమా వేశానికి బి. హరిబాబు అధ్యక్షత వహిం చారు. సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యుత్ మీటర్ రీడర్స్‌కు ఎలాంటి కార్మిక చట్టాలు అమలు చేయ డం లేదన్నారు. జిల్లాలో 200 మంది పని చేస్తున్నారని, అందువల్ల వారికి గుర్తింపు కార్డులు ఇచ్చే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో దాస్, రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారుల బకాయిలను చెల్లించాలి

ఒంగోలు కలెక్టరేట్ : ఒంగోలు డెయి రీలో పాల ఉత్పత్తిదారుల బకాయిలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అబ్బూరి వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మిని కలిసి వినతిపత్రం అందజేశా రు. జిల్లాలో ఒంగోలు డెయిరీ నుంచి పాల ఉత్పత్తిదారులకు గత మూడు నెలల నుంచి బిల్లులు చెల్లించడం లేదని ఫిర్యాదు చేశారు. దీనివల్ల కుటుంబ పోషణ కష్టతరంగా ఉందని, అందువల్ల వెంటనే బకాయిలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

కరాటేలో జేమ్స్ విద్యార్థుల ప్రతిభ

ఒంగోలు కలెక్టరేట్ : తథాగత్ బోధి ధర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కావలిలో నిర్వహించిన కరాటే అండ్ కుంగ్‌ఫు ఛాంపియన్‌షిప్-2017 పోటీల్లో ఒంగోలు లోని జేమ్స్ స్కూలు విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చి పలు పతకాలు సాధిం చారు. కటాస్ జూనియర్ విభాగంలో జే పవన్(బంగారం), కే విన్సెంట్‌పా ల్(వెండి), ఎ. అమూల్య(కాంస్యం), కే నవ్య(వెండి), సీనియర్స్ విభాగంలో వి. విజయ్ ప్రకాష్ కటాస్ విభాగంలో బంగారు పతకాన్ని సాధించారు. స్పేరింగ్ విభాగంలో వి. విజయ్ ప్రకాష్ బంగారు పతకం కైవసం చేసుకున్నారు. స్కూలులో సోమవారం జరిగిన అభినందన సభలో పతకాలు సాధించిన విద్యార్థులను, కోచ్ డి.ఎస్. కుమార్‌లను ప్రిన్సిపాల్ జబీన్ అక్తర్ అభినందించారు.

రిజర్వేషన్ కోరుతూ కాపుల ఆకలి కేక ప్రదర్శన

ఒంగోలు కార్పొరేషన్ : కాపులను బీసీల్లో చేర్చాలని డిమాండ్‌తో కాపు నాయకులు ముద్రగడ పద్మనాభం చేపట్టిన పాదయాత్రను అడ్డుకున్నందుకు నిరసనగా జిల్లా కాపు జేఏసీ ఆధ్వర్యంలో ఆకలి కేక నిర్వహించారు. సోమవారం స్థానిక రామనగర్ వద్ద గల వంగవీటి మోహన్‌రంగా విగ్రహం వద్ద ఖాళీ పళ్లేలతో వినూత్న ప్రదర్శన నిర్వహించారు. సాయంత్రం జేఏసీ ఆధ్వర్యంలో కొవ్వొత్తు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కే సంజీవకుమార్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో హామీలిచ్చిన ప్రభుత్వం ప్రస్తుతం కాపు రిజర్వేషన్ విస్మరించిందన్నారు. కార్యక్రమంలో నాగిశెట్టి బ్రహ్మయ్య, టి. సోమశేఖర్, వెలనాటి మాధవరావు, కే నాగేశ్వరరావు, పసుపులేటి శ్రీను పాల్గొన్నారు.


కొవ్వొత్తులతో ప్రదర్శన చేస్తున్న కాపు సంఘ నేతలు

చెన్నైలో అమ్మ క్యాంటిన్‌లు పరిశీలించిన కమిషనరు



ఒంగోలు కార్పొరేషన్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు నగరంలో ఏర్పాటు చేయనున్న అన్న క్యాంటిన్‌కు సంబంధించి నిర్వహణ అధ్యాయనం కోసం నగర కమిషనరు సంకురాత్రి వెంకటకృష్ణ సోమవారం చెన్నైలోని అమ్మ క్యాంటిన్‌లు పరిశీలించారు. ఈ మేరకు అక్కడ తక్కువ ధరకే అందిస్తున్న అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, ఇతర నిర్వహణ ఖర్చులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఒంగోలు నగరంలో 5 ప్రాంతాలలో అన్న క్యాంటిన్‌లు ఏర్పాటు చేయనుండగా, దీనికి సంబంధించి ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని వివిధ మునిసిపల్ కమిషనర్లు బయలుదేరి వెళ్లారు. కాగా మంగళవారం తెలంగాణలోని గ్రేటర్ హైదరాబాదులోని అన్నపూర్ణ క్యాంటిన్‌లను మునిసిపల్ కమిషనర్లు పరిశీలించనున్నారు.

సినిమా గైడ్

థియేటర్	సినిమా
సత్యం	ఫిదా
రత్నమహల్	ఫిదా
గోపి	శమంతకమణి
సాయిసరోజ్	వైశాఖం
తులసీరాం	దండుపాళ్యం-2
జయరాం	రారండోయ్ వేడుకచూద్దాం

గోరంట్ల సినిమాస్ స్క్రీన్‌లలో----
వాసుకి, గౌతమ్‌నంద, నిన్నుకోరి